# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారము, మార్చి 17, 2003

11వ శా. స. X స. వాల్యూం -- IV సంబరు --2

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 26

**MONDAY, THE 17th MARCH, 2003**

**11 L.A. X S. VOL-- IV No. - 2**

26 - PHALGUN , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పదవ సమావేశము )
**సోమవారము, మార్చి 17, 2003**
**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. జీరో అవర్
4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
5. సభా కమిటీ (జి.ఓ.ఎంఎస్.నెం.610 అమలుపై )నివేదిక సమర్పణ
6. ప్రభుత్వ బిల్లు

2003, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత అమ్మకముల పన్ను బిల్లు
(ప్రవేశపెట్టబడినది)

7. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
రాష్ట్రంలో డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రోత్సహించుట గురించి

8. అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల అంశములు
1. కడప జిల్లా, పోరుమామిళ్ల మండలంలో మల్దేనివాగు ప్రాజెక్టుపైన రోడ్డు బ్రిడ్జ్ నిర్మాణాన్ని గురించి
2. కడపజిల్లా, ఒంటిమిట్ట మండలం, మాధవరం గ్రామంలో సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించడం గురించి

9. చట్టబద్ధ తీర్మానం
1. 2002, ఆంధ్రప్రదేశ్ రైతుల, నీటిపారుదల వ్యవస్థల (రెండవ సవరణ) ఆర్డినెన్సును
(ఆర్డినెన్సు నెం.10/2002 )వ్యతిరేకిస్తూ

10. ప్రభుత్వ బిల్లు
1. 2002, ఆంధ్రప్రదేశ్ రైతుల, నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు
(ఎల్.ఎ. బిల్లు నెం.17/2002 ) (ఆమోదించబడినది)

11. చట్టబద్ధ తీర్మానం
2. 2003, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) ఆర్డినెన్సును
(ఆర్డినెన్సు నెం.2/2003 )వ్యతిరేకిస్తూ

12. ప్రభుత్వ బిల్లులు
2. 2003, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) బిల్లు
(ఎల్.ఎ. బిల్లు నెం.1/2003 ) (ఆమోదించబడినది)
3. 2003, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి మరియు ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు (ఎల్.ఎ. బిల్లు నెం.2/2003 ) (ఆమోదించబడినది)

-------------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి(మడకశిర): మేడమ్ స్పీకర్, వైట్ కాలర్ అఫెన్సెస్ మన రాష్ట్రంలో చాలా పెరిగిపోతున్నాయి. వాటిని అరికట్టడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అనేక మోసాలు జరగడం వలన అమాయక ప్రజలు ఎంతోమంది బలైపోతున్నారు. వాటిని ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వీటన్నిటిపై ప్రభుత్వం స్పందించవలసిన అవసరముంది. మేమిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను మీరు అనుమతించవలసిన అవసరముంది మేడమ్. కనీసం ప్రభుత్వాన్ని ఆ విషయంపై ఒక స్టేట్‌మెంట్ అయినా ఇవ్వమని చెప్పండమ్మా!

శ్రీ ఆర్. పాపారావు(సిరిసిల్ల): మేడమ్ స్పీకర్, వార్త పేపర్లో "సేవ్స్ పేరిట షేవ్స్'' అనిఒక వార్త వచ్చింది మేడమ్, అందులో తెలుగుదేశం పార్టీ వాళ్లకు సంబంధం వున్నట్లు కూడా పేపర్లో వచ్చింది. ఇలాంటి నేరాలు అరికట్టడంలో ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వాటికి సంబంధించి ప్రభుత్వం ఒక స్టేట్‌మెంట్ ఇవ్వవలసిన అవసరముంది. ప్రభుత్వం చేత ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి మేడమ్!

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రికల్): మేడమ్ స్పీకర్, గిరిజనుల సమస్యలు చాలా కాలంగా పరిష్కారం కాకుండా అట్లాగే వున్నాయమ్మా. వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వాళ్లు రేపు 19వ తేదీన బందుకు పిలుపునిచ్చారు. వారి సమస్యలపై ప్రభుత్వం చేపట్టబోయే చర్యలు గురించి మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు అనుమతి నివ్వండి మేడమ్!

MADAM SPEAKER: The Adjournment Motion given notice of by Dr. Y.S.Rajasekhara Reddy and others regarding failure of the Government in controlling the white collared crimes viz., duping the innocent in the real estates, fake currency and certificates, sale of human organs such as kidneys, closure of Banks, voluntary organisations etc. thereby causing lot of difficulties and forcing to commit suidicies has been dis-allowed.

The other Adjournment Motions given notice of by Sri N. Indrasena Reddy and others regarding non release of DA to the retired State Government employees since 01-07-2001 on par with Central Government and other States in the country; and by Sri Nomula Narasimhaiah and another regarding proposed bandh on 19th March by tribals on various problems being faced by the Scheduled Tribes and others in the Agency area have been dis-allowed.

శ్రీ నోముల నర్సింహయ్య: మేడమ్ స్పీకర్, గిరిజనుల సమస్యలు చాలా కాలంగా అపరిష్కృతంగా వున్నాయమ్మా! వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వాళ్లు రేపు 19వ తేదీన బందుకు పిలుపునిచ్చారు. వారి సమస్యలపై ప్రభుత్వం చేపట్టబోయే చర్యల గురించి మీరు ప్రభుత్వాన్ని ఒక స్టేట్‌మెంట్ అయినా ఇవ్వమనండమ్మా.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: మేడమ్ స్పీకర్, ఈ రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ఆ వ్యాపారస్తులు చేస్తున్న మోసాలకు అమాయకులైన సాధారణ ప్రజానీకం ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారు మేడమ్! వాటిని అరికట్టడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నది. ప్రజా ప్రాముఖ్యత గల ఈ అంశం మీద మేమిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ అనుమతించినట్లయితే దాని గురించి చర్చించి తద్వారా సామాన్య ప్రజలకు కొంత వూరట కలిగించడానికి అవకాశముంటుంది.

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత 304 లు తీసుకుంటాము. 304లు కూడా అయిపోయిన తరువాత మీకు ఆపర్చ్యునిటీ వస్తుంది. అప్పుడు మీరు దీనిపై నోటీసు ఇవ్వండి. ఈ రోజు క్వశ్చన్ అవర్, 304లు కంప్లీట్ చేసుకున్న తరువాత మీరు నోటీసులు ఇచ్చినట్లయితే వాటిని నేను తొందరలోనే పోస్ట్ చేస్తాను. అప్పుడు వాటి మీద మాట్లాడవచ్చు.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: మేడమ్ స్పీకర్, ఈ రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ఆ వ్యాపారస్తులు చేస్తున్న అనేకరకాలైన మోసాలకు అమాయకులైన సాధారణ ప్రజానీకం తమ ధనాన్ని, ప్రాణాలను కోల్పోతున్నారమ్మా! వాటిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తున్నది. ఇంతటి ప్రాముఖ్యత గల ఈ అంశం మీద మీరు ప్రభుత్వానికి కనీసం ఒక స్టేట్‌మెంట్ అయినా ఇవ్వమని చెప్పండి మేడమ్... (అంటూ వార్తా పత్రికలలో వచ్చిన వార్తా వ్యాఖ్యలను చదవసాగారు) ''కల్లలైన కలలు," ''లక్ష్మీప్రియ రియల్ ఎస్టేట్స్ మోసాలపై కొలిక్కిరాని కేసులు" "పంచాయతీ నిధులు స్వాహా" ''జనచైతన్యధ్యేయం-మా జేబులు కొట్టడం" "దగా దగా – హౌసింగ్ మెగా" " కలల గూడును కొల్లగొట్టారు"

ఉ. 8.40

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః దీని మీద స్టేట్‌మెంట్ ఇప్పించండి. ఎన్ని వస్తున్నాయి? కోఆపరేటివ్ బ్యాంకులు, నకిలీ స్టాంపులు, నకిలీ నోట్లు. ఈ గవర్నమెంటే నకిలీ అనుకోండి, అది వేరే విషయం. ఇన్ని జరుగుతుంటే గవర్నమెంట్‌కు పట్టదా? స్టేట్‌మెంట్ ఇప్పించండి. వైట్ కాలర్ నేరాల మీద ఉక్కు పాదం పెడతామంటారు హోం శాఖ మంత్రిగారు. దీని మీద ఎందుకు పెట్టలేదు? హవాయ్ చెప్పులతోనయినా తొక్కిపెట్టడం లేదు. చిన్న స్టేషన్ పెట్టారు. దాని దిక్కు విచారించే పరిస్థితి లేదు. ఈ గవర్నమెంట్‌లో ఎఫెక్టివ్ మెకానిజం లేదు. హోం మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. రోజూ ఇటువంటివి జరుగుతున్నాయి.

( శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్య, శ్రీ ఆర్. పాపారావులు వారి స్థానాలలో నిలబడితాము ఇచ్చిన, అడ్జర్‌మెంట్ మోషన్‌ను అనుమతించాలని కోరసాగారు.)

శ్రీ నోముల నర్సింహయ్యః గిరిజనులు పండించే ఉత్పత్తులకు అతి తక్కువ రేటు కడుతున్నారు. కరక్కాయలు రు. 10 ఉంటే రు. 1.50కు కొంటున్నారు. అటవీ ఉత్పత్తులను ఖరీదు చెయ్యడంలో న్యాయమైన విధానాన్ని పాటించడం లేదు. చింతపండు మూడు సంవత్సరాల క్రితం రు. 7.50 ఉంటే, ఈ రోజు రు. 4 ఉంది. అన్నిటి ధరలు పెరుగుతున్నాయి కానీ వారి వద్ద మాత్రం తరుగుతున్నాయి.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తోంది.

మేడమ్ స్పీకర్ః నోటీస్ ఇవ్వండి. ఎలవ్ చేస్తాను. డిమాండ్స్ ఉన్నాయి. చూడండి. దానిలో మాట్లాడండి. ట్రైబల్ వెల్ఫేర్ డిమాండ్ ఈ రోజు ఉంది.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః అది కూడా ఆఖరుకు వచ్చింది. ఇక్కడా అన్యాయమే.

శ్రీ నోముల నర్సింహయ్యః రోజూ సమయం వృథా చేస్తున్నారు.

( సి.పి.ఐ. (ఎం) పార్టీ సభ్యుడు శ్రీ సున్నం రాజయ్య పోడియం వద్దకు వచ్చారు.)

మేడమ్ స్పీకర్ః మీరు నోటీసు ఇస్తే, అడ్మిట్ చేస్తాను అన్నాను. పోడియం వద్దకు ఎందుకు వచ్చారు? మీకు అవకాశం వచ్చినప్పుడు ఎలవ్ చేస్తానని చెప్పాను కదా? ఈౌ్చటడౌంజూజీజ్బు.

( సి.పి.ఐ (ఎం) పార్టీకి చెందిన శ్రీ నోముల నర్సింహయ్య 'వెల్' లోకి వచ్చారు.)

శ్రీ నోముల నర్సింహయ్యః మేడమ్, ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ఏదో ఒక రూపంలో చర్చ కావాలి. టోటల్ స్టేట్ బంద్ పెట్టారు. స్టేట్ బంద్ అంటే అన్యాయం కదా?

(పోడియం వద్ద గల శ్రీ సున్నం రాజయ్య స్పీకర్‌గారితో చర్చ జరపాలని పట్టుపట్టసాగారు.)

( శ్రీ ఆర్. పాపారావు పోడియం వద్దకు వచ్చారు.)

శ్రీ సున్నం రాజయ్య: ఉద్యోగాలు లేవు. గిరిజనులకు గిట్టుబాటు ధరలు లేవు. ఏదో ఒకటి చెప్పమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య: నోరు లేని వారి ఇష్యూ. స్టేట్మెంట్ ఏదో ఒకటి ఇవ్వమనండి.

మేడమ్ స్పీకర్: ఈ రోజు బిజినెస్ కానివ్వండి. మీకెందుకు, నేను ఎల్ చేస్తాను కదా? ఈ రోజు బి.జె.పి, కాంగ్రెస్‌వారివి రెండు 304 నోటీసులున్నాయి. వాటిని ముగించుకుంటే, మీరు నోటీసు ఇస్తే, మీకు రేపే అవకాశం వస్తుంది కదా? దీని మీద నోటీస్ ఇస్తే, ఎలవ్ చేస్తాను. నా ఇష్టం వచ్చినట్లు ఎలవ్ చెయ్యడం లేదు. మీరు నోటీస్ ఇవ్వండి. అదర్స్‌కు ఎట్లాగూ అవకాశం వస్తుంది. నోటీస్ ఇవ్వండి. మీకు అవకాశం వస్తుంది. ఎం.ఐ.ఎం వారిది అయిపోయింది. రేపే వస్తుంది. ఈ రోజు 304 నోటీసులను అంతా సహకరిస్తే పూర్తి చేసుకోవచ్చు.

శ్రీ సున్నం రాజయ్య: ఈ రోజు ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: ఏది పట్టుకుంటే అదే అంటే ఎట్లా? ఇది కరెక్ట్ కాదు. నేను చెప్పాను కదా?

శ్రీ సున్నం రాజయ్య: అన్నమో రామచంద్రా అంటున్నారు మేడమ్.

మేడమ్ స్పీకర్: ఏమిటండీ ఇది? You do not want to listen.

శ్రీ నోముల నర్సింహయ్య: ఇంతకు ముందు మేము ఇచ్చిన 304 నోటీసును హైజాక్ చేశారు.

మేడమ్ స్పీకర్: చెప్పింది వింటారా? వింటానంటేచెబుతాను.

శ్రీ నోముల నర్సింహయ్య: ఛైర్ మాటకు గౌరవం ఇస్తాము. మీతో కోఆపరేట్ చేస్తాము.

మేడమ్ స్పీకర్: సరే. 304 నోటీసులు రెండున్నాయి. రేపు అదర్స్‌లో మీకు అవకాశం వస్తుంది. మీరు నోటీసు ఇవ్వండి, అడ్మిట్ చేస్తాను. రేపు మీకు వస్తుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: మంచిది మేడమ్.

(శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్య, శ్రీ ఆర్. పాపారావులు వారి స్థానాలకు వెళ్లారు.)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి(పులివెందుల): ఈ సెషన్‌లో కాల్ అటెన్షన్ నోటీసులు ఒక్కటి కూడా రాలేదు. ప్రతిరోజూ మీరు ఎజెండాను పూర్తి చెయ్యండి అంటారు. చెయ్యాలంటే, మేము ఒక్కరమే బాధ్యులమా?

మేడమ్ స్పీకర్: అందరూ బాధ్యులే. 204 మంది సభ్యులూ సహకరిస్తేనే అవుతుంది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఇర్రెస్పాన్సిబుల్ వేలో గవర్నమెంట్ ఏ విధంగా ఉందనే దానికి మీరే సాక్ష్యం.

మేడమ్ స్పీకర్ః వినండి రాజశేఖర రెడ్డిగారూ,

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి)ః ఎవరు బాధ్యులు?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఈ రోజు మూడు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ చాలా ప్రధానమైనవి. వీటి మీద స్టేట్‌మెంట్ ఇప్పించండి. డిస్కషన్ అక్కర లేదు. అనవసరంగా 20 నిమిషాలు పోయింది. గవర్నమెంట్ రెస్పాండ్ అయి, స్టేట్‌మెంట్ ఇస్తామంటే అయిపోతుంది కదా? స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. క్వశ్చన్స్ అడగము.

మేడమ్ స్పీకర్ః 20 నిమిషాలయింది. గం.9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీసే ఉంటాయి. తరువాత షార్ట్ నోటీస్ క్వశ్చన్స్, 304 నోటీసులు, రెగ్యులర్ ఎజెండా ఉంటుంది. మొదటి 304 నోటీసుకు సంబంధించి, సెంట్రల్ మినిస్టర్ వస్తున్నారు కనుక మంత్రిగారు రిక్వెస్ట్ చేశారు. పోస్ట్‌పోన్ అవుతుంది. మీది వస్తుంది. అదయిన తరువాత ఎల్లుండి మీకు అవకాశం వస్తుంది. 20వ తారీకున వస్తుంది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఎక్కడొస్తుంది?

మేడమ్ స్పీకర్ః మీరు ఇవ్వండి. ఎలవ్ చేస్తాను. అర్థం చేసుకోవాలి. నేను అవకాశం ఇస్తాను కదా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః వన్ పర్సంట్ ఇష్యూస్ కూడా తేలేకపోతున్నాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః మేడమ్, వారంతా అనుభవం గల శాసన సభ్యులు. ఒకసారి వాయిదా తీర్మానం చేస్తే, 10 రోజులు ప్రతి రోజూ 304 నిబంధన కింద కేటాయిస్తే ఎంత మాట్లాడతారో, అన్ని సబ్జెక్ట్స్ కలిపి, క్లబ్ చేశారు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఏం చేస్తాం? అన్ని వస్తున్నాయి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః చెబుతున్నాను. క్లబ్ చేశారు. 20వ తేదీ అని మీరు అంటున్నారు. నోటీస్ ఇస్తే, మాట్లాడదాము. తప్పకుండా ఎలవ్ చెయ్యండి. డిస్కస్ చేద్దాము. నో అబ్జెక్షన్.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ఇది అయ్యేది కాదు.

మేడమ్ స్పీకర్ః నోటీస్ ఇవ్వండి. మీకు అవకాశం వస్తుంది. 20న పోస్ట్ చేద్దాము. క్వశ్చన్ అవర్ సరిగ్గా ముగిస్తే, 304 కింద తప్పకుండా మీకు అవకాశం వస్తుంది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః కాలింగ్ అటెన్షన్స్ మాటేమిటి?

మేడమ్ స్పీకర్ః అవి కూడా ముగించండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మాది ఒక్కరిదే కాదు కదా? ఎక్స్ట్రా అవర్స్ కూర్చుందాము.

మేడమ్ స్పీకర్ః అందరూ సహకరించండి. గం. 1.30కు చెయ్యగలం.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఈ రోజు మా 304 లేదు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ అయినా పెట్టించండి. ఇటువంటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. మీ ఛేంబర్‌లో పెట్టించండి.

మేడమ్ స్పీకర్ః రెండవ 304 ఎవరిది?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మాది కాదు.

మేడమ్ స్పీకర్ః అయితే రేపు వస్తుంది.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః చాలా ఉన్నాయి. పొద్దున్నే వంద ఇష్యూస్ వస్తున్నాయి. వన్ పర్సంట్ కూడా చెయ్యలేకపోతున్నాము.

మేడమ్ స్పీకర్ః రేపు వస్తుందండీ. నోటీసు ఇవ్వండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః 304లో ఇష్యూ ఒకటి కాదు. వందలాది ఉన్నాయి.

మేడమ్ స్పీకర్ః రేపు ఎలవ్ చేస్తాను. నోటీసివ్వండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఈ రోజు కాలింగ్ అటెన్షన్ కూడా ఇంపార్టెంటే.

మేడమ్ స్పీకర్ః అది కూడా తీసుకుందాము.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః వైట్ కాలర్ నేరాలు పెరిగిపోతున్నాయి. ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టించండి.

మేడమ్ స్పీకర్ః ఐ విల్ కాల్ ఆఫ్టర్ జీరో అవర్. క్వశ్చన్స్ తీసుకుందాము.

ఉ. 8.50

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## మోటారు వాహనాల వేగాన్ని నియంత్రించే చెక్ పోస్టుల ఏర్పాటు

ప్రశ్న నెం. 181 (6903)

సర్వశ్రీ రమేష్ రాథోడ్(ఖానాపూర్), పల్లె రఘునాథ రెడ్డి(నల్లమడ), కాగిత వెంకట్రావు(మల్లేశ్వరం), కొండబాల కోటేశ్వర రావు(మధిర) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రంలో 50 కిలోమీటర్లకు మోటారు వాహన వేగ నియంత్రణా తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చెయాలనుకుంటున్న విషయం నిజమేనా?
ఆ) ఆ ప్రాంతాన్ని రోజంతా గస్తీ తిరిగేందుకోసం ప్రతి చెక్‌పోస్టుకు ఒక గస్తీ వాహనాన్ని సమకూర్చిన విషయం కూడా నిజమేనా?
ఇ) అయితే, వాటిని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు?

**హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్)ః**

అ) ఆ) రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, అదే విధంగా విపత్తులో వున్న పౌరులకు సకాలంలో స్పందించడానికి సంబంధించిన అన్ని విషయాల పర్యవేక్షణ, సమన్వయ పరచడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల సంస్థను ఏర్పాటు చెయ్యడం జరిగింది. దీనికి అదనంగా రోజంతా సంచార గస్తీ వంటి అనేక ఇతర చర్యల కోసం మొదటి దశలో మొత్తం 60 వాహనాలను సమకూర్చడమవుతుంది. ప్రతి వాహనం రహదారిలోని నిర్దిష్ట భాగంలో గస్తీ తిరుగుతుంది. రహదారిపై వేగంగా వెళుతున్న వాహనాన్ని వివిధ పాయింట్ల వద్ద ఆకస్మికంగా తనిఖీ చెయ్యడానికి అధునాతన పరికరాలను కూడా వారికి సమకూర్చడమవుతుంది.
ఇ) రహదారి గస్తీ వాహనాలు 2003 మార్చి ఆఖరు నాటికి సిద్ధంగా ఉంటాయి.

శ్రీ రమేష్ రాథోడ్ః మేడమ్ స్పీకర్, ఈ నేషనల్ హైవేస్, స్టేట్ హైవేస్ మీద నడిచే వాహనాల డ్రైవర్స్ మత్తు పదార్థాలు సేవించి నడపడం వల్ల యాక్సిడెంట్స్ అవుతున్నాయి. అటువంటి వారి మీద చర్య తీసుకునే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? మంత్రిగారు చెప్పిన జవాబులో 60 వాహనాలను ఈ నెలాఖరుకు సమకూరుస్తామని అన్నారు. జిల్లాల వారీగా అన్ని స్టేట్ హైవేస్, నేషనల్ హైవేస్ మీద కూడా గస్తీ ఏర్పాటు చేసే అలోచన ఉందా?

శ్రీ కొండబాల కోటేశ్వర రావుః స్పీడ్‌గా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి సంవత్సరానికి సుమారు 8 వేల మంది చనిపోతున్నారు. 30 వేల మందికి గాయాలు అవుతున్నాయి. చెక్‌పోస్ట్‌లు ఇంట్రడ్యూస్ చేశామన్నారు. స్పీడ్ చెకింగ్ అన్నారు. 60 వాహనాలను గస్తీకి ఏర్పాటు చేశామన్నారు. ఆ రకంగా మొత్తం నేషనల్ హైవేస్, స్టేట్ హైవేస్ కవర్ అయ్యేట్లు చేస్తారా? సేఫ్టీ మెజర్స్ కల్పించడం, యాక్సిడెంట్ అయిన వారిని దగ్గర హాస్పటల్స్‌లో చేర్చేలా అదనపు సౌకర్యాలు కల్పిస్తారా? ఖచ్చితంగా మార్చి నెలాఖరుకు ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను. అందుకు 60 వాహనాలు సరిపోవు కనుక ఆ సంఖ్యను పెంచాలని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః ఈ సమాజాన్ని తీవ్రంగా బాధిస్తున్న సమస్య రోడ్డు ప్రమాదాలు. ప్రతి సంవత్సరం సుమారు 30 వేల మందికి గాయాలవుతున్నాయి, 8 వేల మంది చనిపోతున్నారు. దీనిని నివారించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుందా? ప్రమాదాలు జరిగినప్పుడు ఫస్ట్ ఎయిడ్ చెయ్యడానికి సౌకర్యాలు కల్పిస్తున్నారా? రోడ్డు మీద వాహనాలు అర్ధాంతరంగా నిలబడితే, వాటిని క్రేన్ ద్వారా తొలగించే ఏర్పాటు చేస్తారా? కొన్ని సార్లు డ్రైవర్స్‌కు బదులు క్లీనర్స్ వాహనాలు నడుపుతున్నారు. చర్యలు తీసుకుంటారా?

డా. డి. శివరాం(కందుకూరు)ః ఎన్.హెచ్.5 మీద 35 కి.మి రోడ్డు మా వద్ద ఉంటుంది. ప్రతి రోజూ ఒకటి, రెండు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉదయం గం . 4 – 6 మధ్య జరుగుతున్నాయి. ఆ టైంలో కంట్రోల్ చెయవలసిన అవసరం ఉంది. మంత్రిగారు ఆలోచిస్తే బాగుంటుంది. ప్రతి 50 కి.మిలకు అంబులెన్స్ పెట్టాలి. యాక్సిడెంట్ అయితే వెంటనే తీసుకువెళ్లే అవకాశం ఉంటుంది.

శ్రీ ఆర్. సాపారావుః గతంలో మూడు సార్లు హైవేస్ యాక్సిడెంట్స్ మీద జీరో అవర్‌లోచెప్పాను. కేవలం పెట్రోలింగ్ వాహనాలు పెట్టడం వల్ల యాక్సిడెంట్స్ ఆగిపోతాయనే నమ్మకం లేదు. మూల కారణాలున్నాయి. టర్నింగ్ పాయింట్స్ వద్ద ఓవర్ టేక్ చెయ్యడం అరికట్టాలి. రేడియం స్టికర్స్ పెట్టాలి. డోపింగ్ టెస్ట్ చెయ్యడానికి చర్యలు తీసుకోవాలి. ఇది వరకు చేసిన సూచనలు అమలు చెయ్యడం లేదు. పెట్రోలింగ్ చెయ్యడం వల్ల, ఎవరికయినా యాక్సిడెంట్ అయితే, క్షతగాత్రులను హాస్పటల్‌కు తీసుకుపోవడానికి ఉంటుంది కానీ యాక్సిడెంట్స్‌ను ఆపడానికి కాదు. ఇది వరకు చేసిన సూచనలు మంత్రిగారు నోట్ చేసుకున్నారు. వాటి విషయంలో చర్యలు తీసుకోలేదు కనుక ఇప్పుడయినా పాటిస్తే, ఎక్కువ యాక్సిడెంట్స్ కాకుండా చేసే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో చర్యలు తీసుకోవాలి.

శ్రీ నోముల న ర్సింహయ్యః రోడ్డు ప్రమాదాలకు సంబంధించి 304 నిబంధన కింద చర్చించాము. ఇసుక లారీలు ఎన్.హెచ్‌లలో నడుస్తున్నాయి. స్పీడ్ లాక్ చెయ్యకపోతే రోజూ అయిదారు యాక్సిడెంట్స్ అవుతాయి. నా నియోజక వర్గంలో ప్రతి రోజూ ఈ రకంగా రెండు, మూడు యాక్సిడెంట్స్ అయినా అవుతున్నాయి. రోడ్ డివైడర్స్ పొడిగించాలి. చిట్యాల, చౌటుప్పల్, నక్రికల్‌లలో చర్య తీసుకోవాలి. నక్రికల్‌లో డివైడర్స్ పొడిగించాలని ఎన్ని సార్లు చెప్పినా అరణ్య రోదనే అయింది. ఎంత కాలంలో చేస్తారు? దీని వల్ల ఎంతో మంది చనిపోతున్నారు. భూకంపాలలో చనిపోయినట్లు చనిపోతున్నారు. డివైడర్స్ కొనసాగించి, జరిగే ప్రమాదాలను ఎన్ని రోజులలో అరికడతారు?

శ్రీ ఎం. ధర్మారావు(హన్మకొండ)ః నేషనల్ హైవేస్ మీద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. .వాస్తవం. రాత్రిపూట గం.2 – 3.30ల మధ్యన వాహనాలను నిలిపివేసే ఆలోచన ఉందా? లాంగ్ డిస్టెన్స్‌లో నడిచే వాహనాలు అది నిద్ర పట్టే సమయం కావడం వల్ల యాక్సిడెంట్స్ అవుతున్నాయి. తాగి వాహనాలు నడిపే డ్రైవర్స్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటువంటి వారి లైసెన్సులు సస్పెండ్ చేసే అవకాశం ఉందా?

శ్రీ గద్దె బాబూరావుః రాష్ట్రంలో జరిగే యాక్సిడెంట్స్‌లో 72 శాతం నేషనల్, స్టేట్ హైవేస్ మీద జరుగుతున్నాయి.
ఉ. 9.00

అధ్యక్షా, స్పీడ్ లిమిట్ చేయడానికి చెక్ పోస్టుల దగ్గర బ్లాక్ బాక్స్ పెట్టి బండి చెక్ చేయకుండా, ఆటోమేటిక్‌గా స్పీడ్ రికార్డ్ అయ్యేటట్లుగా చేసి అది వారానికొకసారి అధికారులు చెక్ చేసి, పెనాల్టి వేసే విధంగా బ్లాక్ బాక్స్ ఏర్పాట్లు చేస్తున్నారా? రెండవది ఈ నేషనల్ హైవేజ్ మీద బ్రాందీ షాపులు కాని, అక్రమంగా అమ్మేవి కాని నేషనల్ హైవేజ్‌కు కొంత దూరం పెట్టేట్లుగా, అవైలబల్ లేకుండా ఏర్పాటు చేస్తే కొన్ని యాక్సిడెంట్లు నివారించడానికి అవకాశం వుంటుంది. మూడవది నేషనల్ హైవేజ్ మీద అన్ని రకాల కార్యక్రమాలు జరుగుతున్నాయి. వాటిని కూడా నిరోధిస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. తరువాత డ్రైవర్స్ విజయవాడ నుండి గౌహతి వరకు లారీలు లోడ్లు తీసుకువెళ్తున్నాయని, ప్రతిదానికి లాంగ్ జర్నీలో వెళ్లేవాటికి ఇంట్రస్ట్ పర్మిట్స్ వున్న అన్నింటికి ఇద్దరు డ్రైవర్లు మస్ట్ అండ్ షుడ్‌గా వుండాలని ఒక చట్టాన్ని తీసుకు వస్తే బాగుంటుంది.

డా. పి. శంకర్ రావు(షాద్‌నగర్): అధ్యక్షా, గత మార్చి సెషన్స్‌లో కూడా నేషనల్ హైవేస్ మీద యాక్సిడెంట్ల విషయంలో అసెంబ్లీలో క్వశ్చన్ వచ్చింది. మొబైల్ అంబులెన్స్ విషయంలో చర్యలు తీసుకుంటామని అప్పుడు హోం మినిస్టరు గారు చెప్పారు. కాని, ఇంతవరకు ఏ చర్యలు తీసుకోలేదు. ఎప్పటివరకు తీసుకుంటారో తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు కొన్ని సూచనలు చేశారు. రమేష్ రాథోడ్ గారు 60 వెహికల్స్ ఎప్పటి లోగా ఇస్తారన్నారు, అదేవిధంగా మత్తు పదార్థాలు తీసుకునే డ్రైవర్స్ పైన ఏమి చర్యలు తీసుకుంటున్నారని అడిగారు. దానికి ఒక అనలైజ్ మేము పెట్టాము. ఆ చెకింగ్ అనేది దీంట్లో పార్ట్ క్రింద ఉంటుందని చెప్పి గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఎవరైతే మత్తు పదార్థాలు తీసుకుంటున్నారో అటువంటి వ్యక్తులకు కూడా చెక్ చేయడానికి ఎక్విప్‌మెంట్ వాళ్లకు ఇస్తామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నా ను. ఈ వెహికల్స్ మంత్ ఎండింగ్ లోపల పెట్టడం జరుగుతుంది. అయితే అన్ని డిస్ట్రిక్స్‌కి ఇవాళ హైవేజ్‌లో పెడుతున్నాము తరువాత గ్రాడ్యువల్‌గా పెట్టాలని అనుకుంటున్నాము. ఎందుకంటే డిస్ట్రిక్ట్ హైవేజ్‌లో కూడా చాలా చక్కగా అవుతుంది. ఫస్ట్ పేజ్‌లోనే at a time 60 వెహికల్స్‌ను మేము ఇంట్రొడ్యూస్ చేస్తున్నాము. అదే విధంగా కొండబాల కోటేశ్వర రావు గారు నేషనల్ హైవేస్ పైన, స్టేట్ హైవేస్ పైన సలహాలు ఇచ్చారు. అక్కడ కూడా ఎకు్కవ పెట్టాలి, ఎందుకంటే హైవేజ్ ఎక్కువగా వున్నాయని చెప్పారు . అదే విధంగా రఘునాథ రెడ్డి గారు క్లీనర్స్ కొంత మంది డ్రైవర్స్‌కి బదులుగా నడిపిస్తున్నారని చెప్పారు, ఇవి వాస్తవాలే. చెకింగ్‌లలో ఇవన్ని బయటకి వస్తాయి. అదే విధంగా మధ్యలో రిపేర్స్ కోసం వెహికల్స్ వచ్చేటప్పుడు కొన్ని రాళ్లు పెట్టడం, తరువాత వాటిని తొలగించకపోవడం ఇవన్నీ జరుగుతున్నాయి. అవి కూడా one of the reasons యాక్సిడెంట్స్ జరగడానికని తెలియజేస్తున్నాను. వాటిని నిరోధించడానికి సరైన కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పి తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, డా. శివరాం గారు నాలుగు నుండి ఆరు మధ్యలో యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని చెప్పారు. విధంగా 50 కి.మీ దగ్గర చెక్ పోస్ట్‌ని స్పీడ్ చెక్స్‌ని చేయాలని వారు సూచనలిచ్చారు. మేము దీనిని కూడా అనలైజ్ చేయించాము. వారు అన్నట్లుగా యర్లీ అవర్స్‌లో ఎక్కువ యాక్సిడెంట్లు జరుగుతున్నట్లుగా, ఆల్ డిస్ట్రిక్ట్స్‌లో జరుగుతున్నటువంటి యాక్సిడెంట్స్ పైన అనలైజ్ చేయించాము. ఏ టైంలో, ఏ వెహికల్‌లో, ఏ క్యాటగిరీ ఆఫ్ వెహికల్, ఏ ప్రదేశంలో ఎక్కువ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని సైన్‌టిఫిక్‌గా అనలైజ్ చేయించడం జరిగింది.ఆల్ డిస్ట్రిక్ట్స్ లోపల చేసిన తరువాత ఈ వెహికల్స్ ఎక్కడ పెట్టాలన్న నిర్ణయానికి వచ్చాము. అక్కడ నుండి ఆ వెహికల్స్‌కి అన్నీ కూడా పెట్రోలింగ్ పెట్టిడం, అదే విధంగా ఆర్ అండ్ బి డిపార్టుమెంటు వారికి ఎక్కడ కర్వ్స్ అన్నీ సరి చేయడానికి ,రెడ్ మార్కింగ్స్ చేయించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పి వాళ్లకు కూడా లిస్టౌట్ చేసి పంపిస్తున్నామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పాపా రావు గారు ఒవర్‌టేకింగ్, రెడ్ స్టికర్స్ పైన కొన్ని సలహాలిచ్చారు. మొన్న జరిగినటువంటి 304 అయిన తరువాత నేను అఫీషియల్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేశాను. అక్కడ వారిచ్చిన సలహాలు తీసుకోవడం జరిగిందని, దాంట్లో ఇంప్లిమెంటేషన్ షార్ట్‌లీ వస్తుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా నరసింహయ్య గారు లారీల గురించి చెప్పారు. ఈ విషయం కూడా ప్రస్తావనలో వచ్చింది. వాటి పైన కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెబుతున్నాను. చాలా వేగంగా లారీలు వెళ్లడం, అదే విధంగా ఇసుక తీసుకొని వెళ్లేడప్పుడు పైన కవర్ లేకపోవడం ఇవన్నీ కూడా చాలా యాక్సిడెంట్లకు దారితీస్తున్నాయి. త్వరలో అందరి ఎస్.పి. లకు కూడా కమ్యూనికేట్ చేస్తామని చెబుతున్నాను. వీటన్నిటికి కూడా సరైన చర్యలు తీసుకుంటామని మీ ద్వారా తెలియజేస్తున్నా ను.

అధ్యక్షా, నక్రెకల్ దగ్గర  రోడ్ డివైడర్‌ల గురించి చెప్పారు, అది కూడా నేను కన్‌సర్న్‌డ్ డిపార్టుమెంటు వారికి తెలియజేస్తానని చెబుతున్నాను. ధర్మారావు గారు 2.00 A.M. to 3.30 A.M. వరకు బ్యానింగ్ ఆఫ్ వెహికల్స్ గురించి సలహాలిచ్చారు. ఇందులో రెండు ప్రాబ్లమ్స్ మా వాళ్లు చెబుతున్నారు. ఏ టైమింగ్‌లోనైనా వాళ్లు బ్యాన్ చేసినట్లయితే మొత్తం పార్కింగ్ ప్రాబ్లమ్ అయి, హైవేస్ అన్నీ కూడా బ్లాక్ అయిపోయే ప్రమాదం వుంది. ఆ టైమింగ్ కాగానే ఇమ్మీడియేట్‌గా మనం వదిలేస్తే కనుక సడన్‌గా అన్ని వెహికల్స్ ఒకసారి బయలుదేరిన తరువాత ఇంకా ప్రమాదాన్ని పెంచుతుంది కాని ప్రమాదం అరికట్టబడదు. అది మంచి సలహా కాదేమో అని అనుకుంటున్నాను. స్పీడ్ కంట్రోల్ చేయడం తప్ప మొత్తం స్పెసిఫిక్ టైమింగ్ లోపల వెహికల్స్ బ్యాన్ చేయడం మొదలు పెడితే ఇబ్బంది కలుగుతుంది. అర్లీ యర్లీ అవర్స్ లోనే యాక్సిడెంట్లు ఎక్కువ జరుగుతాయి నేది 100% కరెక్టు because drivers అందరూ కూడా చాలా మంది నిద్రపోతూ వుంటారు. ఆ టైంలో కొద్దిగా ఇబ్బందులు వున్నాయి. కాని banning that specific time will create further problem అని మా వాళ్లు స్టడీ చేసి చెప్పారు. అందుకే అది విరమించుకున్నామని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా లైసెన్స్ క్యాన్సిలేషన్ గురించి చెప్పారు. మత్తు పదార్థాలు తీసుకునే వారి పైన చర్యలు తీసుకోవడం, ఫైన్ వేయడం, ఆ తరువాత లైసెన్స్ క్యాన్సిల్ చేయడం జరుగుతుందని చెప్పి తెలియజేస్తున్నాను. బాబూ రావు గారు స్పీడ్ లిమిట్ రికార్డర్స్ గురించి చెప్పడం జరిగింది. దానిలో ముఖ్యంగా చెక్‌పోస్ట్‌ల దగ్గర మహబూబ్‌నగర్ దగ్గర కొత్తగా ఇంట్రడ్యూస్ చేశాము. ఒక ప్రాంతం నుండి ఎంటర్ అయ్యేటప్పుడు అతనికి టైమింగ్ వేసి ఇస్తూ, నెక్స్ట్ చెక్‌పోస్ట్ దగ్గర ఆ టైం వేసినటువంటి స్లిప్ ఇవ్వాలని కండిషన్ పెట్టాము. ఎక్స్‌పెరిమెంటల్‌గా అక్కడ మొదలుపెట్టాము, దాని వల్ల యాక్సిడెంట్స్ ఆ పర్టిక్యులర్ జోన్ లోపల తగ్గుముఖం పట్టాయని మా వాళ్లు చెబుతున్నారు. గౌరవసభ్యులు కూడా మా తోబాటు అది ఇనాగ్యురేట్ చేసినప్పుడు వున్నారు. కాని, అక్కడ వీళ్లు స్లిప్స్ ఇవ్వడానికి, అది రాయడానికి రోడ్స్ పైన వెహికల్స్ అరగంట సేపు లేక గంట సేపు డిలే అవుతుందని చెప్పి ఒక కంప్లయింట్ ఇచ్చారు. ఒక చెక్‌పోస్ట్‌లో స్లిప్స్ రాయాలి, రెండవ చెక్‌పోస్ట్‌లో స్లిప్స్ ఇవ్వాలి. ఈ రెండింటి దగ్గర టైమింగ్స్ కొద్దిగా ఇబ్బందవుతుందని చెప్పారు. అందుకని స్పెషల్ చెకింగ్ ఎక్విప్‌మెంట్స్ మనకు వున్నాయి, అవి కొద్దిగా కాస్ట్‌లీగా వుంటాయి. అవి కొన్ని అయినా సరే తీసుకురావాలని అనుకుంటున్నాను. ఆ విధంగా కొన్ని ఇంపార్టెంట్ జంక్షన్స్ ముఖ్యంగా యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలలో వాటిని ప్రవేశపెట్టాలని అనుకొంటున్నాము. సోదట్, దానిని పెడితే ఆటోమేటిక్‌గా రికార్డ్ అవుతుంది. దాని పైన చర్యలు తీసుకోవడానికి అవకాశం బాగా వుంటుంది. అదే విధంగా శంకర్‌రావు గారు మొబైల్ అంబులెన్స్ గురించి అడిగారు. హైవే ప్యాట్రోలింగ్‌లో అంతర్‌భాగంగా ఇప్పుడు మేము ఇంట్రడ్యూస్ చేయబోతున్నటువంటి 60 వెహికల్స్ తోపాటుగా ఈ వెహికల్స్‌లో వున్నటువంటి వ్యక్తులకు పారా మెడికల్ ట్రైనింగ్ ఆల్‌రెడీ స్టార్ట్ చేశాము. 400 మందికి మొదట్లో ఇవ్వాలని అనుకున్నాము. ఆల్‌రెడీ 200 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఆ విధంగా వారికి అన్ని విధాలుగా ఇంటిగ్రేటెడ్‌గా ఇవ్వడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. దీని తరువాత అంబులెన్స్ పెట్టాలని అనుకుంటున్నాము. ఇంపార్టెంట్ జంక్షన్స్‌లో ఆల్‌రెడీ ప్రయివేట్ నర్సింగ్ హోంస్‌తో కూడా మాట్లాడాము. గవర్నమెంట్ హైవేస్ పైన వున్నటువంటి గవర్నమెంట్ హాస్పిటల్స్ దగ్గర కొన్ని అంబులెన్స్ ప్రొవైడ్ చేయాలని అనుకున్నాము. ఆ విధంగా అంబులెన్సెస్ వుంటాయని, ఇంతవరకు మాత్రమే ఇప్పుడున్న పెట్రోలింగ్ వెహికల్స్‌లో వీళ్లకు కూడా ఆక్సిజన్ సిలిండర్స్ లాంటివి కొన్ని ఇస్తే ఏదైనా యమర్జెన్సీలో వాడుకోవడానికి అవకాశం వుంటుందని, ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుదల

ప్రశ్న నెం . 182 ( 7076)

శ్రీమతి జి. ఉమ (తెనాలి)– గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) విద్యుత్ రంగంలో సంస్కరణలను చేపట్టిన తర్వాత, మన రాష్ట్రంలో మ్యిత్ వాడకం పెరిగిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, పెరిగిన పరిమాణం ఎంత?

**ఇంధన శాఖ మంత్రి ( కొత్తపల్లి సుబ్బారాయుడు)**

అ), ఆ) అవునండీ. 1999-2000లో మొత్తం విద్యుత్ వినియోగం 25803 మెగ యూనిట్లు వుండగా, విద్యుత్ రంగంలో సంస్కరణలు చేపట్టిన మొదటి సంవత్సరం, 2002-2003లో సంవత్సరానికి విద్యుత్ వినియోగం మొత్తం 31277 మెగా యూనిట్లకు చేరింది. సంస్కరణల తర్వాత 5474 మెగా యూనిట్ల విద్యుత్ వినియోగం పెరిగినట్లుగా నమోదయింది.
ఉ. 9.10

డా . జి . ఉమః- గౌరవ మంత్రిగారు సంస్కరణలు తరువాత విద్యుత్ వినియోగంలో పెరిగినటువంటి పరిమాణాన్ని చెప్పారు . ఈరోజు పవర్ కన్‌జంప్షన్ ఒక దేశాభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి అది ప్రధాన సూచిక. 330 కి . వా. పర్‌క్యాపిటా కన్‌జంప్షన్ వుంటే, మన రాష్ట్రంలో 510 కి . వా . వుండడం నిజంగా గర్వకారణం . ముఖ్యంగా, భారతదేశంలోనే ఎంతో నెట్‌వర్క్ ఉన్న రాష్ట్రంగా వుంది . ట్రాన్సుమిషన్, డిస్ట్రిబ్యూషన్ సెక్టారులో రిఫామ్స్‌కు పూర్వం ఎంత ఇన్‌వెస్టు మెంటు పెట్టారు? రిఫామ్స్ తరువాత ఈ సెక్టారులో ఎంత ఇన్‌వెస్టుమెంటు చేయడం జరిగింది . అలాగే, గత 7 సంవత్సరాలలో ఎన్ని సబ్ స్టేషన్స్ పెట్టారు, ఎన్ని సర్వీసు కనెక్షన్స్ వున్నాయి? ఈనాడు పెంచడం జరిగింది . దీని ద్వారా మనకు డిమాండు పెరిగినప్పటికి, లోవొల్టేజ్ ప్రాబ్లమ్ లేకుండా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఏమిటి? ఈనాడు చూస్తే, రాబోయె కాలంలో విద్యుత్ రంగంలో ఇంకా సామర్థ్యాన్ని పెంచడానికి ప్రభుత్వం తీసుక్ను చర్య ఏమిటి? ఈరోజు బెస్టు ప్రొడక్షన్ రివార్డు ఎలక్ట్రిసిటికి రావడం గర్వకారణంగా వుంది . ఎనర్జీ ఆడిటింగు జరుగుతున్నది . అది పూర్తిగా, ఎప్పుడు జరుగుతుంది? ఈ ప్రశ్న ప్రస్తుతానికి సంబంధించింది కాకపోయినప్పటికీ గ్రామస్థాయిలో ఎప్పటికి ఆడిటింగు అవలంభిస్తారు?

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డిః- మంత్రిగారు, విద్యుత్ వినియోగం పెరిగిందని చెప్పారు . దానిలో ఎటువంటి డిస్‌ప్యూట్ లేదు . వినియోగదారుల సంఖ్య పెరిగిందా? ఇంటింటికి దీపం పథకం కింద దళితవాడలకు ఫ్రీగా కంంటు ఇచ్చేది కొనసాగిస్తున్నారా? దానిని విత్‌డ్రా చేశారా? నాకున్న ఇన్‌ఫర్‌మేషన్ ప్రకారం వాటిని మొత్తం డిస్‌కనెక్టు చేశారు . మా అబ్జర్‌వేషన్ ఏమిటంటె, నిజంగా వినియోగం పెరిగింది. కాని, బాగా శ్రీమంతులుగా వున్నవారు ఎ.సి . లు వాడడం వల్ల, మిక్సీలు, వాషింగు మెషిన్స్ వాడడం వల్ల , రిఫ్రిజిరేటర్స్ వాడడం వల్ల పెరిగింది . కాని, బీదవారు, గుడిసెల్లో, పాత మిద్దెల్లో వున్న వారికి మాత్రం బల్బు లేదు . ప్రతి వూరిలో 100 -200 కనెక్షన్లు డిస్‌కనెక్టు అయ్యాయి . అది వాస్తవమా కాదా మంత్రి గారు చెప్పాలి . బీదవారు గుడిసెల్లో వుండేవారికి సంబంధించి తగ్గిందా లేదా? వ్యవసాయానికి, రైతులకు గతంలో వున్న కన్‌జంప్షన్ ఎంత? ఇప్పుడు ఎంత? గతంలో మీరు ఇస్తున్న 9 గంటలు కాకుండా 3 – 4 గంటలు మాత్రమే ఇస్తున్నారు . అల్టిమేట్‌గా రైతాంగం, బీదవారి వినియోగం వారిలో ప్రమేయం లేదు . వారిని ఎలిమినేట్ చేశారు . ఉన్నవారికి మాత్రమే ఇది చేస్తున్నారనేది వాస్తవం కాదా?

శ్రీమతి ఆర్ . శోభ (మదనపల్లి):- విద్యుత్ సంస్కరణలు చేప్టిన తరువాత, పవర్ జనరేషన్ ప్లాంట్సు చాలా వచ్చాయి . ఇంకా రావడానికి ప్రభుత్వం ఏమి చర్య చేపడుతున్నది? అలాగే, మా ప్రాంతంలో లోవోల్టేజి సమస్య చాలా అధికంగా వుంది . దీని వల్ల త్రాగునీటి సమస్యకూడా ఎక్కువగా వుంది . ఎంత కాలంలో లోవొల్టేజి సమస్యను తీరుస్తారు? ట్రన్సుమిషన్, డిస్టిబ్యూషన్ లైన్ లాసెస్ తగ్గుముఖం పట్టాయి . అది ఎంత శాతం తగ్గిందో గౌరవ మంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్ . రాజ్యలక్ష్మి (వెంకటగిరి):- విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టిన తరువాత గత నాలుగు సంవత్సరాల నుంచి విద్యుత్ వినియోగం పెరిగిన విషయం అందరికి తెలిసిందే . కాని ప్రైవేటు సంస్థలు, లాంకో 330౦ మె . వా . బిఎస్‌సిఎస్ 200 మె . వా . సింహాచలం, వగైరా 80 మె . వా . ఒరిస్సా, ఎన్‌టిపిసి 120 మె . వా . చిన్న చిన్న కంపెనీస్ వల్ల 120 మె. వా . మొత్తం 2000 మె .వా . అదనంగా సమకూరిన మాట యదార్థము కాదా? కాని, రైతులకు ఇచ్చే విద్యుత్ అదనంగా ఇవ్వకూడదని నిర్ణయం తీసుకున్న విషయం వాస్తవం కాదా? .....

శ్రీ కె. సుబ్బారాయుడు :- 1999లో సంస్కరణలు తీసుకోవడం జరిగరిది . అంతకు ముందు 7340 మె . వా . వుంటే , ఈనాడు 10,160కి పెంచడం జరిగింది . 2,820 మె . వా . రిఫామ్స్ వచ్చిన తరువాత పెంచడం జరిగింది . విద్యుత్ ఉత్పత్తి 1999 నాటికి 40,612 మెగా యూనిట్లు వుంటె, ఈనాడు 47,850 మెగా యూనిట్లు వున్నాయి . ఉత్పత్తి పెంచడం జరిగింది . వినియోగంలో 1999 నాటికి 25,231 మె గా యూనిట్లు వుంటే , ఈనాడు 31,277 మెగా యూనిట్లు వుంది . ఆ విధంగా 6,046 మెగా యూనిట్లు పెరిగింది . నాలుగు సంవత్సరాలలో ఎన్ని సబ్‌స్టేషన్సు పెరిగాయని అడిగారు? మూడు సబ్‌స్టేషన్సు కట్టాము . 220 కె వి . 17 నిర్మించాము . 132 కె .వి . సబ్‌స్టేషన్సు 32 కట్టాము . 33 కె .వి . సబ్‌స్టేషన్సు 488 నిర్మించాము .

డా . ఎం .వి . మైసూరారెడ్డి (కమలాపురం):- మేడమ్, పిడుగుకూ, పిండాకూడుకు ఒకే మంత్రంగా వున్నట్లుగా వుంది . ....

శ్రీ కె. సుబ్బారాయుడు :- అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్పుతున్నాను . ఎగ్రికల్చరు కనెక్షన్స్ గురించి నాలుగు సంవత్సరాలలో 62,292 ట్రన్సుఫారమ్స్ ఇచ్చాము . ముఖ్యంగా, శ్రీ రఘువీరారెడ్డిగారు కన్‌జంప్షన్ ఎంత, ఎక్కడ ఏవిధంగా పెరిగింది, లోయర్ కేటగిరీలో పెరిగిందా లేదా? అది బాగా శ్రీమంతుల వల్లనే పెరిగింది అన్నారు. గృహ వినియోగానికి 2,493 మెగా యూనిట్లు ఈ నాలుగు సంవత్సరాలలో పెరిగింది . ఎగ్రికల్చరుకు 2,211 మెగా యూనిట్లు పెరిగింది . దళితులకు సంబధించి గృహ కనెక్షన్లలకు సబ్సిడి ఇస్తున్నాము . వాణిజ్యంలో 5060 మెగా యూనిట్లు పెరిగాయి . ఇండ్రస్ట్రియల్‌లో 545 మెగా యూనిట్లు పెరిగింది . సబ్సిడీ ఇచ్చేటటువంటి కన్‌జంప్షన్ ఎక్కువగా పెరిగింది . శ్రీమతి శోభగారు అడిగారు – ఈనాడు చిత్తూరు జిల్లాలోగాని, రాష్ట్రం అంతటా కూడా అదనంగా సబ్‌స్టేషన్స్ ఎక్కువ చేయడం వల్ల లోవొల్టేజి లేకుండా చేయడం జరిగింది . అందుకు అన్ని చర్చలు తీసుకుంటున్నాము . ఇంటింటికి దీపం పథకంలేదు కనుక, సబ్సిడీ ఇస్తున్నాము . మీటర్లు వస్తున్నాయని తెలియచేస్తున్నాను .

డా . ఎం .వి . మైసూరా రెడ్డి:- సభ్యులు అడిగింది ఏమిటంటే , దళితవాడల్లో కనెక్షన్లు తీసివేశారు, అంధకారం చేస్తున్నారని అడిగారు . ఇంటింటికి దీపం పథకం కింద కనెక్షన్లు తీసుకున్నారు . వారికి విద్యుత్‌ను నిలిపివేస్తున్నారు . దాని గురించి చెప్పాలి? ....

శ్రీ కె. సుబ్బారాయుడు :- మీటరు సిస్టమ్ వుంది . వారికి కూడ సప్లయి చేస్తున్నాము .

(అంతరాయం )

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి :- హౌసు కమిటి వేయండి నిరూపిస్తాము .

డా . ఎం .వి .మైసూరారెడ్డి:- ప్రతి చోటా జరుగుతోంది . నా నియోజకవర్గంలో 10 దళితవాడల్లో విద్యుత్‌ను డిస్‌కనెక్టు చేశారు . అది సత్యదూరమైన మాట అంటే ఎట్లా? మంత్రిగారు ఏదైనా చర్య తీసుకుంటారా? దళితులు సర్వీసు కనెక్షన్లు తీసుకోవాలంటే చాలా కష్టం అని ఇంటింటికి దీపం పథకం కింద వారికి ఇచ్చారు . కాబట్టి, చర్య తీసుకుని ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటుకు ఆదేశాలు ఇస్తారా? అటువంటి వారికి డిస్‌కనెక్టు చేయకుండా చూస్తారా?

ఉ.9.20

శ్రీ కె. సుబ్బారాయుడు :- ఇంతకు ముందు మీటర్లు లేవు . ఇప్పుడు మీటర్లు పెట్టి పవర్ సప్లయి చేస్తున్నాము . ఎటువంటి అనుమానం లేదు .

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి :- వందలు కాదు వేల సంఖ్యలో దళిత వాడల్లో , రాష్ట్రంలో లక్షలాది దళితులకు అంతకు ముందు ఇంటింటికి దీపం పథకం కింద ఇచ్చినవి డిస్‌కనెక్టు చేస్తున్నారు . అందరికి కూడా పర్సనల్ ఎక్సుపీరియెన్స్ వుంది . దళితులు డబ్బు కట్టే పరిస్థితి లేదు . వారందరికి ఫెసిలిటి లేకుండా పోయింది . ఇప్పటికే వున్న కరువు పరిస్థితి దృష్ట్యా ఎక్కడెక్కడ అయితే డిస్‌కనెక్టు చేశారో అక్కడ రికనెక్షన్ ఇచ్చే కార్యక్రమం చేస్తారా? దళితవాడల్లో వీధిదీపాలు కూడా తీసివేశారు .

శ్రీ కె. సుబ్బారాయుడు :- అధ్యక్షా, దళితవాడల్లో ఎక్కడ కూడా వీధి దీపాలు డిస్‌కనెక్టు చేయలేదు . అటువంటిది ఎక్కడ అయినా వుంటె ప్రభుత్వ దృష్టికి వస్తే, రెక్టిఫై చేస్తాము . దళితవాడల్లో అన్నిచోట్లా పవర్ సప్లయి చేస్తున్నామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను .

డా. పి . శంకరరావు :- ఇది వాస్తవం కాదు అధ్యక్షా .....

మేడమ్ స్పీకర్ :- రెక్టిఫై చేస్తామన్నారు కదా......

డా. పి . శంకరరావు :- ప్రతి జిల్లాల్లో, ప్రతి నియోజకవర్గంలో , ప్రతి గ్రామంలో వుంది .

శ్రీ కె. సుబ్బారాయుడు:- అధ్యక్షా, పూర్వం ఇంటింటికి దీపం పథకం బదులుగా జ్యోతి పథకం ప్రారంభించడం జరిగింది . దళితులకు 240 యూనిట్ల వరకు ఫ్రీగా వుంది . వారికి రు . 1500 వరకు సబ్సిడీ ఇస్తున్నాము . ఎవరికి అన్యాయం చేయడం లేదు . దళిత వాడల్లో వీధి దీపాలు డిస్‌కనెక్టు చేయడం దరగలేదు . రాష్ట్రంలో ఎక్కడ కూడా లోయర్ కాటగిరి వారికి డిస్‌కనెక్టు చేయడం జరగలేదు .

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి :- మంత్రిగారు సభను పక్కదారి పట్టిస్తున్నారు . సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు . నేను ప్లానింగు కమిషన్ రిపోర్టు నుంచి కోట్ చేస్తున్నాను . ప్లానింగు కమిషన్, మానవ అభివృద్ధి

పథకం ప్రకారం షెడ్యూలు కులాలకు చెందిన గ్రామస్థాయిలో, ఆంధ్రప్రదేశ్‌లో 24.17 శాతం వరకు వుందని ఇచ్చారు . కనెక్షన్లు ఇచ్చారు . మహరాష్ట్రలో 58.68 శాతం, మధ్యప్రదేశ్‌లో 48.74 శాతం, కర్నాటకలో 33.56 శాతం, తమిళనాడులో 30.91 శాతం వరకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు . అలాగే, షెడ్యూల్డు ట్రైబ్సుకు సంబంధించి గృహాలకు విద్యుత్ కనెక్షన్లు ఆంధ్రప్రదేశ్‌లో 13.22 శాతం, మహరాష్ట్రలో 46.63 శాతం, కర్నాటకలో 31.42 శాతం, తమిళనాడులో 30.31 శాతం, మధ్యప్రదేశ్‌లో 28.49 శాతం ఇచ్చారు . ఇంతకు ముందు వున్న కనెక్షన్లు కూడా తీసివేసిన విషయం , నూటికినూరుపాళ్లూ యధార్థం .ఆ ప్రాంతంలో స్ట్రీట్ లైట్లు తీసివేయడం జరిగింది . ఏమైనా అనుమానం వుంటె, హౌసు కమిటి వేయండి?

శ్రీ కె. సుబ్బారాయుడు :- మేడమ్, వేసినటువంటి ప్రశ్న ఒకసారి శ్రీ రాజశేఖర రె డ్డిగారు చూసుకుంటె మంచిది . వేరేరకమైన ఇన్‌ఫర్‌మేషన్ అడగాలంటే,..... నేను కూడా రెండు గంటలు చెప్పగలను . దానికి కూడా ఇబ్బంధి లేదు . ప్రశ్నకు సంబంధించిన సమాధానం ఇవ్వడం సభాసంప్రదాయం . ఈనాడు ఆంధ్రరాష్ట్రంలో ఎక్కడ కూడా లోయర్ కాటగిరి వారికి అన్యాయం జరగడం లేదు . గతంలో ఇంటింటి దీపం పథకం వుండేది . ఆల్టర్‌నేటివ్‌గా కుటీర్ జ్యోతి స్కీము వుంది . 2001-2002లో కనెక్షన్లు ఇవ్వడానికి ఏర్పాటు చేయడం జరిగింది . 1500 సబ్సిడీ ఇస్తున్నాము . ఫ్రీగా వుంటుంది . ఆ విధంగా ముందుకు వెళ్తున్నాము . ఎస్‌సి వారికి కొంత వరకు సబ్సిడీ ఇచ్చి అన్ని రకాలుగా ఆదుకొంటున్నాము . ఎక్కడ కూడా డిస్‌కనెక్టు చేయడంగాని, స్ట్రీట్ లైట్సు డిస్‌కనెక్టు చేయడం జరగడం లేదు . చిన్న గ్రామ పంచాయతీలలో కుడా పవర్ సప్లయి చేస్తున్నాము . రాష్ట్రంలో ఎక్కడ కూడా స్ట్రీట్‌లైట్లను డిస్‌కనెక్టు చేయడం లేదని తెలియచేస్తున్నాను .

(అంతరాయం )

డా. పి . శంకరరావు :- మేము ప్రూవ్ చేస్తాము . మీరు హౌసు కమిటి వేయండి? త్రాగు నీటికి కూడా ఇబ్బంధి వుంది .

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రిగారి సమాధానానికి నిరశిస్తున్నాము . ముఖ్యమంత్రిగారు 11 లక్షల కుటుంబాలకు ఫ్రీగా ఇస్తున్నామన్నారు . ....

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు పూర్తిగా సత్యదూరమైన విషయాలు అసెంబ్లీకి ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు . వినియోగం పెరిగింది . కాని, బీదవారికి సంబంధించి వినియోగం తగ్గిపోయింది . దళిత వర్గాలు, బలహీనవర్ణాలకు సంబంధించి గృహ సంబంధం అయిన కనెక్షన్లను డిస్‌కనెక్టు చేయడం జరిగింది . గ్రామ పంచాయతిలో వీధి దీపాలు వేయాలన్నా మైన్ లైను వుండదు . అందుకని దళితవాడలకు, బలహీన వర్గాలకు సంబంధించిన గృహాలకు డిస్‌కనెక్టు చేస్తున్నందుకు, రైతంగాకి కరెంటు ఇంతకు ముందు ఇస్తున్నదానికంటే తక్కువ ఇస్తున్నారు . పూర్తిగా డిస్‌కనెక్టు చేస్తున్నారు . దీనికి నిరసనగా కాంగ్రెసు పార్టీ స్ట్రాంగ్‌గా ప్రొటెస్టు చేస్తున్నది .
ఉ.9.30

## కొత్త విద్యుత్ కనెక్షన్ల మంజూరు

ప్రశ్న నెం.183(5903-క్యూ)

సర్వశ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, శ్రీమతి పి. సబిత ఇంద్రా రెడ్డి(చేవెళ్ల), శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్), శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి(బాలకొండ) – గౌ. ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) ఎ .పి. ట్రాన్స్‌కో కొత్త కనెక్షన్లను సమకూర్చడంలో చుట్టుప్రక్కల మునిసిపాలిటీల నివాసులను వేధిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే ఈ విషయలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి?

**ఇంధన శాఖ మంత్రి (శ్రీ కె. సుబ్బారాయుడు ):**

అ)లేదండీ
ఆ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. నాగేందర్ : మేడమ్ స్పీకర్, గౌ.మంత్రిగారు మేము అడిగిన మొదటి ప్రశ్నకు లేదు, రెండవ ప్రశ్నకు ఉత్పన్నం కాదని చెప్పారు. ఈ మధ్య కాలంలో జన్మభూమి పేరిట హైదరాబాద్ సిటీలో గాని, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో గాని కొత్త కనెక్షన్స్ తీసుకోండి, ఎందుకంటే పవర్ పిల్ఫరేజ్ జరుగుతున్నది కాబట్టి మీ ఇళ్లకు మీటర్లు ఉండాలని చెప్పి, హైదరాబాద్‌కు చెందిన మంత్రులు శ్రీనివాసయాదవ్‌గారు, విజయరామారావుగారు కొత్త మీటర్లు పెట్టించారు. నేను తమరి ద్వారా మంత్రిగారిని కోరేది, ఈ కొత్త కనెక్షన్స్ పేరు మీద కోట్లాది రూపాయాలు పెట్టి మీటర్లను కొనుగోలు చేశారు. అందులో అవకతవకలు జరిగినట్లుగా ప్రభుత్వ దృష్టికి ఏమైన వచ్చిందా? హైదరాబాద్ సిటీలోనే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల కొత్త మీటర్లు కొనుగోలు చేయాలని ఒక ప్రతిపాదన చేసినట్లుగా కూడ మా దృష్టికి వచ్చింది. ఈ మీటర్లను మీరు ఎప్పుడు కొనుగోలు చేశారు ? వీటి గురించి ఈ మధ్య కాలంలో కొన్ని పత్రికల్లో కూడ మేము చూడటం జరిగింది.......

(క్వశ్చన్‌కు , గౌ.సభ్యులు అడిగే దానికి సంబంధం ఏమిటని ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం )

పైనా మీటర్లు కొనుగోలు చేశారు. ఇప్పుడే సోదరిమణి ఉమ గారు కూడ ఎలక్ట్రిసిటీ రిఫామ్స్ గురించి చెప్పారు. ఈ రిఫామ్స్‌ద్వారా మనకు రెవిన్యూ పెరగాలి. ఆ ఉద్దేశ్యంతోనే రిఫామ్స్ తీసుకొని వచ్చారు.....

(అంతరాయం )

నేను తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది, హైదరాబాద్ సిటీకి సంబంధించి 98 వేల మీటర్లు కొనుగోలు చేయాలని ప్రతిపాదనలు తయారుచేశారు. అందులో ఇప్పటికే 30 వేలు కొనుగోలు చేశారు. అయితే వాటిని ఢిల్లీలోని క్యాపిటల్ మీటర్ అనే సంస్థ ద్వారా సబ్ స్టాండర్డ్ మీటర్లు కొనుగోలు చేసినట్లుగా మా దృష్టికి వచ్చింది. దీని గురించి ముఖ్యమంత్రిగారికి కూడ ఒక రిప్రజెంటేషన్ ఇచ్చాం . దాని మీద గౌ.ముఖ్యమంత్రిగారు, ఎందుకంటే వారు కూడ ఇప్పుడు హౌజ్‌లో ఉన్నారు కాబట్టి, ఏమి చర్య తీసుకొన్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. మీరు రిఫామ్స్‌తీసుకొని వచ్చారు, కాని దాని వల్ల మనకు రెవిన్యూ పెరగలేదు.

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, నాగేందర్‌గారు వేసినటువంటి ప్రశ్న వేరు, సప్లిమెంటరీలో అడుగుతున్నది వేరు. మీటర్లు ఎక్కడ కొనుగోలు చేశారు, ఎప్పుడు కొనుగోలు చేశారు, ఎలా కొన్నారు అని అడిగారు. వారు కరెక్టుగా క్వశ్చన్ వేస్తే పూర్తి స్థాయిలో సమాధానం చెప్పడానికి మేము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నాం . అయినా కాని, అవసరాన్ని బట్టి కావాలంటే లక్ష, పది లక్షల మీటర్లు అయినా కొనుగోలు చేస్తాం . అయితే నిబంధనలకు లోబడే , అవసరాన్ని బట్టే మీటర్లు పర్చేజ్ చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను. హైదరాబాద్ సిటీకి ఆనుకొని ఉన్న మున్సిపాల్టీలు ఏవైతే ఉన్నాయో, అక్కడ 7016 కనెక్షన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. అందులో 4800 కనెక్షన్స్, కంజూమర్స్ అప్లికేషన్స్ పెట్టుకొని, డబ్బులు కట్టకపోవడం వల్ల

పెండింగ్‌లో ఉన్నాయి. మిగతా 3 వేల కనెక్షన్స్‌కు సంబంధించి లైన్స్ వేసే కార్యక్రమం జరుగుతున్నది. ఇందులో ఎక్కడా జాప్యం లేదని కూడ గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ నంబర్ .....

శ్రీ డి. నాగేందర్ : మేడమ్ ఇది చాల ఇంపార్టెంట్. ట్రాన్స్‌కో వాళ్లు ఎట్లా హరాస్ చేస్తున్నారో చెపుతానమ్మా !

మేడమ్ స్పీకర్ : ప్రశ్నకు సంబంధించి అడగండి. వేరేది అడుగుతారేందుకు? మీకు 304, రూల్ 74 కావాలా వద్దా ?

శ్రీ డి. నాగేందర్ : మేడమ్ స్పీకర్, హైదరాబాద్ సిటీలో కాని, రాష్ట్ర వ్యాప్తంగా గాని కొత్త కనెక్షన్స్ పేరు మీద మీటర్లు అమర్చారు. అయితే వాటిలోని రీడింగ్ చాల స్పీడ్‌గా తిరిగి అధిక మొత్తంలో బిల్లులు వస్తున్నాయి. కరెంట్ షాక్ కన్నా, మీటర్ షాక్ ఎక్కువగా ఉంది. 100 కనెక్షన్స్ ఇస్తే, అందులో 50 శాతం డిస్‌కనెక్టు అయ్యాయి. దానికి కారణం ఏమిటి? అంతేకాకుండా ట్రాన్స్‌కో వాళ్లు హైదరాబాద్ సిటీలో ముఖ్యంగా ఓల్డ్‌సిటీలో రాత్రిపూట వేళాపాళ లేకుండా ఇళ్ల మీద రేయిడ్ చేస్తున్నారు. ఇంట్లో కేవలం స్త్రీలు ఉన్నా కూడ ఆ ఇళ్ల మీద కూడ రాత్రిపూట రేయిడ్ చేసి, హరాస్ చేస్తున్నారు. కావాలంటే ఆ బాక్స్‌లో ఆఫీసర్స్ ఉన్నారు, వారిని కనుక్కోమనండి మేడమ్. ఈ విధంగా దాడులు చేస్తూ, ఉద్రిక్త వాతావరణం సృష్టిస్తున్నారు ట్రాన్స్‌కో వాళ్లు . తప్పుడు మీటర్లు ద్వారా వచ్చిన అధిక మొత్తాల బిల్లులకు సంబంధించి మీరు ఏదైన సబ్సిడీ ఇస్తారా? అటువంటి వినియోగదార్లకు మీరు ఏమైన ఎగ్జంప్షన్ ఇస్తారా?

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, థెఫ్ట్ విషయంలో ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎందుకంటే థెఫ్ట్ విషయంలో మనం ఏ మాత్రం కాంప్రమైజ్ అయినా ఆ భారం రియల్ కంజూమర్స్ మీద పడుతుంది . కాబట్టి అటువంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకే ఆంధ్ర రాష్ట్రంలో ఏ జిల్లాలో అయినా, ఏ మారుమూల ప్రాంతం అయినా, ఈ థెఫ్ట్‌ను కంట్రోల్ చేసేందుకు ఖచ్చితమైన చర్యలు తీసుకొంటున్నాం .

మీటర్ల విషయంలో ఖచ్చితంగా చెపుతున్నాం మీకు ఏదైన మీటర్ల పని విషయంలో అనుమానం ఉంటే మా ల్యాబ్ ఉంది, అందులో టెస్ట్ చేయించుకోవచ్చు . అందులో మీటర్లు తప్పుగా ఉన్నట్లుగా తేలితే ఆల్టర్‌నేటివ్ మీటర్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం . అంతేతప్ప, మొత్తం మీటర్లే సబ్ స్టాండర్డ్ అని చెప్పడం సబబు కాదు. ఆ విధంగా చెప్పి, ప్రజల్ని మభ్యపరచడం సమంజసం కాదు. ఈ రోజున క్వాలిటీ మీటర్లనే సప్లయ్ చేస్తున్నాం .

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ నంబర్ .....

శ్రీ డి. నాగేందర్ : అవకతవకలు జరిగినట్లుగా ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చాం . సబ్ స్టాండర్డ్ మెటీరియల్ పర్చేజ్ చేస్తున్నారని చెపితే, వారు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు.

**Madam Speaker : Question No. 184 ( 7290 ) is postponed at the request of the Member.**

ఉ. 9.40

## మార్కెట్ కమిటీల కొనుగోళ్లలో అవకతవకలు

ప్రశ్న నెం. 185(5972)

శ్రీ కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)- గౌ.మార్కెటింగ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ)రాష్ట్రంలోని వివిధ మార్కెటు కమిటీల వినియోగానికి 1998-99 లో టార్పాలిన్లు, జనరేటర్ల కొనుగోలులో జరిగిన అవకతవకలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయా? అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?
ఆ)సదరు కొనుగోళ్లలో సుమారు రూ. 62.00 లక్షల ప్రజా నిధులను ఉన్నత అధికారులు స్వాహా చేసిన విషయం వాస్తవమేనా?
ఇ) ఒరిజినల్ ఫైల్ నంబరు ఆర్‌సి IV (3) 591/ 98 కనిపించకుండా పోయిన విషయం కూడ వాస్తవమేనా?
ఈ ) కొనుగోళ్లు చేసిన ఆంధ్ర టెక్స్‌టైల్ కంపెనీ ఒక బోగస్ కంపెనీ అనే విషయం ప్రభుత్వానికి తెలుసా?
ఉ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ డి. ఆంజనేయులు ):**

అ)అవునండీ . అవినీతి నిరోధక శాఖ ఈ విషయంలో దర్యాప్తు చేస్తున్నది. శాఖీయ విచారణను కూడా నిర్వహించడం జరుగుతున్నది.ఆ)అవినీతి నిరోధక శాఖ నుండి నివేదిక అందిన తరివాత, శాఖీయ విచారణ కూడా ఖరారు అయిన తరువాత వాస్తవంగా దుర్వినియోగం చేసిన మొత్తం తెలియవస్తుంది.
ఆ)అవినీతి నిరోధక శాఖ నుండి నివేదిక అందిన తరివాత, శాఖీయ విచారణ కూడా ఖరారు అయిన తరువాత వాస్తవంగా దుర్వినియోగం చేసిన మొత్తం తెలియవస్తుంది.
ఇ) అవునండీ
(ఈ )లేదండీ
ఉ) ఆంధ్ర టెక్స్‌టైల్ కంపెనీ ప్రొప్రైటర్ శ్రీ రాజేష్ పై సైఫాబాద్ స్టేషన్ హవుస్ అధికారికి ఒక పోలీసు ఫిర్యాదును దాఖలు చేశారు. ఇది దర్యాప్తులో ఉంది.

డా. కె. లక్ష్మణ్ : మేడమ్ స్పీకర్, మంత్రిగారు చాల నిజాయితీగా అవినీతి జరిగిందని ఒప్పుకున్నందుకు వారిని అభినందిస్తున్నాను. ఫైల్ కూడ మిస్ అయిందని వారు ఒప్పుకున్నారు. సంస్థ యజమాని మీద కూడ పోలీసు కేసు రిజిస్టర్ చేసినట్లు చెప్పారు. అయితే సంబంధిత అధికారులపై ఇంతవరకు ఏమైన చర్య తీసుకున్నారా? విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దర్యాప్తు జరుపుతున్నది, దర్యాప్తు పూర్తి అయి, నివేదిక వచ్చాక పూర్తి స్థాయిలో చర్యలు తీసుకొంటామని మంత్రిగారు చెపుతున్నారు. కాని ప్రైమాఫేసీగా అవినీతి జరిగిందని మంత్రిగారే ఒప్పుకున్నారు కాబట్టి, సంబంధిత అధికారులపై చర్య తీసుకోవచ్చు . టార్పాలిను, జనరేటర్ కొనుగోళ్లలో దాదాపు 60 లక్షల రూ.ల పైగా అవినీతి చోటు చేసుకున్నది. అదే విధంగా ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్‌కు చెందిన లెటర్‌ను మార్కెటింగ్ శాఖ కమీషనర్ కార్యాలయంలోని అధికారులు ట్యాంపర్ చేసినట్లుగా మంత్రిగారు కూడ చెపుతున్నారు. వారు అన్ని విషయాలు కూడ ఒప్పుకున్నారు. ఇంత పెద్ద ఎత్తున కుంభకోణం జరిగితే మార్కెటింగ్ శాఖాధికారుల మీద చర్య తీసుకోకపోవడం సబబేనా ? కాబట్టి మంత్రిగారు వెంటనే సంబంధిత అధికారులను సస్పెండ్ చేసి, దర్యాప్తును పూర్తి స్థాయిలో జరిపించి, వారి మీద యాక్షన్ తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి. ఆంజనేయులు : గౌ.సభ్యులు అడిగినట్లుగా, 1998-99 సంవత్సరంలో 38 మార్కెటింగ్ కమిటీలో 1771 టార్పాలిన్లు కొనడం జరిగినది. వీటిలో 867 టార్పాలిన్లు అధిక ధరలతో కొనుగోలు చేసినట్లు ఆరోపణలు వచ్చినవి.

దీనిపై మార్కెటింగ్ శాఖ వారు ఎ.సి.బి. వారిని సమగ్రంగా దర్యాప్తు జరపవలసిందిగా కోరియున్నారు.

ఎ.సి.బి. వారి ఎఫ్.ఐ.ఆర్. నందు 867 టార్పాలిన్లు కొనుగోలుకు మార్కెటింగ్ శాఖ అధికారులు అధిక రేట్లతో రూ. 75,17,477 చెల్లించిన కారణముగా ప్రభుత్వానికి సుమారు రూ. 44,76,967 నష్టము వచ్చినట్లు తెలియచేసి యున్నారు.

దీనికి సంబంధించి సి.ఆర్. నంబరు 7 / ఎసిబి – సిఆర్ 2001 క్రింద కేసును తేది 22-11-2001న ఎ.సి.బి. వారు రిజిస్టరు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. తుది నివేదిక అందిన తరువాతనే ప్రభుత్వమునకు వచ్చిన నష్టాన్ని నిర్ధారణ చేయగల్గుతాము .

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం 6 కమిటీలలో జనరేటర్ల కొనుగోలులో అవకతవకలు జరిగినట్లు తెలియచున్నది. సుమారు రూ. 12,78,000 అధికముగా చెల్లించినట్లు ఫిర్యాదు కలదు. ఈ విషయంలో కూడా ఎ.సి.బి. వారు దర్యాప్తు జరుపుతున్నారు. తుది నివేదిక అందిన తరువాతనే ప్రభుత్వమునకు వచ్చిన నష్టమును నిర్ధారణ చేయగల్గుతాం .

ఎఫ్.ఐ.ఆర్.లో ఆ సంబంధిత మార్కెట్ కమిటీ సెక్రటరీలను, ఆనాటి మార్కెటింగ్ శాఖ కమీషనర్ కార్యాలయములో పనిచేయచున్న సంబంధిత అధికారులను అపరాదుల ఆఫీసర్స్‌గా పేర్కొనడం జరిగింది.

కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ వారు తమ లేఖ నంబరు లెటర్ నం .29/2/8/044/0444/ఎఫ్‌డి, తది 03-06-1998 మార్కెటింగ్ శాఖ సంచాలకుల వారిని లోకల్ ఎస్.ఎస్.ఐ. యూనిట్స్ ద్వారా టార్పాలిన్లు కొనవలసినదిగా సూచించారు.

కాని ఈ ఉత్తర్వులను మార్కెటింగ్ శాఖ కమీషనర్ కార్యాలయం నుండి ఇతర కార్యాలయాలకు పంపునపుడు చివరి పేరా నందు ఆంధ్రా టెక్స్‌టైల్స్ ప్రూఫింగ్ అండ్ వాక్స్ కాండిల్స్ ఇండస్ట్రీస్ వారికి ప్రాధాన్యత ఇవ్వవలసినదిగా సూచిస్తూ తప్పుడు విధంగా ఆదేశములను పంపడమైనది. దీనికిబాధ్యుడని తలచి మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు శ్రీ జి. రమణరావును తేది 10-10-2002 న సస్పెండ్ చేయడంజరిగింది.

ఇదే కాకుండా డిపార్టుమెంట్‌లోని సీనియర్ అధికారి ద్వారా సమగ్రమైన విచారణ జరుగుచున్నది.

కనిపించకుండా పోయిన ఒరిజినల్ ఫైల్ నంబరు ఆర్‌సి. IV (3) 591/98 నందు కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నుంచి వచ్చినటువంటి లేఖను మార్కెటింగ్ శాఖ కమీషనర్‌గారి ఎండార్సుమెంట్‌తో సమాచారము కొరకు అన్ని మార్కెటింగ్ కమిటీలకు తెలియచేసిన కాపీ మాత్రమే ఉన్నది. టార్పాలిన్లు కొనుగోలుకు సంబంధించి పూర్తి వివరములన్నియు ఇతర ఫైళ్లలో భద్రముగా ఉన్నవి. వాటిని ఎసిబి వారికి దర్యాప్తు కోసం పంపడం కూడా జరిగినది.

కావును పై ఫైలునకు అంత ప్రాధాన్యత లేదని గౌ.సభ్యులకు తమ ద్వారా తెలియచేస్తున్నాను.

అయినప్పటికీ ఆ ఫైలు పట్ల నిర్లక్ష్య వైఖరి చూపిన సంబంధిత సహాయ సంచాలకులు శ్రీ జి. రమణారావును సస్పెండ్ చేయడం జరిగినది.

ఆంధ్రా టెక్స్‌టైల్ కంపెనీ ప్రొప్రయిటరుగా చెప్పుకోబడిన శ్రీ రాజేష్‌పై సైఫాబాద్ స్టేషన్ హౌస్ అధికారికి ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసును నమోదు చేయడం జరిగింది. క్రైం బ్రాంచి వారు ఈ విషయమై దర్యాప్తు జరుపుతున్నారు.

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ వారు కూడా వారి యొక్క ప్రాథమిక నివేదికను తేది. 30-06-2000 న సమర్పించియున్నారు. దీని ప్రకారం మెసర్స్ ఆంధ్రా టెక్స్‌టైల్స్ ప్రూఫింగ్ ఇండస్ట్రీ, కడప వారు ఎస్. ఎస్.ఐ. రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ 1994 నుండు పొందినట్లుగా ఆ తరువాత ఆ ఇండస్ట్రీ మూతబడినట్లుగా తెలియచున్నది.

ఎసిబి నుండి తుది నివేదిక అందిన వెంటనే బాధ్యులైన ఏ స్థాయి అధికారులపైనైనా కఠిన చర్యలు తీసుకొనబడునని తెలియచేయుచున్నాను.

డా.కె. లక్ష్మణ్ : మంత్రిగారు చాల స్పష్టంగా సమాధానం ఇచ్చారు. 60 లక్షల రూ.లు పైగా ఇందులో కుంభకోణం జరిగిందని వారే ఒప్పుకున్నారు. అయితే ఎసిబి వారి పూర్తి స్థాయి నివేదిక వస్తే గాని మేము చర్యలు తీసుకోలేమని చెపుతున్నారు. 1999 లో ఫైల్ మిస్ అయింది. అంటే దాదాపు అయిదు సంవత్సరాలు కావస్తుంది. ఇంకా ఈ దర్యాప్తు ఎన్ని రోజులు కొనసాగుతుంది? నామమాత్రంగా అధికారిని సస్పెండ్ చేయడం కాదు, ఉన్నతాధికారులు కూడ ఇందులో లెటర్‌ను ట్యాంపర్ చేసినట్లుగా ఉంది. వలానా కంట్రాక్టరేకు ఇవ్వాలని లెటర్ మారుస్తూ, ట్యాంపరింగ్ చేశారు. అటువంటి వారి మీద ఎటువంటి యాక్షన్ తీసుకొంటారు?

శ్రీ డి. ఆంజనేయులు : లెటర్ ట్యాంపరింగ్‌కు పాల్పడిన అధికారిని సస్పెండ్ చేయడం జరిగింది. ఎసిబి వారి రిపోర్టు రాగానే బాధ్యులైన వారి మీద తగు చర్యలు వెంటనే ప్రభుత్వం తీసుకోవడం జరుగుతుంది.

## పశ్చిమ గోదావరి జిల్లా, జల్లేరు నది డ్యాం లీకేజీకి మరమ్మత్తులు

ప్రశ్న నెం.186 (7344)

శ్రీ వంకా శ్రీనివాసరావు(పోలవరం) - గౌ. భారీ , మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం నియోజకవర్గం దోరమామిడి వద్ద జల్లేరు నది డ్యామ్‌కు గండ్లు ఏర్పడటం వల్ల డ్యాం నుండి నీరు ఎక్కువుగా కారిపోతున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, సదరు గండి మరమ్మతు ఎప్పటిలోగా పూర్తయి, నీటి లీకేజిని అరికట్టడమవుతుంది?

**భారీ, మధ్యతరహా సాగు నీటి శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి ):**

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(అనుబంధ ప్రశ్నలు లేవు)

## హైద్రాబాద్ పౌరులకు గుర్తింపు కార్డులు

ప్రశ్న నెం. 187(6309)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు), ఆనం రామనారాయణ రెడ్డి (రాపూరు)- గౌరవనీయులైన పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలిపెదరా:

అ)హైదరాబాద్ నగరంలోని పౌరులకు గుర్తింపు కార్డులను జారీ చేసేందుకు చర్యలను తీసుకొనే విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, దానిని రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు విస్తరింపచేయడం జరుగుతుందా?

**పురపాలక శాఖ మంత్రి (శ్రీ బి. వి. మోహన్ రెడ్డి ):**

అ) అవునండీ . హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ వారు ఓటర్లకు మాత్రమే ఫోటో గుర్తింపు కార్డులను జారీ చేస్తున్నారు .
ఆ) అవునండీ. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం, కలెక్టర్ల ద్వారా అన్ని జిల్లాల్లో ఓటర్లందరికీ ఫోటో గుర్తింపు కార్డులను జారీ చేయడం జరుగుతున్నది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : నమాస్కారం అమ్మా . అధ్యక్షా, నేను ఐడెంటిటీ కార్డ్స్ గురించి అడిగాను. మీరేమో ఓటర్ల గుర్తింపు కార్డుల గురించి చేస్తున్నామని చెపుతున్నారు. అది కూడ సెంట్రల్ ఎలక్షన్ కమీషన్ వారి నేతృత్వంలో జిల్లా కలెక్టర్ల ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు. మీరు పత్రికల్లో ప్రకటలను కూడ ఇచ్చి ఉన్నారు. బయో మెట్రిక్ మల్టీ పర్పస్ కార్డులు ఇస్తామని చెప్పారు. ఇందులోనే డ్రైవింగ్ లైసెన్సు, ఎలక్ట్రిసిటీ, బ్లడ్ గ్రూప్ వివరాలను పొందుపరచడమే కాకుండా, వాటికి శాంత్రిభద్రతలను కాపాడే విషయంలో కూడ ప్రాధాన్యత ఇచ్చి ఇష్యూ చేస్తామని చెప్పారు. మైక్రో ప్లానింగ్‌లో ఈ బయో మెట్రిక్ కార్డుల కొరకు ం 7 కోట్ల 2 లక్షల మంది నమోదు అయి ఉన్నారని మొన్నటి జన్మభూమి సందర్భంగా చెప్పడం జరిగింది. ఈ మల్టీ పర్పస్ కార్థుల్లో ఇంటిపన్నుతో సహా వివరాలు పొందుపరిచి కార్డులు ఇస్తారా? ఎందుకంటే ఇప్పుడు ఎలాగూ తెల్ల రంగు కార్డులు, గులాబి రంగు కార్డులు లేవు . తెల్లవి వాడిపోయాయి, గులాబి రంగు వెలిసి పోయి తెల్లరంగు అయిపోయింది. అటువంటి పరిస్థితుల్లో ఐడెంటిటీ కార్డ్సు లేకుండా పోయాయి. కాబట్టి ఇటువంటి మల్టీ పర్పస్ కార్డులను మున్సిపాల్టీల స్థాయి వరకు ఇవ్వవల సిన అవసరం ఉంది. దాని గురించి కూడ మీరు పత్రికల్లో ప్రకటనలు ఇచ్చి ఉన్నారు. అదే విధంగా ఇప్పుడు మీరు ఎలక్టోరల్ రోల్స్ గురించి చెప్పారు. వీటిని సరిగ్గా నిర్వహించడం లేదు. ఈ కార్యక్రమాన్ని ప్రతి స్కూల్‌లో పెడుతున్నారు. అసలే స్కూల్స్‌ల్లో రూమ్స్ ఉండవు. అటువంటి పరిస్థితుల్లో ఈ పని కోసం ఒక రూమ్‌ను ఆక్యుపై చేస్తున్నారు, పిల్లలను బయట కూర్చోపెడుతున్నారు. కాబట్టి ఖర్చులో ఖర్చు, పనిలో పని బయో మెట్రిక్ కార్డులను కూడ కనీసం టౌన్‌ల వరకు ఇష్యూ చేసే అవకాశం ఉంది. కాబట్టి అటువంటి ప్రయత్నం మీరుం చేయబోతున్నారా? ఎప్పటిలోగా బయో మెట్రిక్ మల్టీ పర్పస్ కార్డులను ఇవ్వబోతున్నారు?
ఉ.9.50

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి: హైదరాబాదులో పౌర గుర్తింపు కార్డులను జారీ చేసేందుకు చర్యలు తీసుకున్న విషయం వాస్తవమా అని అడిగారు.నేను గమనించింది ఎన్నికల గుర్తింపు కార్డులనే విషయం . పౌర గుర్తింపు కార్డులకు సంబంధించిన సమాచారం నా దగ్గర లేదు. ప్రత్యేక ప్రశ్న వేస్తే ప్రభుత్వం జవాబిస్తుంది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, నాకు జవాబు రాలేదు.

మేడమ్ స్పీకర్: ఆయన దగ్గర సమాచారం లేదు. మీరు ఎంత అడిగినా ఇంతకు మించి జవాబు రాదు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి:అమ్మా, నేను పౌర గుర్తింపు కార్డులను గురించి అడిగాను. వారు పొరబాటు చేశారేమో నాకు తెలియదు. క్వశ్చన్ చూడండమ్మా. నేను ఐడెంటిటీ కార్డులను గురించి అడిగాను. ఓటర్స్ గుర్తింపు కార్డులను గురించి నేను అడగలేదు. వారు సమాచారం తెప్పించుకోనట్లుగా వుంది. హోం మంత్రిగారు జవాబు చెప్పడానికి సిద్ధంగా వున్నట్లుంది. బయోమెట్రిక్ కార్డులను గురించి హోం శాఖ మంత్రిగారు చెబితే బాగుంటుంది.

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి: వారు జంటనగరాల పౌరులకు సంబంధించి గుర్తింపు కార్డులను గురించి అడిగారు. అది ప్రభుత్వ పరిశీలనలో వుంది. వేరే ప్రశ్న వేస్తే తప్పకుండా జవాబు చెబుతాను. బయోమెట్రిక్ సిస్టం పరిశీలనలో వుంది.

శ్రీ ఆనం . వివేకానందరెడ్డి: హోం మినిష్టర్ గారు రెడీగా వున్నారు. హి కెన్ ఆన్సర్.

Sri T. Devendar Goud: It is under consideration. That much I can say.

## ఎక్సైజ్ కానిస్టేబుళ్ల పదవుల భర్తీ

ప్రశ్న . నెం . 188(7362)

సర్వశ్రీ జె. బాబాజీరావు(గోపాలపురం), కె. హరిబాబు(విశాఖపట్నం), అయ్యాజీ వేమ, మానేపల్లి(నగరం), కె. సత్యనారాయణ(సంగారెడ్డి) –గౌరవనీయులైన మద్య నిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో ఎక్సయిజ్ కాన్‌స్టేబుల్స్ పదవులు అధిక సంఖ్యలో ఖాళీగా వున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే ఆ పదవులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం తీసుకునే చర్య ఏమిటి?

**మద్య నిషేధం, ఆబ్కారీ శాఖమంత్రి ( శ్రీ టి . సీతారాం ):**

అ) అవునండీ.
ఆ) కానీ విధానంలోని మార్పు దృష్ట్యా, భర్తీ చేసే విషయంలో పై ఖాళీలను భర్తీ చేయరాదని నిర్ణయించడమయింది.

శ్రీ జె. బాబాజీరావు: అధ్యక్షా, తమ ద్వారా మంత్రివర్యులను అడుగుతున్నాను. రాష్ట్రంలో ఎక్సయిజ్ కాన్‌స్టేబుల్స్ శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ ఎంత? ఎపియస్‌పి కాన్‌స్టేబుల్స్ పోస్టులు ఈ శాఖలో ఎన్ని వున్నాయి? ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్‌లోని కాన్‌స్టేబుల్స్ పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

శ్రీ టి. సీతారాం : అధ్యకాక్ష, ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ శాఖలోని ఎక్సయిజ్ కాన్‌స్టేబుల్స్ శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ 5657 మంది. ప్రస్థుతం పని చేస్తున్న ఎక్సయిజ్ కాన్‌స్టేబుల్స్ 2300 మంది. డెప్యుటేషన్‌పై పని చేస్తున్న ఎపియస్‌పి కాన్‌స్టేబుల్స్ సంఖ్య 2260 . ప్రస్థుతం వున్న ఖాళీల సంఖ్య 1097. 1994లో యింటర్వ్యూ చేయవలసిందిగా అప్పుడున్న కమిషనర్ గారికి ప్రభుత్వం ఆదేశాలు యిచ్చింది. ఆతరువాత క్రమంలో ప్రభుత్వం ప్రొహిబిషన్ యింప్లిమెంటేషన్‌లో వీరి అవసరం లేదని క్యాన్సిల్ చేసిన తరువాత, వాళ్లు ట్రిబ్యునల్‌కు , హైకోర్టుకు వెళ్లిన తరువాత , దీనిమీద ప్రభుత్వం సుప్రీంకోర్టులో యస్‌యల్‌పి ఫైల్ చేసింది. క్లియరెన్స్ తరువాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

Madam Speaker: Question No.189 (7178) postponed at the request of the member.

## రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ

ప్రశ్న. నెం . 190(6000)

సర్వశ్రీ యం . వి. మైసూరారెడ్డి, టి. జీవన్‌రెడ్డి(జగిత్యాల), జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి), కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు), యస్. చంద్రశేఖర్(పాలేర్), పి. రామచంద్రారెడ్డి (పీలేర్)-గౌరవనీయులైన హోంశాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో తరచుగా సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం ఏవేని చర్యలను తీసుకుంటున్నదా?
ఆ) అయితే అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?
ఇ) రోడ్డు ప్రమాదాలలో మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ప్రభుత్వం సమకూరుస్తున్న ఆర్థిక సహాయం వివరాలు ఏమిటి?

**హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్):**

అ) అవునండీ.
ఆ) రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు , గాయపడిన వ్యక్తులకు తక్షణ సహాయం అందించడానికి తీసుకోవలసిన అన్ని రకాల నివారక చర్యలను అమలుపరిచేందుకు ఒక ఏకీకృత ప్రణాళికను తయారు చేయడానికి రాష్ట్ర హైవే అథారిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

ఇ) రోడ్డు ప్రమాదాలలో మరణించిన వ్యక్తుల కుటుంబాలు భీమా సంస్థల నుండి ఆర్థిక సహాయాన్ని క్లెయిమ్ చేస్తున్నాయి.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, రోడ్డు ప్రమాదాలను గురించి మంత్రిగారు మూడవసారి సమాధానం చెబుతున్నారు. అయినా రోడ్డు ప్రమాదాలు ఆగడం లేదు, జరుగుతున్నాయి. ఇటీవల సుప్రీంకోర్టు ఒక తీర్పు చెప్పింది. నకిలీ లేదా తప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ వున్నప్పుడు , ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు యిన్సూరెన్స్ పే చేయాలని సుప్రీంకోర్టు తీర్పు యిచ్చిన విషయం వాస్తవమా? సరియగు లైసెన్సు, యిన్సూరెన్సు లేనిచోట్ల ప్రమాదం జరిగినప్పుడు, అటువంటి కుటుంబాలకు యిన్సూరెన్స్ రావడం లేదు. అటువంటి వారికి "ఆపద్బంధు" ద్వారా సహాయం అందిస్తారా? బి. ప్రశ్నకు సమాధానం చెబుతూ స్టేట్ హైవేస్ అథారిటీ కన్సాలిడేటెడ్ ప్లాన్ యిచ్చిందని చెప్పారు. ఈ కన్సాలిడేటెడ్ ప్లాన్‌లో ఏమి చెప్పారు? హైవేస్ అథారిటీ రోడ్ల మీద ఎక్కువ స్పీడ్‌గా వెడితే చెక్ చేయడం కోసం చెక్‌పోస్టులు పెట్టామని మొదటి ప్రశ్నకు సమాధానంలో చెప్పారు. చెక్ పోస్టులు పెట్టడం వల్ల అవినీతితోబాబు ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి. స్పీడ్ కంట్రోల్ రాడార్లు అక్కడక్కడ పెడితే నంబర్‌తో సహా వస్తుంది. మమ్ములను విదేశాలకు పంపినప్పుడు మేము పయనించే బస్ స్పీడ్ పెంచవలసిందిగా అడిగితే, స్పీడ్ కంట్రోల్ రాడార్స్ వున్నందున , స్పీడ్ పెంచుతే పట్టుకుంటారని చెప్పడం జరిగింది. హైవేస్ మీద స్పీడ్ కంట్రోల్ రాడార్స్ పెట్టవలసిందిగా హైవేస్ అథారిటీ రికమండ్ చేసినట్లుగా మాకు సమాచారం వుంది. త్రాగి నడిపే డ్రైవర్స్‌ను గుర్తించడం కోసం కావలసిన పరికరాలు కొంటామని, అంబులెన్స్ యిస్తామని ఈ శాసనసభలో చెప్పారు. కానీ ఇంతవరకు హైవేస్ మీద ప్రమాదం జరిగినప్పుడు ఆ ప్రదేశానికి అంబులెన్స్ వెళ్లిన దాఖలాలు లేవు. అంబులెన్స్ ఏర్పాటుపై, స్పీడ్ రాడార్స్ ఏర్పాటుపై, త్రాగి నడిపే వారిని పట్టుకునే పరికరాల కొనుగోలుపై సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. హైవేస్ అథారిటీ వారు రిపోర్టు ఎప్పుడు యిచ్చారు? ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారు? చెక్‌పోస్ట్‌ల వల్ల అవినీతి జరుగుతోంది తప్ప స్పీడ్ కంట్రోల్ చేసే పరిస్థితి లేదు. హైవేస్ మీద పోతున్న కాంట్రాక్ట్ క్యారేజెస్ స్పీడ్ మేము కూడా చూశాము. వారు ఏమాత్రం స్పీడ్ తగ్గించరు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు యిన్సూరెన్స్ గురించి అడిగారు. ఇన్సూరెన్స్ కవర్ లేని వ్యక్తులకు 'ఆపద్బంధు' ద్వారా సహాయం చేయడం జరుగుతూ వుంది. లోకల్‌గా క్లెయిమ్ చేస్తున్నారు. అదేవిధంగా కన్సాలిడేటెడ్ ప్లాన్ ఒకటి తయారు చేశాము. మొదటి ప్రశ్నకు సమాధానం చెప్పడం జరిగింది. చెక్‌పోస్టులను గురించి వారన్న దానిలో కొంత వాస్తవం వుంది. చెక్ పోస్ట్‌లు పెడితే ఇలాంటి సమస్యలు రావడానికి అవకాశం వుంటుంది కనుక కొంతవరకు స్పీడ్ కంట్రోల్ ఎక్విప్‌మెంట్ పెట్టాలని అనుకుంటున్నాము. కాస్ట్లీ ఎక్విప్‌మెంట్ కాబట్టి ఒకేసారి పెట్టడం సాధ్యం కాదు. ఫేజ్డ్ మ్యానర్‌లో పెట్టాలనే నిర్ణయానికి వస్తున్నాము. ఆ విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా త్రాగి నడిపే వ్యక్తులను గురించి అడిగారు. దాన్ని ఎనలైజ్ చేయడానికి చెక్‌పోస్ట్‌లే కాకుండా పెట్రోలింగ్ వెహికిల్స్ పెడుతున్నాము. అందులో ఎక్విప్‌మెంట్ పెట్టాలనే నిర్ణయం తీసుకున్నాము. సుప్రీం కోర్ట్ డైరెక్షన్ డిటెయిల్స్ చూశాను. చనిపోయిన వారికి యిన్సూరెన్స్ కవర్ లేకపోతే , మన రాష్ట్రంలో ఆపద్బంధు క్రింద తీసుకోవడానికి అవకాశం యిస్తున్నాము. మిగతా ఏదయినా వుంటే, జడ్జిమెంట్ అమల్లోకి వస్తే అందరికీ మంచిగా వుంటుంది.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, సుప్రీంకోర్టు ఒక డైరెక్షన్ యిచ్చింది. డ్రైవర్‌కు సక్రమంగా లైసెన్స్ లేనప్పుడు యిన్సూరెన్సు పే చేయాలనేది సారాంశం . ఆ డైరెక్షన్ మేరకు చర్యలు తీసుకుంటారా? నకిలీ డ్రైవర్స్ వున్న విషయం జడ్జిమెంట్ ద్వారా తెలుస్తోంది. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే ఏమి చర్యలు తీసుకుంటున్నారు? బాధితులకు సుప్రీంకోర్ట్ డైరెక్షన్ ప్రకారం చర్యలు తీసుకుంటారా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: నేను పేపర్‌లో చూశాను. డిటెయిల్డ్‌గా జడ్జిమెంట్ కాపీ చూడలేదు. ఇన్సూరెన్స్ కంపెనీల కోసం

యిచ్చిన జడ్జ్‌మెంట్‌గా చూడడం జరిగింది. డిటెయిల్స్ వచ్చాక చర్యలు తీసుకుంటాము.

ఉ.10.00

## తూటుకుంట్ల – మధిర – ఎర్రుపాలెం ఆర్ అండ్ బి రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చుట

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 190–ఎ(7616–వి)**

సర్వశ్రీ కొండబాల కోటేశ్వరరావు, జి. జైపాల్ యాదవ్(కల్వకుర్తి), కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం), ఆర్.పి. భాంజ్‌దేవ్(సాలూర్), కె. దయాకరరెడ్డి(అమరచింత), జి. భీముడు (గద్వాల్)– గౌరవ నీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) తూటుకుంట్ల – మధిర –ఎర్రుపాలెం ఆర్ అండ్ బి రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చే ప్రతిపాదన ఏదైనా ఉందా?
ఆ) అయితే, పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి?

**రోడ్లు, భవనాలు, పోర్టుల శాఖ మంత్రి ( శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):–**

అ) అవునండీ.
ఆ) 23 కి.మీ. తూటికుంట్ల – మధిర రోడ్డు విస్తరణ పనిని రూ.200.00 లక్షలతో సెంట్రల్ రోడ్డు ఫండ్ (సిఆర్ఎఫ్) రెండవ దశ కింద ప్రతిపాదించడమయింది. కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరు అందిన మీదట, పనులను ప్రారంభించడమవుతుంది.

శ్రీ కొండబాల కోటేశ్వరరావు :– అధ్యక్షా, ఈ రోడ్డు చాలా ముఖ్యమైన రోడ్డు. స్టేట్ హైవేలో వైజాగ్ – హైదరాబాదు నేషనల్ హైవేకు కనెక్ట్ అయిన రోడ్డు ఇది. ట్రాఫిక్ కూడా ఎక్కువగా ఉంది. దీనిని వెంటనే డబుల్ రోడ్డుగా కన్‌వర్టు చేయాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :– గౌరవ సభ్యులు చెప్పిన రోడ్డు ఇంపార్టెంటుది కాబట్టే ప్రతిపాదించాము. తప్పకుండా చూస్తాము.

MADAM SPEAKER : Short Notice Question No. 190-B(7626-Z) is postponed at the request of the Member. Now, it is Zero Hour.

# జీరో అవర్

(Akbaruddin Owaisi)

جناب اکبرالدین اویسی۔ محترمہ اسپیکرصاحبہ میں آپ کے ذریعہ ہوم منسٹر صاحب کی توجہہ مبذول کروانا چاہتا ہوں کہ آج سے 4 روز قبل ہوم منسٹر صاحب تمام پارٹی کی میٹنگ بلوائی تھی انمیں یہ فیصلہ کیا گیاتھاکہ طویل عرصہ سےسزا یافتہ ملزمین کی کارکردگی پر اُن کی سزاؤں کو معاف کرتے ہوئے انہیں رہا کرنے کا فیصلہ کیاگیا تھا ۔ اس سلسلہ میں میں یہ کہنا چاہتا ہوں کہ قدیر جو سابقہ پولیس کانسٹبل تھا اس نے ACP مسٹر ستیا کو قتل کرنے کے الزام میں ملوث تھا اس پر مقدمہ چلایا گیا تھا اور اس کو عمر قید کی سزا دی گئی تھی ۔ عمر قید ہوکر بھی دس سال بارہ سال کا عرصہ ہوچکا ہے ہر 3 سال کے بعد ان ملزمین کو پیرول پر چھوڑا جاتا ہے ۔قدیر کو پیرول پر نہیں چھوڑا گیا۔ میں حکومت سے درخواست کرتاہوں کہ انسانی ہمدردی کی بنیاد پر قدیر کو پیرول پر چھوڑاجائے۔ ہوم منسٹر صاحب آپ کو پولیس کی جانب سے گمراہ کن رپورٹ دی جارہی ہے کہ قدیر کادماغ خراب ہوگیا ہے اور اسکاذہنی توازن ٹھیک نہیں ہے اگر اسکو چھوڑ دیا جائےتو وہ مزید واقعات کرے گا۔ قدیر کے والد کے انتقال پر ہوم منسٹر صاحب میری نمائندگی پر قدیر کو دو چار گھنٹے کیلئے پیرول پر چھوڑے تھے اس دوران اس نے کوئی واقعہ نہیں کیا۔ میں حکومت سے مطالبہ کرتاہوں کہ قدیر کی سزاء کو معاف کرتےہوئےاسے رہا کیاجائے تاکہ وہ ایک اچھی زندگی بسر کر سکے اور اس سےاقلیتی ملزمین کی حوصلہ افزائی بھی ہوگی۔

جناب ٹی دیویندر گوڑ۔ جو بھی ممبر نے کہا ہے اس سے میں واقف ہوں۔ پرسوں کی میٹنگ میں بھی انہوں نے کو اٹھائے تھے اس پر میں مناسب کاروائی کرونگا۔

---

శ్రీమతి గల్లా అరుణ కుమారి (చంద్రగిరి):- అధ్యక్షా, ఇది డ్రింకింగ్ వాటర్ గురించి. మా నియోజకవర్గంలో కరువు సమీక్షా సమావేశం జరిపినపుడు రైతులు వచ్చి త్రాగునీటి గురించి అడిగారు. జనాభానుబట్టి 20 వేల లీటర్ల ట్యాంకు ఇస్తామని, దానిపైన ఇవ్వబోమని అధికారులు చెబుతున్నారు. కానీ కేవలం జనాభా ని చూస్తే కాదు, అందులో పశువులు, గొర్రెలు, మేకలు కూడా ఉంటాయి. వాటికి కూడా నీళ్లు కావాలి కాబట్టి, వాటిని కూడా పరిగణనలోకి తీసుకుని రూరల్ ఏరియాలలో త్రాగునీటిని ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. నిజానికి మునిసిపాలిటీ ఏరియాలు వేరు, గ్రామీణ ప్రాంతాలు వేరు . గ్రామీణ ప్రాంతాలలో మనుష్యులను పరిగణనలోకి తీసుకుంటే సరిపోదు. పశువులకు కూడా నీరు కావలసి ఉంటుంది. పాప్యులేషన్ అంటే పశువుల లెక్క చెప్పరు. కాని నిజానికి 10 లీటర్ల పాలు ఇచ్చే పశువుకు రోజుకు 50 లీటర్ల నీరు కావాలి. కాబట్టి తప్పకుండా దీనిని పరిగణనలోకి తీసుకుని గ్రామీణ ప్రాంతాలలో మనుష్యులకే కాకుండా, పశువులకు కూడా నీళ్లు అందించాలని, 20 వేల లీటర్ల నుండి 40 వేల లీటర్లకు పెంచాలని కోరుతున్నాను. అదే విధంగా కరువు చాలా తీవ్రంగా ఉంది. నీటి ఎద్దడి కూడా చాలా తీవ్రంగా ఉంది. అక్కడ ఎ.ఇ. లు, జె.ఇ .లు చాలా తక్కువగా ఉన్నారు. డి.ఇ . మండలానికి ఒకరే ఉంటారు. వారిని కలవడానికి కష్టంగా ఉంటుంది. కాబట్టి అక్కడ తగినంత మంది అధికారులను పెట్టాలి. అలాగే బోర్ మెకానిక్స్ కూడా చాలా తక్కువగా ఉన్నారు. మండలానికి ఇద్దరు, ముగ్గురు అయినా ఉండి, వారి ఫోన్ నెంబర్స్ ఇచ్చి, ఫలానా చోట నీటి ఎద్దడి ఉందని తెలియజేస్తే వారు వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాము.

డా. ఎన్ . జనార్దన రెడ్డి :- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. మనుష్యులకు, పశువులకు నీటి విషయం , అలాగే ఇతర విషయాలపై కూడా తగు చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, ఇది హోం మినిస్టరు గారికి సంబంధించింది. మనం డెమోక్రాటిక్ కంట్రీలో ఉన్నాం. పబ్లిక్ మీటింగ్సు పెట్టుకోడానికి పర్మిషన్సు ఇస్తున్నాము. బ్యాన్ చేసిన సంస్థలకు తప్ప మిగతా వాటికి పర్మిషన్సు ఇస్తున్నాము. రాయలసీమలో కర్నూలు, కడప, అనంతపూర్ లలో 20 రోజుల క్రితం విశ్వహిందూ పరిషత్ వాళ్లు పర్మిషను కొరకు పెట్టుకుంటే ఇచ్చారు. ఇచ్చి, మళ్లీ క్యాన్సిల్ చేశారు. మిగతా అన్ని రాష్ట్రాలలో ఇస్తున్నారు. మన వద్ద ప్రభుత్వమే పర్మిషను క్యాన్సిల్ చేసి, టెన్షన్ తీసుకువస్తే, ప్రైవేటు టీవీ ఛానల్సులోనూ, మైకులను పెట్టి మీటింగు క్యాన్సిల్ చేశామని పర్మిషను ఇవ్వలేదని, మీరు రావద్దని అక్కడున్న అధికారులు చెబుతున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరికైనా పర్మిషను ఇస్తున్నాము. ఇది బ్యాన్డ్ ఆర్గనైజేషను కాదు. కాబట్టి పర్మిషను క్యాన్సిల్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? వెంటనే మీరు పర్మిషను ఇవ్వండి. అనవసరంగా పోలీసుల నుంచి టెన్షన్ రాకుండా ప్రభుత్వం చూడాలి . ఒకసారి పర్మిషను ఇచ్చి క్యాన్సిల్ చేయడం సరికాదు. వెంటనే పర్మిషను ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలి. పర్మిషను ఇస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఈ వేళ మీటింగు ఉంది. నిన్న క్యాన్సిల్ చేస్తే ఎట్లా? 20 రోజుల క్రితం అప్లయి చేసుకున్నారు. మీరు పర్మిషను ఇచ్చి కేన్సిల్ చేస్తే ఎట్లా?
ఉ 10 . 10

నిన్న క్యాన్సిల్ చేస్తే ఎట్లాగండీ ? ఇది బ్యాన్డ్ ఆర్గనైజేషన్ కాదు . మిగతా వారికి ఇస్తున్నారు .

మేడమ్ స్పీకర్ : జీరో అవర్లో ఎలాగండీ, కూర్చోండి .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : జీరో అవర్లో ఇంతకుముందు చేశారు . గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చింది ? ఇది బ్యాన్డ్ ఆర్గనైజేషన్ కాదు .

**( ఎం ఐ ఎం గౌరవ సభ్యుడు శ్రీ సయ్యద్ సజ్జాద్ మాట్లాడసాగారు )**

MADAM SPEAKER: I will not allow now.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : పర్మిషన్ ఇవ్వమని చెప్పండి . అధ్యక్షా, పర్మిషన్ ఇచ్చి క్యాన్సిల్ చేయవలసిన అవసరం ఏమిటి ?

మేడమ్ స్పీకర్ : జీరో అవర్లో సమాధానం ఎట్లా వస్తుంది ?

( సిపి ఐ గౌరవ సభ్యుడు శ్రీ నోముల నర్సింహయ్య తమస్థానంలో కూర్చుని ఏదో కామెంట్ చేశారు )

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : ఎందుకు జరిగిందో స్టేట్‌మెంట్ ఇవ్వమనండి . జీరో అవర్లో ఇంతకుముందు రెయిజ్ చేసిన వాటికి వారు సమాధానం ఇచ్చారు . జీరో అవర్లో ఈ పెద్దమనిషి ఇంతకుముందు తీసుకోలేదా ? ఎందుకు మాట్లాడుతారు ?

శ్రీ ఎం ధర్మారావు : నర్సింహయ్యా, నీకు మాట్లాడే అర్హత లేదు . కూర్చో .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : సుద్దులు చెబుతున్నారు చరిత్రహీనులు . స్టేట్‌మెంట్ ఇవ్వమనండి .

MADAM SPEAKER: I will not allow now. మీరు కూర్చోండి . మనం రెగ్యులర్ ఎజెండాలోకి వెళదాము . ఇంకా 304 టేకప్ చేయాలి . రెండు 74 లు కూడా ఉన్నాయి . మంత్రిగారు నోట్ చేసుకున్నారు కదా . దయచేసి కూర్చోండి .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : ఎందుకు క్యాన్సిల్ చేశారనేదానిపై స్టేట్‌మెంట్ ఇమ్మనండి . ఇంతకుముందు చాలా సందర్భాలలో ఇచ్చారు .

మేడమ్ స్పీకర్ : జీరో అవర్లో స్టేట్‌మెంట్ రాదు . కూర్చోండి . మీరు మెన్షన్ చేశారు . ఆపర్చ్యునిటీ ఇచ్చాను . ఇంకా ఏమి కావాలి చెప్పండి . This is zero hour. You will not get answer from the government.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : స్టేట్‌మెంట్ ఇమ్మనండి . పర్మిషన్ ఇచ్చిన తరువాత ఎందుకు క్యాన్సిల్ చేశారు ? ఇంతకుముందు చాలా సందర్భాలలో స్టేట్‌మెంట్ ఇచ్చారు . ఈ రోజు సాయంత్రం మీటింగ్ ఉంది . వారు 20 రోజుల క్రితం అప్లయి చేసుకుంటే , నిన్న క్యాన్సిల్ చేశారు . ఎందుకు క్యాన్సిల్ చేశారు అనే విషయం మీద స్టేట్‌మెంట్ ఇమ్మనండి .

MADAM SPEAKER: Indrasena Reddy Garu, please cooperate with the chair. You will not get answer from the government for the zero hour mentions.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : గవర్నమెంట్ మీటింగ్ లేదు, రావద్దని ప్రైవేటు ఛానల్స్‌లో మైక్‌లు పెట్టి ఎనౌన్స్ చేయడం ఎక్కడయినా ఉందా ? అందుకని ఒక స్టేట్‌మెంట్ ఆయనను ఇవ్వమనండి .

మేడమ్ స్పీకర్ : జీరో అవర్లో స్టేట్‌మెంట్, ఆన్సర్ రాదు . ఇప్పుడు మనం కొత్తపద్ధతి పెడితే ఎట్లా ? ప్రతి ఒక్కరు జీరో అవర్లో రెయిజ్ చేస్తారు . స్టేట్‌మెంట్ ఇమ్మంటారు .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : మా దగ్గరకు వచ్చేప్పటికి రూల్స్ వస్తే ఎట్లాగండీ ? ఇంపార్టెంట్ ఉన్నప్పుడు వెంటనే పిలిచి స్టేట్‌మెంట్ ఇచ్చిన సందర్భం ఉంది . ఎందుకు క్యాన్సిల్ చేశారు అనే దానిని చెప్పమనండి .

మేడమ్ స్పీకర్ : 10 రోజుల తరువాత రిప్లయి వస్తుంది . జీరో అవర్లో రెయిజ్ చేసిన వాటికి 10 రోజులలో రిప్లయి ఇమ్మని చెప్పడం జరిగింది . You will get reply from the Minister within ten days.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : మీటింగ్ ఈ రోజు ఉంది . ఈ లోపల పుణ్యకాలం దాటుతుంది . స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః జీరో అవర్లో ఇప్పటికిప్పుడు చెప్పలేము . పర్మిషన్ ఇవ్వలేదు . ఇచ్చి క్యాన్సిల్ చేశామని అంటున్నారు . మేము పర్మిషన్ ఇవ్వలేదు .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి ః ఈ రకంగా సభను తప్పుదారి పట్టించడం సరైనది కాదు .

మేడమ్ స్పీకర్ ః మినిస్టరు దగ్గర సమాచారం ఉండాలి కదా ? జీరో అవర్లో మెన్షన్ చేస్తే నోట్ చేసుకుంటారు . పదిరోజులలో రిప్లయి వస్తుంది . ప్రొసీజర్ ఈ విధంగా ఉంది .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి ః అధ్యక్షా, 20 రోజుల క్రింద వి హెచ్ పి వారు తొగాడియా మీటింగ్ పెట్టుకుంటున్నాము అని కర్నూలు, కడప, అనంతపూర్ జిల్లాల్లో 20 రోజుల క్రింద పర్మిషన్‌కు అప్లయి చేశారు . పర్మిషన్ ఇచ్చారు . ఇచ్చిన తరువాత నిన్నటిరోజు క్యాన్సిల్‌చేశారు . మళ్లీ ఇప్పుడు మంత్రిగారు పర్మిషన్ ఇవ్వలేదు అని చెప్పడం నిజంగా శోచనీయం . సభను తప్పుదారి పట్టిస్తున్నారు . వారు డెమొక్రటిక్‌గా మీటింగ్ పెట్టుకోడానికి ఏదయితే ప్రభుత్వం అవకాశం కలిగించలేదో ఆ విధానానికి మేము స్ట్రిక్ట్‌గా నిరసన తెలియజేస్తున్నాము .
ఉ.10.20

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, ఇది ఆంధ్ర ప్రదేశ్ చరిత్రకు సంబంధించిన అంశం. తెలుగుదేశం పార్టీ పేరుతో అధికారంలోకి వచ్చిన పెద్దలందరూ దీని గురించి ఆలోచించాలి. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆలోచించాలి, వారికి వినతి పత్రం కూడా ఇచ్చాము. ఆంధ్ర ప్రదేశ్ యొక్క సమగ్ర చరిత్ర, సంస్కృతికి సంబంధించి, వివిధ యుగాలలో అంటే పురాణ కాలం నుంచి ఆధునిక యుగం వరకు అనేక అంశాలపై విశ్వవిద్యాలయాలలో, పురావస్తు శాఖలో కొంత మెటీరియల్ మిగిలిపోయి వుంది. ఇప్పుడు మనకు వున్న మెటీరియల్ రాజకీయాంశాల మీద, వంశ పారంపర్యం మీద వస్తున్నదే వుంది.

దీనికి తోడుగా పురాణ కాలం నుంచి, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాల మీద అనేక విషయాలను పరిశీలించి జత చేయవలసిన అవసరం వుంది. ఆ ప్రాజక్ట్‌కు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ వారు అనేక రచనలను తయారుచేస్తున్నారు, వాటిని ప్రింట్ చేస్తున్నారు. ప్రత్యేకించి, ఆ చరిత్రకు వారసులమని చెబుతున్నారు, కాని నేను అటువైపు వెళ్లను. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ వారు చేస్తున్న ఈ కృషికి రు.50 లక్షలు ఖర్చవుతుంది. అందువల్ల ప్రభుత్వం వైపు నుంచి కొంత ఆర్థిక సహాయం చేయవలసిన అవసరం వుంది. ఒక సంపుటి వస్తోంది, ఇంకా 10 రావలసి వున్నాయి.

ఎన్.టి.రామారావు గారు అనేక విగ్రహాలను ట్యాంక్‌బండ్ మీద పెట్టడంవల్ల మనం చరిత్రను అర్థం చేసుకోడానికి అవకాశం కలిగింది. ఇప్పుడ మనకు మొత్తం తెల్లదొరల సలహాలే కావలసి వస్తున్నాయి. కాబట్టి చరిత్రను మార్చవలసిన పరిస్థితి వుంది. దయచేసి ప్రభుత్వం వైపు నుంచి దీని మీద స్పందించవలసిన అవసరం వుంది.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు ః అధ్యక్షా, నర్సింహయ్య గారు తన అవగాహననుబట్టి చరిత్ర ఎలా వుండాలనే ఒక విషయాన్ని మెన్షన్ చేసారు. దానిని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ కె.హనుమంతరావు (నూజివీడు)ః అధ్యక్షా, నేను అడగబోయే అంశం ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారికి సంబంధించింది. నూజివీడులో చాలా సంవత్సరాల క్రితం ఆర్.టి.సి. బస్ డిపో కట్టారు. చాలా కాలం అది సక్రమంగా నడిచినా, ఇప్పుడు నష్టాలలోనే నడుస్తోంది. దీనికి కారణం అడ్మినిస్ట్రేషన్. సత్తుపల్లి – తిరువూరు – మచిలీపట్నం రూట్స్‌లో బస్సులను వేశారు. అక్కడ నష్టం

వచ్చింది. అదీ కాక ఈ మధ్యనే డిపో మేనేజర్ గారు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. ఇంకొకరు వచ్చారు, వారు 15 రోజులు మాత్రమే వున్నారు. తరువాత వారు కూడా ట్రాన్స్‌ఫర్ అయ్యారు. ఆ సర్వీస్‌ను రద్దు చేశారు. మొత్తం 11 సర్వీసులను రద్దు చేశారు.

అదే కాకుండా విజయవాడ నుంచి నూజివీడుకు 6 బస్సులను కొత్తగా వేసారు. అయితే ఈ డిపోను ఎత్తివేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుందా ? అడ్మినిస్ట్రేషన్ ఈ రకంగా జరగడం ఎంతవరకూ సమంజసమని అడుగుతున్నాను. అందువల్ల దీనిపై ఒక సమగ్రమైన ఆలోచనను చేసి అక్కడ వున్న కార్మికులకు, పాసెంజర్లకు సదుపాయం కలుగజేయాలని కోరుతున్నాను. దీనికి సంబంధించిన పిటిషన్‌ను కూడా తమకు పంపుతున్నాను.

శ్రీ ఎం.దామోదర రెడ్డి (కమలాపూర్): గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి పి.బాపనమ్మ (ప్రత్తిపాడు): అధ్యక్షా, ఇది రోడ్లు, భవనాల శాఖామంత్రిగారికి సంబంధించింది. రౌతుంపూడి దగ్గర ఆర్ అండ్ బి రోడ్డు ఒకటి వుంది. శృంగవరం నుంచి బంగారి పేట రోడ్డులో రెండు, మరియు బంగారిపేట దాటిన తరువాత ఒకటి, మొత్తం మూడు కల్‌వర్ట్‌లున్నాయి. అక్కడ రోడ్లు నేరోగా వుండడంవల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటి గురించి ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు తెలియపరిచినా, వారు ఇంతవరకూ వాటి మీద ఎటువంటి చర్యా తీసుకోలేదు. కనీసం ఇప్పుడైనా చర్య తీసుకోవాలని, ఎప్పటిలోగా చర్య తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి పి.బాపనమ్మ (ప్రత్తిపాడు): అధ్యక్షా, ఇది రోడ్లు, భవనాల శాఖామంత్రిగారికి సంబంధించింది. రౌతుంపూడి దగ్గర ఆర్ అండ్ బి రోడ్డు ఒకటి వుంది. శృంగవరం నుంచి బంగారి పేట రోడ్డులో రెండు, మరియు బంగారిపేట దాటిన తరువాత ఒకటి, మొత్తం మూడు కల్‌వర్ట్‌లున్నాయి. అక్కడ రోడ్లు నేరోగా వుండడంవల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటి గురించి ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు తెలియపరిచినా, వారు ఇంతవరకూ వాటి మీద ఎటువంటి చర్యా తీసుకోలేదు. కనీసం ఇప్పుడైనా చర్య తీసుకోవాలని, ఎప్పటిలోగా చర్య తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను.

ఇక మా ప్రత్తిపాడు నియోజక వర్గంలో పి.ఆర్. నుంచి ఆర్. అండ్ బి కి 30 కి.మీ. రోడ్డు బదిలీ ఇచ్చాము. దానికి ఆర్.అండ్ బి. వారు ఇంతవరకూ ఎటువంటి మెయిన్టెనెన్స్ చేయలేదు. మరి ఆ రోడ్డుకు మరమ్మతులు ఎప్పుడు చేస్తారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది, తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఆర్.పాపారావు : అధ్యక్షా, ఇది వ్యవసాయ, రెవిన్యూ శాఖలకు సంబంధించిన అంశం. కరీంనగర్ జిల్లాలో 13వ తారీఖున కురిసిన వడగండ్ల వాన వల్ల అనేక మంది రైతులకు పంట నష్టం జరిగింది. వరి, మామిడి వేసిన రైతులకు చాలా నష్టం జరిగింది. అయితే వారికి పింక్ కార్డ్‌లు వున్న కారణంగా ప్రభుత్వ పరంగా అందజేసే స్వల్ప పరిహారం వారికి ఏమాత్రమూ సరిపోదు. వారికి ప్రభుత్వం ఎకరానికి రు.500 చొప్పున ఇస్తున్న నష్టపరిహారం సరిపోదు కనుక కనీసం ఎకరానికి రు.5000 నష్టపరిహారమైనా ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను. రైతుల యొక్క పింక్ కార్డ్‌లను మీకు పంపుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు : గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎం.మారప్ప (ఆలూరు)ః కర్నూలు జిల్లాలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ పి.జి. సెంటర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించాలని కోరుతూ వారు ఇచ్చిన పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

MADAM SPEAKER: All Papers are deemed to have been laid on the table of the House.The report of the House Committee is deemed to have been presented.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy in each of the Annual Reports of Andhra Pradesh Public Service Commission for the years 1999-2000, 2000-2001 and 2001-2002 along with Memorandum for the years 1999-2000 and 2001-2002, as required under clause 2 of Article 323 of Constitution of India.

2. A copy of the Administration Report of Transmission Corporation of Andhra Pradesh Limited for the year 1998-1999 (1-2-1999 to 31-3-1999), in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

## సభా కమిటీ (జి.ఓ.ఎంఎస్.నెం.610 అమలుపై) నివేదిక సమర్పణ

SRI R. PRAKASH REDDY: Madam Speaker,

" I beg to present a copy of the Interim Report of the House Committee to go into the implementation of G.O.Ms.No.610, General Administration (SPF.A) Department, dt. 30-12-1985 and to suggest necessary corrective measures. "

MADAM SPEAKER: Motion moved. The question is :

" I beg to present a copy of the Interim Report of the House Committee to go into the implementation of G.O.Ms.No.610, General Administration (SPF.A) Department, dt. 30-12-1985 and to suggest necessary corrective measures. "

(PAUSE)

Report presented.

## ప్రభుత్వ బిల్లు

## 2003, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత అమ్మకముల పన్ను బిల్లు

SRI K. VIJAYA RAMA RAO: Madam Speaker, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Value Added Sales Tx Bill, 2003. "

MADAM SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Value Added Sales Tx Bill, 2003. "

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## ప్రకటన

MADAM SPEAKER: I am to announce to the House that Sri R. Sainath Gowd, M.L.A., who was arrested at 9.30 a.m., on 12-3-2003 in Crime No.1/2003 under Section 151 Cr. P.C., while he along with others stopped certain trains as part of rail roko programme at Guntakal Railway Station in protest against bifurcation of Guntakal Railway Division, was released on bail on the same day.

Now, tea break for ten minutes.

(Then the House adjourned at 10.27 a.m., for ten minutes tea break.)

( 'టీ' విరామం అనంతరం సభ తిరిగి ఉ. గం.10.42 ని.లకు సమావేశమైంది )
(గౌరవ డెప్యూటీ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

MR. DEPUTY SPEAKER : The First 304 is Postponed, Second 304, Appala Suryanarayana Garu,

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## రాష్ట్రంలో డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రోత్సహించుట గురించి

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం): అధ్యక్షా, మన రాష్ట్రం వ్యవసాయం మీద ఆధారపడి ఉంది. నూటికి 70 నుండి 80 శాతం ప్రజలు ఈనాడు వ్యవసాయం మీద ఆధారపడి ఉంటున్నారు. అటువంటి సంధర్భంలో వెట్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఏరియా క్రింద సేధ్యం చేస్తున్న వారికి నీరు అందడం వల్ల వారు చలా వరకూ పండించుకుంటున్నారు. మెట్టప్రాంతానికి వచ్చేసరికి నీరు లేక వ్యవసాయం చేసుకోలేకపోతున్నారు. అటువంటి సంధర్భంలో ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ కార్యక్రమం రైతాంగానికి అందుతుందనే ఉద్ధేశ్యంతో ముందుకు రావడం చాలా సంతోషంగా ఉంది. గతంలో కూడా డ్రిప్ ఇరిగేషన్ ఉంది. గతంలో ఈ డ్రిప్ ఇరిగేషన్ క్రింద కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం ఇచ్చేది. డ్రిప్ ఇరిగేషన్‌లో అనేక రకాలయిన అంశాల మీద కేంద్ర ప్రభుత్వం కొన్ని కొన్ని రూల్స్‌పెట్టడంవల్ల చక్కగా దీనిని మనం ఇంప్లిమెంట్ చేసుకోలేకపోయాము. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ డ్రిప్ ఇరిగేషన్ టేకప్ చేద్దామని ముందుకు రావడం చాలా సంతోషకరమయిన విషయం. ఈనాడు డ్రిప్ ఇరిగేషన్ క్రింద ఆలోచిస్తే ఈ వెట్ ల్యాండ్ క్రింద పండించే పంట ఎక్కువగా వస్తుంది. ఒక హెక్టార్‌కి ఉపయోగించే నీరు, 3 హెక్టార్ల వరకు దీనివల్ల ఉపయోగించుకునే అవకాశం ఉంది.

గతంలో మహారాష్ట్ర లో చూసినప్పుడు అక్కడ ఈ డ్రిప్ ఇరిగేషన్ ఎక్కువగా ఉండడానికి కారణం రైతులను అడిగినప్పుడు వారంతా ఈ డ్రిప్ ఇరిగేషన్ చాలావరకూ ఉపయోగపడుతోందని అన్నారు. ఎంత నీరు కావాలో అంతే ఇస్తున్నాము. తేమ ఎక్కువయితే పంట తగ్గుతుంది, కాబట్టి అటువంటి పరిస్థితిలో తేమ ఎక్కువ కాకుండా ఆ మొక్కకి ఎంత నీరు కావాలో అంతే నీరు ఉపయోగించడంవల్ల దిగుబడి సాధిస్తున్నాము, అందువల్లే మా దగ్గర చెరకు బాగా పండుతోందనీ, చక్కెర ఉత్పత్తి ఎక్కువగా ఉందని వారంతా అన్నారు. అందువల్ల మన దగ్గర కూడా ఈ హార్టీ కల్చర్, సెరీ కల్చర్,ఫ్లోరి కల్చర్ మొదలయిన వాటిలో మొక్కలను పెంచే విధానంలో డ్రిప్ ఇరిగేషన్‌ను ఉపయోగించుకున్నట్లయితే చాలావరకు నీరు ఆదా చేసుకోవచ్చు. ఈ డ్రిప్ ఇరిగేషన్ విధానంలో కొంతవరకూ అభివృద్ధి సాధించాము. చిన్నారెడ్డిగారికి ఈ విషయాలన్నీ బాగా తెలుసు. ఏదయినా ఉంటే వారిని సరిదిద్దమనండి.

ఎరువు వేసే విషయంలో కూడా ఈ పద్ధతి అవలంభిస్తే, ఎరువు ఏ మాత్రమూ దెబ్బ తినదు. ఈ డ్రిప్ ఇరిగేషన్‌ని ఎంకరేజ్ చేసే విధానంలో, ముఖ్యంగా మన రాష్ట్రంలో ఇది అభివృద్ధి కాకపోవడానికి కారణం సాంకేతికపరంగా ఈ విషయం గురించి తెలిసినవారు లేరు. నేను కూడా ఈ డ్రిప్ ఇరిగేషన్‌ని తీసుకున్నాను. ఆ బోరు నుండి వచ్చే నీటి నుండి చిన్న చిన్న పార్టికల్స్ అంతా కూడా ఈ సున్నితమయిన దాని నుండే రావాలి. అది అక్కడ నిలిచిపోతే నీరు రాదు. అక్కడ ఫిల్టర్ సెన్సిటివ్‌గా ఉంటుంది. ఆ బోరు నుండి చిన్న చిన్న పార్టికల్స్ అడ్డంవచ్చి ఫిల్టర్ సిస్టంని దెబ్బతీయడం, ఎవరినో తీసుకువచ్చి బాగు చేస్తే తప్ప అది పని చేయదు. అందుకుగాను సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడానికిగాను తగు శ్రద్ధ తీసుకోవాలి. మనం అనేక రంగాలలో ట్రైనింగ్ ఇస్తున్నాము.

ఈ విషయంలో ఐటిఐలో ఈ డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్, మైక్రో స్ప్రే ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్ మొదలయిన సబ్జెక్ట్స్ పెట్టి వారికి ట్రైనింగ్ ఇచ్చి వారిని నైపుణ్యులను చేస్తే ఈ గ్రామీణ ప్రాంతాలలో ఆ డ్రిప్ ఇరిగేషన్‌ను వినియోగించడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఈ సిస్టంలో చాలా స్టాండర్డ్ అయిన డ్రిప్‌ను ఉపయోగించవలసి ఉంటుంది. చాలా వరకూ రైతులందరూ నిరక్షరాస్యులు. ఇటువంటి సబ్జెక్ట్స్‌లో ట్రైనింగ్ ఇచ్చినట్లయితే వారు ఈ రైతులను ఆదుకొంటారు. గ్రామీణ ప్రాంతాలలో ఈ డ్రిప్ ఇరిగేషన్ చేసేప్పుడు ఏదయినా సహాయం చేయడానికి సులువుగా ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచన చేయాలి. గత సంవత్సరం, ఈ సంవత్సరం కరువు వచ్చింది. అటువంటి పరిస్థితిలో ఈ హార్టీ కల్చర్, సెరి కల్చర్ మొదలయినవి ఈ విధానంలో చేసినట్లయితే వ్యవసాయదారుడికి లాభం వస్తుంది. ఈనాడు వెట్ ల్యాండ్, డ్రై ల్యాండ్ రెండున్నాయి. వెట్ ల్యాండ్‌కన్నా, డ్రైలాండ్‌లో పంటకు ఎక్కువ డబ్బులు వస్తాయి. కానీ డ్రైల్యాండ్‌ని ఉపయోగించుకోవడం మనకు రావాలి.

నేను నిన్న రైలులో వస్తూ ఉంటే, అగ్రికల్చర్‌లో పి.హెచ్.డి., చేసినతను మాతోపాటే ప్రయాణించారు. వారు మాతో కొన్ని విషయాలు చెప్పారు. నాకొక 10 ఎకరాలు చూపించండి, అందులో లవంగా, దాల్చిన చెక్క మొదలయిన సుగంధ ద్రవ్యాలుసముద్ర తీర ప్రాంతంలో పండించుకోవడానికి వీలుంది. ఎకరానికి దాదాపు రు.50,000, రు.60,000 వస్తుందని వారు తెలిపారు. ఆ విధంగా నీరు పంపిణీ చేసే విధానాలు లేకపోవడంవల్ల మనం అటువంటి పంటలను పండించి మార్కెట్‌లో పెట్టలేకపోతున్నాము. ఇది నిన్న వారు చెబితే నాకు తెలిసింది. వ్యవసాయంలో పి.హెచ్.డి చేసినవారున్నారు. బాగా చదువుకున్న వారున్నారు. కానీ ఇంప్లిమెంటేషన్‌లో మనకు ఫలితాలు కనబడడం లేదు. నిరక్షరాస్యులయిన రైతులను ఈ విషయంలో అక్షరాస్యులను చేయాలి. రైతులకు ఈ టెక్నిక్స్ తెలియచేయాలి. ఒక పైలెట్ ప్రోగ్రామ్‌ని ఈమేరకు తయారుచెయ్యాలి. ఇటువంటి పరిస్థితిలోబాగా చదువుకున్నవారు, నిరక్షరాస్యులయిన ఈ రైతులకు ట్రైనింగ్ ఇచ్చి ఈ ప్రోగ్రామ్‌ను విజయవంతం చేయగలిగితే, ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయ రంగంలో కరువు వచ్చినా కూడా తట్టుకోవడానికి వీలుంటుంది. ఈ హార్టి, సెరి, ఫ్లోరి కల్చర్‌లోఈ విధంగా ముందుకు పోవచ్చునని తమద్వారా ఈ సంధర్భంగా తెలియచేస్తున్నాను.

ఉ. 10.50

ఈ రోజు ఫ్లోరీ కల్చర్‌లో మనం అభివృద్ధిని సాధించినట్లైతే, హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వస్తున్న దృష్ట్యా, గులాబి తదితర పూలను విదేశాలకు ఎగుమతి చేయడానికి అవకాశం ఉంటుంది. విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించి ఎకానమీని డెవలప్ చేసుకోడానికి కూడా అవకాశం ఉంటుంది. వర్మికల్చర్‌ని కూడా అభివృద్ధి చేయాలి. ఏదేమైనప్పటికీ, వ్యవసాయానికి సంబంధించి, చిన్నారెడ్డి (కాంగ్రెస్ శాసనసభ్యులు) లాంటి చదువుకొన్న వారు ఉన్నారు. కానీ, వారు మరో ప్రొఫెషన్‌కి వస్తున్నారు. ముఖ్యంగా వారి లాంటి వారు వ్యవసాయం కోసం పని చేస్తే, మంచి ఫలితాలు వస్తాయని తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం రూ.1120కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమం తీసుకొంటున్నందుకు సంతోషిస్తున్నాను. ఒకటి రెండు సంవత్సరాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రజానీకం దగ్గరకి తీసుకువెళుతుందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. 50 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తామని తెలియజేయడం జరిగింది. సన్నకారు రైతులకు , పెద్ద రైతులకు సహాయపడేట్లు, ఈ సబ్సిడీ విధానంతో మంచి మార్పులు తీసుకు వచ్చి వారిని ఈ కార్యక్రమంలో ఇన్‌వాల్వు చేసి ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్ నిమిత్తం బ్యాంకులను కన్విన్స్ చేసి, ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్తే, రూ.1120 కోట్లు ఖర్చు చేస్తే, లక్షలాది ఎకరాలు అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయాలను అధ్యయనం చేసి, ఆంధ్రా రైతాంగానికి డ్రిప్ మరియు స్ప్రింక్లర్, రెయిన్ డన్ మైక్రో సిస్టమ్ గురించి బాగా తెలియజెప్పాల్సి ఉంది. ఏదేమైనప్పటికీ, ప్రభుత్వం ఒక మంచి కార్యక్రమం తీసుకొంది. వెట్ ల్యాండ్ కంటే డ్రై ల్యాండ్ ఏ విధంగా కూడా తక్కువ కాదు. పంటలను పండించే విధానాలను, రైతులకు తెలియజెప్పకపోవడం వల్లే ఇబ్బందులు వస్తున్నాయని తెలియజేస్తున్నాను. రైతులు మా ప్రాంతంలోని వెట్ ల్యాండ్స్‌లో మామిడి మొక్కలను వేసినప్పుడు, ఒక కుండని తీసుకొని, దానికి కన్నం పెట్టి ఆ కుండలో నీరు పోసి ఆ నీటిని డ్రాప్స్‌గా మొక్కకి వేస్తే ఆ మొక్క పెరుగుతుంది. వేసవి కాలంలో వర్షం వచ్చినప్పుడు ఆటోమెటిక్‌గా మొక్కలు పెరుగుతున్నాయని అన్నారు. మోడ్రనైజ్డ్ టెక్నిక్స్ లేకపోవడం వల్ల రైతాంగం కొంత వెనుకబడి ఉంది. ఆధునిక టెక్నిక్‌లను రైతులకు తెలియజేయడం వల్ల రైతాంగం ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. రైతాంగాన్ని ఆదుకోడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాలను చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. విజ్ఞులైన వ్యవసాయ శాఖ ప్రొఫెసర్లను కోరుగకొనేదేమంటే, వ్యవసాయ శాఖ సాధిస్తున్న రిసెర్చ్ అద్భుతాలను రైతాంగానికి అందజేసేట్లు చూడాలి. సిబ్బందిని అవసరమైతే రిక్రూట్ చేసుకొనైనా విస్తృత ప్రచారం చేసి, చదువుకోని రైతాంగానికి ఆధునిక విషయాలపై అవగాహన కల్పించాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.నారాణస్వామి నాయుడు :- అధ్యక్షా, రాష్ట్రంలో డ్రిప్ ఇరిగే షన్ కార్యక్రమం అమలుపైనా, డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రోత్సహించడం పైనా, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యకమైన శ్రద్ధ తీసుకొంటుందని, గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న వర్షాభావ పరిస్థితులకు డ్రిప్ ఇరిగేషన్‌ను పాటించడమే శ్రేయస్కరమన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ డ్రిప్ ఇరిగేషన్ మూలంగా మామూలుగా ఒక హెక్టారుకు సరిపోయే నీటితో సుమారు 3 హెక్టార్లకు సరిపోయే విధంగా నీటిని సరఫరా చేసి, అధిక విస్తీర్ణంలో పంటలను పెంచి, అధిక దిగుబడులను రాబట్టడమే కాకుండా ఖర్చు ఆదా జరిగి, రైతులకు ఆర్థిక పరంగా లబ్ది చేకూరుతుంది. అంతేకాకుండా, సాగు నీరు దుర్వినియోగం కాకపోవడం మూలంగా భూగర్భ జలాలకు నష్టం రాకుండా ఉండి, ముఖ్యంగా త్రాగునీటికి కొరత లేకుండా ఉందుటున్న విషయము మరియు కరెంట్ ఆదా జరుగుతుందన్న విషయం మనం గుర్తిచడమే కాకుండా అందుకు తగు విధంగా ప్రజలకు తెలియజయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని తమ ద్వారా గౌరవ సబ్యులకు తెలియజేస్తున్నాను.

డ్రిప్ ఇరిగేషన్ కార్యక్రమం మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో 1992-93 సంవత్సరంలో పూరిగా కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద ప్రారంభించబడినది. అధిక పెట్టుబడితో కూడుకొన్న నూతన సాంకేతిక ప్రక్రియ కావడం మూలంగా ప్రారంభంలో కాస్తా నిదానంగానూ, నెమ్మదిగాను జరిగినప్పటకీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న కొన్ని సరళీకృత విధానాల మూలంగా కేంద్ర రాష్ట్ర

ప్రభుత్వ నిధుల భాగస్వామ్యంతో 1995-96 సంవత్సరం నుండి ఈ డ్రిప్ ఇరిగేషన్ కార్యక్రమం అమలు క్రమంగా పెద్దఎత్తున అమలు జరిగిందన్న విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ సరళీకృత విధానాలలో భాగంగా ఎస్.సి. ఎస్.టి., సన్నకారు, చిన్నకారు రైతులకు మరియు మహిళలకు 90 శాతం చొప్పున ఇతరులకు 70 శాతం చొప్పున రాయితీ యివ్వడం జరిగింది. 2000-01 సంవత్సరం నుండి ఎస్.సి., ఎస్.టి్లీ, సన్న, పచిన్నకారు రైతులకు మరియు మహిళలకు 50శాతం చొప్పున యితరులకు 35 శాతం చొప్పున ఒక్కొక్క లబ్ధిదారు కుటుంబానికి నాలుగు హెక్టార్లకు మించకుండా రాయితీని అందించడం జరుగుతుంది. పిమ్మట 2002 ఏప్రియల్ నుండి ఒక్కో రైతు కుటుంబానికి నాలుగు హైక్టార్లు మించకుండా 25 శాతం వరకు మాత్రమే రాయితీ యివ్వడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. కానీ రాష్ట్రంలోని రైతుల శ్రేయస్సు దృష్ట్యా 50 శాతం మరియు 35 శాతం రాయితీలను యిప్పటి వరకు కొనసాగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రాష్ట్ర ఉద్యానవన శాఖ 2002 ఫిబ్రవరిలోనూ, సెప్టెంబరులోనూ డ్రిప్ ఇరిగేషన్ మంజూరు కోసం కావాల్సిన వారు ధరఖాస్తు చేసుకోవాల్సి ఉందని వివిధ దినపత్రికలలో ప్రచారం చేయడం జరిగింది. డ్రిప్ ఇరిగేషన్ కార్యక్రమాన్ని ఎంపికచేసుకొనేందుకు రాష్ట్రంలోని రైతులందరికి అవకాశం యివ్వడంతోపాటు ఈ డ్రిప్ ఇరిగేషన్ 1నులులో పూర్తి పారదర్శకత పాటించుటకు ఈ విధంగా ప్రచారం చేపడట్టడం జరిగింది. వచ్చిన ధరఖాస్తులన్నింటనీ కంప్యూటరీకరించి, పటిష్టంగా అమలు చేయుటకు చర్యలు తీసుకోవడమైనది. ఇప్పటి వరకు 23,000 హెక్టార్ల ప్రాంతమునకు వర్తించేందుకు దరఖాస్తులు అందాయి. అందు 591 లక్షల 28వేల రూపాయలు సబ్సిడీ మొత్తంతో 13,465 హెక్టార్ల ప్రాంతాలకు వర్తించే తాత్కాలిక మంజారీలను జారీ చేయడం జరిగి, వాటిని ఏర్పాటు చేయడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.11.00

అందుకోసమే ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును రూపొందించి, ఈ ప్రాజెక్టుకు నిధులను సమకూర్చవలసిందిగా నాబార్డును ప్రభుత్వం కోరగా నాబార్డు కూడా సూత్రప్రాయంగా అంగీకరించిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతేగాకుండా ఈ ప్రాజెక్టును 2003 ఏప్రెల్ 1 నుండి ప్రారంభించాలని, రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది.

ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్యాంశాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

ఒకటి వ్యవసాయం, తోటల పెంపకం, పట్టు పరిశ్రమ మరియు చెరకు వంటి పంటలకు వర్తింప జేస్తూ మొదటి దశలో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు కింద రెండున్నర లక్షల వేల హెక్టార్ల ప్రాంతాన్ని కవర్ చేయాలని ప్రతిపాదించడమైనది. వేరుసెనగ, ప్రత్తి, మొక్క జొన్న, పొగాకు మొదలైన వ్యవసాయ పంటలకు కూడా ఈ ప్రాజెక్టును వర్తింపజేయడం జరుగుతుంది. మొదటి దశలో ఉద్యాన పంటలకుగాను ఒక లక్షా 30 వేల హెక్టారులు, పట్టు పరిశ్రమకు 40 వేల హెక్టార్లు, సిరికల్చర్‌కు 40 వేల హెక్టార్లు, మరియు వ్యవసాయ పంటలకు 40 వేల హెక్టార్ల ప్రాంతాన్ని కవర్ చేయాలని నిర్ణయించడం జరిగినది.

రెండున్నర లక్షల హెక్టార్ల ప్రాంతానికి మైక్రో ఇరిగేషన్ కల్పించడానికి 1120 కోట్ల రూపాయలు అవసరమని అంచనా వేయడమైనది. దానిలో లబ్ధిదారులకు అందరికి 50 శాతం రాయితీ అనగా రూ. 560 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. మిగిలిన 50 శాతం సొమ్ములో 45 శాతం బ్యాంకు ద్వారాను, మిగిలిన 5 శాతం లబ్ధిదారులు భరించవలసి ఉంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ మైక్రో ఇరిగేషన్ సౌకర్యం వినియోగించుకునే ఒక్కో రైతుకు గరిష్టంగా రూ. 50 వేలకు మించకుండా 50 శాతం వరకు మాత్రమే రాయితీ ఇవ్వబడుతుంది.

ఈ మైక్రో ఇరిగేషన్ ప్రోగ్రామును కరువు, నీటి కొరత గల, రాష్ట్ర ప్రభుత్వంచే ప్రకటింపబడిన 487 మండలాలలో అమలు చేయుటకు ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుంది.

మండలంలో స్వంత భూమి హక్కుదార్లై ఉండి పంటలు పండించే ప్రతీ రైతూ ఈ పథకాన్ని వినియోగించుకుని, ఆర్థిక సహాయాన్ని పొందడానికి అర్హులేనని తెలియజేస్తున్నాను.

ఈ పథకం పొందగోరే రైతుకు, నీరు, కరెంటు సౌకర్యం విధిగా ఉండాలి. సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వచేత ప్రాముఖ్యత యివ్వబడుతుంది. అయినప్పటికీ యితర కేటగిరీలకు చెందిన రైతులకు కుడా ఈ పథకం వర్తింపచేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

5 సంవత్సరముల కాల వ్యవధిలో ప్రతీ సంవత్సరం వాయిదా చెల్లింపుల ప్రాతిపదికన యూనిట్ వ్యయంలో గల 50 శాతం రాయితీలో సంవత్సరానికి 5 వ వంతు చొప్పున 5 సంవత్సరాల వరకు ఆయా కంపెనీలకు విడుదల చేయడం జరుగుతుంది. అందుమూలంగా ఆయా కంపెనీలు సరఫరా చేసిన సిస్టమ్‌ను 5 సంవత్సరాల వరకు పర్యవేక్షించడానికి అవకాశముంటుంది.

ఇంతవరకు రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ సిస్టమ్‌ను అమలు చేయడంలో అనుభవ పూర్వకంగా గుర్తించిన లోపాలను గమనించి అవి పునరావృతం కాకుండా ఉండాలని భావించి, దిగువ పేర్కొన్న అంశాలను పరిగణనలోనికి తీసుకోవడమైనది.

జాతీయ స్థాయిలో ప్రకటన చేయడం ద్వారా మన దేశం మరియు ఇతర దేశాలలో డ్రిప్ పరికరాలను తయారు చేస్తున్న పేరున్న కంపెనీలను ఆహ్వానించటకు ప్రతిపాదన తీసుకోవడమైనది. ఆ విధంగా చేయడం మూలంగా ప్రాజెక్టు నిబంధనలకు ఇష్టపడి, ఉన్నత నాణ్యతా ప్రమాణాలను పాటించే వారిని మాత్రమే ఎంపిక చేయడానికి అవకాశం ఉంటుంది.

ప్రతి మండలానికి ఒక సాంకేతిక నిపుణుడు ఉండే విధంగా డ్రిప్ పరికరాలన తయారీదారులు నియమించుకోవలసి ఉంది.

ఏర్పాటు చేసిన మైక్రో ఇరిగేషన్ సిస్టమ్స్‌న క్రమబద్ధంగా నిర్వహించేందుకుగాను సాంకేతిక సిబ్బంది నిర్ణీత సమయాలలో క్షేత్రీయ సందర్శనలను చేపట్టవలసి ఉంది.

సరఫరా చేసిన సిస్టమ్‌లు బి.ఐ.యస్. (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ ) మార్కు కలిగి ఉండి, నిర్దిష్ట ప్రమాణాల మేరకు ఉండాలి.

సరఫరా చేసిన సిస్టమ్‌ల ప్రామాణీకత మరియు తీరుకు సంబంధించి , పంపిణీదారు నిర్దిష్ట గ్యారంటీ ఇవ్వాలి.

సరఫరా చేసిన సిస్టమ్‌ల మన్నికను సరఫరాదారు నిర్దిష్టంగా పేర్కొనాలి.

మైక్రో ఇరిగేషన్ సిస్టమ్‌ను వాడే విధానంలో రైతులకు విధిగా శిక్షణ ఇవ్వడం, సిస్టమ్‌ను సరఫరా చేసే కంపెనీ యొక్క బాధ్యతగా నిర్దేశించడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపు షరతులు, సిస్టమ్‌ల నాణ్యత, స్థాపన షరతులు, విస్తరణ, నిర్వహణ మరియు సర్వీసులు మొదలగు వాటికి సంబంధించి , సరఫరాదారులతో నిర్దిష్టమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంటుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

ఆ విధంగా ఆంధ్ర ప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు కార్యక్రమాన్ని రాష్ట్రంలో గల అన్ని ప్రాంతాలలో చేపట్టి రైతులకు మెరుగైన సేవలను అందించి వారు ఆర్థిక పరంగా సాధికారత పొందడానికి తగు కృషి చేస్తూ, ఎటువంటి లోటుపాట్లకు తావీయకుండా ఈ ప్రాజెక్టును అమలు చేయడం కోసం ముఖ్య భూమిక వహిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆశయాలకు, సూచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తగు కృషి చేస్తుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో అతి ప్రాముఖ్యత గల బృహత్తర కార్యక్రమమైన ఈ మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. కనుక మెరుగైన విధంగా, మంచి ఫలితాలు ఇచ్చే విధంగా ఈ కార్యక్రమం అమలు కొరకు గౌరవ సభ్యులు ఏమైనా నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఇచ్చినట్లైతే సాధ్యాసాధ్యాలను పరిశీలించి, ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ప్రస్తుత తరుణంలో , ప్రస్తుత పరిస్థితులలో ఈ డ్రౌట్ మూలంగా ఉన్నటువంటి పరిస్థితుల గురించి మన అందరికీ తెలుసు. ఈ రాష్ట్రంలో సన్న, చిన్న కారు రైతులకు అందరికీ ఈ డ్రిప్ ఇరిగేషన్ చాలా మంచిది. కనుక దానికి సంబంధించి మంచి సూచనలు, సలహాలు మీరు ఇస్తారని ఆశిస్తూ , మంచి సలహాలు, సూచనలు ఇవ్వవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు):- అధ్యక్షా, మొట్టమొదట గవర్నమెంట్ ఈ విషయమై క్లారిటీ ఇవ్వవలసిన అవసరం ఉంది. గవర్నరుగారి స్పీచ్‌లో ఈ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు రూ. 1200 కోట్లు పెడతామని చెప్పడం జరిగింది. మన ఫైనాన్స్ మినిష్టరు గారి స్పీచ్‌లో వారు రూ. 100 కోట్లు అని చెప్పారు. మన ముఖ్యమంత్రి గారు తమ స్పీచ్‌లో రూ. 1120 కోట్లు పెడతామని చెప్పడం జరిగింది. మీరు ఈ సంవత్సరం ఈ మైక్రో డ్రిప్ ఇరిగేషన్ కొరకు ఎంత ఖర్చు పెడతారు? అది నా మొదటి ప్రశ్న. మీరు ఏదైతే రూ. 1200 కోట్లు అని చెబుతున్నారో అది ఎన్ని సంవత్సరాల ప్రణాళిక? ఎంత కాలంలో ఖర్చు పెడతారు? ఒక సంవత్సరంలో ఖర్చు పెడతారా? మీరు ఇస్తున్న ఈ డ్రిప్ ఇరిగేషన్‌ను మీరు డైరెక్ట్‌గా మీరు ఇచ్చే సబ్సిడీ రైతులకే చేరేట్లుగా చూడండి. మీ కన్సల్టెన్స్ అవసరం లేదు. కేటాయింపులు ఎంత చేశారో, ఎంత ఆ కన్సల్టెన్సీలకు ఇచ్చారో మాకు తెలుసు. మీకు తెలియకపోతే చెబుతాము. దగ్గర దగ్గర పన్నెండున్నర కోట్ల రూపాయలు ఇచ్చారు. డిసెంబరు 2000 లో ఇచ్చిన లైసెన్సు అయిపోయింది. మళ్లీ ఇప్పుడు 2002 లో దీనికి రూ. 5 కోట్లు సెప్టెంబరులో రిలీజ్ చేశారు. ఇది ఏ విధంగా ఇస్తున్నారో మాకు అర్థం కావడం లేదు.
ఉ.11.10

మా ఇన్‌ఫర్మేషన్ ప్రకారం స్ప్రింక్లర్ ఇరిగేషన్‌కు సెప్టెంబరు 1999 తరువాత ఖర్చు పెట్టలేదు. డ్రిప్ ఇరిగేషన్‌కు మాత్రము ఏప్రిల్,2000 తరువాత ఖర్చు పెట్టలేదు. సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఫండ్సు వచ్చాయి, ఆ ఫండ్సు ఎంత ఖర్చుపెట్టారు? ఖర్చు పెట్టకుండా వుంటే ఏమయినాయి, ల్యాప్స్ అయినాయా, మీ దగ్గర ఉన్నాయా? డ్రిప్ ఇరిగేషన్ దాంట్లో రెండు అభిప్రాయాలు లేవు, హౌస్ యునానిమస్‌గా డ్రిప్ ఇరిగేషన్ ఖచ్చితంగా ప్రభుత్వం చేయాలి. బెనిఫిట్సు రైతులకు చేరేటట్లు చేయాలని కోరుతున్నాను. మధ్య వర్తులు , దళారీలు కన్సల్‌టెంట్సు మాకు అవసరం లేదు. రైతుకు డైరక్టుగా ఇచ్చేటట్లుచేయండి. షుగర్‌కేన్ స్పెసిఫిక్‌గా చాలా ఉపయోగకరంగా వుందని మహారాష్ట్రలో తేలింది. ఒక ఎకరం ఇరిగేట్ చేసేదానికి 2530 యూనిట్స్ 9 నెలలో సేవ్ అవుందని రిపోర్టు తయారు చేశారు,అది మంత్రిగారికి పంపిస్తున్నాను. ముఖ్యంగా షుగర్‌కేన్ రైతులకు సబ్సిడీ ఇచ్చే దానికి ముందుకు రావాలి. ఎలక్ట్రిసిటీ మొత్తం సేవ్ అవుతుంది. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు రైతులకు ఇన్‌సెంటీవ్ ఇచ్చే ఆలోచన చేయండని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టు క్రింద 1200 కోట్ల రూపాయలు ఎన్ని సంవత్సరాలలో ఖర్చు పెడుతారు? డ్రిప్ ఇరిగేషన్‌కు సెంట్రల్ గవర్నమెంటు కొంచెము ఫండ్సు ఇస్తోంది. వెజిటెబుల్ వెరైటీ 20,22 వేల రూపాయలు మాత్రమే అవుతుంది. కాని మనం ఎక్కువ ఎస్టిమేట్సు వేసి బ్యాంక్‌లోన్ తీసుకొనివచ్చే బదులు ప్రభుత్వం డైరక్టుగా ఎంత ఇస్తారు చెప్పి కొన్ని మంచి ఫర్మ్‌స్‌ని ఐడింటిఫై చేయండి. ఈ ఫర్మస్ నుంచి రైతులు తీసుకోవచ్చునని ఎనౌన్సు చేయండి. కంప్యూటర్ అప్లికేషన్సు తీసుకొని చేస్తున్నారు. మండల స్థాయిలో డబ్బు పెట్టండి. మండల స్థాయిలో డబ్బు పెట్టడం వల్ల స్పీడ్ ఇంప్లిమెంటేషన్ బాగుంటుంది. రాష్ట్రంలో అప్లికేషన్సు అన్ని తీసుకొని కంప్యూటర్ చేసి కరెక్టుగా పెట్టండి. ప్రభుత్వం అప్లికేషన్సు ఎప్పుడు తీసుకుంటారు అంటే ఫిబ్రవరి, మార్చి మొదటి వారంలో తీసుకుంటారు, మార్చి 31కి మూసి వేస్తారు. పోయిన సంవత్సరం అదే విధంగా చేశారు. ఈ సంవత్సరం కూడా ఇప్పుడు అప్లికేషన్సు తీసుకుంటున్నారు, ఇప్పుడు అప్లికేషన్సు తీసుకొంటే ఎప్పుడు ఇంప్లిమెంటు చేస్తారు. మండల, డివిజన్ స్థాయిలో డివైడ్ చేసి రైతులకు డైరక్టుగా ఇచ్చే విధంగా చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈరోజు నీరు అనేది చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఆ విధంగా మనం అనేక కార్యక్రమాలు కూడా తీసుకున్నాము. మనం న్యాచురల్ రిసోర్సెస్ వాటర్ అవి డిప్లీట్ కావడం, రెయిన్‌ఫాల్ నార్మల్‌గా ఉన్నా పాపులేషన్ పెరిగిపోవడం , వాటర్ యుటిలైజేషన్ పెరగడం, గ్రౌండ్ వాటర్ డిప్లిషన్ చాలా ఫాస్టుగా పెరగడం వీటివల్ల చాలా సమస్యలు వస్తున్నాయి. ఈ రోజు పేపర్లో చూస్తే జపాన్‌లో వాటర్ కన్జర్వేషన్ మీద ప్రయత్నం చేసే పరిస్థితి వచ్చింది. ఈ సినేరియా మొత్తం ప్రపంచంలో కూడా వచ్చే పరిస్థితి వస్తున్నాయి. వాటర్ షెడ్ డెవలప్‌మెంటు ప్రోగ్రాము మనం పెట్టుకున్నాము., ఎఫారెస్టేషన్ పెద్ద ఎత్తున టేక్‌అప్ చేయాలి, నీరు మీరు క్యాంపెన్ చేసే కార్యక్రమాలు చేశాము. అర్బన్ ఏరియాస్‌లో ఎవేర్‌నెస్ హార్వెస్టింగ్ కార్యక్రమం క్రింద ముందుకుపోతున్నాము. అదే విధంగా వాటర్ కన్జర్వేషన్ పెట్టుకొని వాటర్, ట్రీ, ల్యాండ్ యాక్ట్ క్రింద చట్టం కూడా తీసుకొచ్చాము. ఇవి అన్నీ తీసుకొచ్చినప్పుడు ఇంటిగ్రిటి కావలంటే మైక్రో ఇరిగేషన్ టెక్నాలజీ అప్లికేషన్ వుంటే తప్ప సాధ్యం కాదనే ఉద్దేశ్యంతో మై క్రో ఇరిగేషన్ కు ఈ సంవత్సరం బడ్జెటులో ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి ఈ కాన్సెప్టు క్రింద అవేర్‌నెస్ బిల్డప్ చేయాలని ముందుకు పోతున్నాము. మైక్రో ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్, మైక్రో స్ప్రేయర్ , స్ప్రింక్లర్ ఇవి అన్ని కూడా వస్తున్నాయి. స్ప్రింక్లర్ ఇరిగేషన్ కూడా వుంది గ్రావిటీ ఫీడ్ ఫ్యామిలీ డ్రిప్ సిస్టమ్ కూడా పెట్టి డొమెస్టిక్‌గా కూరగాయాలు పండించుకోవాలని దీనిని మనం ప్రమోట్ చేస్తున్నాము. డ్రిప్ ఇరిగేషన్ హార్టీకల్చర్ క్రాప్సులో మ్యాంగో, సపోటా, కోకొనెట్, వీటిలో ఎక్కువ డ్రిప్ ఇరిగేషన్‌కు పోతున్నాము. స్ప్రింక్లర్ ఇరిగేషన్‌లో అగ్రికల్చర్ క్రాప్సులో, అవి అన్ని కూడా స్ప్రింక్లర్ ఇరిగేషన్ ద్వారా మ్యాగ్జిమమ్ పోతున్నది విజిటబుల్సు వాటర్ సఫిషియంట్ ఎక్కడెక్కడ చేయగల్గుతామో అక్కడ అంతా ఆలోచిస్తున్నాము. ఫ్యామిలి డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్‌లో కూరగాయలు వేసుకోడానికి డ్వాక్రా గ్రూపులను కూడా వీళ్లు అందరిని బాగా ప్రమోట్ చేసి మనం ముందుకు పోతున్నాము. అడ్వాన్స్‌డ్ మైక్రో ఇరిగేషన్ ద్వారా చేస్తే 25 శాతం నుంచి నూరు శాతం వాటర్ సేవింగ్ వస్తుంది. కరెంటు సేవింగ్ కూడా ఎక్కువ వస్తుంది. సెలైనిటీ ప్రాబ్లమ్ చాలావరకు స్టార్టు అయ్యే అవకాశం వుంది. ల్యాండ్ అంతా డిగ్రేడ్ అయిపోవడం, ఎరోషన్‌రావడం అవి అన్ని కూడా చాలావరకు కట్ అయ్యే అవకాశం

వస్తుంది. కాస్టు తగ్గుతా వుంది, ఎంప్లాయిమెంటు జనరేషన్ కూడా ఎక్కువ వచ్చే అవకాశం వుంది. ఈ యొక్క కలుపు మొక్కలు అన్నీ చాలా తగ్గుతూవస్తున్నాయి. ఫర్టిలైజర్సు కూడా చాలా సమర్ధవంతంగా వాడుకోడానికి పనికి వస్తూవుంది. ఫైనల్‌గా ఉత్పాదక శక్తి పెరుగుతోంది, ఉత్పత్తి పెరుగుతోంది. క్వాలిటి పెరిగే అవకాశాలు ఉన్నాయి. కన్‌స్ట్రైంట్ కూడా ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం వుంది. ఇజ్రాయిల్‌లో 1964లో ఈ మైక్రో ఇరిగేషన్ డిమానిస్ట్రేషన్ చేశారు. 1986లో పెద్ద ఎత్తున మైక్రో ఇరిగేషన్ టేక్అప్ చేయడం జరిగింది. ఇప్పటివరకు ప్రపంచం మొత్తం చూస్తే 29.55 లక్షల హెక్టార్లో ఈ మైక్రో ఇరిగేషన్ సిస్టమ్ వుంది. యుఎస్ఎ, స్పెయిన్, ఇండియా, చైనా, ఇజ్రాయిల్ ఇవి అన్ని కలిపి 90 శాతం వుంటే మిగిలిన అన్నీ దేశాలు కలిపి 10 శాతం మాత్రము వుంది. ఈ రోజు అమెరికా చూస్తే వాళ్ల రిసోర్సెస్ ఉన్నాయి, కాని అర్ అండ్ డి క్యాపబులిటీస్ ఇవి అన్ని కూడా ఉన్నప్పటికి కూడా 20 సంవత్సరాలలో 10.5 లక్షల హెక్టార్లు వాళ్లు చేశారు. ప్రపంచంలో యుఎస్ఎ 10.5 లక్షల హెక్టార్లు, స్పెయిన్ 5.62 లక్షల హెక్టార్లు , ఇండియా 4 లక్షల హెక్టార్లు , చైనా 2.67 లక్షల హెక్టార్లు, సౌత్ ఆఫ్రికా 2.2 లక్షల హెక్టార్లు, ఇజ్రాయిల్ 1.82 లక్షల హెక్టార్లు మొత్తం వుంది. ఈ రోజు ఇండియా చూస్తే 4 లక్షల హెక్టార్లలో 2 లక్షల హెక్టార్లు మహారాష్ట్రలో వుంది, ఆంధ్రప్రదేశ్‌లో .7 లక్షల హెక్టార్లు, కర్నాటక .5 లక్షల హెక్టార్లు , తమిళనాడు .4 లక్షల హెక్టార్లు, గుజరాత్ .4 లక్షల హెక్టార్లు, వున్నది. 13 సంవత్సరాలలో 4 లక్షల హెక్టార్లులో మాత్రమే చేయగలిగాము. ఇటీవల కాలంలో నేను డ్రిప్ ఇరిగేషన్ మీద అందరిని పిలిపించుకొని మాట్లాడితే ఇప్పటివరకు 4 లక్షల హెక్టార్లు 13 సంవత్సరాలలో చేసినప్పుడు రాబోయే 2 సంవత్సరాలలో వీలైనంత తొందర్లో ఫేజ్ 1 క్రింద 2.5 లక్షల హెక్టార్లు చేయాలని అనుకుంటున్నాము. వారియొక్క శక్తి పెంచుకోవాలని , పాల్గొనేలా వారిని ఆలోచించమని చెప్పాము. 13 సంవత్సరాలలో 70వేల ఎకరాలు హెక్టార్లు మాత్రమే మనం చేశాము. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులను ఉపయోగించుకున్నాము. ఇప్పటివరకు ఎంత డబ్బులు ఇచ్చారో అంత డబ్బులు మనం ఉపయోగించడం జరిగింది. 25.60 కోట్ల రూపాయలు సబ్సిడీ గడచిన 3 సంవత్సరాలలో ఇచ్చాము. 10 సంవత్సరాలలో 85.25 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 70 వేల హెక్టార్లు చేసుకున్నాము. గవర్నమెంటుఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు పాలసీలు మార్చారు, 2000 సంవత్సరంలో 90 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు, 2001లో 50 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు, 2002 సంవత్సరానికి 20 శాతానికి సబ్సిడీ తగ్గించారు. ఆ విధంగా ఏ సంవత్సరం కూడా ఒక పద్దతి లేకుండా పోవడంవల్ల రైతులకు అవగాహన కూడా పెరగకపోయి కొంతమందికి ఇబ్బందుల వచ్చాయి. ఈ యొక్క డిపార్టుమెంటు సబ్సిడీకోసం పనులు చేశారు తప్పా దీనిని ఒక అవేర్‌నెస్ క్రింద తీసుకుపోవాలని ఉద్దేశ్యం ఎప్పుడు కనపడలేదు. మాస్ అవేర్‌నెస్ తప్ప ప్రజలకు కూడా అవగాహన పెరిగే అవకాశం లేదు. ఈ యొక్క డ్రిప్ ఇరిగేషన్ చాలా సార్లు ఇక్కడ డిస్‌కస్ చేసుకున్నాము. ఒకసారి డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చిన తరువాత సరిగా మెయిన్‌టైన్ చేయకపోతే మనం పెట్టిన డబ్బులు అంతా వేస్టు అవుతుంది. కాబట్టి క్వాలిటి డ్రిప్ ఇరిగేషన్ చేయడం క్వాలిటి డ్రిప్ ఇరిగేషన్ కూడా కొంత గ్యారెంటీ ఇచ్చి మెయిన్‌టైయిన్ చేస్తే తప్ప ఇది సాధ్యం కాదు. ఇప్పటివరకు జరిగింది ఈ యొక్క లిమిటెడ్ క్వాలిటి కంట్రోల్ చెక్అప్ లేకుండా పోవడం, ఒకసారి ఇచ్చిన తరువాత కొంతవరకు సర్వీస్ చేయవలసిన అవసరం వుంది. అది పూర్తిగా మనం విస్మరించాము, కొన్ని సమస్యలు వచ్చాయి. డీలర్‌షిప్ పూర్ నెట్ వర్క్ వుంది. ఎక్కడో హైద్రాబాదులో వుంటే మారుమూల ప్రాంతంలో చూస్తే అతనికి ఏదన్నా రిపేరు వచ్చినా యుటిలైజ్ చేయవలసి వచ్చినా ఎవరు లేకుండా దానిపైన ఇంటరెస్టు పోయినా మళ్లీ డ్రిప్ ఇరిగేషన్ తీసివేసే పరిస్థితి వస్తుంది. మైక్రో ఇరిగేషన్ ఏమిటి? ఎట్లా ఉపయోగించాలి? టైమ్ టు టైమ్ ట్రైనింగ్ కూడా ఇవ్వవలసిన అవసరం వుంది. మనం చాలా తక్కువ చేస్తున్నాము. ఈ సంవత్సరం విజన్ 5 లక్షల హెక్టార్లు డ్రిప్పు ఇరిగేషన్ పెట్టాలని ఈ విజన్‌లో మనం పెట్టడం జరిగింది. ఫేజ్ 1లో 2.5 లక్షల హెక్టార్లు మనం అనుకుంటున్నాము, డబ్బుల కూడా పెద్ద సమస్య కాదు, నేను ఎక్స్‌ప్లయిన్ చేస్తాను. సంవత్సరంలోనే చేయాలని ఒకవేళ ఏదైనా సమస్య వస్తే 12 నెలల నుంచి 24 నెలలో లచేయాలని అనుకుంటున్నాము. ఆ విధంగా ఆలోచిస్తే డిపార్టుమెంటు కూడా రఫ్‌గా అగ్రికల్చర్‌కి .4 లక్షల హెక్టార్లు, హర్టీ కల్చర్‌కు 1.3 లక్షల హెక్టార్లు, సెరీకల్చర్‌కి .40 లక్షల హెక్టార్లని, షుగర్‌కేన్ కూడా .40 లక్షల హెక్టార్లు మనం చేసే అవకాశం వుంది. మొత్తం 1120 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. కొంతమందికి ఎన్నోసార్లు అనుమానాలు వచ్చాయి అనుమానాలు అవసరం లేదు, డబ్బులు నాబార్డు ఆర్ఐడిఎఫ్ క్రింద ఫైనాన్సు ఇస్తున్నారు. ఇంతకుమునుపు రోడ్డుకు పెట్టుకున్నాము, వాటర్, వేరియస్ కార్యక్రమాలు పెట్టుకున్నాము. ఈ సారి అడిగింది ఏమంటే

1120 కోట్ల రూపాయల్లో సగం డ్రిప్ ఇరిగేషన్ కోసం అందులో 50 శాతం వాళ్లు ఇస్తారు. అ విధంగా మనం ఏమి అనుకున్నాము అంటే 50 శాతం నాబార్డు ఇచ్చే డబ్బులు 1120 కోట్ల రూపాయల్లో సగం 560 కోట్ల రూపాయలు సబ్సీడీ అవుతుంది. రైతుల పెట్టుకోవలసింది 560 కోట్ల రూపాయలు అవుతుంది, 560 కోట్ల రూపాయలు నాబార్డు ఇస్తుంది.

ఉ.11.20

అంతేకాకుండా ఈనాడు నాబార్డ్ మనకు రూ.560 కోట్లు ఇస్తుంది. వారు మనకు ఇచ్చిన తరువాత ఆ డబ్బును ఎవరైతే మాన్యుఫాక్చరర్స్ వస్తారో వారికి ఇచ్చి నాబార్డ్ రూల్స్ ప్రకారం, ఆర్.ఐ.డి.ఎఫ్. రూల్స్ ప్రకారం గవర్నమెంట్ గ్యారంటీ ఇచ్చి ప్రతి సంవత్సరం గవర్నమెంట్ తరపున రీపేమెంట్ ఇస్తున్నాము. డబ్బులు 100% టైఅప్ చేశాము. దాంట్లో ఏమాత్రం సందేహం లేదు. ఒక కాన్సెప్ట్ పేపర్క్రింద 50% ఇవ్వటానికి వారు ఒప్పుకున్నారు. 50% అంటే మాగ్జిమమ్ రూ.50,000 బెనిఫిట్ ఒక్క ఫార్మర్కు కలుగచేస్తున్నాము. 50% కాస్ట్ నాబార్డ్ తరుపున సబ్సిడీ ఇస్తున్నాము, మిగిలిన 50% ఫార్మర్ను అప్పుతీసుకోమంటున్నాము. ఆ డబ్బు ఫార్మర్ పెట్టగలిగితే అది తగ్గించుకుని వారికి లోన్ ఇస్తాము, వారు పెట్టుకోలేకపోతే ఆ 50%కు కూడా లోన్ సదుపాయం ఉంటుంది. ఆవిధంగా ఎప్పటికప్పుడు ఈ కార్యక్రమం ఆలోచిస్తున్నాము. మనం తీసుకున్న డబ్బు మాత్రం 5 సంవత్సరాల డిఫర్డ్ పేమెంట్ క్రింద నాబార్డ్కు డైరెక్ట్గా మనమే పే చేస్తున్నాము. ఇందులో రెండు సిస్టమ్స్ పెట్టుకున్నాము. డబ్బు నాబార్డ్నుండితీసుకుని డైరెక్ట్గా బ్యాంక్కు ఇస్తున్నాము. బ్యాంక్ద్వారా ఫార్మర్కు ఇస్తున్నారు. మాన్యుఫాక్చరర్ ఎరక్ట్ చేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడైతే కమాండ్ ఏరియా ఉందో, ఎక్కడైతే మీడియం ఇరిగేషన్లో పెద్ద ప్రాజెక్ట్స్ ఉన్నాయో ఆ ఏరియాస్ తప్ప మిగిలిన ఏరియాస్ అంతా చేయాలనుకుంటున్నాము. రెండున్నర లక్షల హెక్టార్లలో అంటే 6.25 లక్షల ఎకరాల్లో డ్రిప్ ఇరిగేషన్ మనం చేసే అవకాశం ఉంది. స్ట్రెస్ మండలాలు, కమాండ్ ఏరియా, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్నింటినీ అనుకుంటున్నాము. రఫ్గా 700 మండలాలు వస్తున్నాయి. రఫ్గా మండలానికి వెయ్యి ఎకరాలు పెట్టగలిగితే ప్రజల్లో ఎవేర్నెస్ వస్తుంది. అక్కడే నెట్వర్కింగ్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కూడా ఉంటుంది. అప్పటికి ఇప్పటికి ఉన్న డిఫరెన్స్ ఏమంటే 5 సంవత్సరాల మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ అడుగుతున్నాము. డ్రిప్ ఇరిగేషన్ పెట్టి వెళ్లిపోవటం కాకుండా మండల హెడ్క్వార్టర్లో వారు డీలర్షిప్ పెట్టుకోవాలని, మెకానికల్షాప్ పెట్టుకోవాలని చెబుతున్నాము. ఎక్కడ రిపెయిర్ వచ్చినా 5 సంవత్సరాలపాటు వారే రిపెయిర్ చేయాలి.

రెండవ విషయం ఎక్స్టెన్షన్. ఇది చాలా ఇంపార్టెంట్. ఏ సిస్టమ్ అయినా జరుగుతుంది, డ్రిప్ ఇరిగేషన్లో పంటలు వస్తాయని అనుకుంటూ ఉంటారు. దానికి సంబంధించిన నాలెడ్జ్ అవసరం. ఎప్పుడు ఏ పంట వేయాలి, ఏ ఎరువు వేయాలి, మందులు ఎట్లా వేయాలనేది చాలా అవసరం. కుప్పంలో ఈనాడు ఒక కన్సల్టెంట్కు ఫీజు ఇచ్చి చేయించాము. ఈ రోజు అక్కడ ఆ సిస్టమ్ సక్సెస్ అయ్యిందంటే దానికి ప్రధాన కారణం ఎక్స్టెన్షన్. ఈనాడు అక్కడనుండి వేరే దేశాలకు కూడా ఎగుమతి చేసే పరిస్థితికి వచ్చామంటే అక్కడ ఎక్స్టెన్షన్ సర్వే చాలా సౌండ్గా చేశారు. అందువల్లే అది సక్సెస్ అయినది. డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్ అందరితో మాట్లాడి 5 సంవత్సరాల ఎక్స్టెన్షన్ సర్వీస్, 5 సంవత్సరాల మెయింటెనెన్స్ వారే చేయాలని చెప్పాము. మినిమమ్ గ్యారంటీ కూడా వారు ఇవ్వాలి. ఒక ఎకరానికి ఏ క్రాప్ వేస్తే ఎంత ప్రొడక్షన్ వస్తుంది, కాస్ట్ ఏవిధంగా తగ్గిస్తారు, వాటర్ మరియు పవర్లను ఏవిధంగా సేవ్చేస్తారు అనే విషయాలన్నీ నెగోషియేట్ చేస్తున్నాము. క్వాలిటి కంట్రోల్ విషయంలో కూడా ఇండిపెండెంట్ ఏజన్సీ ఒకదానిని పెట్టి చేపిస్తున్నాము. ఆవిధంగా ఇవన్నీ చేపడుతున్నాము. స్టేట్ లెవెల్లో 8 నుండి 20వ తేదీవరకు వర్క్షాప్స్ పెట్టాము. 21 నుండి 30వ తేదీవరకు జిల్లాస్థాయిలలో వర్క్షాప్స్ పెట్టాము. మండల, డివిజన్, డిస్ట్రిక్ట్ లెవెల్ ఆఫీసెస్, నాన్అఫిషియెల్స్, జిల్లాపరిషత్ ఛైర్మన్, ఎమ్.పి., ఎమ్.ఎల్.ఎ., జిల్లాపరిషత్ ఛైర్మన్ అదేమాదిరిగా బ్యాంకర్స్ అందరితో

కలిపి పెట్టుకున్నాము. ఏప్రెల్‌లో నీరు–మీరు కార్యక్రమం క్రింద కూడా పెద్ద ఎవేర్‌నెస్ తీసుకురావాలి. ఆ కార్యక్రమంలో భాగంగా దీనిని తీసుకుంటున్నాము. ఇప్పుడు యాక్షన్ ప్లాన్ తయారుచేశాము.

నాబార్డ్‌వారు కాన్‌సెప్ట్ పేపర్ ఇన్ ప్రిన్సిపుల్ ఒప్పుకున్నారు. ఆర్.ఐ.డి.ఎఫ్. క్రింద ఇవ్వటానికి వారు ఒప్పుకున్నారు. మోడల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేశాము. Scope of work for Drip Irrigation అనే పేరుతో దీనిని ప్రిపేర్ చేశాము. డ్రాఫ్ట్ ఎన్.ఓ.యు కూడా గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, డ్రిప్ సప్లయర్, బ్యాంకర్స్ అందరితో కలసి తయారుచేశాము. డ్రిప్ ఇరిగేషన్ విషయంలో చాలా మీటింగ్స్ పెట్టుకున్నాము. చాలావరకు క్లారిటి వచ్చింది. 2.5 లక్షల ఎకరాలకు ఉద్దేశించబడిన ఈ స్కీమ్‌కు డబ్బుల సమస్య లేదు. దాంట్లో చాలా క్లారిటీ ఇస్తున్నాను. 50% బ్యాంక్స్‌ద్వారా ఇస్తాను, మిగిలిన 50% గవర్నమెంట్ నాబార్డ్‌ద్వారా తీసుకుంటుంది. 5 సంవత్సరములపాటు కాంట్రాక్ట్ మెయింటెనెన్స్ , ఎక్స్‌టెన్షన్ కాంట్రాక్టర్‌కే పెడుతున్నాము. క్రాప్ డిసైడ్ చేస్తున్నాము. ఎన్విరాన్‌మెంట్, క్లైమేట్, సాయిల్ కండిషన్స్‌నుబట్టి ఏ ప్రాంతంలో ఏ క్రాప్‌కు వెళ్లాలో ఆలోచిస్తున్నాము.

అన్నింటికంటే ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. మీరు కూడా దీనిని ఏవిధంగా ఇంప్రూవ్ చేయాలో సజెషన్స్ ఇవ్వండి. అవన్నీ చూసుకుని గైడ్‌లైన్స్ ఫ్రేమ్‌చేసుకుని ఇంప్లిమెంట్ చేయటానికి ప్రయత్నిస్తాము. అన్నింటికంటే మనకు ఉన్న బిగ్గెస్ట్ ఎస్సెట్ మన్యుఫాక్చరర్‌యొక్క సమర్థత. వారు దేశంలో ఎన్నో సంవత్సరాలుగా 4,00,000 హెక్టార్లకు పైగా చేశారు. మన రాష్ట్రంలో కూడా రాబోయే 2 సంవత్సరాల్లో 2.5 లక్షల హెక్టార్లలో చేయాలని అనుకుంటున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు ఇటీవల ఒక టాస్క్‌ఫోర్స్ వేశారు. ఆ టాస్క్‌ఫోర్స్ ఛైర్మన్‌ను ఏవిధంగా చేస్తే బాగుంటుందని అడగటం జరిగింది. ఇక్కడ సక్సెస్‌ఫుల్‌గా ఇంప్లిమెంట్ చేస్తే వేరే రాష్ట్రాల్లో కూడా ఇదే ఫాలో అవుతారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏవిధంగా సబ్సిడీ ఇవ్వాలి, మనం ఏవిధంగా సబ్సిడీ ఇవ్వగలము, డ్రిప్ ఇరిగేషన్ కాస్ట్ ఏవిధంగా తగ్గిస్తాము, తద్వారా మనర ఇచ్చే సబ్సిడి ఫార్మర్స్‌కు ఏవిధంగా అందుతుందో మనం ఆలోచించాలి. ఆవిధంగా మనం ఆలోచించినప్పుడు ఈనాడు కరువు చాలా భయంకరంగా ఉంది. రైతులు కూడా నీటిఎద్దడిని చవిచూస్తున్నారు. వారు కూడా రియలైజ్ అవుతున్నారు. నా లిమిటెడ్ ఎక్స్‌పీరియెన్స్‌లో చూస్తే కుప్పంలో 6,000 ఎకరాలు డ్రిప్ ఇరిగేషన్ క్రింద సాగులోకి వచ్చింది. ప్రతి సంవత్సరం 3 పంటలు తీసుకునేవారు ఈ సంవత్సరం విపరీతంగా కరువు ఉన్నప్పటికీ రెండు పంటలు తీసుకోగలుగుతున్నారు.
ఉ. 11.30

ఈరోజు అక్కడ నీటి ఎద్దడి వున్నా, రెండు పంటలు పండించుకోగలిగారంటే దానికి కారణం డ్రిప్ ఇరిగేషన్ తప్ప వేరొకటి కాదు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా వారు రెండు పంటలు పండించగలుగుతున్నారు. కాబట్టి ఈ డ్రిప్ ఇరిగేషన్‌ను మనం సాధ్యమైనంత వరకు మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సంబంధించి మనందరం ఆలోచించవలసిన అవసరం వుంది. దీనిని కేవలం రాజకీయం చేయడం సమంజసం కాదు. యాభై సంవత్సరాలుగా మనం ఎన్నో సబ్సిడీలు ఇచ్చాము. కాని రైతాంగం వాటిని సక్రమంగా ఉపయోగించుకోలేకపోయారు. దేనికైనా నాలెడ్జ్ ముఖ్యం . అటువంటి నాలెడ్జ్‌ను మనం అందించగలిగితే అందులో విజయం సాధించడం సులభం అవుతుంది. కాబట్టి అటువంటి నాలెడ్జ్‌ను మనం మన రైతాంగానికి అందించవలసిన అవసరముంది. లేకపోతే, ఈ పదకొండు వందల ఇరవై కోట్ల రూపాయలు కూడా మళ్లీ ఫెయిల్ అయ్యే అవకాశం వుంటుంది. కాబట్టి సభ్యులందరూ ఆ డైరెక్షన్‌లో సూచనలివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం .ఎస్. పార్థసారధి(కదిరి): అధ్యక్షా, ఈ డ్రిప్ ఇరిగేషన్ స్కీమ్‌కు సంబంధించిన విషయాలను పరిశీలిస్తే రైతాంగానికి ఇది చాలా ఉపయోగకరంగా వుంటుందని అనుకుంటున్నాను. దీనిని ఏప్రిల్ ఒకటవ తారీఖు నుండి అమలులోకి తీసుకువస్తామని తెలిసినప్పుడు బహుశ ఇది ఏప్రిల్ ఫూల్స్ డే లాగ కాకుండా ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి సంబంధించిన డ్రిప్ ఇరిగేషన్ డే లాగ రూపొందుతుందన్న నమ్మకం వుంది. ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించిన రైతులకు ఇది వరం

లాంటిది. ఆ రైతులు చాలా ఆశలు పెట్టుకున్నారు. చాలా ఉత్సాహంగా ఈ కార్యక్రమం పట్ల ఆత్మవిశ్వాసంతో వున్నారు. ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయాల పట్ల నేను ఖచ్చితంగా ఏకీభవిస్తున్నాను. గతంలో కూడా రైతులకు నేరుగా సబ్సిడీలు ఇవ్వడం వలన వారిలో బాగా చొరవ వుండి రాజకీయంగా తిరుగుతూ అధికారుల దగ్గర మ్యానేజ్ చేసుకునే వారికి మాత్రమే లబ్ధి కలిగే పరిస్థితి వుంది. అయితే ప్రభుత్వం ఇప్పుడు తీసుకురాబోతున్న ఈ ఈ డ్రిప్ ఇరిగేషన్ పట్ల పూర్తిగా రైతులకు ఇంకా అవగాహన రాలేదు. అయితే అయిదు సంవత్సరాల పాటు టెక్నికల్ మెయింటెనెన్స్ ఆ సంస్థ వారే తీసుకునే పద్ధతిలో ఈ కార్యక్రమాలు జరగడం చాలా మంచి పరిణామం . అయితే దీనికి ఇంకా కొన్ని అంశాలు జోడించవలసిన అవసరం వుంది. గతంలో మా అనంతపూర్ జిల్లాలో ప్రభుత్వం యొక్క ఇంటెన్సివ్ లేకుండానే రైతులు చీనీ తోటలు, పండ్ల తోటలు పెట్టుకున్నారు. దాదాపు 15 సంవత్సరాల తరువాత వాటికి సరిపడే నీరు లేకపోవడం వల్ల ఎదిగిన కన్నబిడ్డను పోగొట్టుకున్నట్లు వారంతట వారే వాటిని నరికేసుకునే పరిస్థితి వచ్చింది . ఈరోజు అనంతపురం జిల్లా గాని, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో మినిమమ్ గ్రౌండ్‌వాటర్ లెవల్ వచ్చేంతవరకు వెట్ ఇరిగేషను బ్యాన్ చేసే విధంగా వారికి ఆల్టర్‌నేటివ్‌గా సజెషన్స్ ఇచ్చి ఒక అయిదు సంవత్సరాల పాటు వేరే పంటల వైపు వారి దృష్టిని మళ్లించి ఒక కాంప్రహెన్సివ్ ప్రోగ్రామ్ చేసినప్పుడు మాత్రమే ఇది సక్సెస్ అవుతుంది. డ్రిప్ ఇరిగేషన్ చేపట్టాలంటే 56 సంవత్సరాల తరువాత నీరు లేకపోతే ఇన్నాళ్లు చేసిన శ్రమంతా వేస్ట్ అవుతుంది. కాబట్టి వెట్ లాండ్స్ పంటలను బ్యాన్ చేసి ఆ రైతులకు ఆల్టర్‌నేటివ్ క్రాప్స్ చూపించి వారిని కూడా డ్రిప్ ఇరిగేషన్ వైపు మళ్లించవలసిన అవసరముంది. మొదట రైతులు ఈ సిస్టం పట్ల ఆసక్తి చూపనప్పటకి ఇందులో కలిగే ప్రయోజనాల గురించి వారికి నచ్చచెప్పి వారిని ఈ సిస్టంలోకి మారడానికి ఒప్పించగలిగితే అందరికి ప్రయోజనం కలుగుతుంది. మినిమమ్ 800 ఎకరాలకు అస్యూర్డ్ వాటరు ఈ డ్రిప్ ఇరిగేషన్ సిస్టంలో ఇచ్చే అవకాశం వుంటుంది కాబట్టి, మొదట రైతులు ఈ సిస్టం పట్ల ఆసక్తి చూపనప్పటకి ఇందులో కలిగే ప్రయోజనాల గురించి వారికి నచ్చచెప్పి వారిని ఈ సిస్టంలోకి మారడానికి ఒప్పించగలిగే అవకాశముంది. ఆ విధంగా వారందరినీ ఒప్పించినట్లయితే అందరికి ప్రయోజనం కలుగుతుంది. కనీసం అయిదు సంవత్సరాలైనా ఈ ఇరిగేషన్ సిస్టం నుండి మారకుండా వుండడానికి మనం చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఈ సిస్టంలోని టెక్నికల్ ఎడ్యుకేషన్ గురించి అధ్యయనం చేయడానికి మన అధికారులను మహరాష్ట్రలోని జలగాంకు పంపించడం జరిగింది. అయితే అధికారులు దాని గురించి రైతాంగానికి ఈ విధానం గురించి చెప్పడం కన్నా సాటి రైతులు దానిని ప్రత్యక్షంగా చూసి తమ తోటి రైతులకు వివరిస్తే రైతాంగం వాటిని విశ్వసిస్తుంది. కాబట్టి, ఏదైనా ఒక ప్రత్యేక కార్య క్రమం ఏర్పాటు చేసి అటువంటి కొంతమంది ఆదర్శ రైతులను ఆ రాష్ట్రానికి పంపించి అక్కడ వారి అనుభవాలను మన రైతాంగానికి అందించే ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది. ఈ డ్రిప్ ఇరిగేషన్ సిస్టం లోకి రైతులనందరినీ తీసుకువచ్చి అందరి చేత ఒకే రకమైన పంటలు పండించినట్లయితే ఆ పంట దిగుబడి ఎక్కువై రైతులకు గిట్టుబాటుధర లేకుండా పోయే ప్రమాదంకూడా వుంది. కాబట్టి వీలైనంత వరకు కాస్మోపాలిటన్ పంటలను వేసుకున్నట్లయితే ఎక్కువ లాభం వుంటుంది. ఉదాహరణకు మా అనంతపురం జిల్లా చూసినట్లయితే అక్కడ అంజూర్ తోటలు బాగా వచ్చే అవకాశం వుంది. ఈ అంజూర్ డ్రై ఫ్రూట్స్ కావడం వల్ల నీటికి అత్యధిక ధర లభిస్తుంది. ఆ విధంగా ఎక్కడెక్కడ అటువంటి కాస్మోపాలిటన్ పంటలు పండించడానికి అవకాశం వుందో వాటిని పండించడానికి ప్రోత్సహించినట్లయితే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా వుంటుంది. అదేవిధంగా ఈనాడు ప్రపంచవ్యాప్తంగా ఔషధ మొక్కల పెంపకం యొక్క ప్రాధాన్యం విపరీతంగా పెరిగిపోయింది. దాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని వాటిని కూడా పెంచడానికి గల అవకాశాలను కూడా పరిశీలించవలసిన అవసరముంది. ఈనాడు ప్రతిరోజు ప్రతి రైతు ఈ టీవిలో వచ్చే అన్నదాత కార్యక్రమాన్ని చూస్తున్నారు. ప్రభుత్వం కూడా ఒక స్లాట్ తీసుకొని ఇటువంటి కార్యక్రమాలకు సంబంధించిన లేటెస్ట్ టెక్నాలజీని ప్రతిరోజు ఒక గంట సేపు రైతాంగానికి చూపించినట్లయితే వారు కూడా తప్పనిసరిగా ఆ విషయాలను తెలుసుకొని లేటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించుకునే అవకాశం వుంటుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రారంభంలో కొన్ని లోటుపాట్లు వున్నా ఆ విషయాలన్నిటిని అన్ని పార్టీల వారితో కనీసం రెండు నెలలకు ఒకసారి సమావేశమై మంచిచెడ్డలను బేరీజు వేసుకోవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ ప్రోగ్రామ్ క్రింద 1992 నుంచి రు. 85 కోట్లు ఖర్చు చేసి సుమారుగా డెబ్బై వేల హెక్టార్లను మనం దీని క్రింద వినియోగంలోకి తీసుకురావడం జరిగిందని ప్రభుత్వం ఇచ్చిన వివరణలో వుంది. అదే విధంగా 26,000 మంది రైతులు లబ్ది పొందినట్లు వుంది. ముఖ్యమంత్రి గారు కూడా కొన్ని లోపాలు వున్నాయని చెప్పారు. వాస్తవంగా ఈ డ్రిప్ ఇరిగేషన్‌లో గతంలో ఇచ్చిన స్ప్రింక్‌లర్స్, పైప్ లైన్సు మొదలైన వాటి వల్ల రైతులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎందుకంటే ఈ పైపులను వేసిన తరువాత పంట మీద వాటర్ స్ప్రెడ్ అవుతుంది. అదే సమయంలో రైతులు పంటకు సంబంధించిన మిగతా పనులు చేయడంలో ఆ పైపులను పక్కన పెట్టినప్పుడు ఆ వాటర్ అలాగే స్ప్రెడ్ అవుతూ రైతులకు ఇబ్బంది కల్గిస్తుంది. అదేవిధంగా గతంలో ఈ స్ప్రింక్‌లర్స్ డిస్ట్రిబ్యూషన్‌లో గాని డ్రిప్ డిస్ట్రిబ్యూషన్‌లో గాని ఎదుర్కొన్న లోపాలను పరిశీలన చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే గతంలో ఈ డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి అనేక లోపాలు జరిగాయి. అదే విధంగా ఉద్యానవన శాఖకు సంబంధించి ఆ శాఖ ఈ డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని ప్రోత్సహించడంలో మొదట 90 శాతం నుంచి రానురాను 50 శాతం వరకు తీసుకువచ్చింది. ఆ విధంగా కాకుండా ఈ విధానాన్ని ప్రోత్సహించడంలో రైతులకు కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ముందుకు రావాలి. ఆ విధంగా ఈ కార్యక్రమం సక్రమంగా జరగాలని నేను ఆకాంక్షిస్తున్నాను.
ఉ.11.40

ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో ఈ డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి ఎకరాకు ఎంత ఖర్చు వస్తుంది? గతంలో డ్రిప్‌కు సంబంధించి చాలా ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ వచ్చాయి. నాకు తెలిసినంతవరకు ఎకరాకు రూ. 5,6వేలకు పైగా రావచ్చని అనుకుంటున్నాను. ఈ డ్రిప్‌ను ఒకేసారి అన్ని మండలాలలకు, అన్ని గ్రామాలకు చేయడానికి సాధ్యపడదు. కాబట్టి కొన్ని క్లస్టర్ విలేజెస్‌ను తీసుకోండి. ఆ విలేజెస్‌ను ఒక ప్రాతిపదిక మీద తీసుకోండి. ఆ మండలంలో వేస్తున్న పంటలు, నీటి లభ్యత, రైతాంగంలో వున్న ఉత్సాహం, ఈ విషయాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని క్లస్టర్ విలేజెస్‌ను ఏర్పాటు చేయండి. ఆ తర్వాత క్లస్టర్ విలేజెస్‌లో రైతులను ఎంపిక చేసే విషయంలో పారదర్శకత వుండేలా చర్యలు తీసుకుని అవసరమైన రైతులను ఎంపిక చేయవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఏదో సబ్సిడీ వస్తుంది కదాని దేని కోసమో ఏదో విధంగా ఆ డబ్బును మార్చుకునే తప్పుడు పనులు జరగడానికి అవకాశం వుంది. గతంలో ఆవిధం గా జరిగింది కాబట్టి ఈసారి ఆవిధంగా జరగకుండా చూడవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, మిత్రులు ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడినట్లు ఈ డ్రిప్‌కు సంబంధించి వేరియేషనైతే వుంది. ఫైనాన్స్ మినిస్టర్‌గారి చెప్పిన దాంట్లో ఒక రకంగా వుంది, గవర్నర్ ప్రసంగంలో మరొక రకంగా వుంది. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, నిధులు నాబార్డు ఇస్తుంది, ఖర్చును మీట్ అవుతామని చెప్పారు. ఏదేమైనప్పటికీ కరెక్ట్‌గా ప్లాన్ చేసుకోవాలి. రేపు ఏప్రిల్ నుంచి ప్లాన్ చేస్తున్నామని అంటున్నారు, అందరికీ ఈ డ్రిప్ సౌకర్యాన్ని అందించేందుకు ఒక కాంకరెంట్ ప్రోగ్రామును చేపట్టండి. లేకపోతే డబ్బు విషయంలో ఇబ్బంది ఏర్పడే ప్రమాదం వస్తుంది. ఈ డ్రిప్‌కు సంబంధించి రైతులను ఎంపిక చేసేటపుడు మాత్రం అవసరమైన రైతులనే ఎంపిక చేసేలా చూడాలి. అగ్రికల్చర్ ఆఫీసర్స్‌కు మాత్రం ఈ స్ప్రింక్లర్స్‌తో ఎటువంటి సంబంధం వుండదు. ఈ డ్రిప్ పనులను అగ్రికల్చర్ ఆఫీసర్ ఏదో ఒక పద్ధతిలో ఏజన్సీలకు ఇస్తున్నటువంటి పరిస్థితి వుంది. వ్యవసాయ విస్తరణాధికారుల పోస్టులు ఖాళీగా వున్నాయి. సరే, కాంట్రాక్ట్ బేసిస్ మీద మీరు కొంతమందిని పెట్టారు . అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు చెందిన ఎ.ఓ. లకు, సబార్డినేట్స్‌కు ఒక బాధ్యత పెట్టండి. డ్రిప్ పెట్టిన తర్వాత ఐదు సంవత్సరాల వరకు ఆ ఏజన్సీ వాళ్లే చూసుకుంటారని చెబుతున్నారు. ఇది బాగానే వుంది గాని, అగ్రికల్చర్ డిపార్టుమెంటు బాధ్యత ఏమిటి? వాళ్లకున్న ప్రత్యేక పని ఏమిటి? క్లస్టర్ విలేజెస్‌లో జరుగుతున్నటువంటి తీరు, రైతాంగానికి ఉపయోగపడుతున్న తీరు మీద, ప్రత్యేకంగా ప్రాక్టికల్‌గా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, జరుగుతున్నటువంటి నష్టాలు, వస్తున్న ఫలితాలు తదితర విషయాలను ఎప్పటికపుడు రెవ్యూ చేయవలసిన అవసరం వుంది. వాళ్లది అసలు ఐడిల్‌గా వున్న డిపార్టుమెంటు, అసలు వాళ్లు గాలిలో వున్నారు. అటు మండల కంట్రోలులో లేరు, ఇటు ఎంఆర్‌ఓ కంట్రోల్‌లో లేరు. ఒక ఇండిపెండెంట్ ఏజన్సీగా వున్నారు.

ఒక్కొక్క మండలంలోనైతే అసలు వ్యవసాయాధికారి దొరకనే దొరకడు. వ్యవసాయానికి లాభసాటిగా వుండే డిపార్టుమెంటు కాబట్టి వీళ్లను మండలంలో క్లబ్ చేయాలి. డ్రిప్ ఇరిగేషన్ కోసం వీళ్లను ఎంఆర్ఓ కంట్రోల్ పెడతారో లేక మండలంలో క్లబ్ చేస్తారో ఏదో ఒక రకంగా ప్రత్యేకమైన డ్యూటీ క్రింద పెట్టండి. అప్పుడు లాభాలు జరగడానికి అవకాశం వుంది. డ్రిప్‌కు సంబంధించి గతంలో జనరల్ బాడీ మీటింగులు జరుగలేదు. ప్రతి మూడు మాసాలకు ఒకసారి మండల స్థాయిలో జనరల్ బాడీ మీటింగులు జరగాలి కాని ఆవిధంగా జరగడం లేదు. ఆవిధంగా జనరల్ బాడీ మీటింగులు ఏర్పాటు చేసి రెవ్యూ చేసినట్లయితే లబ్ధిదారుల ప్రాక్టికల్ ఇబ్బందులు, సమస్యలు తెలిసివస్తాయి. వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకోవచ్చు. కొన్ని ఆరోపణలు వస్తే రావచ్చు వాటిని పాజిటివ్ తీసుకుని సమస్యల పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకోవాలి. మండల రెవ్యూలో అవసరమైన రైతుల ఎంపిక, ఆ తర్వాత వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర వాటిని చూడాలి. ఏదేమైనా ఇప్పటికే డ్రిప్‌కు సంబంధించి నేక సాంకేతిక లోపాలు వున్నాయి. అధ్యక్షా, తోటలకు సంబంధించి నేను డ్రిప్‌ను పెట్టించాను. తోటలు మొత్తం ఎండిపోతునాయి. డ్రిప్‌కు సంబంధించిన హోల్స్ చెట్టు పాద దగ్గర లేకుండా అక్కడక్కడ వున్నాయి. మాదగ్గర రాత్రిళ్ల పూట ఒక్కొక్క చెట్టు దగ్గర నీళ్ల పడుతూ అలా రోజూ ముప్పై , నలభై చెట్లకు పడుతూ తర్వాత స్ప్రెడ్ చేస్తున్నారు. రైతులకు ఈ డ్రిప్‌కు సంబంధించి శిక్షణ ఇవ్వండి. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేయండి. అలా చేయకుండా డ్రిప్పే సర్వస్వం అనుకుంటే సాధ్యపడదు. డ్రిప్ పూర్తిగా మనం అనుకుంటున్న దానిమీదే వృద్ధి చెందుతుందనుకుంటే జరగదు. ఈనాడు అనేక రకాల క్రాప్స్ వున్నాయి, తక్కువ కాలంలో పండే రకాలు వచ్చాయని అంటున్నారు. వీటన్నింటినీ ఏ రకంగా చేస్తారు? నిమ్మతోటలు, బత్తాయి తోటలు వేరు, ఇవి వేరు. పైపింగ్ విషయంలో, నీరు అందించే విషయంలో , క్లస్టర్ విలేజెస్ ను ఏర్పాటు చేసే విషయంలో వున్న ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్‌ను, సిస్టంలో వున్న లోటు పాట్లను ముందు తెలుసుకోవాలి. కాబట్టి ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వపరంగా ఏ రకంగా చేయదలుచుకున్నారో తెలియజేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ జ్యోతుల వెంకట అప్పారావు(జగ్గంపేట)ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ముఖ్యంగా కరువు ప్రాంతంలో, మెట్ట ప్రాంతాలకు, భూగర్భ జలాల మీద ఆధారడిన వ్యవసాయ భూములకు చాలా ఉపయోగకరమైనది ఈ కార్యక్రమం . ఈ డ్రిప్ ఇరిగేషన్ వల్ల ముఖ్యంగా కరువు బారిన పడిన రైతాంగానికి చాలా వెసులుబాటు పరిస్థితులు ఏర్పడతాయి . ఈ కార్యక్రమాన్ని తీసుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా నేను అభినందిస్తున్నాను. అయితే ఒకింత ఈ కార్యమ్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలనుకున్నపుడు సబ్సిడీ విషయంలో కొద్దిగా రైతుకు వెసులుబాటు పరిస్థితులు కల్పిస్తే బాగుంటుందన్నది నేను భావిస్తున్నాను. ప్రభుత్వం ఏదైతే సబ్సిడీని ప్రకటించిందో అది సరిపోక కరువు బారిన పడిన రైతులకు డ్రిప్ ఇరిగేషన్ అన్నది ఒక ఆర్థిక భారంగా మారే పరిస్థితి వుంటుంది. ఎకరాకు రమారమి రూ. 8వేలు అవుతుంది ఈ డ్రిప్ ఇరిగేషన్‌ను అమలు చేయడానికి . ఒక సీలింగ్ పెడతామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. కేవలం రూ. 50వేలు మాత్రమే సబ్సిడీ ఇస్తామంటున్నారు. ఈవిధంగా సీలింగు పెడితే సన్నకారు, చిన్న కారు రైతులకు ఉపయోగం జరగదు, ఆర్థికంగా వారికి పెనుభారం కాగలదు. కాబట్టి వాళ్లు డ్రిప్ సిస్టంను ఉపయోగించుకునే పరిస్థితులుండవు. కావున ఇటువంటి పరిస్థితుల్లో సబ్సిడీని 75శాతానికి పెంచే ఆలోచన చేయాలి. డ్రిప్ ఇరిగేషన్ అన్నది భూగర్భ జలాలను ఆదా చేసే కార్యక్రమం, ఎక్కువగా ఇబ్బంది పడుతున్న విద్యుత్‌ను కూడా ఆదా చేసే కార్యక్రమం . రెండు రకాల ఉపయోగం ఇక్కడ వుంటుంది కాబట్టి డ్రిప్‌కు సంబంధించి సబ్సిడీ పెంచే ఆలోచన చేయాలి. ముఖ్యంగా ప్రతి మండలానికి ఒక ప్రదర్శనా క్షేత్రాన్ని (డెమోన్‌స్ట్రేషన్ సెంటర్) ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎందుకంటే రైతుకు ప్రత్యక్షంగా రైతు ద్వారానే ఈ ప్రదర్శనలు చేయించి అవగాహన కలిగించే కార్యక్రమం జరిగితే ఈ డ్రిప్ సిస్టంను ఎక్కువ మంది రైతులు ఉపయోగించుకునే పరిస్థితులు ఏర్పడుతాయి. గతంలో ఎదుర్కొన్న సాంకేతిక ఇబ్బందులు లేకుండా ఈ పథకం పూర్తి స్థాయిలో ఉపయోగపడే అవకాశం వుంటుంది. ఆ రకంగా ప్రతి మండలంలో కూడా ప్రదర్శనా క్షేత్రాలను ఏర్పాటు చేసి రైతుల ద్వారానే అవగాహన కలిగించే విధంగా చర్యలు చేపట్టాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు దీనికి రూ. 50వేల లిమిటేషన్ పెట్టకుండా పెంచవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఈ కార్యక్రమాన్ని రూ. 1120కోట్ల తో భారీ ఎత్తున చేపట్టడం జరుగుతోంది. దీన్ని ఒక ఉద్యమ

రూపంలో తీసుకెళ్లాలని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. ఆవిధంగా ఉద్యమంలా తీసుకెళ్లాలంటే, ఎవరైతే ప్రోగ్రెసివ్‌గా ముందుకు వచ్చి ఈ డ్రిప్ విధానాన్ని అమలు చేసి వ్యవసాయం చేస్తామంటారో, అటువంటి రైతాంగం విషయంలో లిమిటేషన్ లేకుండా సబ్సిడీ ఎక్కువ మొత్తంలో ఇచ్చినట్లయితే ఈ కార్యక్రమం ద్వారా అనుకున్న మేరకు ఫలితాలు సాధించగలుగుతాము, అనుకున్నటువంటి ఆరు లక్షల ఎకరాలను ఈ డ్రిప్ కార్యక్రమం క్రింద కవర్ చేయడానికి వీలవుతుంది. రైతులకు 50 శాతం మా త్రమే సబ్సిడీ అనకుండా ఎంత అవసరం అయితే అంత ఇవ్వడానికి ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. ఆవిధంగా చేసినప్పుడే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలియజేస్తూ, మెట్ట ప్రాంత రైతులకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమానికి సంబంధించిన విధాన నిర్ణయం చేసినటువంటి గౌరవ ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని ఈ సభా ముఖంగా అభినందిస్తూ, ఈ సీలింగును పెంచి ఎంతమంది రైతులు ముందుకు వస్తే అంతమంది రైతులకు అమలు చేసే నిర్ణయాన్ని తీసుకోవాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ. 11.50

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి (తాడిపత్రి)ః అధ్యక్షా, డ్రిప్ ఇర్రిగేషన్ అనేటటువంటిది చాలా మంచిదని అందరూ ముక్తకంఠముతో చెబుతున్నారు. నేను మనవి చేసేది ఒక్కటే . మొన్న కరువు విషయంలో చర్చ జరిగేటప్పుడు అనంతపురం జిల్లాకు ఒక పైలెట్ ప్రాజెక్టు తీసుకొంటామన్నారు, దానిని యాక్ట్ చేసి ఆ యాక్ట్ ద్వారా అమలుపరిస్తే మంచిది. సీలింగ్ 50 వేల రూపాయలు అనేటటువంటిది మంచి పద్ధతి కాదు. ఇవ్వాళ నీరు దొరకనటువంటి ప్రదేశాలు, కరువు కాటకాలకు నిలయమైనటువంటి ప్రదేశాలు చూస్తుంటే, పెద్దవాడు, చిన్నవాడు అనేది లేకుండా, రు.50 వేలు, 60 వేలు అనేటటువంటిది లేకుండా మీరే లోన్ కాని, సబ్సిడీ గాని బ్యాంకు ద్వారా కంపల్సరీగా ఒక పైలెట్ ప్రాజెక్టు క్రింద చేస్తే బాగుంటుంది. ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే, దీనిని మొట్టమొదట ఇజ్రాయిల్‌లో మొదలుపెట్టారు. దేశ, విదేశాల నుంచి కూడా అక్కడికి పోయి చూసి, ఆంధ్ర రాష్ట్రంలో 90 శాతం అందరూ బాగుందని మొదలుపెట్టారు. మీరు సబ్సిడీ యిచ్చినా చాలా మంది ఉపయోగించుకోలేదు. ఎందువలనంటే, దీని వల్ల లాభాలు వాళ్లు ప్రత్యక్షంగా చూడలేదు కాబట్టే, ఆ అవకాశాన్ని వదులుకున్నారు. ఆ రకంగా కాకుండా, ఒక జిల్లాను మీరు పైలెట్ ప్రాజెక్టు క్రింద తీసుకొని చేస్తే, అందరినీ ఆకర్షించినటటువంటి వారవుతారు. అక్కడికి వచ్చేటటువంటి వారందరికీ ఫలితాలు తెలుస్తాయి, కాబట్టి, సబ్సిడీ ఇవ్వకపోయినా వాళ్లే పెట్టుకోడానికి అవకాశం వుంటుంది. నా మనవి ఏమిటంటే అనంతపురం జిల్లాకు నీరు వచ్చే పరిస్థితి ఈ ప్రభుత్వం కల్పిస్తుందని మేము అనుకోవడం లేదు. ఈ ప్రభుత్వం దయచేసి 383 కోట్ల రూపాయల ప్యాకేజి అనే మాట పక్కనపెట్టి ఈ ప్రాజెక్టు కార్యక్రమాన్ని తప్పనిసరిగా మీరు కంపల్సరీ చేసి, అక్కడ వున్నటువంటి రైతులను అభివృద్ధిలోకి తీసుకువచ్చేదానికి దోహదం చేసి, తద్వారా రాష్ట్రంలో వున్నటువంటి రైతులందరూ ముందుకు వచ్చేటట్లుగా చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మొన్ననే అడిగారు. మీ జిల్లాలో వున్నటువంటి ఎం.ఎల్.ఏలు అందరూ ఒప్పుకుంటే I have no objection. I will bring the amendment to the Act అని అన్నారు. వాళ్లందరూ ఒప్పుకున్నారు. ఎవరూ వ్యతిరేకించే వారు లేరు కాబట్టి ఈ శాసనసభలో నైనా మీరు ఆ పని చేస్తే బాగుంటుంది. మీరు ప్రతిసారీ మాకు మంచిగా ఆశలు చూపుతున్నారు తప్ప కార్యరూపేణా రావడం లేదు. లాస్ట్ టైమ్ రు.323 కోట్ల ప్యాకేజీ అన్నారు. ఈ రోజు కూడా ఇది చెబితే ఒప్పుకుంటున్నారు. ఇది ఆచరణలోకి రావాలని మరోమారు మీద్వారా ముఖ్యమంత్రిగారికి సవినయంగా మనవి చేసుకుంటున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య ః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్నటువంటి కరువు పరిస్థితుల దృష్ట్యా డ్రిప్ ఇర్రిగేషన్ క్రింద అధికంగా నిధులను ఏర్పాటుచేసి, రాబోయే కాలంలో దాదాపు 6.25 లక్షల హెక్టార్లకు డ్రిప్ ఇర్రిగేషన్ ద్వారా సేద్యం నీరు అందించేటటువంటి మంచి అభిప్రాయం రైతుల పాలిట ఇది ఒక సువర్ణ అవకాశంగా నేను భావిస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారు

ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో వున్నటువంటి పరిస్థితులు మీ అందరికీ తెలుసు. ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణాలోని ప్రాంతాలు, కోస్టల్‌లోని మెట్ట ప్రాంతాలలో ఎటువంటి పరిస్థితులలో భూగర్భ జలాలు వున్నది మీఅందరికీ తెలుసు. రాయలసీమలోని చాలా ప్రాంతాలలో రైతులు పెంచే చీని, నిమ్మ, నారింజ వంటి లక్షల చెట్లు ఎండిపోవడం జరుగుతుంది. తమ్ముడు పార్థసారధి చెప్పినట్లు కడప జిల్లాలోని చాలా ప్రాంతాలలో కూడా రైతులు 7,8 సంవత్సరములు బిడ్డల వలె పెంచుకున్న చెట్లు ఎండిపోతున్నాయి. పులివెందుల, కోడూరు, రాజంపేట, లక్కిరెడ్డిపల్లిలో కూడా ఇదేవిధంగా జరుగుతుంది. 8 సంవత్సరాలు పెంచినటువంటి బిడ్డలు వదిలి వెళ్లిపోతే రైతు ఏవిధంగా బాధపడతాడో, చీని, నిమ్మ వంటి లక్షలు ఖర్చు పెట్టినవి, ప్రతి సంవత్సరము ఆదాయం వచ్చే చెట్లు ఎండిపోవడం వల్ల కూడా రైతు చాలా బాధపడుతున్నాడు. భూగర్భ జలాలు సరైనటువంటి పద్ధతులలో వినియోగించుకోనందు వల్ల, వున్నటువంటి జలాలు అడుగంటినందు వల్ల రైతులు చాలా నష్టపోతున్నారు. ప్రతిరోజు కూడా మనం దీనిని చూస్తున్నాం . పాత కాలంలో అయితే మీ తండ్రి ఎన్నివేల ఎకరాలభూమి, ఎంత డబ్బు, బంగారం సంపాదించిపెట్టారు అనేవారు. ఈ రోజు ప్రజలు ఆలోచన చేసేది రైతాంగం ఏంచేస్తే ఈ రాష్ట్రంలో రాబోయే తరానికి ఎన్ని భూగర్భ జలాలు, కనీసం త్రాగేదానికైనా నిల్వ చేసి ఆస్తిగా యిచ్చిపోతారా అనేది భావితరం భావించాల్సినటువంటి అవసరం వుంది. ఒకవైపున భూగర్భ జలాల వినియోగం పెరిగిపోతూవుండి, ఒక రైతు 16 హార్స్ పవర్ మోటారు వేస్తే, ప్రక్క రైతు 26 హార్స్ పవర్ మోటారు వేయడం వల్ల, బోర్లు ఎండిపోవడం, ఇద్దరూ చెడిపోవడం జరుగుతుంది. నీళ్లు పడకపోవడం వల్ల బోరుకు, బోరుకు మధ్య కిలోమీటరుగాని, అర కిలోమీటరు గాని దూరం వుంచమని జియాలజిస్టు చెబుతారు. ముఖ్యంగా మడవతీరువ అనేదాని వల్ల కూడా ఎక్కువ నీళ్లు వేస్ట్ అవుతున్నవి. కొన్నిచోట్ల భూగర్భ జలాలు చాలా దూరం ప్రయాణం చేస్తూ వుంటే, కాలువల గుండా ప్రవహించేటటువంటి విధానం వల్ల ఎక్స్‌ప్లాయిటేషన్ ఎక్కువగా చేసిన మండలాలలో ఇది ఒక మంచి అవకాశం . ఒకవైపున కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి, నీరు–మీరు కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాలను పెంచుతున్నారు. ఈ భూగర్భ జలాలను సద్వినియోగం, పొదుపు చేసుకున్నప్పుడే వీటి సమతుల్యత బాగుంటుంది. రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఈ పరిస్థితులలో హార్టికల్చర్ వదిలేసినందువల్ల లాభం వచ్చేది ఏమీ లేదు. ఎకరానికి 20,30 మూటలు పండితే మూడు వందలకో, నాలుగు వందలకో తీసుకుపోవడం, దానికి పెట్టినటువంటి నీళ్లు మెట్ట ప్రాంతంలో డ్రిప్ ఇర్రిగేషన్ ద్వారా బొప్పాయి, చీని, నారింజ, సపోటా లాంటివి వేస్తే, మూడు ఎకరాలకు మూడు రెట్లుగా నీళ్ల అందించి, కమర్షియల్ క్రాప్ గాకూడా రైతును ఆదుకొనేదానికోసం రైతు వ్యవసాయ వర్కింగ్ కాపిటల్ ముఖ్యంగా పెట్టుబడి తక్కువగా అయ్యేటటువంటి వరప్రసాదం ఈ డ్రిప్ ఇర్రిగేషన్. ఈ డ్రిప్ ఇర్రిగేషన్‌కు ఇంతకుముందు సబ్సిడీలు యిచ్చినప్పుడు సన్నకారు, మహిళా రైతులకు ఏవిధంగా యిస్తున్నారో, కూరగాయలు పండించేవారికి రాయితీలు ఏవిధంగా యిస్తున్నారో అలాగే 50 ఎకరాలు వుండే రైతుకు కూడా యిస్తారా? ఇటువంటి విషయాలు కొన్ని తెలుసుకోవాలి. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ముందు 90 శాతం సబ్సిడీలు యిస్తే, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలసి 50 శాతానికి తగ్గించారు. ఈ మిగిలిన డబ్బు బ్యాంకుల ద్వారా, నాబార్డు ఆర్థిక సహాయంతో చేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు, చాలా సంతోషం . కాని మెకానికల్ విషయంలో చెప్పిన దాని గురించి రైతులు అపోహపడుతున్నారు. చిన్నపిల్లలను మనం ఏవిధంగా పాఠశాలలకు పంపుతున్నామో, అదే విధంగా రైతులకుఈ డ్రిప్ ఇర్రిగేషన్‌లో శాశ్వతమైనటువంటి శిక్షణ ఏర్పాటుచేయాలి. ఎక్కడ కరువు , ఎక్కడ వెనుకబడి, ఎక్కడ భూగర్భ జలాలు అడుగంటి పోటీలేని ఎక్స్‌ప్లాయిటేషన్ చేస్తున్నటువంటి మండలాలలోకి తీసుకొనివచ్చి సదస్సులు ఏర్పాటుచేసి, రైతులలో అవగాహన తీసుకొనివచ్చి , సెలెక్షన్ చేసేటప్పుడు కూడా ఐ.యస్.ఐ. బ్రాండ్ మాదిరిగా చేసుకోండి. అదే విధంగా టెక్నికల్‌గా మెయింటెనెన్స్ చాలా మంచిదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. 5 సంవత్సరముల గ్యారంటీ యిచ్చేటటువంటి ఏజెన్సీలకు యిచ్చి, రైతుకు ఏవిధమైనటువంటి నష్టం లేకుండా చేస్తే రాబోయే కాలంలో ఈ డ్రిప్ ఇర్రిగేషన్ వలన రాబోయే కాలంలో చాలా బాగుంటుంది. ఇంతకు ముందు కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు 1999–2000లో మన రాష్ట్రంలో వున్నటువంటి జడ్.పి.టి.సి సభ్యులందరినీ కూడా ఇజ్రాయిల్ పంపించి అక్కడ శిక్షణ యిప్పించారు. అతి తక్కువ భూగర్భ జలాలతో పండ్లుగాని, కూరగాయలు గాని ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఇజ్రాయిల్ ఎగుమతిచేస్తుందంటే కేవలం ఈ డ్రిప్ ఇర్రిగేషన్‌లో వున్నటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. దానిని మన రాష్ట్రంలో కూడా కుప్పంలో ఉపయోగించుకొని,

వ్యవసాయాభివృద్ధి చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో రైతులకు ఈ డ్రిప్ ఇర్రిగేషన్ అన్నది ఒక సువర్ణ అవకాశం . దీని వల్ల రాబోయే 5,6,10 సంవత్సరాలలో కాపుకాసేటటువంటి నిమ్మ, నారింజ, సపోటాలాంటి శాశ్వితమైన పండ్ల తోటలకు చాలా ఉపయోగపడుతుంది. ఈ డ్రిప్ ఇర్రిగేషన్‌లో శాశ్వతమైనటువంటి సబ్సిడీని కొంచెము పెంచేదానికి ఏదైనా అవకాశం వుందేమోనని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈరోజు ఆంధ్ర రాష్ట్ర మెట్ట ప్రాంత రైతులకు ఒక సువర్ణావకాశం దొరికింది. ఎంతో మంచి పని దొరికింది. భావి పౌరులకు ఉపయోగపడేటటువంటి భూగర్భ జలాలను పొదుపు చేసి సక్రమ మార్గంలో తీసుకున్నప్పుడు రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని చెప్పి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 12.00

మిస్టర్ డిప్యూటి స్పీకర్: సభ్యులు యునానిమస్‌గా కొన్ని సూచనలిస్తే ఎక్కువ మందికి అవకాశం వస్తుంది.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, నేను మరోసారి ముఖ్యమంత్రి గారిని రిక్వస్ట్ చేస్తున్నాను, ఏదైతే మీరు అప్లికేషన్ తీసుకుంటున్నారో, అప్లికేషన్ కాని, ఫైనలైజేషన్ కాని మండల స్థాయిలో లేదా కాన్సిట్యూయెన్సీ లెవల్‌లో పెట్టి అప్లికేషన్ ఇచ్చిన ఒక నెలలో ఫైనలైజ్ చేయమని కోరుతున్నాను. సోలార్ బేస్డ్ డ్రిప్ ఇరిగేషన్ పంజాబ్‌లో, హర్యానాలో చాలా సక్సెస్‌ఫుల్ అయినది. సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన సబ్సిడీకి అదనంగా 40-50 వేల రూపాయల పంప్ సెట్లను, నలభై యాభై ఎకరాల డ్రిప్ ఇరిగేషన్‌కు ఉపయోగిస్తే చాలా సక్సెస్ అవుతుందని, అది కూడా స్టడీ చేయమని కోరుతున్నాను. ఇప్పుడు సెంట్రల్ గవర్నమెంట్ 25% సబ్సిడీ ఇస్తుందని చెప్పారు. ఏదైతే మీరు సబ్సిడీ ఇస్తున్నారో , సెంట్రల్ గవర్నమెంట్ 25% ఇస్తుందో దానిని మొత్తం 50% చేసి రైతుకు ఇస్తున్నామో, అది 75% సబ్సిడిగా ఇస్తే బాగుంటుందని చెబుతున్నాను. దీంట్లో చిన్నకారు, సన్నకారు రైతులకు, మహిళలకు ఇంకా ఎక్కువ ఇస్తే బాగుంటుంది. వాటర్, ఎలక్ట్రిసిటీ రెండు సేవ్ చేస్తున్నాము కాబట్టి ఎలాంటి నిబంధన పెట్టకుండా ఎంత రైతుకు కావవాలో, అంత ఇవ్వాలని కోరుతున్నాను. దీనికి అసెంబ్లీ మెంబర్స్‌తో ఒక కమిటీ వేయండి, దీనిని ఏ విధంగా స్పీడీగా ఇంప్లిమెంట్ చేసేందుకు, ప్రాపర్‌గా ఇంప్లిమెంట్ చేసేందుకు ఆల్ పార్టీ కమిటీ ఒకటి వేసి సక్రమంగా చేయాలని కోరుతున్నాను.

డా. ఎం .తిప్పేస్వామి(పలమనేర్): అధ్యక్షా, గౌరవ మంత్రి గారు డ్రిప్ ఇరిగేషన్ గురించి చెబుతూ, ఇప్పటి దాకా రు. 85 కోట్ల 25 లక్షలు ఖర్చు పెట్టి 75 వేల హెక్టార్లు సాగుచేసి దగ్గరదగ్గర 26,646 మంది బెనిఫిషియరీస్‌కి ఇవ్వడం జరిగింది. వారు దీని కంటే ముందు చెబుతూ ఎస్.సి, ఎస్.టి ఫార్మర్స్‌కి 90% అదే విధంగా స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి, ఉమెన్ ఫార్మర్స్‌కి 90% ఇంతకు ముందు ఇచ్చేవాళ్లం . ఇప్పుడైతే 50% ఇస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ 26,646 మందిలో ఎంత మంది ఎస్.సి, ఎస్.టి ఫార్మర్స్‌కి సబ్సిడి ఇచ్చారు? వారి యొక్క నెంబర్ ఎంత? వీలుంటే జిల్లా వారీగా మీరేమైనా చెప్పగలరా. మా ఇన్‌ఫర్మేషన్ ఏమిటంటే ఈ 26,646 బెనిఫిషరీస్‌లో కేవలం 1% కూడా ఈ వర్గానికి సంబంధించిన ఫార్మర్స్ లేరని, ఒకవేళ వున్నా ఒకటో రెండో బినామి పేర్లతో తీసుకున్నారని చెబుతున్నాను. కాబట్టి తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని ఆ వివరాలు మాకు అందజేయవలసిందిగా అడుగుతూ, అదే విధంగా 90-96 సంవత్సరంలో ఏ విధంగా 90% సబ్సిడీ వుందో పేద వాళ్లకు ఇవ్వమని కోరుతున్నాను. ప్రస్తుతం 50% ఇస్తున్నారు. పాత పద్ధతిలాగే 50-90 % వరకు సబ్సిడీ ఇచ్చి, ఈ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చి వారు ఆర్థికంగా బెనిఫిట్ అయ్యేలా చూడమని తమరి ద్వారా మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఆర్. శోభ: అధ్యక్షా,డ్రిప్ ఇరిగేషన్ రైతులకు వరం లాంటిది. ఈ డ్రిప్ ఇరిగేషన్‌కి మన రాష్ట్రంలో ప్రాధాన్యతను ఇస్తూ ముందుకు తిసుకువెళ్తున్నందుకు ముఖ్యమంత్రి గారిని అలాగే ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నా ను. ఈ డ్రిప్ ఇరిగేషన్ గురించి ఫార్మర్స్‌లో అవగాహన పెంచడం, టీవి యాడ్స్ ద్వారా పోస్టర్స్ ద్వారా కూడా మార్కెట్ యార్డ్స్‌లో, మండల

కాంప్లెక్స్ బిల్డింగ్స్‌లలో పెట్టడం జరిగింది. అలాగే, ఈ ఫార్మర్స్‌కు , ఎక్కడైతే జరుగుతుందో అక్కడ మార్కెట్ యార్డ్‌లలో ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ పెట్టాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా కుప్పం ప్రాంతంలో జరుగుతుంది కాబట్టి, అక్కడ చుట్టుప్రక్కల వున్నవారందరిని తీసుకెళ్లి చూపించడానికి ఫెసిలిటీస్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. అలాగే, డ్రిప్ ఇరిగేషన్ పెట్టిన తరువాత చాలావరకు హ్యాండ్‌లింగ్‌తో ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. దాని వల్ల కొన్ని చోట్ల పెట్టిన తరువాత కూడా ఫెయిల్ అవడం జరిగింది. అందుకు గాను, ప్రత్యేకంగా ఈ టెక్నికల్ హ్యాండ్‌లింగ్ కోసం ఒక ట్రైనింగ్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఏ ఫార్మర్స్ అయితే డ్రిప్ ఇరిగేషన్ పెడుతున్నారో వాళ్లకు ప్రత్యేకంగా కొన్ని క్లాసులు కండక్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను. అలాగే, ఈ డ్రిప్ ఇరిగేషన్ క్రింద వెలుగు ప్రోగ్రామ్ కూడా తీసుకొని వస్తే బాగుంటుందని కోరుతున్నాను. డ్రిప్ ఇరిగేషన్‌లో సీలింగ్స్ పెట్టకుండా ఎవరైతే ముందుకు వస్తున్నారో, వాళ్లను ఎక్కువగా ప్రోత్సహించి, మన రాష్ట్రంలో మొత్తం అన్ని చోట్ల తీసుకురావలసిందిగా కోరుతున్నాను. అనంతపురంలో డ్రిప్ ఇరిగేషన్ కంపల్‌సరీ చేస్తున్నారని ప్రభుత్వం వ్యక్తం చేసింది. అలాగే చిత్తూరులో వెస్ట్రన్ మండలాలుగా వున్న మదనపల్లి, వాయినపల్లి, దంబనపల్లి, పీలేరు ప్రాంతాలలో సాయిల్ కండిషన్స్, క్లైమేటిక్ కండిషన్స్ ఇంచుమించు అనంతపురం జిల్లాలాగే రిసంబుల్ అవుతున్నాయి. అక్కడ కూడా కంపల్‌సరీగా 100% ఇంప్లిమెంట్ చేయాలని, రైతులని ఉత్తేజపరచవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. జి. చిన్నారెడ్డి(వనపర్తి): అధ్యక్షా, డ్రిప్ ఇరిగేషన్ క్రింద దేశం మొత్తం మీద పది లక్షల ఎకరాలు వుండగా మన ఆంధ్రప్రదేశ్ అందులో రెండవ స్థానంలో వుందని చెప్పడం జరిగింది. మొట్టమొదటి స్థానంలో మహరాష్ట్ర నాలుగు లక్షల ఎకరాలలో వుంది. మన ఆంధ్రప్రదేశ్ దాదాపుగా లక్షన్నర ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ వుందని చెప్పడం జరిగింది. ఈనాడు ప్రభుత్వం ఇచ్చినటువంటి గణాంకాల ప్రకారంగా చూస్తే మన రాష్ట్రంలో దాదాపు 11 సంవత్సరాలుగా 70 వేల హెక్టార్లలో అంటే దాదాపు లక్షా ముప్పై అయిదు వేల ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ క్రింద తీసుకొని రాగలిగితే అందులో ఈ 70 వేల హెక్టార్లలలో 10 వేల హెక్టార్లలలో మాత్రమే సబ్సిడీ స్కీం క్రింద కాకుండా పెద్ద రైతులు ఈ డ్రిప్ ఇరిగేషన్ వసతి ఏర్పరచుకున్నారని చెప్పడం జరిగింది. అందుకని ఈ గణాంకాల ప్రకారంగా దాదాపు 60 వేల హెక్టార్ల డ్రిప్ ద్వారా ఆంధ్ర రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. నేను తమ ద్వారా కోరేదేమిటంటే మనము 11 సంవత్సరాలలో 70 వేల హెక్టార్ల క్రింద డ్రిప్ ఇరిగేషన్ తీసుకొని వచ్చినప్పుడు కేవలం 1-2 సంవత్సరాలలోనే దాదాపుగా రెండున్నర లక్షల హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ సదుపాయం ఏర్పాటు చేస్తామని ప్రకటించడం చాలా బాగుంది, కాని ఆదరబాదరాగా చేసారు. ప్రభుత్వం గతంలో ఎన్నో స్కీములు అనౌన్స్ చేయడం జరిగింది. ఆ స్కీములు ఇవాళ స్కాములయ్యాయి. అందులో ఆదరణ స్కీము ముఖ్యమైనది. అలాంటి వాటికి అవకాశం ఇవ్వకుండా నాణ్యత విషయంలో కాని క్వాలిటీ విషయంలో కాని చిన్న, సన్నకారు రైతులకు దొరికే విధంగా ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా చాలావరకు ఈ డ్రిప్ ఇరిగేషన్ స్కీమ్స్‌లలో మనకు పర్ ఏకర్ యూనిట్ ఎంతైతే వుంటుందో దానికి కావలసిన ఎస్టిమేట్ ప్రభుత్వం ఇస్తున్నా, ఆ ఎస్టిమేట్ వాస్తవంగా సరిపోవడం లేదు. రైతు చాలావరకు తన చేతి నుండి పెట్టుకొని డ్రిప్ ఇరిగేషన్ ఏర్పరచుకొనే పరిస్థితి మనం చేస్తున్నాం . అందుకని వాస్తవానికి ప్రభుత్వం ఇచ్చినటువంటి ఎస్టిమేట్‌కు దీనికి ఎంత వ్యత్యాసం వుందో దానిని సరిచేసి ఇస్తే చిన్నకారు, సన్నకారు రైతులకు ఎక్కువగా ఉపయోగపడే అవకాశం వుంటుంది. మనకు 95-96 సంవత్సరం నుండి కేంద్రప్రభుత్వం 90% సబ్సిడీ ఇస్తుంది. అవి కూడా చిన్న, సన్నకారు రైతులకు, ఎస్.సి, ఎస్.టి రైతులకు, మహిళా రైతులకు అదే విధంగా మిగతా వర్గాల రైతులకు 70% సబ్సిడీ కేంద్రప్రభుత్వం ఇస్తుంది. ఇలాంటి సబ్సిడీని 2000 సంవత్సరం నుండి 90 శాతం వున్నచోట 50 శాతానికి తగ్గించడం, 70 శాతం వున్నచోట 30 శాతానికి తగ్గించడం జరిగింది. డ్రిప్ ఇరిగేషన్ గణాంకాలు చూస్తే చాలా తగ్గాయి. 2000-01 సంవత్సరంలో దాదాపుగా 15.32 కోట్లు మనం ఖర్చు పెడితే అది తదుపరి సంవత్సరానికి 3.64 కోట్లకు మాత్రమే చేయగలిగాము. దాని వల్ల రైతులు ముందుకు రాలేకపోయారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో చాలా వరకు తోటలు ఎండిపోయాయి. ఆంధ్రప్రదేశ్ నుండి మహరాష్ట్రకు రైతులు తరలిపోతున్నారు.

ఒకప్పుడు హైదరాబాద్ గ్రేప్స్‌కు చాలా ప్రసిద్ధి. అనార్, మ్యాంగోలు మహారాష్ట్రలో పెద్దయెత్తున విస్తరిస్తున్నాయి. మహారాష్ట్రలో ఆ ప్రభుత్వం ఆ విధంగా రైతులకు ప్రోత్సాహం ఇస్తోంది. ఇక్కడ 90 శాతం సబ్సిడీని 50 శాతానికి తగ్గిస్తే, మహారాష్ట్ర వారు ఆ రాష్ట్ర ప్రజలకు తగ్గించకుండా, రాష్ట్ర ప్రభుత్వం భరించి, 90 శాతం సబ్సిడీ ఇచ్చింది. 70 శాతాన్ని 35 శాతానికి తగ్గించినప్పుడు రాష్ట్రప్రభుత్వం భరించింది. ఒక్కొక్క సంవత్సరానికి మహారాష్ట్ర ప్రభుత్వం రు. 100 కోట్లు డ్రిప్ ఇరిగేషన్ మీద ఖర్చు చేస్తోంది. 11 సంవత్సరాలలో కేవలం రు. 85 కోట్లు మనం ఖర్చు చేస్తే, ఒక్కొక్క సంవత్సరంలో వారు రు. 100 కోట్లు ఖర్చు చేస్తున్నారు. మిగతా సభ్యులు కొందరు కోరారు. 50 శాతం సబ్సిడీలో కేంద్ర ప్రభుత్వం 25 శాతానికి తగ్గించింది, ఆ 25 శాతం సబ్సిడీకి మరొక 25 శాతం జమ చేసి, 50 శాతం సబ్సిడీ ఇస్తున్నాము, మిగతాది బ్యాంకు ద్వారా అప్పు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. చిన్న, సన్నకారు, హరిజన, గిరిజన, మహిళా రైతులకు గతంలో మాదిరిగా 90 శాతం సబ్సిడీ అందిస్తే, డ్రిప్ ఇరిగేషన్ ఇంకా బాగా పాప్యులర్ అయ్యే అవకాశాలున్నాయి. 487 మండలాలలో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చెయ్యాలని ముఖ్యమంత్రిగారన్నారు. కొన్ని డార్క్ మండలాలను గుర్తించారు, కొన్ని గ్రే మండలాలుగా గుర్తించారు. వాటి మీద ఎక్కువ శ్రద్ధ తీసుకుని డ్రిప్ మాత్రమే కాకుండా, పండ్ల రకాల విషయంలో సబ్సిడీ ఇచ్చి, పండ్ల తోటలు పెంచే అవకాశం ఇస్తే, పూర్తిగా ఎడారిగా మారే వాతావరణం ఉంది కనుక, అటువంటి ఎడారి వాతవరణంలో చెట్ల సంఖ్య పెంచితే, భూగర్భ జలాలు పెంచిన వారం అవుతాము, వర్షపాతం పెంచుకోగలిగినవారం అవుతాము. రైతులు పండ్ల మొక్కలు వేసుకోడానికి డ్రిప్ ఇస్తే బాగుంటుంది. ఫలసాయం 3 సంవత్సరాల నుంచీ 5 సంవత్సరాలకు మొదలవుతుంది. ఈ మధ్య కాలంలో ఇంటర్ క్రాప్స్ పెట్టుకోవాలి. పండ్ల మొక్కల మధ్యన ఫీల్డ్ క్రాప్స్ అంటే వేరుశెనగ, మొక్కజొన్న వంటివి వేసుకోడానికి స్ప్రింక్లర్స్ విధానం డ్రిప్‌తో పాటు ఇస్తే బాగుంటుంది. ఆ విధంగా రైతులను ప్రోత్సహించే విధంగా ప్రయత్నం చెయ్యాలి. నాకు తెలిసిన విషయం. గతంలో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు గురించి రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఇచ్చింది. అది సరిపోని పరిస్థితిలో ఈ రాష్ట్రంలో డ్రిప్ ఇరిగేషన్ కింద ప్రభుత్వం ఇచ్చిన పర్మిషన్ ప్రకారం రైతులు పొలాలలో డ్రిప్ ఏర్పాటు చేసిన వారికి డబ్బు రాని వారు చాలా మంనది ఉన్నారు. డ్రిప్ ఏర్పాటు చేసిన ఏజెన్సీలున్నాయి. నా వద్ద గల సమాచారం ప్రకారం రు. 203 కోట్లు బాకీ ఉంది. రంగారెడ్డి జిల్లాలోనే రు. 2.50 కోట్లు బకాయిలు చెల్లించవలసిన అవసరం ఉంది. ఎక్కువగా ఎందుకు ఉన్నాయంటే, 90 శాతం సబ్సిడీని 50 శాతానికి తగ్గించినప్పుడు, దానికి ముందే డ్రిప్ వేసినందువల్ల, ఈ గణాంకాలలో తేడా వస్తోంది. పెద్దయెత్తున కార్యక్రమం చేపడుతున్నాము. వారికి ఇవ్వవలసిన బకాయిలు విడుదల చేసి, కొత్త కార్యక్రమం పెద్దయెత్తున తీసుకోవాలి. దానిలో ఎటువంటి పొరపాట్లు లేకుండా చెయ్యాలి. ముఖ్యమంత్రిగారన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌లో చాలా లాభాలున్నాయని చెప్పారు. ఫర్టిలైజర్స్ కూడా డ్రిప్‌తో పాటు నీటిలో కరిగించి చెట్టు మొదట్లో వెయ్యవచ్చును. నీటిలో కలపడం వల్ల భూమిలోకి పోతాయి. ఫర్టినేషన్ కాస్ట్ అంటాము. ఈ విధానం పెద్ద పెద్ద తోటలలో ప్రోత్సహిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈ రోజు చాలా పెద్ద యెత్తున ఈ కార్యక్రమాలు తీసుకునే ఆలోచన ప్రభుత్వం చేస్తోంది. దానికి మిగతా సభ్యులు చెప్పినట్లు అందరినీ ఇన్‌వాల్వ్ చేసి, తారతమ్యాలు లేకుండా నిజమైన బెనిఫిషరీస్‌కు ఇవ్వాలి. నాణ్యత లోపం లేకుండా, అవినీతికి తావు లేకుండా చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, సభ్యులు చాలా మంచి సజెషన్స్ ఇచ్చారు. డ్రిప్ ఇరిగేషన్‌లోచాలా మంది అవగాహనతో మాట్లాడారు. చాలా విలువైన సజెషన్స్ ఇచ్చారు. చాలా సంతోషం. డ్రిప్ ఇరిగేషన్‌లో చూస్తే, చాలా మంది అవేర్‌నెస్ బిల్డప్ చేసి, క్వాలిటీ డ్రిప్ ఇవ్వకపోతే కొన్ని సమస్యలు వస్తున్నాయని అన్నారు. చాలా మంది డ్రిప్ అంటే కేవలం పైప్‌లైన్స్ అని అనుకుంటారు. మంచి కంపొనెంట్స్ ఉంటే తప్ప, సక్రమంగా పని చేసే పరిస్థితి లేదు. దీనిలో అవగాహన పెంచుకున్న, మంచి కంపెనీలను ఎంకరేజ్ చెయ్యాలి. కంపొనెంట్స్‌లో అప్పుడప్పుడు చెక్ చేసుకునే అవసరం ఉంది. షుగర్ ఫ్యాక్టరీలలో రెండు సంవత్సరాలుగా మెదక్, నిజామాబాదులలో చేస్తున్నాము. కొన్ని లాభాలు వచ్చాయి. ఆ విధంగా చూస్తే, ఇంతకు ముందు 30 మెట్రిక్ టన్నులు ఎకరానికి వస్తే, ఈ రోజు 52 మెట్రిక్ టన్నులు వస్తున్నాయి. ఈ విధంగా మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

అదే విధంగా సెరికల్చర్ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చింది. సెంట్రల్ సిల్క్ బోర్డ్ ముందుకు వచ్చి సపోర్ట్ చేసే పరిస్థితి ఉంది. మన రాష్ట్రంలో 1,31,000 ఎకరాలలో 1,20,000 మంది ఫార్మర్స్ ఉన్నారు. ఇవన్నీ నాలుగయిదు సంవత్సరాలలో కవర్ చెయ్యాలని ఉంది. రు. 251 కోట్లు ఖర్చవుతుంది. రు. 19,200 ఎకరానికి ఈ స్కీములో పెట్టారు. 50 శాతం వారు ఇవ్వడం, మిగతాది మనం ఇచ్చే పరిస్థితి ఉంది. ఆ విధంగా ఆలోచిస్తున్నాము. అదే విధంగా అగ్రికల్చర్‌లో డ్రిప్ ఇరిగేషన్ ఉంది. దీనిలో వేరుశెనగ, సన్‌ఫ్లవర్, పప్పు దినుసులు, సోయాబీన్స్‌కు చేస్తున్నాము. 30 నుండి 40 శాతం వరకూ ఈల్డ్ పెరిగే అవకాశం ఉంది. ఇరిగేషన్‌లో 40 శాతం వాటర్ సేవ్ అయ్యే అవకాశం ఉంది. అదే విధంగా కొందరు సభ్యులు ఏ క్రైటీరియా పెడతారని అడిగారు. రాష్ట్రంలో ఇప్పటికే సంవత్సరం నుంచీ ఈ ఇరిగేషన్‌ని కేటగిరీ 1, 2, 3, 4, 5లుగా క్లాసిఫికేషన్ చేశాము. ఆ విధంగా కేటగిరీ 1లో స్టేజ్ డెవలప్‌మెంట్ చూస్తే, 100 శాతం వాటర్ లెవెల్స్ పూర్తిగా ఉపయోగిస్తున్నారు. ఆ విధంగా 20 మీటర్ల కంటే ఎక్కువ నీరు కిందకు పోతున్నది. 20 మీటర్లకంటే ఎక్కువ ఉండే మండలాలు 78 ఉన్నాయి. కేటగిరీ-2 లో 92 శాతం నుండి 100 శాతం వరకూ గ్రౌండ్ వాటర్ వినియోగిస్తున్నారు. ఆ విధంగా 15 నుండి 30 మీటర్ల వరకూ గ్రౌండ్ వాటర్ ఉంది. అందులో 175 మండలాలు ఉన్నాయి. కేటగిరీ-3లో 70 నుండి 90 శాతం డెవలప్‌మెంట్ ఉంది. ఇది 10 నుండి 15 మీటర్ల లోతు ఉంది. ఆ విధంగా 234 మండలాలు ఉన్నాయి. కేటగిరీ 1,2,3 చూస్తే, 234 - 175-78లలో 487 మండలాలు ఉన్నాయి. స్టేజ్-4లో 50 నుండి 70 మీటర్లు ఉంది. కేటగిరీ 5లో లెస్ ద్యాన్ 50 శాతం నీరు ఉపయోగిస్తున్నారు. అది 5 మీటర్ల లెస్ ఉంది. దివాకర రెడ్డిగారు, మిగతా సభ్యులు చెప్పారు. ఏ విధంగానయినా జిల్లాను తీసుకోవాలన్నారు. జిల్లా అని కాకుండా కేటగిరీ 1,2,3 క్రింద ఉన్నవి సుమారు 500 నుండి 600 మండలాలు ఉన్నాయి. ఇంకొక 100 మండలాలను పెంచుకుని, ఏ మండలాలు ఉన్నాయో చూసుకుంటూ చెయ్యాలి.

రెండవది. ఒక చట్టం తేవాలని చెప్పారు. చాలా సంతోషం. హౌస్ అంతా ఒప్పుకుంటే, జిల్లా వారీగా కంటే మండలాలలోగ్రౌండ్ వాటర్ తక్కువగా ఉన్న చోట్ల ప్యాడీ క్రాప్ బ్యాన్ చేసి, డ్రిప్ ఇరిగేషన్‌ను ఎక్కువగా పెట్టి హార్టీ కల్చర్ క్రాప్స్‌కు పోయే అవకాశం ఉంటుంది. ఆ విధంగా హౌస్ ఆలోచిస్తే, తప్పకుండా ఇదే శాసన సభలో చట్టం తీసుకువస్తాము. అనంతపూర్ జిల్లా గురించి అయితే మేమంతా ఒప్పుకున్నాము. అనంతపురం జిల్లానే కాకుండా , రాష్ట్రమంతా ముందుకు వస్తే, అన్ని జిల్లాలు కూడా బాగు పడే అవకాశం ఉంది. 12 వేల క్యూబిక్ మీటర్ల వరకూ ప్యాడీకి కావలసి ఉంటే, మ్యాంగో, ఇతర డ్రై క్రాప్స్‌కు 2, 560 క్యూబిక్ మీటర్ల నీరు సరిపోతుంది. ఆ విధంగా చూస్తే, నాలుగయిదు రెట్లు ఎక్కువగా పంటలు పెంచే అవకాశం ఉంటుంది. ఒక ఎకరంలో వరికి బదులు 5 ఎకరాలలో వేరే క్రాప్స్ పెట్టుకునే అవకాశం ఉంటుంది. వేరియెస్ క్రాప్స్ వేసుకోవచ్చు. అరటికి 52 శాతం ప్రొడక్టివిటీ ఇంక్రీజ్ అవుతుంది. 45 శాతం వాటర్ సేవ్ అవుతుంది. గ్రేప్స్‌కు 23 శాతం ప్రొడక్టివిటీ పెరుగుతుంది. 45 శాతం వాటర్ సేవ్ అవుతుంది. నేను ఫస్ట్ చదివేది ఈల్డ్ ఇంక్రీజ్, తరువాత చదివేది వాటర్ సేవింగ్. ఆ ప్రకారం పొమగ్రనేట్‌కు 98 - 45, టమోటోకు 50-34, వాటర్‌మెలన్‌కు 88-36, బెండకాయలకు 16-40, వంకాయలకు 14-53, కాకరకు 39-53, రిడ్జ్‌గార్డ్ 17-59, క్యాబేజీకి 2-60, పపాయ్‌కి 75-68, ర్యాడిష్‌కు 2-77, బీట్‌రూట్‌కు 44-62, స్వీట్ పొటాటోకు 39-60 ఈ విధంగా ఉంది. అన్ని విధాలుగా ఇది ఉపయోగించుకునే పరిస్థితి ఉంది.

కాస్ట్ గురించి అడిగారు. కాస్ట్ చూస్తే, పంట పంటకూ వేరియేషన్ ఉంటుంది. పంట పంటకూ దగ్గర ఉంటే కాస్ట్ ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. ఆ విధంగా లెక్క వేస్తే, మ్యాంగోకు రఫ్‌గా రు. 15 వేలు హెక్టార్‌కు ఖర్చవుతుంది. పొమగ్రనేట్‌కు నిమ్మకు, రు. 25 వేలు హెక్టార్‌కు అవుతుంది. గువా, కాజూ, సపోటాకు రు. 25 వేలు హెక్టార్‌కు అవుతుంది. బనానాకు రు. 55 వేలు, పపాయకు రు. 55 వేలు, గ్రేప్స్‌కు రు. 65 వేలు, సపోటాకు రు. 15 వేలు, కోకోనట్‌కు రు. 25 వేలు, ఆయిల్‌పామ్‌కు రు. 20 వేలు, కూరగాయలకు రు. 1 లక్ష, చిల్లీస్, టర్మరిక్‌కు రు. 65 వేలు, మెడిసినల్ ప్లాంట్స్‌కు రు. 40 వేలు, ఫ్లోరీ కల్చర్‌కు రు. 55 వేలు, స్పైసెస్‌కు రు. 55 వేలు ఖర్చవుతుంది. ఈ ఖర్చు చూస్తే పంటను బట్టి ఉంటుంది. షుగర్ ఫ్యాక్టరీస్ గురించి అడిగారు. దానిలో చాలా ఈజీ అవుతుంది. షుగర్ ఫ్యాక్టరీస్ మేనేజిమెంట్‌ను ఇన్‌వాల్వ్ చెయ్యడం, బ్యాంక్, నాబార్డ్ ద్వారా, షుగర్ ఫ్యాక్టరీస్

అంతా కలిపితే చాలా ఈజీగా చెయ్యవచ్చును. నీరు సద్వినియోగం అవుతుంది. ఈల్డ్ పెరుగుతుంది. ఇది కూడా చాలా ఉపయోగంగా ఉంటుంది.

శ్రీ బి. నారాయణ రెడ్డి(అనంతపూర్): షుగర్ కేన్‌కు కాస్ట్ చెప్పలేదు.

శ్రీఎన్. చంద్రబాబు నాయుడు: షుగర్ కేన్‌కు కాస్ట్ రు. 65 వేలు హెక్టారుకు అవుతుంది. నేను చెప్పినవి పెర్ హెక్టార్ లెక్కలు. కొన్ని సజెషన్స్ బాగా వచ్చాయి. డ్రిప్ ఇరిగేషన్‌తో పాటు స్ప్రింక్లర్స్‌కు పోయే అవకాశం ఉంది. ఇంటర్ కల్టివేషన్ చేసుకోవచ్చును. నాలుగయిదు సంవత్సరాలలో డ్రిప్‌కి పోతే, మధ్యన ఆయిల్ సీడ్స్‌కు పోయె అవకాశం ఉంది. ఆ విధంగా చేస్తే, మంచి ఆదాయం వస్తుంది. డ్రిప్, స్ప్రింక్లర్స్ కలిపి చేసుకునే అవకాశం ఉంటుంది. మరొక వైపున ఆలోచిస్తే, నేను మెదక్‌లో చూశాను, మొబైల్ స్ప్రింక్లర్ పెట్టారు. ఒక ఎకరానికి పెట్టి, ఆ యూనిట్‌ను మూడు, నాలుగు ఎకరాలకు ఎక్స్‌టెండ్ చేసుకున్నారు. మొదటి రోజు ఒక ఎకరంలో పెడితే, తరువాత మరొక దానిలో, ఆ తరువాత మరొక దానిలో పెట్టుకుని చేసుకుంటున్నారు. కాస్ట్ కూడా షేర్ చేసుకునే అవకాశం ఉంది. వేరియెస్ పర్టిక్యులర్స్, కాంబినేషన్స్ ఉన్నాయి. కొందరు అడిగారు. చాలా మంచి సజెషన్స్ ఇచ్చారు. సబ్సిడీని చెరకు రైతులకు ఇవ్వడం కాకుండా, మ్యాన్యుఫ్యాక్చరర్‌కు ఇచ్చి, మనం మానిటర్ చేసుకుంటే బాగుంటుందని అన్నారు. ఈ సిస్టమ్ ఆలోచిస్తే, సబ్సిడీని ఫ్రీగా ఇస్తే, పై నుంచి అవినీతికి పాల్పడి, చాలా మంది డబ్బు తినే అవకాశం ఉంటుంది. పర్పస్ సర్వ్ కావడం లేదు. నాబార్డ్ ఇచ్చే డబ్బు తీసుకుని మ్యానుఫ్యాక్చరర్‌కు ఇస్తున్నాము. వారి నుండి గ్యారంటీ తీసుకుంటాము. 5 సంవత్సరాల వరకూ తప్పకుండా మెయిన్‌టెయిన్ చెయ్యాలి. ఆ రకంగా చెయ్యకపోతే డబ్బు రికవర్ చెయ్యాలనే పరిస్థితి ఉంటుంది.

మ. 12.20

ఎవరూ తప్పించుకునే అవకాశం లేకుండా టైటెన్ చేస్తున్నాము. ఈ సబ్సిడీ ఫ్రీగా ఇస్తే, చాలా మంది ఇన్‌ఫ్లుయెన్స్ చేసే ప్రమాదం ఉంది. ఆ విధంగా కాకుండా ట్రాన్స్‌పరెంట్‌గా కొన్ని క్లస్టర్ విలేజెస్ తీసుకోవాలి. అన్ని విలేజెస్‌ను తీసుకోలేము. కనుక మండలంలో 1000 ఎకరాలుంటే, మూడు, నాలుగు గ్రామాలలో 200 ఎకరాల చొప్పున తీసుకుంటే, ఆ సక్సెస్‌ను చూసుకుని, మిగతా వారు ఇంప్లిమెంట్ చేసుకునే అవకాశం ఉంది. అది కూడా ఆలోచిస్తున్నాము. మరొక విధంగా చూస్తే, ఆల్టర్‌నేటివ్ క్రాప్స్‌కు ఆలోచించే అవసరం ఉంది. డిమాండ్‌ను బేస్ చేసుకుని, ఏ క్రాప్స్‌కు ఎక్కువ డిమాండ్ ఉందో చూసి, అటువంటి క్రాప్స్ గురించి ఆలోచిస్తున్నాము. అవి ఎక్కువగా ప్రమోట్ చెయ్యాలి. హార్టీకల్చర్‌కు ఏం సీడ్స్ కావాలి అనేది ఆలోచిస్తున్నాము. అవసరమయితే ఈ క్రాప్స్ ఎట్లా ప్రమోట్ చెయ్యాలి, ఓవరాల్‌గా అవగాహన పెంచుకుని, ప్రమోట్‌చెయ్యాలని ఉంది. ఆగ్రో ప్రాసెసింగ్ పెట్టాలని ఉంది. వాల్యూ యాడెడ్ కింద తప్పకుండా సక్సెస్ చెయ్యాలని కూడా ఆలోచిస్తున్నాము. డ్రిప్ ఇరిగేషన్ కుప్పంలో పెట్టిన తరువాత సెరికల్చర్ బాగా వచ్చింది. రు. 250 కోట్లతో సెరికల్చర్‌లో ఒక ప్రాజెక్ట్ వస్తుంది. వెటర్నరీ కోసం 4, 5 యూనిట్స్ వస్తున్నాయి. అక్కడ ప్రాసెస్ చేసి, వేరే దేశాలకు ఎగుమతి చెయ్యడానికి అవకాశముంది. ఆ విధంగా టైఅప్ చేసుకునే అవకాశముంది. పార్థసారధిగారు చెప్పారు. తప్పకుండా ఫార్మర్స్ ద్వారా ట్రెయినింగ్ ఇప్పించడం కూడా చెయ్యవచ్చును. కొన్ని కొన్ని చోట్ల మంచి పంటలు వస్తున్నాయి. అనంతపూర్ జిల్లాలో చూస్తే, దానిమ్మ, నిమ్మ, అంజూర్ చాలా బాగా ఉంది. పపాయి బెస్ట్ క్వాలిటీ వచ్చే అవకాశముంది. ఆ జిల్లాలో ఏ క్రాప్స్ బాగా వస్తాయో, సాయిల్, వాతావరణం చూసుకుని ఆ విధంగా ముందుకు పోయే అవకాశముంది. ఇటీవల కాలంలో చైనాను చూస్తే, ఓవరాల్‌గా డెసిషన్ తీసుకుని, రాబోయే నాలుగయిదు సంవత్సరాలలో 2.5 కోట్ల ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్‌కు పోవాలని పెట్టుకున్నారు. ఒక పెద్ద మూవ్‌మెంట్‌గా పోతున్నారు. అక్కడ కూడా నీటి ఎద్దడి వచ్చింది. 2.5 కోట్ల ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్‌కు పోతున్నారు. మెడిసినల్ ప్లాంట్స్‌కు చాలా డిమాండ్ ఉంది. వాటిని ఎనలైజ్ చేసుకుని, వాటిని ప్రమోట్ చేస్తే, ఎక్స్‌పోర్ట్‌కు మంచి అవకాశముంది. ఇంకా కొందరు చెప్పారు. టెక్నికల్‌గా ఎరెక్షన్ ప్రాబ్లమ్ ఉందన్నారు. ఎరెక్షన్ కూడా డ్రిప్ యూనిట్ మ్యాన్యుఫ్యాక్చరర్‌కు పెడుతున్నాము. 5 సంవత్సరాల గ్యారంటీ తీసుకుంటున్నాము. ఎక్స్‌టెన్షన్ కూడా

అతనికే పెడుతున్నాము. రెండూ టైఅప్ చేస్తే, అతను కట్టుబడి ఉండే అవకాశముంటుంది. అది కూడా ఆలోచించి, డ్రిప్ ఇరిగేషన్‌లో ముందుకు పోతున్నాము. దీనిలో ఎందుకు ఫెయిల్ అయ్యామంటే, డబ్బును డ్రిప్ ఇరిగేషన్ ఉన్న వారికే నేరుగా ఇచ్చాము. వారు సబ్‌స్టాండర్డ్‌వి కొనడానికి పోయారు. కావాలని కొందరు సర్వీసెస్ ఇవ్వలేకపోయారు. అవగాహన లేక చాలా వరకూ రిమూవ్ చేసే పరిస్థితికి వచ్చారు. అవసరమయితే మళ్లీ ఒకసారి స్టడీ చేసిల ఎక్కడెక్కడ లోపాలున్నాయో, అవన్నీ సరిచేస్తాము. మనీ గురించి అడిగారు. నాబార్డ్ వారు ఇన్‌ప్రిన్సిపుల్ అంగీకారం తెలిపారు. ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేశాము. ఆ విధంగా ఒక పద్ధతి ప్రకారం ముందుకు పోతున్నాము. పెద్దగా సమస్యలు లేవు. ఎంప్లాయిస్ గురించి చెప్పారు. అది కూడా ఆలోచిస్తున్నాము. అగ్రికల్చర్ ఆఫీసర్స్ 330 మందిని కొత్తగా తీసుకోడానికి ఏర్పాటు చేశాము. 313 పోస్టులు ఫిలప్ చేశాము. 272 మంది జాయిన్ అయ్యారు. మల్టీపర్పస్ ఎక్స్‌టెన్షన్ అధికారులను 2579 మందిని రిక్రూట్ చేయాలని నిర్ణయించాము. ఇప్పటికే 1030 మందిని రిక్రూట్ చేశాము . మిగతా వారిని కూడా ఈ నెలలో రిక్రూట్ చేసి, ట్రెయినింగ్ ఇస్తాము. మల్టీపర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అన్ని వర్క్స్ చేస్తారు.

మ12.30

ఆ డ్రిప్ ఇరిగేషన్ కాని, హార్టికల్చర్ కాని, అగ్రికల్చర్ కాని గ్రాస్ రూట్స్‌లో ట్రైనింగ్ ఇస్తున్నాము. పంచాయతీరాజ్ సెక్రటరీ గారికి రెస్పాన్సిబిలిటీ పెట్టి ముందుకు పోతున్నాము. అదే మాదిరిగా మండల్ రెవ్యూ గురించి అన్నారు. ఇది కూడా చాలా సంతోషం. ఈ రోజు రాష్ట్రం అంతటా రెవ్యూ చేయలేము. కాబట్టి మండల్ లెవల్లో రెవ్యూ చేయడానికి చాలా అవకాశం ఉంది. ఆ విధంగా మండలాలను ఎక్కడెక్కడైతే టేకప్ చేశామో అక్కడ ఈల్డ్ పెరిగింది. ఆ విధంగా నీటి ని ఆదా చేశాము. అలాంటి విషయాలు రెవ్యూ చేయడానికి అధికారాలు వారికి ఇస్తాము. గ్రౌండ్ వాటర్ గురించి కూడా రిక్వెస్ట్ చేశాను. మీరు కూడా పర్మిషన్ ఇచ్చారు. 22న ప్రపంచం అంతా వాటర్ డే క్రింద సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఆ రోజున ఈ విషయాలు మాట్లాడుకుంటాము కాబట్టి ఇప్పుడు డ్రిప్ ఇరిగేషన్ గురించి మాట్లాడదాము. ఈ రోజు డ్రిప్ ఇరిగేషన్ చాలా ఉపయోగపడుతుంది. అదే మాదిరిగా చాలా మంది కోరింది సబ్సిడీ 75 శాతం అంటున్నారు. మేము ఎక్కువ ఏరియా పెట్టాలనుకున్నాము. 50 శాతం సబ్సిడీ ఇచ్చి మిగతా 50 శాతం బ్యాంక్ లోన్స్‌కు టైఅప్ చేస్తే వారు పైసా కూడా పెట్టుకోవలసిన అవసరం లేదు. ఆ విధంగా టైఅప్ చేసి ముందుకు వెళ్లినట్లయితే వచ్చే ఆదాయంలో నుంచి పే చేసే అవకాశం ఉంటుంది. అది కూడా పెద్ద సమస్య కాదు. దివాకర రెడ్డి గారు ఒక మాట అన్నారు. ఎవరైతే పెద్దలు ఉన్నారో వారికి కూడా లోన్ ఇప్పించమని అన్నారు. అది కావాలంటే ఆలోచించవచ్చు. ఎన్ని ఎకరాలకు కావాలంటే దానికి లోన్ ఇప్పించి ఆ విధంగా టైఅప్ చేసి అది కూడా ఏ విధంగా చేయడానికి అవకాశం ఉంటుందో ఎక్జామిన్ చేయాలి. ఎకరానికి రు.50 వేలు సబ్సిడీ అంటే ఒకే వెరైటీ ఉండదు. ఆ విధంగా రు.50 వేలు ఇచ్చినప్పుడు రెండు ఎకరాలో, 4 ఎకరాలో, 6 ఎకరాలో నేను ఇంతకు ముందే చదివాను – ఎవరు డ్రిప్‌కు వెళతారో వారు ముందుకు పోయే పరిస్థితి వస్తుంది. ఒకవేళ దాని కంటే ఎక్కువ కావాలంటే లోను తీసుకుని ముందుకు పోవచ్చు.

అదే మాదిరిగా చట్టం కావాలి అన్నారు. చట్టం తెచ్చే విషయం కూడా ఆలోచన చేస్తాము. కొంతమంది ఫార్మర్స్‌కు ట్రైనింగ్ ప్రోగ్రామ్ అన్నారు. ఒక్క రోజు ట్రైనింగ్ కాదు ప్రతి రోజూ రైతుకు ట్రైనింగ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ విధంగా కంటిన్యూగా ట్రైనింగ్ ఇవ్వడం కోసం మాన్యుఫాక్చరర్స్ ఎక్స్‌టెన్షన్ వర్కర్స్‌ను పెట్టుకుని ప్రతి రోజు ఫార్మర్స్‌తో మాట్లాడుకుంటూ, ఏ విధంగా చేస్తున్నారో, ఎలాంటి సమస్యలు వస్తున్నాయో, ఆ సమస్యలను అధిగమించడానికి వారు అవన్నీ చెప్పబోతారని కూడా మీకు తెలియజేస్తున్నాను. సొలేషియమ్ బేస్డ్ డ్రిప్ ఇరిగేషన్ అన్నారు. అది కూడా ఆలోచన చేయాలి. ఎక్జామిన్ చేయాలి. కాస్ట్ ఎక్కువ అవుతుంది. అయినా కూడా ఫర్వాలేదు అనుకుంటే దానిని కూడా ఎక్జామిన్ చేస్తాము.

అనంతపురం, చిత్తూరు జిల్లాలు ఏవైతే అప్‌ల్యాండ్ మండలాలు ఉన్నాయో అదే మాదిరిగా కడప లో ఉండే మండలాలను కలపమంటున్నారు. అయితే నా ఉద్దేశ్యం రాష్ట్రంలో ఉండే కొన్ని మండలాలను తీసుకుని ఒక లెవల్ కంటే డీపెన్ అయితే అక్కడ

గ్రౌండ్ వాటర్ పడిపోతుంది. దానికి సమగ్ర చట్టం తీసుకురాబోతున్నాము. ఆ మండలాల్లో దీనిని ఇంప్లిమెంట్ చేస్తే ఇంకా మంచి ఫలితాలు వస్తాయి. ఇంతకు ముందే చిన్నా రెడ్డి గారు టెక్నికల్‌గా చెప్పారు. 13 సంవత్సరాలలో 70 వేల హెక్టార్లు చేస్తే ఈరోజు 1, 2 సంవత్సరాలలో 2.5 వేల హెక్టార్లు చేయాలనుకుంటున్నారు. త్వరపడకుండా చేయమన్నారు. అందుకే మేము కూడా కాషస్‌గా ఉన్నాము. డబ్బు సమస్య లేదు. సమస్య అంతా మాన్యుఫాక్చరర్స్ కరక్టుగా చేయాలి. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ ప్రోగ్రెస్ చూసుకోవలసిన అవసరం ఉంది. 12 నుంచి 24 నెలలు అనుకున్నాము. అవసరం అయితే రెండు నెలలు ఎక్కువైనా ఫర్వాలేదు. చాలా ఫ్రూట్‌ఫుల్‌గా చేయడానికి ఆలోచన చేస్తున్నాము. ఈ రోజు డిమాండ్ ఉంది. ఆ విధంగా కూడా ఆలోచన చేస్తున్నాము. మాన్యుఫ్యాక్చరింగ్ కెపాసిటీ పెంచడానికి అవకాశం ఉంటుంది. యాక్ట్యుయల్ కాస్ట్ ఎంత ఖర్చు అవుతుందో అంత ఖర్చు దీని విషయంలో చేస్తున్నాము. అందులో కూడా మాన్యుఫాక్చరర్ పే చేస్తున్నాడు కాబట్టి ఎక్స్‌టెన్షన్ కాస్ట్ కూడా డ్రిప్ ఇరిగేషన్‌కు ఎంత ఖర్చు అవుతుందో అంతా ఖర్చు పెడతారు. అదే మాదిరిగా ఇంటర్ కల్టివేషన్ అని చెప్పారు. ఇవన్ని చూసినప్పుడు ఇంప్లిమెంటేషన్ కూడా ఏ విధంగా చేయాలో ఆ విధంగా చేయడానికి ముందుకు పోతాము.

అదే విధంగా ట్రైనింగ్ కూడా చాలా వరకు ఏ విధంగా అయితే ఒక మోడల్ ఫారమ్‌ని తయారు చేసి అడ్మినిస్ట్రేషన్ ఫారమ్ తయారు చేసి అక్కడ డ్రిప్ ఇరిగేషన్ పైన, టెక్నాలజీపైన ట్రైనింగ్ ఇవ్వాలి. ఆ విధంగా కంపల్సరీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ పెట్టి ఎప్పటికప్పుడు ట్రైనింగ్ ఇస్తామని కూడా తెలియజేసుకుంటున్నాను. ఇంకా పెద్ద ఎత్తున ప్రజల ముందుకు తీసుకుపోవడానికి న్యూస్ పేపర్లలో అడ్వర్టయిజ్‌మెంట్ల ద్వారా, టివిల ద్వారా, రైతు మిత్ర ద్వారా ఆ విధంగా వేరియస్ మెథడ్స్‌లో చేసుకుంటూ పోదాము. అన్నిటి కంటే ముఖ్యంగా మనం 22 వ తేదీన ఆ రోజున వాటర్ పైన మూవ్‌మెంట్ తీసుకు రావలసిన అవసరం ఉంది. రైతులు, ప్రతి ఒక్కరు కూడా నీటి విలువ అర్థం చేసుకుంటున్నారు. మనం ఇక్కడ డిస్కస్ చేయడమే కాకుండా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఇవన్నీ చేయగలిగితే కొంతవరకు ఉపయోగం ఉంటుంది. వాటర్ ఆ విధంగా సద్వినియోగం చేసుకునే దానికి ఒక ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకు పోతున్నాము. అందులో ఒక భాగం మాత్రమే మైక్రో ఇరిగేషన్ అని తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు మీరు ఇచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకుని ఇంకా ఏ విధంగా చేయాలో ఆ విధంగా చేయడం కోసం ఆలోచన చేస్తున్నాము.

## అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల అంశములు

### 1. కడప జిల్లా, పోరుమామిళ్ల మండలంలో మద్దేరువాగు ప్రాజెక్టుపైన రోడ్డు బ్రిడ్జ్ నిర్మాణాన్ని గురించి

డా. ఎన్. జనార్థన్ రెడ్డి:- అధ్యక్షా, మద్దేరు వాగు అసలు పేరు మల్దేని వాగు. ఈ వాగు, పోరుమామిళ్ల చెరువులో కలవడానికి ముందు ఈ క్రింది మూడు పంచాయతీ రోడ్లను దాటి వెళుతుంది.

1) రామిరెడ్డి కుంట గ్రామం వద్ద మర్కాపురం-కడప రోడ్డు నుండి వాసుదేవపురం వరకు 3.8 కి. మీ పొడవు గల రోడ్డు. 455 మంది జనాభాకు ప్రయోజనం కలుగుతుంది.
2) మర్కాపురం-కడప రోడ్డు నుండి సంచెర్ల వరకు 2.00 కి. మీ ల రోడ్డు 142 మంది జనాభాకు ప్రయోజనం కలుగుతుంది.
3) కొర్రపాటి పల్లి నుండి సిద్దనకిచ్చాయపల్లి వరకు 4 కి. మీ ల రోడ్డు 1964 మంది జనాభాకు ప్రయోజనం కలుగుతుంది.

ప్రస్తుతం కొర్రపాటిపల్లి నుండి సిద్దనకిచ్చాయపల్లి వరకు గల రోడ్డు పై ఒక కాజ్‌వే ఉంది. వరదలు వచ్చినప్పుడు కాజ్‌వే పై నుంచి నీరు పారి కొర్రపాటిపల్లి, ముసలారెడ్డి పల్లి, కొత్తూరు గ్రామాలలోని చుట్టు ప్రక్కల ఉన్న పొలాలు మునిగిపోతాయి.

ప్రాథమిక దర్యాప్తు నివేదిక ప్రకారం, ప్రస్తుతమున్న కాజ్‌వే స్థానంలో హైలెవల్ బ్రిడ్జి అవసరం. ఈ ప్రతిపాదనను సాంకేతిక పరంగా పరీక్షించి, సాధ్యాసాధ్యతల నివేదికను తయారు చేయించడమవుతుంది.

మిగిలిన రెండు రోడ్లపై రెండు లో లెవల్ కాజ్‌వేలను నిర్మించాల్సిన అవసరముంది. ఈ మూడు పనుల కోసం అంచనాలను తయారు చేయించడమవుతుంది. ఈ ప్రతిపాదనను పరిశీలించడమవుతుంది.

శ్రీమతి కె. విజయమ్మ:- అధ్యక్షా, కొర్రపాటుపల్లి, ముసలారెడ్డి పల్లి, కొత్తూరు ఈ మూడు గ్రామాలకు కలిపి మల్దేని వాగు ఉంది. దీనిని దాటి జనం పట్టణానికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. రెయినీ సీజన్‌లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుంది. దాదాపు సంవత్సరంలో ఆరు నెలలు నీరు ప్రవహిస్తూ ఉంటుంది కాబట్టి ప్రజలు ఈ వాగు దాటాలంటే కష్టంగా ఉంది. కాబట్టి ఈ వాగు పైన బ్రిడ్జి కట్టాలి. దానికి ప్రతిపాదనలు ఎప్పుడు ఇచ్చారు? ఎప్పుడు పూర్తి చేస్తారు?

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- ప్రతిపాదనలు అన్నిటినీ కూడా ఎస్టిమేట్స్ తయారు చేస్తున్నాము. తయారైన తరువాత త్వరలోనే వీటికి శాంక్షన్ ఇవ్వడం కాని, పరిశీలించి చర్యలు గైకొనడం జరుగుతుంది.
మ.12.40

## 2. కడప జిల్లా, ఒంటిమిట్ట మండలం, మాధవరం గ్రామంలో సేకరించిన భూములకు పరిహారం చెల్లించడం గురించి

\- - - - -

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, సోమశిల ప్రాజెక్టు కోసం మాధవరం గ్రామంలోని 30 ఎకరాల 59 సెంట్ల విస్తీర్ణం గల భూమిని 87 నిర్మాణాలను సేకరించడం కోసం 1981లో నోటిఫికేషన్లను ప్రచురించడమైనది. సర్వే నం . 127/ఎ, 128/2 లోని 4 ఎకరాల 90 సెంట్ల విస్తీర్ణాన్ని వదిలివేసి 15.9.86, 18.4.86 తేదీలలో భూములు, నిర్మాణాల కోసం ప్రత్యేక అవార్డులను జారీ చేయడం జరిగింది. వదిలివేసిన భూములకు 7.7.88 తేదీన అవార్డులను జారీ చేయడమైనది.

తీర్పు పొందిన 99 మంది తమ నిర్మాణాలకు నష్టపరిహారం చెల్లింపు కోరుతూ డబ్ల్యుపి నెం . 1002/87ను దాఖలు చేశారు. శ్రీ పి.యస్. మనోహర్ రెడ్డి, మరొక తొమ్మిది మంది సర్వే నం . 127/ఎ లోని తమ ఇళ్లకు నష్టపరిహారానికి ఆదేశించవలసిందిగా కోరుతూ మరొక డ బ్ల్యుపి నెం . 11794/88ని దాఖలు చేశారు. హైకోర్టు, 7.7.88 తేదీ నాటి భూసేకరణ అధికారి ప్రొసీడింగ్స్‌ను కొట్టివేసి ఇంజనీరింగు శాఖ చేసిన నిర్మాణాల విలువ నిరాంర్థరణ స్టేట్‌మెంట్స్‌ను దృ ష్టిలో వుంచుకొని అవార్డులను జారీ చేసి, నష్టపరిహారాన్ని నిర్ణయించవలసిందని భూసేకరణ అధికారిని ఆదేశించింది. పిటిషనర్లు హైకోర్టులో ధిక్కరణ పిటిషన్‌ను దాఖలు చేశారు. ప్రభుత్వం హైకోర్టులో రిట్ అపీల్ నం . 590/96ను దాఖలు చేసింది. హైకోర్టు సింగిల్ జడ్జ్ ఉత్తర్వులను కొట్టివేసి, పిటిషనర్లు తమ నిర్మాణాలకు అదనపు నష్టపరిహారానికి అర్హులన్న కారణం మీద తమ ఆక్షేపణలను భూసేకరణ అధికారికి సమర్పిస్తూ ఒక విన్నపాన్ని పెట్టుకోవాలని పిటిషనర్లను ఆదేశించి, చట్టప్రకారం పరిష్కరించాలని భూసేకరణ అధికారిని ఆదేశించింది. పిటిషనర్లు హైకోర్టులో ,డబ్ల్యుఎవిఎంపి నం . 2155/97లో ఒక రివ్యూ పిటిషన్‌ను దాఖలుచేశారు.

హైకోర్టు రెండు నెలలలోపు విచారించేందుకు అవకాశం యిస్తూ చట్ట ప్రకారం ఈ విషయాన్ని పరిష్కరించవలసిందని భూసేకరణ అధికారిని ఆదేశిస్తూ 4.9.98 తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. 'అంతేగాక ఈ విషయాన్ని పరిష్కరించేటప్పుడు నిర్మాణాల నష్టపరిహారం క్లెయిమ్‌ను కూడా పరిశీలించాలని దరఖాస్తుదారుల అభిప్రాయాలకు మద్దతుగా దస్తావేజుల సాక్ష్యాన్ని సమర్పించేందుకు అవసరమైన అవకాశాన్ని కూడా యివ్వాలని గౌరవ హైకోర్టు ఆదేశించింది. అవార్డును తక్షణమే జారీ చేయడమయింది. అటు తరువాత ఈ అవార్డు తేదీ నుండి ఆరు నెలల కాలం లోపల భూసేకరణ అధికారి నిర్ణయించిన ప్రకారం నష్టపరిహారాన్ని లభ్యంగా వుంచేందు కోసం తగిన చర్యలన్నింటిని తీసుకోవడమవుతుంది.''

హైకోర్టు ఆదేశాలను అనుసరించి భూసేకరణ అధికారి 1999లో 10 నిర్మాణాలకు రు. 14.13 లక్షల మొత్తానికి అవార్డు జారీ చేశారు. ఈ నష్ట పరిహారం మొత్తాన్ని తీర్పు పొందిన వ్యక్తులు నిరసన తెలుపుతూ తీసుకున్నారు. కడప లోని ప్రిన్సిపాల్ జడ్జ్ కోర్ట్ 18 వ సెక్షన్ క్రింద , 1999లోని యస్ఆర్అర్ రేట్లను పరిశీలనలోనికి తీసుకొని నష్టపరిహార మొత్తాన్ని పెంచి, అదనపు వడ్డీ తదితర పరిహార మొత్తం మొదలైనవాటితోపాటు 1999 సూచిత రేట్లపైబడి 200 శాతం చెల్లింపుకు ఆదేశించింది.

పెంచిన నష్ట పరిహారం పూర్తి మొత్తం రు. 8.05 కోట్లు అవుతుంది. క్రింది కోర్టు ఉత్తర్వులపై ప్రభుత్వం అపీలును దాఖలు చేసింది. పెంచిన మొత్తంలో 50 శాతం మొత్తాన్ని 8 వారాల లోపల డిపాజిట్ చేయాలన్న షరతుకు లోబడి హైకోర్టు ఉత్తర్వులను నిలిపి వేసింది. షరతులతో కూడిన స్టే ఉత్తర్వులను సవరించడం కోసం అదనపు అఫిడవిట్‌ను దాఖలుచేయడమయింది. ఇప్పటివరకు ఎటువంటి మొత్తాన్ని డిపాజిట్ చేయలేదు.

పెంచిన నష్ట పరిహారం పూర్తి మొత్తం రు. 8.05 కోట్లు అవుతుంది. క్రింది కోర్టు ఉత్తర్వులపై ప్రభుత్వం అపీలును దాఖలు చేసింది. పెంచిన మొత్తంలో 50 శాతం మొత్తాన్ని 8 వారాల లోపల డిపాజిట్ చేయాలన్న షరతుకు లోబడి హైకోర్టు ఉత్తర్వులను నిలిపి వేసింది. షరతులతో కూడిన స్టే ఉత్తర్వులను సవరించడం కోసం అదనపు అఫిడవిట్‌ను దాఖలుచేయడమయింది. ఇప్పటివరకు ఎటువంటి మొత్తాన్ని డిపాజిట్ చేయలేదు.

ప్రభుత్వ ప్లీడర్ శ్రీ కె.యస్. సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ ప్రయోజనాలను సక్రమంగా పరిరక్షించనందున ఆయనను తన విధుల నుండి తప్పించడమైంది.

రాజంపేట సబార్డినేట్ జడ్జ్ కోర్ట్, కడప ప్రిన్సిపాల్ జడ్జ్‌కోర్ట్ పరిష్కరించిన అనేక ఎల్ఏఓపి కేసులలో , నష్టపరిహారం హెచ్చింపుఅసాధారణ అధిక మొత్తంగా వుంది. అన్ని కేసులలో అపీళ్లను హైకోర్టులో దాఖలుచేయడమయింది.

•డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు మాధవరం గ్రామానికి సంబంధించిన ప్రత్యేక యాస్పెక్ట్ గురించి స్టేట్‌మెంట్ యిచ్చారు. ఇది కాకుండా, యింకా చాలా వున్నాయి. ఈ మాధవరం విలేజ్ ఒంటిమిట్ట మండలంలో వుంది. మంత్రిగారు యిచ్చిన స్టేట్‌మెంట్ మేరకు 1986 సంవత్సరానికే 87 హెక్టార్లకు, అంటే గ్రామంలోని చిన్న ఇళ్లకు, , 49.5 ఎకరాల భూమికి – నా దగ్గరున్న సమాచారం మేరకు – రు. 40 లక్షల 64 వేల అవార్డ్ శాంక్షన్ చేశారు. ఈయొక్క 127, 128 సర్వే నంబర్స్‌లో ఒకసారి అవార్డు వచ్చిన తరువాత మళ్లీ 1987లో చంద్రశేఖర రెడ్డి, మరొక 9 మంది తమవి పది ఇళ్లు వున్నాయని, కాంపెన్‌జేషన్ యిప్పించాలని కోర్టుకు వెళ్లారు. మంత్రిగారు స్టేట్‌మెంట్‌లో మనోహర్ రెడ్డి అని చెప్పారు. ఈ 10 ఇళ్లు 86 తరువాత కట్టారా? లేక ఒకసారి కాంపెన్‌జేషన్ యిచ్చిన తరువాత ఇళ్లు కట్టారా? నోటిఫికేషన్స్ అయిపోయిన తరువాత, క్లెయిమ్స్ అయిపోయిన తరువాత కట్టారా? ఈ పది ఇళ్లకు ఏవిధమైన కాంపెన్‌జేషన్ యివ్వడానికి అవకాశం లేదని, ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్ సమ్మరీలీ రిజెక్ట్ చేసిన . తరువాత హైకోర్టుకు, డివిజన్ బెంచ్‌కి, ఆ కోర్టుకు, ఈ కోర్టుకు, రకరకాల కోర్టులకు

• An asterisk before the name indicates confirmation by the Member

వెళ్లి they could get some sort of judgment from the Court saying that ఎర్లియర్ టు 1986 ఈ స్ట్రక్చర్స్ వుంటే, వీటికి కాంపెన్‌జేషన్ యిప్పించండని కోర్టు నుండి డైరెక్షన్ తెచ్చారు. 10 ఇళ్లకు సంబంధించి ల్యాండ్ ఆక్విజిషన్ ఆఫీసర్ దగ్గర ఫోర్జరీ ట్యాక్స్ రిసీట్స్ చూపించారు. ఆ విషయం మంత్రిగారు చెప్పడం లేదు. పంచాయతీ ఆఫీసర్స్ దొంగ సంతకాలు, యంఆర్‌వో ఫోర్జరీ సంతకాలు, 1979, 80, 81 సంవత్సరాలకు సంబంధించిన ఫోర్జరీ ట్యాక్స్ రిసీట్స్ చూపించి , మరలా యల్‌ఏవో ద్వారా రు. 14.13 లక్షలకు అవార్డ్ పాస్ చేయించుకున్నారు. ఈ సప్లిమెంటరీ అవార్డ్ నంబర్ 46/99 తేదీ 27.11.99. అధ్యక్షా, అంతకుముందు ఒకసారి ఈ భూమికి కాంపెన్‌జేషన్ వచ్చింది. ఆ టైమ్‌కు ఏ స్ట్రక్చర్స్ లేవు. సబ్‌సీక్వెంట్‌గా ఇళ్లు నిర్మిస్తే – ఇళ్లంటే పెంకుటిళ్లు – వాటికి యివ్వవలసిన అవసరం లేదంటే కోర్టు డైరెక్షన్ తెచ్చారు. ఎర్లియర్ ఈ స్ట్రక్చర్స్ వుంటే , దానికి సంబంధించి ప్రూఫ్స్ వుంటే యివ్వండంటే, దొంగ ట్యాక్స్ రిసీట్స్ సృష్టించి రు. 14 లక్షలకు అవార్డులను పాస్ చేయించుకున్నారు, పది ఇళ్లకు కలిపి. ఈ రు. 14 లక్షలు తీసుకొని, అది చాలదని మరలా కడప కోర్టుకు వెళ్లారు. అక్కడ మంచి గవర్నమెంట్ ప్లీడర్ వున్నారు, పేరు సుదర్శన్ రెడ్డి. ఆయనకు చాలా, చాలా సంబంధాలున్నాయి. ఆయనగారు గవర్నమెంట్ తరపున ఆర్గ్యూ చేశారు. అల్టిమేట్‌గా రు. 14 లక్షల అవార్డ్ రు. 7 కోట్ల 22 లక్షల 49 వేలు అయింది. ఇది నా ఫిగర్ . గవర్నమెంట్ ఫిగర్ రు. 8 కోట్ల 5 లక్షలు. ఈ రెండింటిలో ఒకటి కరెక్ట్ కావచ్చు. నా దగ్గరున్న ఫిగర్ తక్కువ వుందేమో. మొత్తం మీద ఇవి పెంకుటిళ్లు. యల్‌ఏవో పాస్ చేసింది రు. 6 3 వేల 288 . ఎల్‌ఏవో రు. 63 వేలకు పాస్ చేస్తే కోర్టు 200 శాతం పెంచింది. దీని మార్కెట్ వేల్యూ రు. 5 లక్షల 49 వేలు వుంది - over and above the market value fixed as per new estimates for the year 1999-2000. మార్కెట్ వేల్యూ ఫిక్స్ చేసిన దానిపైన 30 పర్సెంట్ ఆఫ్ సొలేషియం, 9 శాతం వడ్డీ, కూడా వుంది. ల్యాండ్ ఆక్విజిషన్ ఆఫీసర్ రు. 63 వేల 258 కి అవార్డ్ పాస్ చేస్తే కోర్టు ద్వారా రు. 23 లక్షల 66 వేల 872 అయింది అధ్యక్షా. ఈ మొత్తం మీద పది స్ట్రక్చర్స్‌కు రు. 3 లక్షల 71 వేల 273 , యల్‌ఏవో అవార్డ్ పాస్ చేస్తే , కోర్ట్ రు. 7 కోట్ల 22 లక్షల 49 వేల 430 చేసింది.

మ.12.50

అధ్యక్షా, ఒక్కో పెంకుటిల్లు రేంజ్ రు.1.28 కోట్లు. మరొకటి రు.1.20 కోట్లు. మరొకటి రు.1.05 కోట్లు. ఇష్టం వచ్చిన విధంగా ఈ అవార్డ్స్ పాస్ చేసే విధంగా చేశారు in connivance with the Government Pleader. జడ్జి గారి గురించి చాలా రకాలుగా మాట్లాడతారు. Subsequently he retired from service. He is now no more a Judge. కాబట్టి ఆయన గురించి మాట్లాడడం I don't think it is not out of the way. జడ్జిని గురించి నేరుగా కామెంట్ చేసినా, చేయకపోయినా కూడా మరొక విలేజ్ పెన్నాపేరూరు ఒంటిమిట్ట మండలంలో ఉంది. దానిని గురించి నేను కూడా అడగలేదు. మంత్రి గారు కూడా రిప్లయ్‌లో చెప్పలేదు. దీనికి సంబంధించి 134 ఎకరాలకు రు.69.00 లక్షలు ఒరిజినల్ కాంపెన్సేషన్ పే చేశారు. ఇది చాలనట్లుగా మళ్లీ కోర్టుకు పోతే రు.69.00 లక్షల కాంపెన్సేషన్ రు.8.01 కోట్లు అయింది. అంతకు ముందు ఎల్.ఏ.ఓ పాస్ చేసిన కాంపెన్సేషన్ ఎకరానికి రు.51 వేలు యావరేజ్ వచ్చింది. కోర్టు పాస్ చేసిన కాంపెన్సేషన్ ఎకరానికి రు.5.96 లక్షలు. ఇందులో ఒక్కో దానిమ్మ చెట్టుకు ఎల్ఏఓ పాస్ చేసిన కాంపెన్సేషన్ రు.114 నుంచి 117 లు అయితే, కోర్టు పాస్ చేసిన కాంపెన్సేషన్ రు.4.500 లు. ఒక నారింజ చెట్టుకు ఎల్ఏఓ పాస్ చేసిన కాంపెన్సేషన్ రు.270 ల నుంచి రు.380 లు. కోర్టు పాస్ చేసిన కాంపెన్సేషన్ రు.4,000.00 లు. ఆ విధంగా తెలుగు దేశం పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులకు సంబంధించిన వారికి వారి కార్యకర్తలకు వారికి కావలసిన వారికి గవర్నమెంట్ ప్లీడరు గారి వల్ల పెద్ద ఎత్తున కాంపెన్సేషన్ పే చేసుకునే ప్రయత్నం ఒకవైపు జరుగుతుంది. మరొకవైపు చాలా బీద వారికి న్యాయంగా రావలసిన వారికి, వారికి రావలసిన కాంపెన్సేషన్ రావడానికి సంవత్సరాలు అయిపోతున్నాయి. దశాబ్దాలు అయిపోతున్నాయి. అయినా రావడం లేదు. పర్టిక్యులర్‌గా వీకర్ సెక్షన్స్‌కు, ఎస్.

సిలకు సంబంధించి బండారుపల్లి విలేజ్‌లో ఒంటిమిట్ట మండలంలో draft notification was issued under section 4 dt. 07-02-1995 for acquiring 231 houses. ఇది గెజెట్‌లో కూడా 22.2.95 నపబ్లిష్ అయింది. స్పెషల్ డెప్యూటీ కలక్టర్ 231 ఇళ్లకు గాను రు.1.85 కోట్లు కాంపెన్సేషన్ అవార్డ్ పాస్ చేశారు. పేమెంట ఇవ్వాలని చెప్పారు. For the reasons best known to the officers ఈ 231 ఇళ్లల్లో 100 ఇళ్లకు కాంపెన్సేషన్ ఇవ్వవలసిన పని లేదు అన్నారు. ఇక్కడ 231 ఇళ్లకు రు.1.85 కోట్లు అంటే సగటున ఇంటికి రు.80 వేలు కాంపెన్సేషన్ అవుతుంది. అందులోనూ ఈ ఇళ్లన్నీ వీకర్ సెక్షన్స్‌కు సంబంధించిన ఇళ్లు. వాటికి ఇచ్చే కాంపెన్సేషన్‌లో 231 ఇళ్లకు గాను 100 ఇళ్లను తీసి వేస్తాము అన్నారు. అంతకు ముందు నేను చెప్పిన మాధవరం లో ఒక్కో పెంకుటిల్లుకు రు.1.80 కోట్లు కాంపెన్సేషన్ పే చేస్తారు. ఇది ఏ మేరకు న్యాయం? ఇక్కడ గవర్నమెంట్ ప్లీడర్ సుదర్శన్ రెడ్డి గారు ఆయనను - his services were terminated by the Government vide GO.Rt.No.1350 Law Department dt. 02-09-2002 on the recommendation of the Special Collector, TGP, Nellore and District Collector as his services are detrimental to the interest of the Government. చాలా స్పెసిఫిక్‌గా స్పెషల్ జిల్లా కలక్టర్ ఇతను చాలా గొప్ప గవర్నమెంట్ ప్లీడర్. ఆయన సర్వీసెస్ టర్మినేట్ చేయమని క్యాటగారికల్‌గా లెటరు వ్రాయడం జరిగింది. I am quoting Special Collector's letter to the District Collector. He says, the role played by the GP Sri Sudershan Reddy has been deplorable. I find that in none of the cases he has put up proper defence of the Government. I have absolutely no faith in the person named above nor in the staff of the LAO. I strongly feel that his continuance as GP will cause irreparable damage to the Government cases. I request immediate orders in the public interest. అని ఆయన ఈ రికమెండేషన్ పైన డిస్ట్రిక్ట్ కలక్టర్ ఇతని సర్వీసెస్ టర్మినేట్ చేయమని క్యాటగారికల్‌గా చెబితే ఇతని సర్వీసెస్ నుంచి 2.9.2002 లో టర్మినేట్ చేశారు. But for the reasons best known to the Government, he was again reinstated vide GO.Rt.No.2062 Law Department, dt. 19-12-2002. ఆ విధంగా రీ ఇన్‌స్టేట్ చేస్తూ ఆయన అంటారు గవర్నమెంట్ ఆర్డర్‌లో ఉంది - with a warning to be careful in future. ఇది ఎక్కడైనా జరిగిందా? The appointment of GP is on tenure basis. లా మినిస్టర్ గారు ఉన్నారు. పూర్తి విషయాలు వారికి తెలుసు. మాట్లాడడానికి రెడీగా ఉన్నారు. మాట్లాడండి. I want him to speak also. టెన్యూర్ అంటే మూడు సంవత్సరాలు జనరల్‌గా అపాయింట్‌మెంట్ జరిగింది. మూడు సంవత్సరాలు జరిగితే అపాయింట్‌మెంట్ సీజ్ అవుతుంది. మళ్లీ కొత్తగా ప్యానల్ పంపించమంటే డిస్ట్రిక్ట్ కలక్టర్ ప్యానల్ పంపించాలి. ఆ ప్యానల్‌లో ఉన్న పేర్లలో ఎవరినో ఒకరిని గవర్నమెంట్ సెలక్ట్ చేస్తారు. ఒకవేళ సరైన వారు లేకపోతే మళ్లీ ప్యానల్ పంపమని అడగవచ్చు. సుదర్శన్ రెడ్డి రీ అపాయింట్‌మెంట్ విషయంలో డిస్ట్రిక్ట్ కలక్టర్ ప్యానల్ పంపాలి. అంతకు ముందు ఇతని అపాయింట్‌మెంట్ గవర్నమెంట్ క్యాన్సిల్ చేసి ఉంది. కలక్టర్ రికమెండేషన్ పైన. కాని 2.9.2002 న క్యాన్సిల్ చేస్తే 19.12.2002 న అంటే మూడు నెలల 15 రోజులకు మళ్లీ అతనికి కొత్తగా గవర్నమెంట్ ఆర్డర్ ఇచ్చి అతని సర్వీసెస్ మళ్లీ మూడు సంవత్సరాలకు కంటిన్యూ చేస్తున్నారు. ఇంతకంటే అన్యాయమైన ప్రభుత్వ ఉత్తరువులు ఎప్పుడూ వచ్చి ఉండవు. వార్నింగ్ అంటే అర్థం ఏమిటి? అతనికి మళ్లీ ఒక టెన్యూర్ ఆఫ్ అపాయింట్‌మెంట్ ఇస్తూ with a warning to be careful in future. What does it mean? This particular person is absolutely bad. He indulged in all sorts of nefarious activities. But you still warned him to be careful in future. ఇంతకంటే అన్యాయమైన విషయం మరొకటి ఉండదు. ఇతనిని మళ్లీ గవర్నమెంట్ ప్లీడర్‌గా అపాయింట్ చేసి ఆ అపాయింట్‌మెంట్ ఆర్డర్ అక్కడకు పంపితే కడప కలక్టర్ గారేమో డైరెక్షన్స్ ఇష్యూ చేశారు, his particular GP is so great a person that no land ceiling case is being given to him ఎస్పెషల్లీ సోమశిల కాని లేక ఇతర ల్యాండ్ అక్విజిషన్ కేసులు ఇవన్నీ ఇవ్వకూడదు అని కలక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. గవర్నమెంట్ ఉత్తర్వు పైన కలక్టర్ గారు ఆ విధమైన డైరెక్షన్ ఇచ్చారు అంటే మీరు మీతలలు ఎక్కడ పెట్టుకోవాలో ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉంది. ఓ లా మినిస్టర్ కాదు. సిఎమ్ గారి సంతకంతో ఉంది. His appointment was done with the specific signature of the Chief Minister. కాబట్టి సి. ఎమ్ గారు తల ఎక్కడ పెట్టుకోవాలో ఆలోచన చేయండి.

శ్రీ కడియం శ్రీహరి:– ఇచ్చిన 74 నోటీసు వేరు. వారు మాట్లాడుతున్నది వేరు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అల్టిమేట్‌గా ఈ గవర్నమెంట్ ప్లీడర్‌ని మళ్లీ రిజైన్ చేయించి రెండవ సారి అపాయింట్‌మెంట్ మళ్లీ 10 రోజులలో చేస్తే దీని అర్థం ఏమిటి? దీని పైన మళ్లీ నేను ఒక లెటరు ముఖ్యమంత్రి గారికి రాస్తే అప్పుడు విషయాలు బయటకు వచ్చాయి. కాబట్టి అతనితో రాజీనామా లెటరు తీసుకున్నారు. ఈ విధంగా ఆయన గారి చరిత్ర ఉంటే ఆ జడ్జి గారు ఆ విధంగా కోటాను కోట్లకు అవార్డులు పాస్ చేసి రిటైర్ అయ్యారు. Mohan Rao, District Judge was appointed as Chairman of Consumer Forum, Ongole immediately after his retirement. కం.,

మ. 1.00

మీకు కావలసిన వాళ్లకు అన్ని రకాల మేళ్లు చేశారు కాబట్టి, రిటైర్ అయినాక కూడా ఏ మాత్రం ఖాళీగా ఉంచకుండా రీఅపాయింట్‌మెంట్ చేశారు.

అధ్యక్షా, గవర్నమెంటు ప్లీడరు సుదర్శన్‌రెడ్డి గారు ఎవరంటే, జిల్లా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన అధ్యక్షుల వారికి స్వయానా పిన్నమ్మ కొడుకు. అంటే శివానందరెడ్డి గారికి తమ్ముడు వరస. వరసేమిటీ? తమ్ముడే. ఈయన చాలా చాలా కేసులు చేశారు. చిత్రావతి బేలన్సింగ్ రిజర్వాయరులో రూ.15 కోట్లకు ఒక కాంట్రాక్టరు పైన గవర్నమెంటు క్లెయిమ్ చేసింది. శ్రీహరి గారికి తెలుసు.

SRI KADIUM SRIHARI: 74 is on GP or on Land Acquisition?

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- డిపార్టుమెంటు ఏ విధంగా ఫంక్షను చేస్తోందన్నది మాట్లాడుతున్నాను. అధ్యక్షా, నేను ఈల్డ్ కాకుండా వారికి మైకు ఎట్లా ఇస్తారు?

SRI KADIUM SRIHARI: I want to know from the Opposition Leader througyh you 74 is whether on Land Acquisition of Somasila or on GP. He should confine to 74 given by him only.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, 74 is definitely on Somasila. I am aware of that Mr Minister. It is not that I am not aware of it. కాని ఏ విధంగా సోమశిల ల్యాండ్ ఎక్విజిషనులో ఎంత అన్యాయం జరిగిందో ఆ విషయాలు గవర్నమెంటుకి తెలుసు. అటువంటి గవర్నమెంటు ప్లీడరును ఎందుకు కంటిన్యూ చేస్తున్నారు? వారితో ల్యాండ్ ఎక్విజిషను ఎందుకు చేయిస్తున్నారు? వారికీ మీకూ ఏమిటి నెక్సెస్? ఈ విషయాలు చెప్పడానికే గానీ ఇంకోటి కాదు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శివానందరెడ్డి గారి స్వంత చిన్నమ్మ కొడుకైన ఈ గవర్నమెంటు ప్లీడరు చిత్రావతీ బేలన్సింగ్ రిజర్వాయరు విషయంలో, ఈ విషయం శ్రీహరి గారికి తెలుసు, కాంట్రాక్టరు సక్రమంగా పనులు చేయలేదని, నాసిరకంగా చేశాడని రూ.15 కోట్లు కాంట్రాక్టరు మీద క్లెయిం వేశారు. కాని ఆ కాంట్రాక్టరు తనకు రావాల్సింది మూడున్నర కోట్లు అని గవర్నమెంటు పైన క్లెయిం వేశాడు. ఓఎస్ నెం.15/2000. కడపలో ఇదే గవర్నమెంట్ ప్లీడరు ఇంతకు ముందు ఈ నాసిరకం పనుల మీద ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్ ఇస్తే దానిని కోర్టుకు సబ్మిట్ చేయడు. కాంట్రాక్టరు చేసిన ఇర్రెగ్యులారిటీస్ కోర్టు ముందుకు ఏ విధంగానూ తీసుకు రాలేదు. మొత్తం మీద రూ. 15 కోట్లు గవర్నమెంట్ క్లెయిమ్ పోవడమే కాకుండా ఆయన క్లెయిమ్ చేసిన రూ. 3.50 కోట్లలో రూ. 1.50 కోట్లు ఆయనకు పే చేయమని డైరెక్షన్ ఇప్పించిన ఘనత ఆయనది. గవర్నమెంట్ క్లెయిమ్‌ను రూ. 25 లక్షల కాస్ట్‌తో డిస్మిస్ చేయించిన ఘనకీర్తి ఆయనది. ఈ సుదర్శన్ రెడ్డి గారి పనులు చిత్రావతి బ్యాలెన్సింగ్ ప్రాజెక్టులోనే కాదు, సోమశిలలోను, తెలుగు గంగ ల్యాండ్ ఎక్విజిషన్ లోనూ, గాలేరు-నగరి ల్యాండ్ ఎక్విజిషన్‌లోనూ ప్రతి విషయంలోనూ విపరీతంగా కనపడ్డాయి. ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి 5 సూట్ల విషయంలో గిన్నీస్ బుక్‌లోకి

ఎక్కాల్సిన అవసరం ఉంది. రూ. 80 లక్షల సూట్స్ కడప కోర్టులో 6 నెలలలో డిస్పోజ్ అయిపోయాయి.

SRI KADIUM SRIHARI: If 74 is on GP I would have been ready with all the relevant material. But he has given 74 only on Somasila Land Acquisition. I am prepared to answer him. But he is giving various other examples which were not relevant to the present 74. How can I reply them if you allow. Let him come in a different form. Let him put a separate question. I will definitely answer. రాజశేఖర రెడ్డి గారూ, మీరు అనుభవజ్ఞులు . రూ 74 కింద ఏమిచ్చారు? ఏమి అడగాలి? నా వైపు నుంచి ప్రభుత్వం వైపు నుంచి రిప్లై రావాలి. మీరు సబ్జెక్ట్‌కి కన్‌ఫైన్ కాకపోతే is it possible ?

SRI KADIUM SRIHARI: If 74 is on GP I would have been ready with all the relevant material. But he has given 74 only on Somasila Land Acquisition. I am prepared to answer him. But he is giving various other examples which were not relevant to the present 74. How can I reply them if you allow. Let him come in a different form. Let him put a separate question. I will definitely answer. రాజశేఖర రెడ్డి గారూ, మీరు అనుభవజ్ఞులు . రూ 74 కింద ఏమిచ్చారు? ఏమి అడగాలి? నా వైపు నుంచి ప్రభుత్వం వైపు నుంచి రిప్లై రావాలి. మీరు సబ్జెక్ట్‌కి కన్‌ఫైన్ కాకపోతే is it possible ?

DR. Y.S.RAJASEKHARA REDDY: Please go through the notice which I have given. It reads, 'Irregularities and bogus claims in payment of compensation for the land acquired in Madhavaram village, Ontimitta Mandal, Kadapa District under Somasila Project and the role played by the Government Pleader.' చాలా స్పెసిఫిక్‌గా గవర్నమెంట్ ప్లీడరు గురించి నోటీసు ఇవ్వడం జరిగింది. అటువంటి గవర్నమెంటు ప్లీడరు గారి ఘన కీర్తి చెప్పకపోతే అన్యాయం అవుతుంది కదా? ఈ గవర్నమెంటు ప్లీడరు కడపలో కలెక్టరు బంగళా ఎదురుగా ...

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం )

ఈ ఒక్క పాయింటే అధ్యక్షా. సులేమాన్ బాబా అనే ఆయనకు 50 సంవత్సరాల క్రితం ఒక ఇండస్ట్రీ పెట్టుకోవడానికి కలెక్టరు బంగళా ఎదురుగా 6 ఎకరాల భూమి ఇవ్వడం జరిగింది. అయినా 40 సంవత్సరాల నుంచి అక్కడ ఇండస్ట్రీ లేదు. The industry has become sick. So, the Government cancelled the allotment of 6 acres of land. ఈయన కోర్టుకు పోయాడు. అక్కడ గవర్నమెంటు ప్లీడరు సుదర్శన రెడ్డి . కోర్టులో as usual గా గవర్నమెంట్ ఓడిపోతుంది. అవతలి పార్టీ గెలుస్తాడు . ఈ 6 ఎకరాల భూమినీ తిరిగి అతనికి ఇవ్వాలని కోర్టు డైరెక్షన్ ఇస్తే గవర్నమెంటు అప్పీలుకు అవకాశం ఉందా అని అడిగింది. అప్పీలుకు అవకాశం లేనేలేదన్నాడు. కలెక్టరు ఇది అన్యాయమని వేరే రిటైర్డ్ జడ్జిని ఒప్పించి, గవర్నమెంటు ప్లీడరుగా యాక్ట్ చేయమన్నాడు. ఈ పర్టిక్యులర్ ల్యాండ్ ఈ గవర్నమెంటు ప్లీడరు, మరియు వారి తెలుగు దేశం పార్టీ అనుంగు అనుచరుడు జిల్లా అధ్యక్షుడు కొంటున్నారని విన్నాం . ఇటువంటి ఇర్రెగ్యులారిటీస్ చేస్తున్న గవర్నమెంటు ప్లీడరును ఎందుకు కొనసాగిస్తున్నారు? మేజర్‌గా ప్రాబ్లెం ఏమిటంటే ఇంతటి చరిత్ర ఉన్న ఈ గవర్నమెంటు ప్లీడరును 3 మాసాలకు ముందు టెర్మినేట్ చేసి, తర్వాత మళ్లీ రిఇన్‌స్టేట్ చేయడం, గవర్నమెంటు ఆర్డరులోనే with a warning to be careful in future అనడంలో టోటల్ నెక్సస్ ఉందని ఎస్టాబ్లిష్ అవుతోంది. అనుమానం లేదు. ఇందులో ఈ గవర్నమెంటు ప్లీడరు ఎపాయింట్‌మెంట్ to the best of my knowledge ముఖ్యమంత్రి గారి సంతకంతో అవుతుంది. దీనిలో ఎవరెవరికి ఎంత భాగం? నేను ముఖ్యమంత్రి గారికి నేరుగా భాగం ఉందని అనడం లేదు. This is too small for a Chief Minister. ఇవన్నీ కలిసినా కొన్ని కోట్ల రూపాయలు కావు . జిల్లాకు సంబంధించిన నాయకులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, వారికి సంబంధించిన వాళ్లు మొత్తం మీద అందరూపడి దోచుకు తింటున్న కార్యక్రమం బైట పెట్టవలసి వస్తోంది. ఈ కార్యక్రమంలో ఈ గవర్నమెంటు ప్లీడరును ఎందుకు అపాయింట్ చేయవలసి వచ్చింది? ఒకసారి టెర్మినేట్ చేసిన వాళ్లను రెండవసారి రీఅపాయింట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? ఇది కూడా పర్టిక్యులర్‌గా మేము ముఖ్యమంత్రి గారికి లెటర్

రాశాక అప్పుడు అతనిని పిలిపించి రెజిగ్నేషన్ తీసుకోవలసిన అవసరం ఏమొచ్చింది? జిల్లా కలెక్టరు గాని, ల్యాండ్ ఎక్విజిషన్ స్పెషల్ కలెక్టరు గాని ఫలానా గవర్నమెంటు ప్లీడరును వద్దన్న తర్వాత ఎందుకు రీఅపాయింట్ చేశారు? ఈ విధంగా చేయడం వల్ల గవర్నమెంటుకి కోట్లాది రూపాయలు నష్టం వస్తోందంటే దానికి బాధ్యులు కారకులు ఎవరో ఖచ్చితంగా చెప్పాలి. లోయర్ కోర్టు ఆర్డరు మేరకు గవర్నమెంటు పే చేయకుండా అపీలుకు పోతే, హైకోర్టు 50 శాతం పే చేయమన్నది.

మ 1 . 10

50 పర్సంట్ కూడా పే చేయడానికి వీలులేదు . ఫర్దర్‌గా అప్పీల్‌కు పోవడానికి వీలుంటుందని మళ్లీ ఉత్తరాలు రాశాము . ఇది మొత్తం మీద ఎంత దూరం పోతుంది ? మరొక ఏలేరు అవుతుందా ? పోతినాయుడు అనే స్కామ్‌స్టర్ ఉన్నారు . పోతినాయుడు గొప్పవాడా ఈ సుదర్శన రెడ్డి గొప్పవాడా విశదంగా చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ పి. బ్రహ్మయ్య : అధ్యక్షా, నా కానిస్టిట్యుయెన్సీ కాబట్టి గౌరవనీయులు వారు ఈ విషయంలో చెప్పినట్లు ప్రతిపక్ష నాయకులు వివరాలు సరిగా ట్రీట్ చేయలేదు . కొన్ని వాస్తవాలు చెబుతున్నాను . మనోహర రెడ్డి, చంద్రశేఖర రెడ్డి కాంగ్రెస్‌పార్టీలో ఉండి ఈ మధ్య ప్రతిపక్ష నాయకునితో డిఫర్ అయి మదనమోహన రెడ్డి అనుచరులుగా ఉంటున్నారు . తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు సహాయం చేసేదాని కోసం చేయడం అనే విషయం అవాస్తవం అని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ఈ రోజు వరకు గాంధీభవన్‌లో చూసుకుంటే మదనమోహన రెడ్డిగారిని సస్పెండ్ చేశామని అన్నారు గానీ ఆయన పేరు ఉంటుంది . కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు కోర్టుకు పోయిన విషయం గౌరవ ప్రతిపక్ష నాయకుల దృష్టికి తెస్తున్నాను . నా కానిస్టిట్యుయెన్సీ కాబట్టి నిజానిజాలు ఆయన దృష్టికి తెస్తున్నాను . కాంగ్రెస్ ఎలక్షన్లలో కృష్ణగారితో పాటు మాధవరం గ్రామంలో బహిరంగసభ జరిగినపుడు రాజశేఖర రెడ్డిగారికి మొట్టమొదటి దండ చంద్రశేఖర రెడ్డి వేశారు . చిన్న కార్యకర్త కాబట్టి అది గౌరవసభ్యులకు గుర్తు లేకుండా పోయి వుండవచ్చు . పేరు ఉంటుంది .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, 81, 83 సంవత్సరాలలో మాపార్టీలో వున్న విషయం వాస్తవం . ఈ రోజు ఒక ఎంక్వయిరీకి సిద్ధమేనా బ్రహ్మయ్యా ఈ రోజు మాపార్టీలో వున్నారో, మీపార్టీలో వున్నారో గాంధీభవన్‌లో రిజిస్టరులో వున్నాయి అన్నారే, ఇక్కడనుండి నేరుగా గాంధీభవన్‌కు పోదాము . అతని పేరు రిజిస్టరులో ఉందేమో చూద్దాము .

శ్రీ పి. బ్రహ్మయ్య : కాంగ్రెస్ మా నియోజకవర్గంలో రెండుగా అయింది కాబట్టి ఈ విధంగా అయింది గానీ ఈ రోజువరకు కాంగ్రెస్‌లో వున్నారు . గౌరవసభ్యులు మిస్‌లీడ్ చేశారు . సరిగా చెప్పలేదు . మనోహర రెడ్డి, చంద్రశేఖర రెడ్డి వూరు పాత ఉప్పరపల్లి అని మాధవరంలో ఉండే హ్యామ్లెట్‌లో ఉంది . ఈ రోజు మదనమోహన రెడ్డి అనుచరులుగా ఉంటున్నారు . ఆయన కాంగ్రెస్‌పార్టీలో ఇప్పటివరకు ఉన్నారు కాబట్టి తెలుగుదేశం వారు చేశారనే మాట అవాస్తవం అని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, సోమశిల ల్యాండ్ ఎక్విజిషన్‌లో జరిగిన అవకతవకల పైన ప్రతిపక్ష నాయకులు శ్రీ రాజశేఖర రెడ్డిగారు ఈ కాలింగ్ ఎటెన్షన్ ఇచ్చారు . అయితే వారు కాలింగ్ ఎటెన్షన్ అడిగినదానికి కన్‌ఫైన్ కాకుండా చాలా విషయాలు సభలో ప్రస్తావించడం జరిగింది . దురదృష్టం ఏమిటంటే, ల్యాండ్ ఎక్విజిషన్ అవకతవకలలో ప్రజా ప్రతినిధులకు, తెలుగుదేశం పార్టీవారికి సంబంధాలు వున్నాయని వారు చెప్పడానికి ప్రయత్నం చేశారు . ఆ రకంగా ప్రజా ప్రతినిధులకు గానీ, తెలుగుదేశం పార్టీ వారికి గానీ ఏ స్థాయిలో గానీ ఎన్‌హ్యాన్స్‌మెంట్‌కు సంబంధం లేదని తమద్వారా గౌరవసభ్యులకు

తెలియజేస్తున్నాను . సోమశిల ల్యాండ్ ఎక్విజిషన్ 1977–78 నుండి ప్రారంభం అయింది నేను తేదీలవారీగా కేసు నంబర్లతో సహా 74 నిబంధనకు రిప్లయి ఇవ్వడం జరిగింది . ప్రధానంగా సివిల్‌కోర్టులకు సంబంధించి అవార్డు పొందిన తరువాత కొంతమంది ఎమౌంట్ ప్రొటెస్ట్‌తో తీసుకుని సివిల్‌కోర్టుకు వెళ్లారు . అందులో అబ్‌నార్మల్ ఎన్‌హాన్స్‌మెంట్ జరిగింది . ప్రధానంగా రాజంపేట సబ్‌కోర్టు, కడప డిస్ట్రిక్ట్ కోర్టు వివరాలు తెలియజేశాను . ఆగష్టు, అక్టోబరు 1998 అంటే మూడు మాసాల కాలంలో రాజంపేట సబ్‌కోర్టు 2286 ల్యాండ్ ఎక్విజిషన్ అపీల్స్ ఫైనలైజ్ చేసింది . దీంట్లో ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ వచ్చి రు 68 కోట్లు వచ్చింది . ఇందులో రు 47 కోట్లు ఇంటరెస్ట్‌తో ఎన్‌హ్యాన్స్‌మెంట్ మొత్తం కలుపుకుని రు 68 కోట్లు వచ్చింది . డిస్ట్రిక్ట్ కోర్టు కడపలో 33 కేసులు ఫైనల్‌చేసి ఇందులో ఇంటరెస్ట్ రు 22 కోట్లు కలుపుకుని మొత్తం రు 43 కోట్లు ప్రభుత్వానికి బర్డెన్ వచ్చింది . ఈ రెండు విషయాలపై 2002 ఆగష్టులో నాకు ఒక ఫైల్ సర్క్యులేట్ అయింది . అందులో మాధవరం కూడా ఉంది . గౌరవ రాజశేఖర రెడ్డిగారు వారు ఉత్తరాలు రాసిన తరువాత ప్రభుత్వం స్పందించింది అని అంటున్నారు . అది పూర్తిగా అవాస్తవం . అందులో 10 స్ట్రక్చర్స్‌కు రు 14 లక్షలు ల్యాండ్ ఎక్విజిషన్ అధికారి ఫైనలైజ్ చేశారు . కడప జిల్లా కోర్టు జడ్జిగారు రు 8 కోట్ల వరకు దానిని పెంచారు . ఏదయితే రు 14 లక్షలకు రు 8 కోట్లు పే చేయడం అనేది చాలా ఎక్కువగా ఉంది, ఇందులో ఏదో మతలబు ఉందని భావించి, సోమశిల ప్రాజెక్టుకు సంబంధించి ల్యాండ్ ఎక్విజిషన్ కేసులు, రాజంపేట సబ్‌కోర్టు కడప జిల్లా కోర్టు పాస్ చేసినవి తెప్పించుకుని చూచిన తరువాత ఇందులో ఎన్‌హ్యాన్స్‌మెంట్ చేయడంలో అవకతవకలు జరిగాయని భావించి అన్నింటిపైన అపీల్‌కు పోవాలని నిర్ణయించాము . ఆగష్టులో ఇది మా దృష్టికి రాగానే కేసు మొత్తం స్టడీచేసి ఎడ్వకేటు జనరల్‌తో మాట్లాడి , ముఖ్యమంత్రిగారి ఆదేశాలు తీసుకుని రాజంపేట సబ్‌కోర్టు, కడప జిల్లాకోర్టులలో పాసైన జడ్జిమెంట్స్‌పైన అపీల్‌కు వెళ్లాలని నిర్ణయించి హైకోర్టుకు అపీల్‌కు వెళ్లాము . తరువాత 50 శాతం జడ్జిమెంట్ డబ్బు డిపాజిట్ చేయాలని అంటే , డిపాజిట్ చేయకుండా దానికి ఎగ్జంప్షన్ కోరుతూ కౌంటర్ ఎఫిడవిట్ ఫైల్ చేయడం జరిగింది . ఇంతవరకు ఏదయితే కడప జిల్లా కోర్టు, రాజంపేట సబ్‌కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్లకు సంబంధించిన ఎన్‌హ్యాన్స్‌మెంట్ మొత్తం రు 112 కోట్లకు గాను ఒక్క రూపాయి కూడా మేము చెల్లించలేదు . ప్రభుత్వానికి నష్టం జరిగే పరిస్థితి ఉందని గమనించి దీనిపై చర్య తీసుకుని పేమెంట్ ఆపి అపీల్‌కు వెళ్లాము . ఎవరికీ పేమెంట్ చేయలేదు . వారు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, జి పి గారు కానీ పంచుకున్నారు అని చెప్పడం సరైనది కాదు . భావ్యం కాదు . ఒక్క రూపాయి కూడా పేమెంట్ చేయకుండా, ప్రభుత్వానికి నష్టం జరగకుండా అన్నిచర్యలు తీసుకున్నాము . రాజంపేట సబ్ కోర్టు ఆర్డరు పాస్‌చేసిన తరువాత అపీల్ ఫైల్‌చేయడం డిలే అయిందని గమనించి బాధ్యులు ఎవరు అని విచారించేందుకు సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ మనోహర ప్రసాద్‌ను ఎంక్వయిరీ ఆఫీసర్‌గా పంపి మొత్తం కేసు స్టడీచేశాము . వారు రిపోర్టు దానిపై సబ్మిట్ చేసిన తరువాత ఎనలైజ్ చేసి చర్య తీసుకోవాలని ఆలోచిస్తున్నాము . ఇరిగేషన్ శాఖద్వారా ఇంతకుముందు చెప్పిన జిపికి సంబంధించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము . ఆ అపాయింట్‌మెంట్ మా దృష్టికి రాకుండా ఏదయితే జరిగిందో, అది తెలిసినపుడు, వెంటనే ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వెళ్ళి, రీ అపాయింట్‌మెంట్ క్యాన్సిల్ చేయడం జరిగిందని కూడా తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

మ.1.20

ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకూడదు, కొంత మంది చట్టాన్ని ఉపయోగించుకుని ఎన్‌హాన్స్‌మెంట్స్ చేయించుకుని ఈ డబ్బుని తినెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆలోచించే ప్రభుత్వం ఈ నిర్ణయాలను తీసుకుంది. ఆగష్టు, సెప్టెంబరు మాసాలలో మేము నిర్ణయాలు తీసుకుంటే ఫిబ్రవరి మాసంలో రాజశేఖర రెడ్డి గారు పత్రికా ప్రకటన ఇచ్చారు. ఆగష్టు, సెప్టెంబర్ నెలలలోనే మేము ఎందుకు పత్రికలకు వెళ్లలేదని అంటే రాజంపేట సబ్ కోర్ట్, డిస్ట్రిక్ట్ కోర్ట్ కడప, పాస్ చేసిన ఆర్డర్స్ అన్నిటినీ హైకోర్ట్‌కు తీసుకెళ్లాము. హైకోర్ట్ టోటల్‌గా ఆ రెండు కోర్టులు ఇచ్చిన జడ్జ్‌మెంట్ ఆర్డర్స్‌ను సీజ్ చేసి, ఎగ్జామిన్ చేస్తున్నది కాబట్టి దాని మీద పత్రికలకు వెళితే అది సబ్–జుడిస్ అవుతుందని మేము ప్రెస్‌కు వెళ్లలేదు.

అటు తరువాత ఫిబ్రవరి 2003లో రాజశేఖర రెడ్డి గారికి సమాచారం అందితే, దానిపైన వారు ప్రకటన చేసి, ఆయన ప్రకటన చేసిన తరువాతనే గవర్నమెంట్ యాక్షన్ తీసుకుందని చెబుతున్నారు. కాని, the whole process was started in the month of August, 2002. మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఫిబ్రవరి 2003లో వచ్చింది. ప్రభుత్వం, ఈ రకంగా ఎవరైతే ఎన్‌హాన్స్‌మెంట్స్ చేసారో, వారి మీద చర్య తీసుకోవాలని కూడా హైకోర్ట్‌కు మేము విన్నవించడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

హైకోర్ట్ చీఫ్ జస్టిస్ గారికి ప్రభుత్వ పరంగా మేము లేఖ వ్రాయడం జరిగింది. ప్రస్తుతం ఈ కేసు హైకోర్టులో వుంది, ఎన్‌హాన్స్‌మెంట్‌కు సంబంధించి ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు, ప్రభుత్వ ధనం ఎక్కడా దుర్వినియోగం కాలేదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. ఇంకా చాలా విషయాలను వారు చెప్పారు. ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించి వివరాలు చెప్పారు. ఆ విషయాలపైన సెపరేట్‌గా నోటీసు ఇచ్చినా, లేక వేరే ఫార్మ్‌లో వచ్చిన, వాటికి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా వున్నాము. ఎక్కడా ఎవరూ దీంట్లో షేర్ చేసుకోవడం కాని, డబ్బులు పంచుకోవడం కాని జరగలేదు, ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇంతవరకూ పేమెంట్ చేయడం జరగలేదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు బాగానే ఒప్పుకున్నారు. ఆగస్టులో విషయం తెలిసిందాండీ మీకు ? ఫైన్. నాకు అభ్యంతరం లేదు. విషయం మీ దృష్టికి ఆగస్టులో వచ్చింది, పేమెంట్స్ ఆపమని అన్నారు. అధ్యక్షా, అదే వరవడిలో, ఆగస్టులో ఈ విషయం మీ దృష్టికి వస్తే, 2-9-2002 నాడు the appointment of Government Pleader was terminated. 2-9-2002 నాడు ఇతను పనికిమాలిన గవర్నమెంట్ ప్లీడర్ అని అతని అపాయింట్‌మెంట్ టెర్మినేట్ చేసిన తరువాత 19-12-2002 నాడు ఇతనిని మళ్లీ రీ-ఇన్‌స్టేట్ చేయవలసిన అవసరం ఏమొచ్చింది ? అందులోనూ, రీ-ఇన్‌స్టేట్ చేసినప్పుడు కూడా with a warning to be careful in future, అని చెప్పి ఎందుకు చేయవలసి వచ్చింది ? మంత్రిగారు అంటారు, విషయం తెలియకుండా ముఖ్యమంత్రిగారు అపాయింట్ చేసారని అంటున్నారు. కాదండీ, with a warning to be careful in future, అని మీరు rideట పెట్టి అపాయింట్‌మెంట్ ఇచ్చారు అంటే ఈ విషయంలో అన్నీ ప్రభుత్వానికీ, మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి గారికీ నూటికి నూరుపాళ్లు కళ్లకు కట్టినట్లుగా తెలిసినట్లే జరిగింది ఇదని చెప్పండి. మీకు నూటికి నూరు పాళ్లు తెలిసీ కూడా ఎందుకు అపాయింట్ చేయవలసి వచ్చింది ?

ఈ సభలో దాదాపు అందరికీ తెలుసు, the appointment of Government Pleader is on a contract basis. He is no a Government sevant. His services will not come under CCA Rules of the employees. అటువంటి వారిని రీ-అపాయింట్ చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది ? ఇతను టోటల్‌గా డిజ్-ఆనెస్ట్ అని తెలిసినా కూడా వారిని మీరు ఎందుకు 'కండోన్' చేసారు ? మీరు 'కండోన్' చేసిన తరువాత కూడా with a warning to be careful in future అని చెప్పి, మీరు అపాయింట్ చేస్తే, మీ ఆర్డర్‌ను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తే, జిల్లా కలెక్టర్ ఈ గవర్నమెంట్ ప్లీడర్‌కు ల్యాండ్ అక్విజిషన్ కేసెస్ ఒక్కటి కూడా ఇవ్వవద్దని డైరక్షన్ ఇస్తే, is it not a censure on the Government? జిల్లా కలెక్టర్ మిమ్మల్ని 'సెన్సూర్' చేసినట్లు కాదా. ఇంతకంటే అన్యాయమైన విషయం మరొకటి వుంటుందా ? ఎంత దళసరి చర్మమో మీరే చెప్పాలి. అల్టిమేట్‌గా మళ్లీ 29-12-2002 నాడు ఈ గవర్నమెంట్ ప్లీడర్ రిజైన్ చేసారు. అంటే మేము లెటర్ వ్రాసిన తరువాత 4 రోజులకు ఇతని చేత రెజిగ్నేషన్ ఇప్పించిన విషయం వాస్తవం కాదా ? ఎట్లా అండీ మీరు ఈ విధంగా చెబితే.

నేను స్వయంగా ముఖ్యమంత్రి గారికి లెటర్ వ్రాసిన తరువాతనే కదా ఇతనితో రెజిగ్నేషన్ ఇప్పించుకున్నది. మీరు 3 సంవత్సరాల కాలానికి 19-12-2002 నాడు ఇతనిని అపాయింట్ చేసారు. 29-12-2002 నాడు, అంటే నేను లెటర్ వ్రాసిన తరువాత 4 రోజులకు అతనితో రెజిగ్నేషన్ ఇప్పించుకున్నారు. ఎందుకండీ మళ్లీ రెజిగ్నేషన్ ఇప్పించుకున్నారు ? క్లియర్‌గా

విషయం తెలిసి, with a warning to be careful in future అని rider పెట్టి అపాయింట్ చేసిన తరువాత ఇతనితో రెజిగ్నేషన్ ఇప్పించుకోవలసిన అవసరం ఏమొచ్చింది ? ఈ గవర్నమెంట్ ప్లీడర్ విషయంలో నూటికి నూరుపాళ్లు అన్ని విషయాలూ తెలిసి, ప్రభుత్వం మళ్లీ ఇతనిని అపాయింట్ చేసిందని రుజువు చేయడానికి ఒక చిన్న హౌస్ కమిటీని వేస్తారా ?

శ్రీ కడియం శ్రీహరి : హౌస్ కమిటీ దేనికి ?

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : ఈ పర్టిక్యులర్ గవర్నమెంట్ ప్లీడర్ యొక్క రీఅపాయింట్మెంట్ విషయం అంతా తెలిసీ కూడా, ఇతను డిజ్-ఆనెస్ట్ అని తెలిసిన తరువాత మళ్లీ ఇతనిని రీ-అపాయింట్ చేసారు అనే విషయాన్ని తెలియజేయడానికి ఒక చిన్న హౌజ్ కమిటీని అపాయింట్ చేస్తారా ?

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, పెద్దలు రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ 'దళసరి చర్మం' అనే మాట మాట్లాడారు.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : మిమ్మల్ని కాదు, గవర్నమెంట్ని అన్నారు.

SRI KADIUM SRIHARI: Who is Government? దళసరి చర్మం అన్నారు. కాని కాంగ్రెస్ పార్టీ వారి యొక్క దళసరి చర్మంతో మేము పోటీ పడలేము. అధ్యక్షా, వారికి అసలు ..... ఆ వివరాలలోకి నేను వెళ్లను. ఎందుకంటే వారు ప్రక్కకు వెళ్లారని నేనూ ప్రక్కకు వెళితే బాగుండదు. సోమశిల ప్రాజక్ట్ ల్యాండ్ అక్విజిషన్కు సంబంధించి ప్రభుత్వ పరంగా, ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా సివిల్ కోర్టులు ఏవైతే ఎన్హాన్స్మెంట్స్ చేసాయో, వాటిని మేము 'యాజ్ ఇట్ ఈజ్'గా ఆనర్ చేయకుండా 50 శాతం 'డిక్రెటల్ అమౌంట్'ను డిపాజిట్ చేయమన్నా, దానిని కూడా డిపాజిట్ చేయకుండా దానిపై అపీల్కు వెళ్లి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయకుండా కాపాడడం జరిగింది.

వాస్తవంగా కడప జిల్లా కోర్ట్, రాజంపేట సబ్ కోర్ట్ ఇచ్చిన ఆర్డర్స్లో రు.112 కోట్ల ఎన్హాన్స్మెంట్కు ఆర్డర్ చేసారు. దాంట్లో కొన్ని అవకతవకలు వున్నట్లుగా స్పష్టంగా ఆధారాలతో సహా తెలుసుకున్నాము కనుకనే హైకోర్ట్కు వెళ్లి అక్కడ అపీల్ చేసాము. మా అపీల్ మేరకు ఆ జడ్జ్మెంట్స్ కాపీస్ అన్నిటినీ హైకోర్ట్ సీజ్ చేయడం జరిగింది. అధ్యక్షా, ప్రభుత్వ పరంగా కోర్ట్లో కేసు వాదిస్తాము కాని జడ్జ్మెంట్ను మాత్రం మనం ఇన్ఫ్లుయన్స్ చేయలేము. ఎన్హాన్స్మెంట్ ఇచ్చేది జడ్జెస్. కడప జిల్లా కోర్ట్, రాజంపేట సబ్ కోర్ట్లు ఎన్హాన్స్మెంట్లు ఇచ్చాయి తప్ప, ఆ ఎన్హాన్స్మెంట్లకూ, ప్రభుత్వానికీ సంబంధం లేదు. ప్రభుత్వం వైపు నుంచి ఈ ఎన్హాన్స్మెంట్లు చాలా ఎక్కువగా వున్నాయి, హైసైడ్గా వున్నాయి, దీంట్లో పొరపాటు జరిగిందని ఆలోచించి, దానిని ప్రొటెక్ట్ చేసుకోవడానికి ప్రయత్నం చేసాము.

అయితే జి.పి. గారు ప్రభుత్వ ఇంటరెస్ట్లను కాపాడడంలో వైఫల్యం చెందారని గమనించాము కనుకనే వారిని తొలగించడం జరిగింది, తిరిగి రీ-అపాయింట్మెంట్ జరిగినపుడు గతంలో వారి విధులను సక్రమంగా నిర్వర్తించలేదు కాబట్టి అతనిని రీ-అపాయింట్ చేయడం కరెక్ట్ కాదని మళ్లీ ఇరిగేష న్ శాఖ ద్వారా ముఖ్యమంత్రి గరి దృష్టికి తీసుకెళ్లి, జి.పి. రీ-అపాయింట్మెంట్ను క్యాన్సిల్ చేయడం జరిగింది. ఈ రోజు ఆయన సర్వీస్లో లేరు. ఆయన సర్వీసెస్ను మేము ఉపయోగించుకోవడం వలేదు.

సోమశిల ప్రాజక్ట్ ల్యాండ్ అక్విజిషన్కు సంబంధించి, వాస్తవంగా సోమశిల ప్రాజక్ట్లో 78 టి.ఎం.సి.ల నీటిని నిల్వ చేసుకునే అవకాశం వుంది. ల్యాండ్ అక్విజిషన్ను ఈ రోజు వరకూ పూర్తి చేసుకోలేకపోవడం వల్ల 41 టి.ఎం.సి.ల నీటిని మాత్రమే నిల్వ

చేసుకుంటున్నాము. ఈ రకంగా కడప జిల్లాలో అనేక రకాలైన అవాంతరాలు, ఇబ్బందులూ వస్తున్నాయి. కాబట్టి కడప జిల్లా జాయింట్ కలెక్టర్ గారిని తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్‌గా రీ-డెజిగ్నేట్ చేసి, కడప జిల్లాలో ఇంకా 14 గ్రామాలలో చేయవలసిన ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించి ప్రతి గ్రామానికీ ఒక టీమ్‌ను ఏర్పాటు చేసి నెల రోజుల లోపల 14 గ్రామాలలోనూ మొత్తం ల్యాండ్ అక్విజిషన్ పూర్తి చేయాలని నిర్దేశించడం జరిగింది. ఆల్‌రెడీ డి. అండ్ డి.డి. పబ్లికేషన్ పూర్తి అయింది. 60 టి.ఎం.సి.ల వరకూ సోమశిల ప్రాజక్ట్‌లో నీటిని నిల్వ చేసే ప్రయత్నాలు చేస్తున్నాము.

మ.1.30

దీనిని కాపాడడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజల సొమ్మును కాపాడడానికి ప్రభుత్వం ఉంది. ఈ రకమయిన అవకతవకలు ఎక్కడ జరిగినా తప్పకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఎవరయినా, ఎంత పెద్దవారయినా వదలకుండా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటాము. ఎక్కడా కూడా ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా జాగ్రత్త పడతాము.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ప్రభుత్వానికి సంబంధించిన డబ్బు. When the same Government Pleader was re-appointed ఎన్నిసార్లు ఎలా చెప్పినా, ఎందుకు రీఅపాయింట్‌మెంట్ జరిగిందిఅనే దానికి రిప్లయి చెప్పడం లేదు. ఆ డిపార్ట్‌మెంట్ చేయడం లేదు. వారి ప్రక్కనున్న చంద్రశేఖరరావు డిపార్ట్‌మెంట్ కూడా. ఏమీ ఏదీ కాదు. This gets signed by the Chief Minister, himself. వీరిద్దరిది ముఖ్యమంత్రిగారే సంతకం పెట్టేది. ఆయనకు విషయం తెలుసు. సంతకం పెట్టారు. With a warning to be careful in future. అంటే దొంగతనం చేసినా, తప్పులు చేసినా బయట పడకుండా చేయండని వార్నింగ్ ఇవ్వడం ఏమిటి? ఇంతకన్నా మరొకటి ఉందా? ఏది ఏమయినా శ్రీహరిగారికి ఇప్పటికయినా ఇటువంటి చర్యలు పునరావృత్తం కాకుండా చూడమని కోరుతూ సోమశిల ల్యాండ్ అక్విజిషన్‌లో ఇప్పటికయినా టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ 6 నెలలలని పెట్టి, అన్నీ పూర్తి చేసి ఈ సంవత్సరం వచ్చే నీరు అయినా రావడానికి గట్టి ప్రయత్నం చేయమనండి. ల్యాండ్ అక్విజిషన్ చేసేప్పుడు రు.10,000 ఉన్న భూమికి అంటే వాళ్లంతా ఊరిని, పొలాలను వదులుకుంటారు, కాబట్టి అటువంటి వారికి రు.15,000, రు.20,000 వరకూ ఇవ్వమనండి, కానీ రు.10,000 విలువ చేసే భూమికి రు. 10 లక్షలు ఇవ్వడం, ఒక పెంకుటిల్లుకి కోటి రూపాయలు ఇచ్చే కార్యక్రమం చేయకుండా ఉండమని తమద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః గౌరవ పెద్దలు రాజశేఖరరెడ్డిగారు చెప్పినట్లు, ఈ సంవత్సరం సోమశిల ప్రాజెక్ట్‌లో 322 అడుగుల వరకూ నీరు నిలువ చేసుకోవడానికి వీలుగా 14 గ్రామాలలో ల్యాండ్ అక్విజిషన్ పూర్తి చేయవలసి ఉంది. దీనికిగాను బడ్జట్‌లో ఫండ్స్ ప్రొవిజన్ పెట్టాము. అంతేకాకుండా, 14 గ్రామాలకు 14 టి.యం.సి. చేశాము. జాయింట్ కలెక్టర్, కడప, స్పెషల్ కలెక్టర్, తెలుగుగంగ వీరిని రీఇన్‌స్టేట్ చేసి దీనిని ప్రాసెస్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. దీనితోబాటుగా, ఆల్ పార్టీ మీటింగ్ కడపజిల్లాలో జరిగింది. అన్ని రాజకీయ పార్టీలు దీనికి సహకరిస్తామన్నారు. అన్ని రాజకీయ పార్టీల సహకారం, ప్రజల సహకారంతో ఈ ల్యాండ్ అక్విజిషన్ ఏప్రెల్ మాసాంతానికి పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించుకున్నాము. ఈ 14 గ్రామాలలో పూర్తి చేసి జూలై, ఆగష్టు వచ్చే వర్షాకాలంలో సోమశిల ప్రాజెక్ట్‌లో 60 టి.యం.సి. నీటిని స్టోర్ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. ఇది పూర్తి చేయడమే కాకుండా, ల్యాండ్ అక్విజిషన్‌లో జరుగుతున్న అవకతవకలమీద ప్రభుత్వం ఎంత పెద్దవారినయినా, తప్పు చేసిన వారుంటే నిర్దాక్షిణ్యంగా వారిపై వ్యవహరిస్తుంది. ఆ విధంగా ప్రజల సొమ్మును కాపాడుతుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డిః అధ్యక్షా, జి.వొ.నెం:610 మీద డిస్కస్ చేయాలి. వారు ఇంటరమ్ రిపోర్ట్ పెట్టారు. దాని మీద డిస్కస్ చేయలేదు.

CHAIRMAN: The report is presented to the House. If any discussion is required it has to be permitted by the Speaker.

డా. జి. చిన్నారెడ్డిః ఇంటరమ్ రిపోర్ట్ చాలా కాలం క్రింద తయారయింది. సభ కొద్ది రోజులు మాత్రమే ఉంది ఎప్పుడు డిస్కస్ చేయాలి.

ఛైర్మన్ః డిస్కస్ చేయవచ్చు. దానికేముంది. We will definitely go into it. The Speaker will decide. స్పీకర్‌గారు డిసైడ్ చేస్తారు. The House is adjourned to meet again at 4.00 P.M today.

(The House adjourned at 1.35 P.M to meet again at 4.00 P.M )

(సభ తిరిగి సాయంత్రం 4.00 గం.లకు సమావేశమైంది)
(శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

CHAIRMAN : Now, moving of Statutory Resolution.

## చట్టబద్ధ తీర్మానం

**1. 2002, ఆంధ్రప్రదేశ్ రైతుల, నీటిపారుదల వ్యవస్థల (రెండవ సవరణ) ఆర్డినెన్సును (ఆర్డినెన్సు నెం.10/2002 )వ్యతిరేకిస్తూ**

SRI N. RAGHUVEERA REDDY : Sir, with your permission, I beg to move :

" That this House disapproves the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Second Amendment) Ordinance, 2002 (A.P. Ordinance No.10 of 2002) promulgated by the Governor on 21st December,2002."

CHAIRMAN : Statutory Resolution moved. Now, I would request the Minister for Major and Medium Irrigation to move the Bill.

## ప్రభుత్వ బిల్లు

**1. 2002, ఆంధ్రప్రదేశ్ రైతుల, నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు (ఎల్.ఎ. బిల్లు నెం.17/2002 )**

SRI KADIUM SRIHARI : Sir, with your permission, I beg to move :

" The Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2002 " be taken into Consideration.

CHAIRMAN : Motion moved. Now, discussion of Statutory Resolution.

శ్రీ పి. కిష్టారెడ్డి :- అధ్యక్షా, స్టాట్యుటరీ రిజొల్యూషన్‌ని మా పార్టీ తరపున ఇప్పడే మా లీడర్ గారు మూవ్ చేశారు. ఈ బిల్‌కి అమెండ్‌మెంట్‌ని కోరుతున్నారు. దీంట్లో ప్రభుత్వం యొక్క కుట్ర తప్ప చిత్తశుద్ధి లేదని తెలియజేస్తున్నాను. 1997వ సంవత్సరంలో లోకల్‌బాడీస్‌కి ఉన్న అధికారాలను తగ్గించి, వాటికి పని కల్పించకుండా, వీటిని నిర్వీర్యం చేసి, వాటర్ యూజర్స్ అసోసియేషన్ పేరుతో చట్టాన్ని తీసుకువచ్చి ప్రజల్లో నవ్వులపాలైపోయారు. రాష్ట్రంలో పనిచేస్తున్న వాటర్ యూజర్స్ అసోసియేషన్ అవినీతికి నిలయాలుగా నమారిపోయాయని ముఖ్యమంత్రి ఛేంబర్‌కి మేము వెళ్లి చెప్పినప్పుడు, నిజంగానే దీంట్లో చాలా మార్పులు తేవాల్సిన అవసరం ఉందని , ఆలోచిస్తున్నామని ఆయన చెప్పారు. అయినా, 'దొంగలు పడ్డాక ఆరు నెలలకు కుక్కలు మొరిగాయి' అన్న చందలో మేము రెండు సంవత్సరాల క్రితమే ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చినప్పటికీ, కాల పరిమితి మరో 5 సంవత్సరాలైన తరువాత, ఈ రోజు క్రొత్త చట్టం తెచ్చి, దీని ద్వారా ఏదో సాధించాలనే, చెడ్డ ఉద్ధేశ్యంతో ఇది తేవడం జరిగింది. లోకల్ ఎలక్టెడ్ బాడీస్ ఉండగా, వాటి క్రింద ఎన్నో పవర్ ఉన్నప్పటికీ, వాటికి ఇచ్చే అధికారాలు ఇవ్వకుండా, ప్యార్లల్ గవర్నమెంట్ నడిపే ఉద్ధేశ్యంతో మదర్స్ కమిటీలని, ఎడ్యుకేషన్ కమిటీలని, వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ అనే క్రొత్త విధానాలను ప్రవేశపెట్టి ఎలక్టెడ్ బాడీస్‌కి ప్యార్లల్‌గా, నోడల్ వ్యవస్థ ప్రవేశపెట్టి ఈ ఎలక్టెడ్ రిప్రజంటేటీవ్స్ యొక్క అధికారాలను నిర్వీర్యం చేసే విధంగా ఈ రోజు ఈ బిల్ తెచ్చారు. బిల్ యొక్క ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌లో ప్రభుత్వం ఒప్పుకొంది. After seeing the performance of Water Users' Associations, we have noticed some defects. ..అని చెప్పారు. ఏదైతే సంఘాల్లో, ఎన్నికైన వారు డబ్బు దుర్వినియోగం జరిపారో దానిని కప్పిపుచ్చుకొనే విధంగా, ప్రభుత్వం చక్కగా We have noticed some defects... అని చెప్పారు. మంత్రి కడియం శ్రీహరిగారికి మంచి అనుభవం ఉంది. ఫార్మర్స్ మేనేజ్‌మెంట్ ఇరిగేషన్ సిస్టమ్ క్రింద కోట్లాది రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసింది. పీపుల్స్ పార్టిసిపేట్ చేశారని, ప్రజల భాగస్వామ్యంతో ఎంతో సాధించామని చెపుతున్నారు. ఈ రోజు గ్రామాలకు వెళ్లి ప్రాజక్ట్స్, కెనాల్స్ , ట్యాంకులనుచూస్తే ఆయకట్టు ఉన్న వాటికి ఈ వాటర్స్‌యూజర్స్ అసోసియేషన్స్‌ని పెట్టడం జరిగింది. నేడు వాటిని చూస్తే ' హళ్లికి హళ్లి సున్నకు సున్న' ప్రోగ్రెస్ ఏ మాత్రం లేదు. ప్రభుత్వంలో ఈ చట్టంలో లొసుగులు పెట్టి, 40 శాతం డబ్బుని ఛైర్మన్ డ్రా చేసే విధంగా అధికారం ఇచ్చారు. డబ్బులు డ్రా చేయడం తప్ప, గడ్డి మొలిచినా దానిని పీకేసి పది శాతం కూడా ఖర్చు చేయలేదు. డబ్బు దుర్వినియోగం జరిగిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. తరువాత ఏమీ చేయలేని పరిస్థితులు ఉన్నందువల్ల, ఫీడ్ చేయడానికి అటువంటి యూజర్స్ అసోసియేషన్స్ కాన్‌స్టిట్యూట్ చేసి ఎన్నికలు పెట్టి, పొలిటికల్ రిహాబిలిటేషన్ కోసమే ఆ రోజు చట్టం చేయడం జరిగింది. పొలిటికల్ భాగస్వామ్యం తప్ప ప్రజల భాగస్వామ్యం ఏ మాత్రం లేదని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మా పార్టీ విధానాన్ని ఆనాడే చెప్పడం జరిగింది. 1997వ సంవత్సరంలో శాసనసభలో బిల్ ప్రవేశపెట్టినప్పుడు, ఈ చట్టానికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని చెప్పడం జరిగింది. దీనిని లోకల్ బాడీస్ యొక్క పవర్స్‌ని వీక్ చేయడానికి, ప్యార్లల్‌గా గవర్నమెంట్ నడిపించడానికి, ఈ వాటర్ యూజర్స్ అసోసియషన్స్‌ని తీసుకురావడం జరిగింది. మదర్స్ కమిటి, ఎడ్యుకేషన్ కమిటి, ఆ కమిటి, ఈ కమిటి అని చెప్పి అడ్మినిస్ట్రేషన్‌ని మీ చేతిలో పెట్టుకొని, ప్రజాప్రతినిధులకు ఉన్న అధికారాలను నీరు కార్చే విధంగా ఆ రోజు చట్టాన్ని తీసుకువచ్చారు. తరువాత దీంట్లో ఉన్న లొసుగులు బయటకు వచ్చాయి. ఎలక్షన్స్ అయిన తరువాత ప్రభుత్వ డబ్బు డ్రా చేసుకొందని తెలిసినా, దానిపై సూపర్‌విజన్ చేసిన అధికారులు రిపోర్టు ఇచ్చినా కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్లు కళ్లు మూసుకొందని తెలియజేస్తున్నాను.

సా.4.10

అధ్యక్షా, గత రెండు సంవత్సరాల క్రితం చాలా మంది ముఖ్యమంత్రి గారిని కలవడానికి పోయినపుడు కాన్ఫిడెన్షియల్‌గా దీనిని చెప్పడం జరిగింది. అది ఏమిటంటే, దీని వల్ల పీపుల్స్ పార్టిసిపేషన్ ఉంటుంది. ఫార్మర్స్ పార్టిసిపేషన్ ఉంటుంది. దీని వల్ల ఒక మంచి కార్యక్రమం జరుగుతుందని దీనిని తెచ్చారు గాని, దీనిలో మంచి ఉద్దేశం ఉన్నది గాని, ఆచరణలో మాత్రం లేదు. కాబట్టి వెంటనే దానిని రద్దు చేయాలని చెప్పడం జరిగింది. కాని ప్రభుత్వం ఇన్ని రోజులు గడిచినప్పటికీ

కూడా ఎన్నికలు జరపాలి. కాని జరపలేదు. దానికి ఒక చట్టాన్ని తీసుకురావాలి. మేమేదో గొప్పగా చేస్తున్నామని అంటున్నారు. సెప్టెంబరులో టెర్మ్ అయిపోయింది. ఈ రోజు మార్చిలో కంటి తుడుపు చర్యగా చట్టంలో కొన్ని సవరణలు తెస్తూ సభలో ప్రవేశపెడుతున్నారు. అయితే మేము స్టాట్యుటరీ రిజల్యూషను ఇచ్చాం. మేము ఈ బిల్లును అపోజ్ చేస్తూ ఒక విషయం తమరి ద్వారా చెప్పదలచుకున్నాను.

ఫార్మర్స్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టం యాక్ట్ ఆఫ్ 1997 టు 2003లో ఎమెండ్‌మెంట్ ప్రపోజ్ చేయడం జరిగింది. అప్పట్లో.... after passing of the bill in 1997, 10,299 Water Users' Associations were constituted and elections were held on 17-61997. The intention was to have democratically elected Management Committees. కాని 172 డిస్ట్రిబ్యూటరీ కమిటీస్ ఫర్ మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు కానిస్టిట్యూట్ చేసి, ఎలక్షన్ చేయించడం జరిగింది నవంబరు 1999లో. 5 సంవత్సరాలు అయిన తర్వాత గవర్నమెంటు ఇప్పుడు కళ్లు తెరిచింది. మేము రెవ్యూ చేశాం. పెర్ఫార్మెన్సు రెవ్యూ చేశాక బాగా పని చేసింది, we have observed that Water Users' Association were functioned successful, by and large. ..అని చెప్పి, కొన్ని డెఫిషియెన్సీస్ ఉన్నందున మేము బేసిక్ ఆబ్జెక్టివ్స్ ఎఛీవ్ చేయాలని, ఈ బిల్లు తెచ్చామని చెబుతున్నారు. చాలా విచారకరమైన విషయం. దొంగలు దోపిడీలు చేశాక, ప్రజాధనం దుర్వినియోగం అయ్యేక ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్స్ పేరు మీద వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఛైర్మన్ ..

డా. డి. శివరాం :- ఎంతసేపూ కుక్కలు, దొంగలు అనడమే తప్ప మీకేం అక్కర లేదు.

శ్రీ పి. కిష్టారెడ్డి :- I am not referring to any person. You should understand that. I am only referring to certain loopholes in the act. చెప్పడానికి భయపడటం లేదు. ఇది ప్రజాధనం. దీనిని ఏ విధంగా రక్షించాలి? ప్రజాధనం ఏ విధంగా ఉపయోగంలోకి తేవాలి? ఏ విధంగా చట్టం తేవాలి? ఈ బాధ్యత మీ పైన మా పైన ఉన్నదని సభ దృష్టికి తెస్తున్నాను.

అధ్యక్షా, చెప్పుకోడానికి బాధాకరమైన విషయం. కనీసం ప్రభుత్వం 1997 నుంచి ఈరోజు 2003 వరకూ మేము కొన్ని deficiencies have been notice in its working ... అని చెప్పడం జరిగింది. ఈ విషయం వారి నోటీసుకు ఎప్పుడో వచ్చింది. ఎన్నో రిప్రజెంటేషన్సు పోయాయి. ఉదాహరణకు, మా మెదక్ డిస్ట్రిక్ట్‌లో ఛైర్మన్ రూ. 2.50 లక్షలు డ్రా చేసుకుంటే, నేను డి.ఓ. లెటర్ కలెక్టరు గారికి రాస్తే ఆర్‌డీఓ ను ఎంక్వయిరీ ఆఫీసరుగా వేశారు. అయితే ఇంతవరకూ ఎంక్వయిరీ జరగలేదు. Not even a single paisa has been recovered from that person... అని చెబుతున్నాను. It is not an isolated incident. There are many such incidents. Lot of money has been drawn without carrying out the works. They have managed even the engineering staff... అనే విషయం తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఈ సిస్టం గురించి ఆ రోజు కూడా శాసనసభలో చెప్పడం జరిగింది. అప్పుడున్న శాసన సభ్యులు ఈ సిస్టం బాగా లేదని, వేరే విధంగా పకడ్బందీగా చేయమని, ప్రజాధనం సద్వినియోగం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని చెప్పడం జరిగింది. ఈరోజు ఏదైతే ప్రతిపాదించారో... that is, Government have decided to bring in certain changes, before conducting elections in 2002. ఇప్పుడు 2003లో ఉన్నాం. ఈ బిల్లు వచ్చింది. దీనికి కొన్ని ఎమెండుమెంట్సు తెచ్చారు. కాని ఈ బిల్లు మొత్తం చూస్తే, రెవెన్యూ రికవరీ యాక్టు కింద డిఫాల్టర్సు ఉంటే, డబ్బు ఎవరైనా ఖర్చు చేయకుండా దగ్గర పెట్టుకుంటే, వసూలు చేస్తామని అన్నారు. మరి ఎన్ని కేసుల్లో గత 5 సంవత్సరాల నుంచి మీ నోటీసుకు వచ్చిన వాటిలో ఎంత డబ్బు ఇన్‌వాల్వు అయితే ఎంత రికవరీ చేయగలిగారు? ఇంకా పకడ్బందీగా చట్టం చేయాల్సిన అవసరం ఉంది. దీనిలో చాలా లొసుగులు ఉన్నాయి. ఈరోజు కూడా ఎలెక్ట్ అయిన ఛైర్మన్, ప్రెసిడెంట్ ఇంజనీర్సుతో కొల్యూడ్ అయి, డబ్బు డ్రా చేస్తున్నారు. ఇప్పుడు కూడా అవే నారమ్సు పెట్టారు. 40 శాతం డబ్బు డ్రా చేసి, పని చేయాలని చెబుతున్నారు. నేనడిగేది, అటువంటి పద్ధతులు పెట్టకుండా,

ఒక్క రూపాయి కూడా వారి చేతి కివ్వకుండా ఖర్చు పెట్టిన దాని మీద జాయింట్ ఎకౌంట్ పెట్టి, డబ్బును పని అయిన తర్వాత డ్రా చేసేటటువంటి చట్టం సభలో తేవాల్సిన అవసరం ఉంది. ఆడిట్ పకడ్బందీగా చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు బడ్జెట్ ప్రిపరేషను ఫైనాన్స్ కమిటీకి అప్పజెప్పామన్నారు. అందులో ఉన్న మెంబర్సు ఫైనాన్సు కమిటీలో ఉంటున్నారు. అటువంటిది కాదు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, దీనిని ఏ విధంగా పకడ్బందీగా బడ్జెట్ ప్రిపరేషను చేసి, ఏ విధంగా ఇంప్లిమెంటు చేసి, చెక్ పవర్స్ ఛైర్మన్లకు ఇవ్వకుండా వారికి భాగస్వాములుగా అధికార్లను కూడా జాయింట్ ఎకౌంట్ పెట్టి, ఎస్.ఇ. స్థాయికి తగ్గని అధికారులను పెట్టాల్సిన అవసరం ఉంది. దానిలో కొన్ని సవరణలు తెచ్చారు. మొదటి దాని ప్రకారం 6 మెంబర్స్ మైనర్ ఇరిగేషను సిస్టంలో, మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు 12 మెంబర్సు, టెరిటోరియల్ కానిస్టిట్యుయెన్సీ చేశారు. అదే విధంగా కంటిన్యువస్ బాడీగా ఆఫీస్ టెర్మ్ 6 సంవత్సరాలు అన్నారు. మొదటి టెర్మ్‌లో ప్రతి 1/3 మెంబర్సు, ప్రతి 2 సంవత్సరాలకు రిటైర్ అవుతారన్నారు. దానిని మొదటి సిస్టంలో లాట్‌లో లేపి, ఎవరైతే మొదటి 2 సంవత్సరాలలో రిటైర్ కావాలో అది కూడా చెప్పడం జరిగింది. అయితే దీనిలో కొత్త బ్లడ్‌ను ఇంజెక్టు చేయడానికి 2 సంవత్సరాలకు కొత్త సభ్యులు ఉంటే కనీసం వారికైనా అవగాహన పెరిగి, తప్పు చేయరని పెట్టారేమో నని నేను భావిస్తున్నాను. ఇది ఉన్నప్పటికీ సిస్టం ఇంకా పకడ్బందీగా లేదు. లొసుగులు చాలా ఉన్నాయి. వాటిని కూడా సవరించాల్సిన అవసరం ఉంది. పేరుకు చట్టం చేసి, దానిలో లొసుగులు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే విధంగా మీరు చట్టం చేస్తే, దీనిలో ప్రజా ధనం ఉపయోగంలోకి రాదని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

దీనిలో డిఫాల్టింగ్ ఎమౌంట్ అన్నారు. I am drawing the attention of the House to Section-41. " Any amount fallen due to be recovered, consequent to any financial irregularity committed by the Chairman or Vice-Chairman or President or Vice-President or Member or Members of the Managing Committee during their tenure, shall be recovered as per the Andhra Pradesh Revenue Recovery Act, 1864 or any Act for the time being in force and be credited to the respective farmers organization or Government, as the case may be. ఈ చట్టం కింద ఇది కొత్త ప్రొవిజన్. నేను అడిగేది గత 5 సంవత్సరాలలో ప్రజాధనం ఎక్కడ దుర్వినియోగం జరిగిందో దానిపై ఎన్ని చర్యలు తీసుకుని, ఎంత డబ్బు రికవరీ చేశారో ప్రభుత్వం ఒకసారి చెబితే బాగుంటుందని తమరి ద్వారా కోరుతున్నాను. కాబట్టి ఈ చట్టంలో ఇది పకడ్బందీ మాత్రం కాదు. రికవరీ యాక్టు జిందా తిలిస్మాత్‌ను ప్రతి దానికీ ప్రతి నొప్పికీ ఉపయోగించే విధంగా వారు కూడా రెవెన్యూ రికవరీ యాక్టును మీరు దీనిలో ఇంట్రడ్యూస్ చేశారు. తమరి ద్వారా ప్రభుత్వానికి సజెషను చేస్తున్నాను. ఈ చట్టం ఇంకా స్ట్రింజెంట్ చట్టం కావాలి. అవసరమైతే వారి మీద క్రిమినల్ యాక్షను కూడా తీసుకోవాలి.

సా.4.20

అవసరం అయితే క్రిమినల్ యాక్షన్ ఇనీషియేట్ చేయాలి, ఇది ప్రజాధనం, ఎవరి సొమ్ముకాదు. ప్రజలందరి కష్టార్జిత ధనం కాబట్టి దానిని ప్రజాధనాన్ని సద్వినియోగపర్చవలసిన అవసరం వుంది. సివిల్ సూట్సు వేసే విధంగా వాళ్ల ప్రాపర్టీస్‌ని ఎటాచ్ చేయాలి, ఈవెన్ సీజ్ చేయవలసిన అవసరం వుంది, ఆ విధంగా చట్టంలో సవరణ తేవాలని తమరిద్వారా కోరుతున్నాను. మిస్అప్రొప్రియేషన్ చేస్తే క్రిమినల్ యాక్షన్ కూడా ఇనిషియేట్ చేయడానికి ఎమెండుమెంటు తేవాలని అంతవరకు ఈ బిల్లును సెలుక్టు కమిటికి రిఫర్ చేయాలని నేను తమరి ద్వారా కోరుతున్నాను. క్రియేషన్ ఆఫ్ ఆఫీస్ అని పెట్టారు. ఈ ఆర్డినెన్సు వచ్చేనాటికి అధికారంలో ఉన్నవారు ఆటోమ్యాటిక్‌గా వాళ్లు సీజ్ అయిపోయారని చెప్పారు. ఈ రోజు కూడా మేమే ప్రెసిడెంట్సుము, ఎగ్జిక్యూట్ చేస్తున్నాము, చార్జీ ఇవ్వకుండా డబ్బులు వాళ్ల కంట్రోల్ పెట్టుకొని లక్షల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని తమరి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఫార్మర్స్ మేనేజమెంటుఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్స్ క్రింద జిల్లా కలెక్టరు ఎలక్షన్ చేయాలని అన్నారు. ఈ బిల్లు రాకముందు ప్రభుత్వం అనుకుంటే ఎన్నికలు నిర్వహించే వారు ప్రభుత్వానికి ఆ ఉద్దేశ్యం లేదని చెప్పకతప్పదు. స్టాట్యుటరీ రిజల్యూషన్ ఇచ్చాము , ప్రభుత్వం ప్యార్లల్ గవర్నమెంటు నడుపుతూ లోకల్ బాడీస్‌ను వీక్ చేయాలనే ఉద్దేశ్యంతోటి వరల్డు బ్యాంక్‌కు దాసోహంతోటి, సలహాతోటి...............

(అంతరాయం)

ఈ చట్టాన్ని తెచ్చి ప్యార్లల్ అడ్మినిస్ట్రేషన్ తెచ్చి ప్యార్లల్ బాడీస్ పెట్టి ప్రభుత్వం ఎలక్టెడ్ రిప్రజంటేషన్సుతో లోకల్ బాడిస్ వుంటే వాళ్లను వీక్ చేసే ఉద్దేశ్యంతోటి ఈ బిల్లును మా పార్టీ తరుపున మేము దీనిని నిరసిస్తూ వ్యతిరేకిస్తున్నాము. థ్యాక్యూ వెరీమచ్.

శ్రీ ఎం .ధర్మారావు : అధ్యక్షా, ఈ నీటి సంఘాల యొక్క పదవి కాలం 6 సంవత్సరాలు అని చెప్పి 1997 సంవత్సరంలో ఇచ్చారు. కమిటీలయొక్క పనితీరును ప్రభుత్వం పూర్తిగా సమీక్షించి పనితీరులో కొంత పొరపాటు జరుగుతున్నాయి అనే విషయాన్ని బిల్లులోనే పొందుపర్చారు. రామరాజ్యం వ్యవస్థ మహాత్మాగాంధీ సూచించిన గ్రామ స్వరాజ్యం, గ్రామ పరిపాలన, స్వలంబన, స్వపరిపాలన ఈ యొక్క సంఘాలు కొంతమేరకు దెబ్బతీస్తున్నాయి. దేశవ్యాప్తంగా గ్రామపంచాయితీ వ్యవస్థను బలోపితం చేయవలసిందిపోయి బలహీనం చేసే కార్య క్రమం జరుగుతావున్నది ఇది చాలా దురదృష్టకరం . వాస్తవంగా గ్రామ పంచాయితీ యొక్క పరిధిలో ఉన్న పాఠశాల, నీటి కుంటలు, చెరువులు, కాలవులు, మరమత్తులు, భారీ నీటిపారుదల కార్యక్రమాలు ఉన్నాయి. గతంలో కూడా జరిగాయి, ఈ రోజు కూడా జరుగుతున్నాయి. 1997 సంవత్సరంలో ఈ రాష్ట్రంలోనే పెద్ద ఎత్తున గ్రామగ్రామాన్ని కమిటిలో ఏర్పాటు చేసి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించారు. దురదృష్టం ఎన్నికలు జరిగాయి, ఎన్నికల తదనంతరము రాజకీయాలు చోటు చేసుకున్నాయి. రాజకీయ పార్టీల యొక్క నాయకులు, సభ్యులు, ఆ గ్రామంలో ఉండేటటువంటి రైతులు ప్రమేయం లేకుండా ఓటరుగా నమోదు అయి దీంట్లోకి చొచ్చుకొని వచ్చారు. ఇది చాలా దురదృష్టకరం ఎప్పుడో పల్లెలు వదిలి పెట్టి పట్టణాలలో వ్యాపారం చేసుకొనే వాళ్లు కూడా ఎన్నికల నాటికి పోయి ఓటరుగా నమోదు అయిపోయి ఎన్నికల్లో చొచ్చుకుపోయి గుత్తాదిపత్యం చేసి ఎక్కడెక్కడో జరిగిన సంఘటనలు మన కళ్లముందే కనబడుతున్నాయి, అందుకోసం ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టినప్పుడే స్పష్టంగా చెప్పింది.

సా.4.30

మొదటి 5 సంవత్సరాల సమీక్ష తరువాత కార్యక్రమాలు చాలా విజయవంతం అయ్యాయని పేర్కొంటూ వాటి పనితీరులో కొన్ని లోపాలు ఉన్నట్లు గమనించటం జరిగిందని చెప్పారు. ''చెరువులో నీరు ఉన్నప్పటికీ చేపలు మాయం అయినట్లు''గా లోపాలు ఉన్నాయి. అక్కడక్కడ సంఘాలు, సంఘాలలో డబ్బు దొరకకుండాపోయింది. ఈ డబ్బు ఎటుపోయిందో, నీళ్లలో కలిసిపోయిందో, మట్టిలో కలిసిపోయిందో, చెరువులో కలిసిపోయిందో అనే పరిస్థితి అక్కడకక్కడ పత్రికల్లో చూశాము. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. మరల ఎన్నికలు వస్తాయని ఈమధ్యన చాలా పెద్దయెత్తున హడావుడి జరుగుతోంది. రైతాంగం మీద ప్రేమతోనో, మరిదేనిమీద ప్రేమతోనో స్థానికంగా ఉండే కొద్దిమంది పెత్తందార్లు రాజకీయలబ్ది పొందటానికి అక్కడక్కడ ముందుకురావటానికి ప్రయత్నించారు. ఈరకంగా దీనిని అస్థిరపరచే కార్యక్రమం చేయటం సబబు కాదు. వాస్తవానికి అనేక సంవత్సరాలుగా గ్రామాలలో చెరువు ప్రక్కన ఉండే ప్రతి ఆయకట్టుదారు, రైతు రోహిణీకార్తె వస్తేనో, వర్షంపడితేనో పొరపట్టుకుని కాలువలకు మరమ్మత్తులు చేసిన పరిస్థితిని చూశాము. వారికి ఎవరూ డబ్బులు ఇవ్వలేదు. ఆవిధంగా మరమ్మత్తులు చేసుకుని వరిమడికాడికి, నారుమడికాడికి నీరు పెట్టిన వ్యవస్థను మనం ఆ రోజునుండి ఈరోజువరకు చూస్తున్నాము. ఈ క్రొత్త వ్యవస్థ వచ్చిన తరువాత కొందరు అధికారం మొత్తం చేతిలోకి వస్తుందని, డబ్బు మొత్తం వారి చేతిలోకి వస్తుందని చాలా పెద్దయెత్తున డబ్బు ఖర్చుపెట్టిన ఎన్నికల వాతావరణం దీంట్లో చోటుచేసుకోవటం దురదృష్టకరం. ఆ రకంగా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

వాస్తవానికి చిన్ననీటివనరులను గ్రామపంచాయితీలకు బదిలీచేయాలి. ఆర్టికిల్.73 ప్రకారం 29 అంశాలను గ్రామపంచాయితీ పరిధిలోకి మార్చాలనేదాంట్లో ఈ అంశం కూడా ఉంది. రాజ్యాంగస్ఫూర్తిని ప్రక్కదోవ పట్టించాము. వాస్తవానికి

కుంటలు, 50 ఎకరాల లోపు ఉండి మధ్యతరహా నీటిపారుదల సంఘాల క్రిందకు వచ్చేవి తప్పనిసరిగా గ్రామపంచాయితీ పరిధిలోకి వచ్చేట్లు తీసుకుంటే నిజమైన స్ఫూర్తి ఆచరించినట్లు అవుతుంది. పార్టీరహితంగా జరిగే వ్యవస్థ గతంలోని గ్రామపంచాయితీల్లో ఉండేది. ఈనాడు అది పూర్తిగా పార్టీపరంగా జరిగే వ్యవస్థగా తయారైనది. దురదృష్టకరం ఏమంటే ఎన్నికలు గెలిచిన వారిమీద కంప్లైంట్స్ , ఓడిపోయినవారిమీద కంప్లైంట్స్ , రాజకీయ కక్ష్యలు దీనిలో చోటుచేసుకోవటం, అధికారంలోకి వస్తే ఎక్కువ డబ్బు వస్తుందనే పోటీ దీంట్లో జరుగుతోంది. చాలాచోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయన్న వార్తలు మనం పేపర్లలో చూశాము, గ్రామాలకు వెళ్లినప్పుడు ప్రత్యక్షంగా చూశాము. అనేకచోట్ల మా కుంటలకు రూ.4 లక్షలు, రూ.6 లక్షలు వచ్చిందని ఎగబడి పనులు చేసుకోవటం, అనేకమంది అనేక కార్యక్రమాలు దీంట్లో నిర్వహించటంతోపాటు అసంపూర్తిగా మిగిలిపోయిన కార్యక్రమాలు చూశాము. వాస్తవానికి ఆ సంఘాలకు అధికారం ఉన్నప్పటికీ, అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు ఉన్నప్పటికీ జాయింట్ ఎకౌంట్స్ మేనేజ్‌మెంట్ అవసరం. జాయింట్ ఎకౌంట్ లేనందువలన విచ్చలవిడిగా ఎవరికి అధికారం ఉంటే వారు దోచుకుని తినే పరిస్థితి ఉంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, ఆ గ్రామ కమిటీలో ఎవరు ఉన్నప్పటికీ నీటిసంఘాల్లో దుర్వినియోగం జరుగుతోంది. తప్పనిసరిగా సమిష్టి ఎకౌంటింగ్ ఉండాలి. ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్‌ల స్థాయిలో నీటిసంఘాలయొక్క యాజమాన్యాన్ని జాయింట్ ఎకౌంటింగ్ పరిధిలోకి తీసుకువస్తే బాగుంటుంది.

నీటిసంఘాలు ఏర్పడిన తరువాత టేలెండ్స్‌కు నీరు వస్తాయని రైతులు చాలామంది అనుకున్నారు. అందరూ రైతులు కాబట్టి, రైతులు వేసుకున్న కమిటీలు కాబట్టి క్రిందివారికి నీటిని పోనిస్తారని చాలామంది ఆశించారు. కాని వాస్తవంగా ఆవిధంగా నీరు వెళ్లటంలేదు. ఎండిపోయే చివరి మడులవరకు వెళ్లటంలేదు. ఎంతవరకు ఈ కార్యక్రమాన్ని సఫలీకృతం చేశాము? అక్కడ ఉన్న అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కమిటి సభ్యులు ముందుకువచ్చి ఎంతవరకు న్యాయంచేశారనే విషయాన్ని ప్రభుత్వం ఒక్కసారి న్యాయబద్ధంగా పరిశీలించాలి. ప్రభుత్వ అధికారులు ఉంటే ముందుకెళ్లే పరిస్థితి ఉంది. తప్పనిసరిగా రైతుకు ఇది అప్పగించటం మంచిదే. అయినప్పటికీ దీంట్లో అవకతవకలు జరుగుతున్నాయనే విషయాన్ని తేటతెల్లం చేయాలి. టేలెండ్ ఏరియాస్‌లోని చివరి మడివరకు నీరు వెళ్లటానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుందో నిర్దిష్టంగా చెప్పాలి. అదేవిధంగా అధ్యక్షుడు పైవాడు అయితే ఉపాధ్యక్షుడు క్రిందివాడు అయిఉండాలి. అధ్యక్షుడు క్రిందివాడు అయితే ఉపాధ్యక్షుడు పైవాడు అయిఉండాలి. అప్పుడే న్యాయం జరుగుతుంది. సభ్యులయొక్క పదవీకాలం 6 సంవత్సరాలని, 2 సంవత్సరాలకు ఒకసారి 1/3వ వంతు సభ్యులు లాటరీ పద్ధతిలో రిటైర్ అవుతారని ప్రభుత్వం చెప్పటం జరిగింది. ఇప్పుడు దానిని రెండు సంవత్సరాలకు తీసుకువస్తున్నట్లు చెప్పటం జరిగింది. జాయింట్ ఎకౌంటింగ్‌తోపాటు ఆడిటింగ్ కూడా ఏర్పాటుచేయాలి. ఆడిటింగ్ లేకుండా చేస్తే బాగుండదు. నిర్దిష్టమైన ఆడిటింగ్ చోటుచేసుకుంటే బాగుంటుంది. దీంట్లో ''శాసనసభ్యులుగాని లేక పార్లమెంట్ సభ్యుడుగాని లేక ఏదేని శాసనము క్రింద ఏర్పాటుచేయబడిన ఏదేని నికాయపు కార్యవర్గ సభ్యులుగాని మేనేజింగ్ కమిటీల ఛైర్మన్ లేక వైస్‌ఛైర్మన్ లేక అధ్యక్షుడు లేక ఉపాధ్యక్షుడు లేక సభ్యుడిగా ఎన్నుకొనబడుటకు నిరర్హుడగును'' అని పెడుగుతున్నామన్నారు. ఇది మంచిదే. కానీ దీంట్లో లోకల్‌బాడీస్ ప్రమేయం ఏమైనా ఉందా? ఉన్నట్లయితే స్థానికంగా ఉండే ఎమ్.పి.టి.సి., సర్పంచ్‌లు దీంట్లో ఉండటానికి అవకాశం ఉందా, లేదా? ఇది కూడా ప్రభుత్వం తెలియచేయాలి. రైతుల విషయంలో అన్ని రాజకీయపార్టీలు ఎన్ని చెప్పినప్పటికీ రాజకీయం అనేది తప్పటంలేదు. జెండాలు ముందుకువస్తున్నాయి, వ్యక్తులు ముందుకువస్తున్నారు. దురదృష్టకరం, శాసనసభ్యుల ఆమోదం కొరకు బిల్లు మీరు ముందుపెట్టారు. దయచేసి ఈ ఎన్నికలను పార్టీపరంగాకాకుండా పార్టీలకు అతీతంగా నిర్వహించండి. ఈనాడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులో మరొక ముఖ్యమైన విషయం ఉన్నది. ఏ కమిటి అయితే ఒక పనిని ప్రారంభించిందో ఆ కమిటీనే ఆ పని పూర్తిచేసేవిధంగా ఏర్పాట్లు చేయగలరా? ఎందుకంటే ఒక కమిటి వస్తుంటే ఇంకొక కమిటి పోతుంది. ఆ వచ్చిన కమిటి సగం పని పూర్తిచేయటం, సగం పని పేరుకుపోవటం జరుగుతోంది. తట్ట వేసేవాడు, తట్ట తీసేవాడు మారిపోతున్నాడు. తట్టలు మారిపోయే పరిస్థితి ఉంది. నిధుల బదలాయింపులు కూడా మారిపోయే అవకాశం ఉంది కాబట్టి అటువంటి మార్పు ఏదైనా తీసుకువస్తారా అని అడుగుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: నేను తమరిద్వారా మంత్రిగారు ఇంట్రడ్యూస్ చేసిన బిల్లుకు సంబంధించి ప్రభుత్వం దృష్టికి, ప్రజల దృష్టికి కొన్ని విషయాలు తీసుకురాదలచాను. 13 అంశాలతో కూడిన దీని ఉద్దేశాలను దీంట్లో చూపించారు. ఇప్పుడే మాట్లాడిన పెద్దలు అనేక విషయాలు చెప్పారు, వాటి జోలికపోను. ఆదరాబాదరాగా, ఇంకెవరైనా గుంజుకుపోతారేమో అనే ఉద్దేశ్యంతో 1997లో నీటి వినియోగదారులకు సంబంధించిన ఈ చట్టం తీసుకువచ్చి, దానికి ఒక పెద్ద ఆర్భాటంచేసి, ఎవరి వైపున రైతులను వారు పోగుచేసుకోవటానికి పనికివచ్చేవిధంగా ఎన్నికలు జరిపారు. మంచిదే. దానికి కారణం. ఎవరి రైతులను వారు జమచేసుకునేవిధంగా, ఊర్లో ఒక గుంపును తయారుచేసుకునేవిధంగా తప్ప మరొకవిధంగా కాదని ఈ 13 ఉద్దేశ్యాలను చూస్తే అనిపిస్తుంది.

మొత్తం దేశంలోనే అనేక రకాలుగా మార్పులు తెచ్చాము. ఇంతకంటే గొప్పగా ఎక్కడా లేదని అన్నారు. మీ వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కు సంబంధించిన ముఖ్యోద్దేశం చివరి భూములకు నీరు రావాలని. నీటిపారుదలలో ఉండే అసమానతలు పోవాలని, అక్కడ ఉండే కట్టడాలు, మరమ్మత్తులకు సంబంధించిన కాంట్రాక్ట్ పద్ధతికి స్వస్తిపలకాలనే ఉద్దేశాలతో దీనిని 1997లోనే మనం ఇంట్రడ్యూస్ చేసుకుని పాస్ చేసుకున్నాము. ఆ బిల్లు ఉద్దేశ్యం నెరవేరిందా? ప్రభుత్వం తరపునుండి మంత్రివర్యులు లేకపోతే వారి డిపార్ట్‌మెంటల్ పెద్దలు ఆ బిల్లు ఉద్దేశ్యం నెరవేరిందని చెప్పటానికి వారి కాన్షస్ పర్మిట్ చేస్తుందా? ఇందులో కాంట్రాక్ట్ వ్యవస్థ లేదా? మొత్తం చేసేది కాంట్రాక్టర్సే. మావారు ఒకటి చెప్పారు. పర్సంటేజ్ పంచుకునేదాంట్లో ఒక పాలు పెరిగిందని మావారు చెప్పారు. జె.ఇ.నుండి పైదాకా ఎవరి పాలు వారికి ఉంటుంది. ఇప్పుడు అధ్యక్షుడు కూడా ఆయన పాలు ఆయన నీట్‌గా, ఆనెస్ట్‌గా తీసుకుంటున్నాడు. ఆవిధంగా తయారుచేసింది మీరు కాదా? ఒక పాలు పెంచారు. దానివల్ల జరిగిందేమంటే ఇంతకుముందు పైవారు ఎంత తింటున్నా రైతు పట్టించుకునేవాడు కాదు, మా ఖర్మ ఇట్లా ఉందని అనుకునేవాడు, ఊర్లో ఉన్నవాడు కూడా పాలు పంచుకుని తింటుండేసరికి అంతా వాడే చేస్తాడులే అని ముందు అనుకున్న రైతులు వాడు తింటున్నప్పుడు మేమెందుకు చేయాలనే నిరుత్సాహంలో ఇప్పుడు పడిపోయారు. వారు ఇంకొక రకమైన ఇబ్బందికి గురవుతున్నారు. అంత అవినీతి జరగటానికి కారణం ఎవరు? చివరి భూములకు ఇప్పటికీ నీరు రావటంలేదు. ఇప్పుడు కమిటీలు వేశారు. జలాశయాలలో హెడ్‌వర్క్స్‌కు సంబంధించిన కమిటీలు మాత్రం ఇంకా పెద్దల క్రిందే ఉన్నాయి. వైటల్ పార్ట్స్ అన్నీ మాకు ఉంటాయి, క్రింది పార్ట్స్ మాత్రం మీకు అన్నట్లు వారికి తోచినవి వారు ఉంచుకున్నారు. అది కరెక్ట్ కాదు కదా? ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే ఎస్.ఇ.లతో కూడి కమిటీని ఒకటి ఏర్పాటుచేసి వారికి తగినవిధంగా సూచనలు ఇచ్చే ఏర్పాటుచేయాలి. ఉపసంఘాన్ని ఏర్పాటుచేస్తామని అన్నారు. 1997లో చేసిన ఆ వాగ్దానం ఎక్కడకు పోయిందో ఇప్పటివరకు పత్తాలేదు. సంఘాలు వచ్చిన తరువాత కూడా 64% రెవెన్యూ మాత్రమే వచ్చిందని అంటున్నాము. ఫైనాన్స్ ఖజానాలోకి ఎంత వచ్చిందో ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెప్పాలి. 64% అంటే వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ వచ్చిన తరువాత చేసింది ఏమిటి? తినటానికి మరొకరికి పాలు పెరిగింది తప్ప మరొకటి లేదు. ఇప్పుడు మా జిల్లాకు వస్తే చూపిస్తాను. మావద్ద నీరు పారనివాటికి కూడా గోడ కట్టమని వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఛైర్మన్ చెబుతున్నాడని ఎమ్.ఆర్.ఓ. ఆఫీసుకు వచ్చి స్థానికలు ఫిర్యాదుచేశారు. రైతులంతా ఎమ్.ఆర్.ఓ. ఆఫీసువద్ద ధర్నా చేశారు. వారు పైసల కోసం అనవసరంగా ఇవన్నీ చేస్తున్నారని పెద్ద గొడవ చేశారు. డబ్బుల కోసం కక్కుర్తిపడే పరిస్థితి అక్కడ ఉంది. దీంట్లో ఆడిటింగ్ లేదు. అవకతవకలకు అంతే లేదు. మీ వద్ద కూడా తెలిసే ఉండాలి. గ్రామపంచాయితీ పరిధిలో డైరెక్ట్‌గా చెక్‌తో డ్రాచేసుకునే మనిషి ఎవరైనా ఉన్నారంటే అది వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఛైర్మనే. సర్పంచ్‌లు, మిగిలినవారంతా ఎదురుచూస్తారు. వీడికి అదీ లేదు, ఇదీ లేదు. వీరిని రీకాల్ చేయవచ్చనేది ఇంతకుముందు బిల్లులో ఉంది. దుర్వినియోగానికి పాల్పడే ఛైర్మన్‌ను రీకాల్ చేయటానికి వీలుందని ఇంతకుముందు అన్నారు. అడ్డగోలుగా డబ్బులు తింటున్నారని కోకొల్లలైన వార్తలు పేపర్లలో వస్తున్నాయి. ''ఘడియకో ఉద్దేశ్యం, గంటకో నిర్ణయం, నీటిసంఘాల్లో గందరగోళం'', ''నీటిసంఘాలు అవినీతి ప్రవాహాలు'' అని ఈనాడు పేపర్లో వచ్చింది.

సా.4.40

అధ్యక్షా, ఇలాంటి విషయాలు కోకొల్లలుగా వచ్చినప్పటికీ ప్రభుత్వానికి ఈ రోజుక్కూడా స్పృహ రావడం లేదు. ఎన్ని కంప్లెయింట్స్ వచ్చినా వారిని రీకాల్ చేయాలనో, వారిని ప్రాపర్‌గా నడిపించాలనో ఇలాంటివి చేయాలన్న పరిస్థితి లేదు. ఇది చాలా దారుణమైన పరిస్థితి. ఇటువంటి పరిస్థితులున్నా ఇది చాలా గొప్పగా అమలు జరుగుతున్నదని చెబుతున్నారు. ఎన్నో అవకతవకలు జరుగుతున్నా నేరుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు బాధ్యత ఇచ్చి దానికి సంబంధించిన రెవ్యూ చేయిస్తే బాగుంటుంది కదా? మీరు ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ పెట్టి కేవలం రైతులనే సభ్యులుగా పెట్టారు తప్పితే గ్రామస్థాయిలో సర్పంచ్ తదితర ఎన్నికైన స్థానిక సంస్థలకు చెందని ప్రజాప్రతినిధులున్నా వారిని విస్మరిస్తున్నారు. స్థానిక సంస్థలను పటిష్టం చేయాలన్న ఉద్దేశం మీకుంటే స్థానిక ప్రజాప్రతినిధులకు ఆ బాధ్యత అప్పగించి వాటికి సంబంధించిన రెవ్యూ చేయిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ పెట్టి కేవలం రైతులనే సభ్యులుగా పెట్టారు తప్పితే అందులో స్థానిక ప్రజాప్రతినిధులకు ఎటువంటి ఇన్‌వాల్వ్‌మెంట్ లేకుండా చేశారు.దీని ద్వారా మీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఇది వారిని అవమానించడమే అవుతుంది. జిల్లా పరిషత్తులో MI నిధులుంటాయి. వాటిని ఎమ్మెల్యే సాధించి తీసుకువస్తే ఆ పనులు చేపట్టడంలో మాత్రం అధ్యక్షుణ్ని నేనున్నానంటూ ముందుకు వస్తాడు తప్ప చేసింది ఏమీ వుండదు. ఆఖరికి చేపల సంఘాల వారిని , గొర్రెల సంఘాల వారిని కూడా వీళ్లు ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారు. వీటికి సంబంధించి ఎన్నికలు పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందో లేదో తెలియదు కాని ప్రభుత్వం ఇప్పుడు తీసుకువస్తున్న ఈ అమెండ్‌మెంట్స్‌లో అదనంగా తెచ్చింది ఏమీ లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వున్న వాటిని తగ్గిస్తున్నది కూడా ఏమీ లేదు. ఈ విషయాలపై ఎటువంటి స్పష్టత లేదు. పదవీ కాలాన్ని మాత్రం రెండేళ్లకు చేస్తున్నారు. రెండేళ్లకు చేస్తే వాళ్లు కేవలం మేత మీదనే పడతాడు. ఈ బిల్లు తేవడం వల్ల మనం ఎన్నో లొసుగులను గమనించాము, ఎంతో దుర్వినియోగాన్ని గమనించాము, దీనివల్ల రైతులకు ఎటువంటి ప్రయోజనం చేకూరిందీ గమనించాము. ఇవన్నీ చూసి కూడా ఏదో చేస్తామని చెప్పడం మంచిది కాదు. ఇదంతా ఎట్లా వుందంటే మీ అధికార గణానికి భజన చేసే ఒక వర్గానికి చెందిన వారిని మీకూ ఎన్నికలు వస్తాయి లెమ్మని చెప్పి వారిని alert చేయడానికి, తద్వారా ఆ వర్గాన్ని కాపాడడానికే ఎన్నికలు పెడుతున్నారు తప్ప దీనివల్ల రైతులకు ఒరిగే ప్రయోజనమేదీ లేదు. కాబట్టి ఈ బిల్లులో ఎటువంటి స్పష్టత లేదు. అక్కడ irrigated విస్తీర్ణానికి మొత్తం నేనే రాజునుఅని వాటర్ యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుకుంటున్న ఈ చట్టంలోనూ, మన విధానంలోనూ ఎన్నో లోపాలున్నాయి. మీరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఈ బిల్లు తీసుకొస్తామంటున్నారు. మా బాధ్యత మేము నిర్వహిస్తున్నాము. అనేక విషయాలలో నిర్దిష్టమైన అభిప్రాయాలు చెప్పినా ఈప్రభుత్వానికి చెవికెక్కదు. ఈ బిల్లుకు సంబంధించి మీరు గ్రామాల్లోని స్థానిక ప్రజాప్రతినిధులకు పూర్తిగా బాధ్యత పెట్టండి. దానివల్ల ఉపయోగముంటుంది. అద్దంలో మన ముఖం బాగా లేదని అద్దాన్ని పగులకొడితే ఏం ప్రయోజనం? రైతులకు ఏమాత్రం ప్రయోజనం చేకూరని ఈ బిల్లు ఏమీ బాగాలేదని మా అభిప్రాయం తెలియజేస్తున్నాను.

డా. కె.రేవతీపతి(టెక్కలి) : అధ్యక్షా, గౌరవ మేజర్ మరియు మీడియమ్ ఇరిగేషన్ శాఖా మంత్రి గారు ఆంధ్ర ప్రదేశ్ వాటర్ మేనేజ్‌మెంట్ మరియు కన్జర్వేషన్ ఆఫ్ వాటర్ గురించి గతంలో ప్రవేశపెట్టిన ఆర్డినెన్స్ స్థానంలో తీసుకువచ్చిన ఈ బిల్లును సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. మన ఆంధ్ర రాష్ట్రంలో for the better management of the water మరియు water conservation , water management ఈ రెండు అంశాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా మన రాష్ట్రంలో వున్న వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించి తగ్గుతున్న వర్షపాతాన్ని, పరిమితమైన నీటి వనరులను మరింత సమర్థవంతంగా వుపయోగించుకొని కరువు కాటకాలను వీలైనంత వరకు తగ్గించడానికి, మనకు ఉన్నటువంటి తక్కువ నీటి సోర్స్‌ను efficientగా, effectiveగా వినియోగించుకోవడానికి గౌ.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో 1997 అక్టోబర్‌లో Water Users' Associations ను ఫార్మ్ చేసుకోవడం కోసం ఒక బిల్లును తీసుకురావడం, ప్రజాస్వామ్యబద్ధంగా సుమారు 1292 వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌ను మనం ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటు చేసుకోవడం, అదేవిధంగా నవంబర్, 1997లో 172 డిస్ట్రిబ్యూటరీ కమిటీలను కూడా నియమించుకోవడం జరిగింది. వీటిని ఏర్పాటు

చేసుకున్నందువల్ల అధికారులు, ఇంజనీర్లు మాత్రమే కాకుండా అనుభవం కలిగిన రైతాంగం కూడా తమ అవసరాలను సరిగా గుర్తించి టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ సహకారంతో వారి వారి అవసరాల తాలూకు కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టాలనే వుద్దేశంతో ఈ బిల్లును ఇదివరలో తీసుకువచ్చి వాటికి ఎన్నికలు కూడా జరిపి చక్కటి ఫలితాలను సాధించడం జరిగింది. ఐదేళ్ల కాలపరిమితి పూర్తయిన తరువాత వాటి పనితీరును, నిర్వహణా విధానాన్ని, లోటుపాట్లను ఒకసారి సమీక్షించుకుని నిర్మాణాత్మకమైన మార్పులను ఈరోజు తీసుకురావడం జరిగింది. గౌరవసభ్యులు చాలామంది స్థానిక సంస్థలను విడనాడి వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ పెట్టడం సమంజసం కాదని అన్నారు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయడమనేది ఈ తెలుగుదేశం ప్రభుత్వ ఉద్దేశం ఎంత మాత్రం కాదని, స్థానిక సంస్థలకు తెలుగుదేశం ప్రభుత్వం ఎంతటి importance ఇచ్చిందో ఒకసారి గౌ.సభ్యులు గమనించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పుష్కర కాలం పాటు రాష్ట్రంలోపంచాయతి ఎన్నికలు కూడా జరపని విషయాన్ని గుర్తించాలని కోరుతున్నాను. ఇక ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ విషయంలో అవినీతి జరగలేదని నేను చెప్పడం లేదు. కాని ఎక్కడైనా అవినీతి వుంటే మీరు చూపించండి, తగిన సూచనలివ్వండి. వాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా వుంది. ఇంటిలో ఎలుక వుంటే దానిని పట్టుకోవాలి కాని ఇంటిని తగులబెట్టుకోము కదా! ఐదేళ్ల తరువాత అమెండ్‌మెంట్ చేస్తూ తీసుకువస్తున్న ఈ ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ బిల్లును ఒకసారి చూసినట్లయితే it should be a continuous అనే వుద్దేశంతో దీనిలో మొదటిదఫా ఎన్నికలు జరిపిన తరువాత దానికి రెండేళ్ల కాలపరిమితి పెట్టి ఒక సభ్యుడిని లాటరీ పద్ధతిలో రిటైర్ చేసే విధానంలో రాజకీయాలకు అతీతంగా వెళ్లాలనే వుద్దేశంతో ఇందులో ఎటువంటి రాజకీయాలకు తావు లేని విధంగా చేస్తున్నారని తెలియజేస్తున్నాను. రెండేళ్ల కాల పరిమితి పూర్తి అయిన తరువాత ఒక సభ్యుడిని లాటరీ పద్ధతిలో రిటైర్ చేసిన తరువాత మిగిలిన సభ్యులలో ఒకరిని అధ్యక్షునిగా చేయడం జరుగుతుంది. అదేవిధంగా better administration కొరకు ఒక ఉపాధ్యక్ష పదవిని కూడా extra గా నియమించుకోవడం కోసం అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది.

సా 4.50

మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి ఆరుగురు సభ్యులు, మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్‌కు సంబంధించి పన్నెండు మంది సభ్యులను ఈరోజు నియమించుకోవడం జరిగింది. ఏదైతే ఈ బిల్లును మనం పెట్టుకున్నామో దాని మూలంగా సమర్థవంతంగా నీటిని ఉపయోగించుకోవడానికి అవకాశం వుంటుంది. ఈరోజు ఈ సంఘాలను ఏర్పాటు చేసుకున్నాము కాబట్టే రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుంచి 18 లక్షల ఎకరాల ఆయకట్టును స్టెబిలైజ్ చేయడం జరిగింది. అలాగే పది లక్షల ఎకరాల ఆయకట్టును అదనంగా క్రియేట్ చేయడం జరిగింది. విద్యా కమిటీలు, హాస్పిటల్ కమిటీలు, మదర్ కమిటీల లాగా ఈరోజు నీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేయడం మూలంగా చక్కటి ఫలితాలు వస్తున్నాయి. వీటి వల్ల ఎఫెక్టివ్ వాటర్ మేనేజ్‌మెంటు జరిగి, రాష్ట్రంలో వాటర్ కన్జర్వేషన్ జరుగుతోంది. ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని భారతదేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుని అమలుచేస్తున్న సందర్భంలో, దీన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లడానికి చక్కటి సలహాలు, సూచనలు ఇవ్వవలసిన అవసరం వుంది. ఆవిధంగా ఇచ్చినట్లయితే రాష్ట్రంలో ఆయకట్టును పెంచడానికి అవకాశం వుంటుంది. కాబట్టి హౌస్‌లో ప్రవేశపెట్టిన ఈబిల్లును నేను మనస్పూర్తిగా ఆహ్వానించి బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. పొన్నాల లక్ష్మయ్య(జనగాం): అధ్యక్షా, గతంలో ఈ బిల్లు మొదటిసారిగా వచ్చినపుడే దీన్ని మేము అపోజ్ చేయడం జరిగింది. ఆర్డినెన్స్‌ను ఇచ్చిన తర్వాత మళ్లీ ఈరోజు దీనికి ఒక అమెండ్‌మెంటు తీసుకరావడానికి హౌస్‌లో బిల్‌ను పెట్టారు. గతంలో అపోజ్ చేసినపుడే అన్ని కారణాలు చెప్పడం జరిగింది. ఇది ఎట్టి పరిస్థితుల్లో మంచిది కాదు, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే పద్ధతుల్లో భాగంగా మీరు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారని స్పష్టంగా మేము చెప్పడం జరిగింది. ఆవిధంగా చెప్పిన తర్వాత కూడా ఈ బిల్లును తీసుకొచ్చారు. బిల్లు అమెండ్‌మెంటుకు సంబంధించి చట్టసభల్లో చర్చించక ముందే ఆర్డినెన్స్

తీసుకరావలసిన అవసరం ఏమొచ్చిందో నాకు అర్థం కావడం లేదు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఆర్డినెన్స్‌ను తీసుకరావలసిన పని లేదు. కాని ఇక్కడ అవసరం లేకున్నా తీసుకొచ్చారు. ఆర్డినెన్స్‌ను ఇచ్చిన తర్వాత ఈ బిల్లును అపోజ్ చేసిన వాళ్లమే రెండు సందర్భాలలో ఆబిల్లులో వున్న లొసుగుల గురించి మాట్లాడవలసిన ఆవశ్యకత ఏర్పడింది. మేము అపోజ్ చేసినా వాళ్లకి మెజారిటీ వుంది కాబట్టి పాస్ చేసుకుంటారు. అది వేరే విషయం . మేము అపోజ్ చేసిన తర్వాత మళ్లీ సభలో ప్రవేశపెట్టారు ఆ బిల్లును. ఇది మంచి పద్ధతి కాదు. ఆర్డినెన్స్ ఇచ్చే ముందు గాని, ఈ బిల్లు అమెండుమెంటును హౌస్‌లో పెట్టే ముందు గాని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన శాసనసభ్యులనుంచి ప్రతిపాదనలు తీసుకుని వున్నట్లయితే ఈ బిల్లు ఇంకా మంచిగా వచ్చేది. ఈ బిల్లును భారీ నీటి పారుదల శాఖా మంత్రిగారు హౌస్‌లో ప్రవేశపెట్టారు. నీటివినియోగదారుల సంఘాలలో 90 శాతం మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించినవే. టెక్నికల్‌గా అయితే ఈ అమెండ్‌మెంటు బిల్లును మైనర్ ఇరిగేషన్ శాఖా మంత్రిగారు హౌస్‌లో ప్రవేశపెడతారని అనుకున్నాం గాని అలా జరుగలేదు, శ్రీహరిగారే ప్రవేశపెట్టారు. ఈ అమెండ్‌మెంటు బిల్లు మూలంగా ఖ్యాతి కంటె అపఖ్యాతే ఎక్కువగా వస్తుంది. కాబట్టి మాజిల్లాకు చెందిన మంత్రిగారు దీన్ని ప్రవేశపెట్టడం ఎందుకో నాకు మంచిగా అనిపించడం లేదు. దీన్ని ప్రవేశపెడుతున్నపుడు రెండు మూడు మాటలు చెప్పారు. Certain deficiencies in its working have been noticed అన్నారు. B deficiencies ఏమిటో ఇక్కడ వివరణ ఇవ్వలేదు. రెండవదేమంటే, ఈ సిస్టంలో ఆరేళ్లు, రెండేళ్లు అని రొటేటింగ్ సిస్టం పెట్టారు. ఏదో ఒక మెరుపు లాంటి ఆలోచన వచ్చినట్లుంది, ఇది మెరుపు కాదు, బహుశా ఏదో అదృశ్య హస్తం దీని వెనకాల వున్నట్లు అనిపిస్తోంది. ఏదైనా అంటే రాజకీయం అంటారు కాబట్టి నేను అదృశ్య హస్తమని అంటున్నాను. అసలు వరల్డ్ బ్యాంకు డిక్టేట్స్‌కు అనుగుణంగా చేస్తున్నారు. ఈప్రతిపాదనలు ఏమేరకు మంచివి, ఏ రకంగా దీన్ని ఎదుర్కోవాలనే ఆలోచన చేయకుండా ఏదో చేస్తున్నారు. Administrative excigencies అన్నారు, అదేమిటో చెప్పలేదు. అలాగే ఫైనాన్షియల్ సబ్‌కమిటీ గురించి ఇందులో చెప్పారు, దీని గురించి క్లియర్‌గా చెప్పవలసిన అవసరం వుంది. If any Chairman or Vice-chairman, President or Vice - president or Members of the Managing Committee is removed by the Government అని ఇక్కడ చెప్పారు. అసలు గత ఐదు సంవత్సరాల నుంచి దీంట్లో, అవకతవకలు జరుగుతున్నాయి. అవినీతి బాగా పెరిగింది, అశ్రితపక్షపాతం వుంది, పనులు చేయకుండానే బిల్లులు తీసుకుంటున్నారని చెప్పినా ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. ఇటువంటి కేసులు ఎన్ని వచ్చాయి? వాటికి సంబంధించి ఏమి చర్యలు తీసుకున్నారు? దానికి ప్రత్యామ్నాయ మార్గం ఏదైనా ఆలోచించారా? సభకు చెప్పాలని కోరుతున్నాను. ఎంతో బాగా దీన్ని చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం మరొక విషయానికి జవాబు చెప్పవలసిన అవసరం వుంది.. మన లెక్కలు, సర్వే ప్రకారం ఇరిగేషన్ పొటెన్షియల్ తగ్గింది, అస్యూర్డ్ ఆయకట్టు తగ్గిందని తెలుస్తోంది. ఫార్మర్స్ పార్టిసిపేషన్‌తో ఎంతో ఎఫెక్టివ్‌గా దీన్ని మేనేజ్ చేస్తున్నాం, బాగా మేలు జరుగుతుందని చెప్పుకునే ప్రభుత్వం మరి ఈవిధంగా ఇరిగేషన్ తగ్గడానికి గల కారణాలేమిటో కూడా చెప్పవలసిన అవసరం వుంది. ఇదంతా అవినీతిమయమైందని చెప్పక తప్పడం లేదు. మెయిన్‌టెనెన్స్ వర్క్స్‌కు సంబంధించి సొసైటీలను ఫార్మ్ చేయకముందు, ఏ రకంగా ఏఏ సంవత్సరాలలో ఏఏ రేట్లు వర్తింపజేశారు, సొసైటీలు వచ్చిన తర్వాత ఏవిధమైన ఇన్‌క్రీజ్ వుందో స్పష్టం చేయాలి. అవినీతి బాగా పెరిగిందని చెబుతున్నాం, ఎస్ఎస్ఆర్ రేట్ల మీద మామూలుగా పెరిగిందా? లేకపోతే ఎక్కువ పెరిగిందా లేకుంటే పొలిటికల్ ప్రాబల్యంతో ఎక్కువ చేయించి తీసుకున్నారా? వీటన్నింటికీ స్పష్టమైన జవాబు రావడం లేదు. అవినీతి జరిగిందని మేము చెప్పడం జరిగింది.

అధ్యక్షా, ఇంకొక విషయాన్ని ఇందులో పొందుపరుస్తారని ఆశించాం, అసలే బిల్ విత్‌డ్రా చేసుకోమని చెప్పే వాళ్లమైన మేము వారు ఒక మాట చెబుతారని అనుకున్నాం . ఎందుకంటే ప్రజాస్వామ్య ప్రక్రియలో అందరికీ అవకాశాలు ఇవ్వాలని, అన్నింటిలో రిజర్వేషన్‌ను ఇవ్వాలని అనుకుంటాం . కాని దురదృష్టం ఏమంటే ఈ యూజర్స్ అసోసియేషన్స్‌కు సంబంధించిన కమిటీలలో ఎస్.సి, ఎస్టి, బిసి, మహిళలకు రిజర్వేషన్‌ను కల్పించే విషయాన్ని మరచిపోయింది. బహుశా ఇది ఓవర్‌సైట్ అనుకుంటాను, తప్పనిసరిగా రిజర్వేషన్ కల్పించాలి. వెనుబడిన, బడుగు, బలహీన వర్గాలకు, దళిత వర్గాలకు మేలు చేయాలనే

తపన మన మంత్రిగారికి వుంది. కాబట్టి ఈ బిల్లును విరమింపజేసుకుని, వెంటనే దీన్ని సెలెక్ట్ కమిటీకి రెఫర్ చేసి, రిజర్వేషన్‌ను అమలు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి(పెదపల్లి): అధ్యక్షా, భారీ నీటిపారుదల వ్యవస్థ యొక్క ప్రతి ఆయకట్టు ప్రాంతంలో కనీసం ఐదు పంపిణీ కమిటీలు, మరొక ప్రాజెక్టు కమిటి వుంటుందని గతంలో కూడా చెప్పారు. ప్రాజెక్టు కమిటీలు వుంటాయనే ఆలోచనతో చాలా మంది డి.సి. లకు అధ్యక్షులయ్యారు. మమ్మల్ని పెడతారని, మమ్మల్ని వేస్తారని, ఎన్నికలు పెడతారని పాపం వాళ్లు ఎదురు చూశారు. కాని ఐదు సంవత్సరాలు గడిచిపోయింది, వాళ్లు దిగిపోయారు. కొత్తగా మళ్లీ ఇప్పుడు ప్రవేశపెట్టిన బిల్లులో ప్రాజెక్టు కమిటీలుండాలని చెప్పారు. ఏ పద్ధతిలో ఆ ప్రాజెక్టు కమిటి వుంటుంది, ఏ పద్ధతిలో ఎన్నికలు పెడతారనే విషయాలను ఇక్కడ ఏమీ చెప్పలేదు

సా 5.00

రెండవది మీద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను. మంచి ఉద్దేశ్యంతోనే క్రింది రైతులకు నీళ్లు అందించాలని, టెయిల్ ఎండ్ ప్రాంతానికి వాటర్ పోవాలని చెప్పి నీటివాడకందారుల సంఘాలకు ఎన్నికలు పెట్టడం, దీని వల్ల రైతులకు ఎంతో కొంత మేలు జరగడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏ డెవలప్‌మెంట్ పనులు చేపట్టినా కొంత అవినీతి, లోపాలు తప్పకుండా వుంటాయి. ఆ లోపాలతో పాటు డెవలప్‌మెంటు కూడా జరుగుతుందన్న మాట వాస్తవం . అవినీతి అనేది మనుషుల యొక్క సంస్కారానికి సంబంధించినటువంటి విషయం, అది కొంతమంది వల్ల కాదు, అన్ని వ్యవస్థలలోను అవినీతి జరుగుతున్నది. దానిని క్రమబద్ధీకరించి ముందుకు తీసుకుపోవాలి. దయచేసి మంత్రిగారు చెరువు సంఘాలలోగాని, కాలువ సంఘాలలోగాని రూల్స్ ఎమెండ్ చేయడానికి ఒప్పుకోవాలి. ఈ మత్స్య కార్మిక సంఘాలను అందులో సభ్యులుగా పెట్టాలి. ఎందుకంటే మత్స్య కార్మికులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వాళ్లకు వున్నటువంటి చెరువు సంఘాల అధ్యక్షులు, ఎవరు దీనిని వేలం వేసుకోవాలి, ఎవరు దీని మీద వచ్చే రాబడిని తీసుకోవాలనే ఆలోచనతోనే అక్కడక్కడా ఘర్షణ వాతావరణం వస్తుంది కాబట్టి మంత్రిగారు ఈ చెరువు సంఘాల మీద అక్కడ వున్నటువంటి మత్స్య కార్మిక సంఘాలు చేపలు పెంచుకోడానికి ఈ చెరువు సంఘాల అధ్యక్షులకు, మత్స్య కార్మిక సంఘాలకు మధ్య విభేదాలు వచ్చి, అనేక ఇబ్బందులు పడుతున్నారు. చెరువు సంఘం ఏదైతే వుందో, మత్స్య కార్మికుల సంఘాలకు ఎన్నుకున్నటువంటి ప్రెసిడెంట్‌ను గాని లేకుంటే ఒక డైరెక్టర్‌ను గాని ఒక ప్రతినిధిగా దానిలో సభ్యులుగా పెడితే కొంత లాభం జరుగుతుంది. అక్కడ వున్నటువంటి ఇబ్బందులు, ఘర్షణ వాతావరణం తొలగిపోయేదానికి అవకాశం వుంది. మూడవది, శాసనసభ్యులుగాని, పార్లమెంటు సభ్యులుగాని, ఇంకేదైనా శాసనంతో ఎన్నుకోబడిన సభ్యులుగాని ఈ కమిటీకి అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా ఎన్నుకోరాదని చెప్పి పేర్కొన్నారు. లోకల్ బాడీస్‌లో నుండి ఎన్నికైన వాళ్లు కూడా దీనిలో వుండవచ్చా, లేదా అన్నది ఇక్కడ నిర్దిష్టంగా పేర్కొనబడలేదు. దానివల్ల కూడా కొన్ని ఇబ్బందులు కూడా వచ్చేటటువంటి అవకాశం వుంది. దీనిని స్పష్టం చేయవలసిన అవసరం వుంది. టెయిల్ ఎండ్ ఏరియాకి వచ్చినప్పుడు తప్పకుండా ఛైర్మన్‌ను ఈ ఏరియానుంచి తీసుకుంటే కనీసం ఆ ఏరియాకి వాటర్ తీసుకుపోయే అవకాశాలు వున్నాయి. ఆ విధంగా అక్కడ ఏదైనా టెయిల్ ఎండ్ ఏరియాకి ప్రాజెక్టు కమిటీగాని, కెనాల్ కమిటీగాని వచ్చినప్పుడు, ఆ టెయిల్ ఎండ్ ఏరియా నుంచి ప్రెసిడెంట్‌నో, వైస్–ప్రెసిడెంట్‌నో దీనిలో వుండడం కొరకు చట్టంలో చేర్పిస్తే బాగుంటుందని మా సలహా.

శ్రీ జె. రత్నాకర రావు (బుగ్గారం): అధ్యక్షా, మాప్రాంతంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన కెనాల్స్ పైన ఈ నీటిసంఘాల అధ్యక్షులు, కాలువకు సంబంధించిన వివిధ సంఘాల అధ్యక్షులు కలసి ఇంకొక సంఘ అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరిగింది. 5 సంవత్సరముల కాలం పూర్తి అయింది. మా గడువు కూడా దగ్గర పడుతుంది. మాదగ్గర తెర్లాంలో నీళ్లు అయిపోయినవి. దాని ద్వారా 15, 20 వేల ఎకరాలకు కూడా నీరు పారని సమస్య వుంది. అక్కడ వుండే మీది చెరువు ఏదైతే వుందో, ఆ చెరువుకు సంబంధించిన అధ్యక్షుడు అక్కడే కూర్చుండి చెరువును కంట్రోలు చేసి, తూమును కంట్రోలు చేస్తే

ఇంజనీర్లు మాట్లాడే పరిస్థితి లేదు. మేము శాసనసభ్యులం . ఫలానా వాళ్ల క్రిందికి నీళ్లు కావాలని అడుగుతున్నారు, వాళ్లకు నీళ్లు యివ్వండని చెబితే ఇంజనీరే స్వయంగా నీళ్లు యివ్వడానికి లేదని మాకు చెబుతున్నాడు. ఆ సంఘ అధ్యక్షుడు విడవడానికి లేదనే మాట చెబుతూ, ఎం .ఎల్.ఏలకు ఏమి అధికారం వుంటుంది మాకు చెప్పడానికి అనేటటువంటి ప్రశ్న కూడా తెస్తున్నారు. ఈ నీటి సంఘాల అధ్యక్షులు, ఏదైనా కాలువపై పని జరుగుతుంటే, వర్క్స్ జరుగుతుంటే, ఆ కాలువకు సంబంధించిన అధ్యక్షులు పోయి, ఆ పని ఆపి నాణ్యత లేదు, తనకు డబ్బులు యివ్వలేదని చెప్పి, కాలువలు ఆపితే ఎన్నో చోట్ల పనులు కూడా చెడిపోయిన సందర్భాలు కూడా వున్నాయి. ఒక్కొక్క ఇంజనీరు ఎవరైతే సంఘ అధ్యక్షుడిగా వున్నాడో, ఆయనతో మాట్లాడలేనటువంటి పరిస్థితి వున్నది. ఏమయ్యా ఇంజనీరు, ఎందుకు మాట్లాడడం లేదంటే, సర్, ఆయన అధ్యక్షుడు, మేము ఏమి మాట్లాడలేము అని చెబుతున్నాడు. ఒక్కొక్క సంఘ అధ్యక్షుడిని గురించి అక్కడ పరిస్థితులు చూస్తే ఎలా వుందంటే, మేము శాసనసభ్యులం, మేము మాట్లాడితే బాగుండదు విపరీతంగా డబ్బు దుర్వినియోగం అయింది. ఏలాంటి ఆస్తి లేనివారు కూడా లక్షలకు లక్షలు సంపాదించిన పరిస్థితి వుంది. ఈ విషయం ఇక్కడ వుండే ఇంజనీర్లందరికీ తెలుసు. అక్కడ వున్న నీటి సంఘాల అధ్యక్షులు ఇక్కడ వున్న చీఫ్ ఇంజనీరుకి, ఇంజనీర్-ఇన్-చీఫ్‌కి టెలిఫోన్ చేసి మాట్లాడినా కూడా నీళ్లు మాట్లాడలేని పరిస్థితి ఏర్పడింది. కాబట్టి, దయచేసి నేను చెప్పేది ఏమిటంటే, ఆ ప్రాంతంలో వుండేటటువంటి నీటిసంఘాల అధ్యక్షులే కాకుండా, సర్పంచ్‌లను, మండల టి.సిలను, కో-ఆపరేటివ్‌కి సంబంధించిన వాళ్లకూడా అందులో సభ్యులుగా చేర్చినప్పుడే, ఎక్కువ మంది వుంటారు కాబట్టి అవినీతి జరగడానికి వీలుపడదు. చెరువులలో చేపలకు సంబంధించి సంఘాలు వున్నాయి. గ్రామ పంచాయితీ సర్పంచులు వేలం వేసి డబ్బు తీసుకొనేదానికి లేకుండా చెరువులలో నీళ్లు లేకుండా చేస్తున్నారు. అందువల్ల చేపలు చనిపోయే పరిస్థితి వుంది. దానిని కంట్రోల్ చేయలేనటువంటి పరిస్థితిలో ఇంజనీర్లు వున్నారు. కాబట్టి మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఆరు సంవత్సరాల నుంచి రెండు సంవత్సరాలకు కుదించారు. నేను ప్రత్యేకంగా శ్రీహరిగారిని అభినందిస్తున్నాను. ఎందుకొరకంటే ఇది ఒక మంచి కార్యక్రమము. 6 సంవత్సరాలకొరకు, 5 సంవత్సరాల కొరకు ఎవరినైతే ఎన్నుకున్నారో, అక్కడ వాళ్లు విపరీతమైనటువంటి అడ్డంకులు కల్పించి క్రిందికి నీళ్లు పోనటువంటి పరిస్థితి ఏర్పాటు చేశారు. ఒక్కొక్క చెరువు క్రింద 20 గ్రామాలకు నీరుపారివుంటే 4,5 గ్రామాలను కూడా కంట్రోలు పద్దతిని ఏవిధంగా దానిని సవరిస్తారు అనేటటువంటి మాట మంత్రిగారితో చెబుతున్నాను. క్రింది వాళ్లకు కూడా నీళ్లు రావడం లేదు. మీది వాళ్లు కంట్రోల్ చేస్తున్నారు. ఇంజనీరుకు దానిమీద ఏలాంటి అధికారం లేదు కాబట్టి, దయచేసి ఇంజనీర్లకు కూడా కొంత పర్యవేక్షించే అధికారం వుండాలనే మాటకూడా చెబుతూ, మిగతా సభ్యులందరు కూడా ఇందులో మండల టి.సి. సర్పంచ్‌లను కూడా సభ్యులుగా చేర్చవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

డా. జి. ఉమ : అధ్యక్షా, గౌరవ మేజర్ అండ్ మీడియమ్ ఇరిగేషన్ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఎమెండ్‌మెంట్ బిల్లును సంపూర్ణంగా బలపరుస్తున్నాను. రైతుల నీటిపారుదల చట్టాన్ని 97లో ప్రవేశపెట్టినటువంటి మన రాష్ట్రంలో ఇది ఒక విప్లవాత్మకమైన మార్పు. ఈ చట్టాన్ని తీసుకువచ్చిన తరువాత, కేవలం అధికారుల కార్యక్రమంగా వుండేటటువంటి నీటిపారుదల వ్యవస్థ రైతులు మరియు ప్రజల భాగస్వామ్యంతో ఈనాడు ముందుకు తీసుకువెళ్లడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. మా ప్రాంతంలో కృష్ణా, వెస్టన్ డెల్టాలలో చూస్తే, వర్షాభావ ప్రాంతంలో ఈసారి పంటలు సక్రమంగా వేసుకోగలిగాము అంటే తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించడానికి అధికారులు, కొంత ఎక్కువగా నీటిసంఘాలవారు, అక్కడవున్నటువంటి ప్రాంత రైతులు అందరూ కలసికట్టుగా ముందుకు రావడం వల్ల ఈనాడు ఒక చక్కటి కార్యక్రమాన్ని కూడా రూపొందించుకున్నాము. అయితే ముఖ్యంగా ఈ గాప్ ఆయకట్టు ఏదైతే వుందో , ఈ సంఘాలు ఏర్పడ్డాక చాలా మటుకు మనం తగ్గించుకున్నప్పటికీ యింకా కొన్ని ప్రాంతాల్లో సంపూర్ణంగా మనం ఈ ఆయకట్టును సాగులోకి తీసుకురానటువంటి పరిస్థితి వుంది. మీరు ఏవైతే సంఘాలను ఏర్పాటుచేస్తున్నారో, కాలపరిమితి కూడా రెండేళ్లకు తగ్గించడం మంచి సూచన. ఈ చట్టం ద్వారా ఇరిగేషన్ విధానంలో ఓన్‌నెస్ అన్నది కూడా తీసుకొనివచ్చాము. టెయిల్ ఎండ్ ఏరియా ప్రాంతాలకు సక్రమంగా నీరు అందించడానికి చాలా ప్రాంతాల్లో సంఘాలు పూర్తిగా సహకరించడంలేదు కాబట్టి, ఎవరైతే ఈ నీటి సంఘాలవారు అక్రమాలను గాని, టెయిల్ ఎండ్ ఏరియా

వ్యవస్థను మెరుగుపరచుకోడానికి అవకాశాన్ని కల్పించలేదో వారిమీద ఈనాడు ప్రవేశపెట్టినటువంటి బిల్లులో చట్టపరమైనటువంటి చర్యలే కాకుండా, ఇంకా ఏమైనా కఠినమైన చర్యలు తీసుకొనిరావడానికి కూడ ప్రభుత్వం సిద్ధంగా వుండాలి. అలాగే, మంత్రిగారు బిల్లులో ఇంజనీరింగ్ అధికారి ఎవరైతే కాంపిటెంట్ అథారిటీగా వున్నారో, వారికి తోడుగా వ్యవసాయ అలాగే ఇతర అదనపు కాంపిటెంట్ అథారిటీస్ అని బిల్లులో వుంది. కాంపిటెంట్ అథారిటీస్ అన్నది ఏ స్థాయి అధికారులను నియమించడం జరుగుతుంది అనేది కూడా తెలియజేయవలసిందిగా కోరుతూ ముఖ్యంగా రైతులు, ప్రజల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని తీసుకొనివస్తున్నటువంటి ఎమెండ్‌మెంట్‌ని రాజకీయాలకు అతీతంగా అందరూ సంపూర్ణంగా బలపరచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ ఫార్మర్స్ ఇర్రిగేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాక్ట్ ఎమెండ్‌మెంట్‌కి సంబంధించి బిల్లును ఇంట్రడ్యూస్ చేశాము. దానిమీద చాలామంది గౌరవసభ్యులు వారి అమూల్యమైనటువంటి సూచనలు, అదే విధంగా గతంలో పనిచేసిన వాటర్ యూజర్ అసోసియేషన్స్ పైన కూడా వారు విమర్శలు చేయడం జరిగింది.
సా. 5.10

అధ్యక్షా, 1997లో ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఇరిగేషన్ యాక్టును మనము తెచ్చుకోవడం జరిగింది. మన రాష్ట్రంలో వున్న ఇరిగేషన్ సిస్టమ్స్ సరైన మెంటనెన్స్ లేక, సరైన వాటర్ మేనేజ్‌మెంట్ లేక, వాటర్ మేనేజ్‌మెంట్‌లో O & M వర్క్స్‌లో రైతుల యొక్క పార్టిసిపేషన్ లేకపోవడం వల్ల ఆ సిస్టమ్స్ సరిగ్గా మెయిన్‌టెన్ చేయలేకపోతున్నాము. ఆ మేజర్, మైనర్ ఇరిగేషన్ సిస్టమ్స్ క్రింద వున్న లోకలైజ్డ్ ఆయకట్టుకు టెయిలెండ్‌లో వున్న భూములకు నీరు సాధించలేకపోతున్నాం . ఆ విధంగా లోకలైజ్డ్ ఆయకట్ట ప్రతి సంవత్సరానికి కుదించుకుపోతుందనే ఆలోచనతో ఈ ఇరిగేషన్ సిస్టమ్స్ అన్నింటికి కూడా ఫార్మర్ బాడీస్‌కి ట్రాన్స్‌ఫర్ చేయాలి. వాళ్ల ద్వారానే O &M వర్క్స్ చేయించాలి. వాటర్ మేనేజ్‌మెంట్ చేయించాలనే ఆలోచనతో రైతుల భాగస్వామ్యంతో ఈ సిస్టమ్స్ మెయిన్‌టెన్ చేయాలనే ఆలోచనతో 1997లో ఈ చట్టం తీసుకురావడం జరిగిందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. చట్టం తీసుకొచ్చిన తరువాత 1997 జూన్‌లో ఈ నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ క్రింద దాదాపు 10,992 సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగింది.

అధ్యక్షా, అదే విధంగా 46,705 టెరిటోరియల్ కాన్స్టిట్యూయెన్సీలకు మెంబర్స్‌ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలలో దాదాపు 59 లక్షల మంది రైతులు ఇన్‌వాల్వ్ అయ్యారు. అదేవిధంగా మేజర్, మీడియం ప్రాజెక్టుల క్రింద 172 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకి ఎన్నికలు నిర్వహించుకున్నాం . అయితే ఆరోజున ప్రాజెక్టు కమిటీలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించుకోలేకపోయామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ ఫార్మర్స్ బాడీస్‌ను ఏర్పాటుచేయడం ద్వారా వాటర్ వర్క్స్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా, లోకల్ బాడీస్ యొక్క అధికారాలను తగ్గిస్తున్నామన్న ఆలోచన సరైనది కాదు. ఇవన్నీ కూడా సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్, స్టేట్ హోల్డర్స్ గ్రూప్స్. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా స్టేట్‌హోల్డర్స్‌కి మూవ్‌మెంట్ వస్తుంది. మనము పీపుల్స్ యంపవర్‌మెంట్ క్రింద మాట్లాడుతున్నాము. పీపుల్స్ యంపవర్‌మెంట్ క్రింద మాట్లాడినప్పుడు స్టేట్‌హోల్డర్స్‌కీ మనం అధికారాలను ఇవ్వవలసిన అవసరం వుంది. ఆ అధికారాలు అన్ని రకాలుగా వుండాలనేది రాష్ట్రప్రభుత్వ ఆలోచన. అందుకనే లోకల్ బాడీస్‌ను వాళ్ల యొక్క అధికారాలను కుదించకుండానే స్టేక్‌హోల్డర్స్ బాడీస్‌ను ఏర్పాటు చేసింది. ఈ స్టేక్‌హోల్డర్స్ బాడీస్ కూడా గ్రామ పంచాయతీలో పరిధికి లోబడే పనిచేస్తాయని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పుడు కొత్తగా ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్ల యొక్క అకౌంట్స్ అన్ని కూడా అందరికి అందుబాటులో వుండే విధంగా ఈ చట్టంలో కొత్త సవరణ తీసుకొచ్చాము. Anybody can inspect సర్పంచ్ కాని, ఇరిగేషన్ డిపార్టుమెంట్‌కి సంబంధించిన అధికారులు కాని ఎవరైనా W.U.A అకౌంట్స్ కాని, ప్రాజెక్టు కమిటీ యొక్క అకౌంట్స్ కాని, డిస్ట్రిబ్యూటరీ కమిటీ యొక్క

అకౌంట్స్ ఎవరైనా పరిశీలించే అవకాశాన్ని ఈ బిల్లులో కల్పించడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 1997లో జరిగిన ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, కొత్తగా ఎన్నికైన ఈ ఫార్మర్స్ బాడీస్‌ను ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశ్యంతో వారికి ఇన్‌సెంటీవ్స్ ఇవ్వడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన సంఘాలకు 50 వేల రూపాయల చొప్పున, పోటీ ద్వారా ఎన్నికైన సంఘాలకు 30 వేల రూపాయల చొప్పున నలభై కోట్ల నలభై రెండు లక్షల రూపాయలను వాళ్లకు ఇన్‌సెంటీవ్స్‌గా ఇచ్చాము. అంతేగాక, ఫార్మర్ బాడీస్‌ను మరింత స్ట్రెంగ్తెన్ చేయాలని O & M వర్క్స్‌ను టేకప్ చేయాలని వాటర్ మేనేజ్‌మెంట్‌కి అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని, ఈ యొక్క బాడీస్‌కు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కూడా కండక్ట్ చేయడానికి APRP ద్వారా వరల్డ్ బ్యాంక్ మన రిఫామ్స్ సెపరేట్ చేసింది. కాబట్టి APRP ద్వారా వీటికి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వడం జరిగింది. చాలా మంది నీటి వినియోగదారుల సంఘాలు ఎన్నికలకు ప్రపంచ బ్యాంక్‌కు ఇచ్చే సహాయాన్ని లింక్ చేస్తున్నారు. ఇక్కడ ఒక విషయాన్ని దయచేసి అందరూ గమనించవలసిందిగా కోరుతున్నాను. 1996 లో మనము ఈ యాక్టుని తీసుకురావాలనే ఆలోచన చేశాము. 1997లో యాక్ట్ తీసుకొచ్చాము, 1998లో ప్రపంచ బ్యాంక్ ఈ బాడీస్‌కి సపోర్ట్ చేస్తే ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇచ్చిందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఆనాడు ఈ ఫార్మర్స్ బాడీస్‌ను అన్నింటిని కూడా WUA పనిని ఏ పనిగా తీసుకోవాలని వర్క్స్‌ను డిసైడ్ చేసే విషయంలో కాని, ఎక్జిక్యూట్ చేసే విషయంలో కాని పూర్తి అధికారాలు వాళ్లకే ఇవ్వడం జరిగింది. అయితే ఒకవైపు ఈ ఫార్మర్స్ బాడీస్ అన్నీ కూడా మన రాష్ట్రంలో చాలా ఎఫెక్టీవ్‌గా పనిచేస్తున్నాయి. అక్కడక్కడ 1-2 సంఘటనలు జరిగివుండవచ్చు, మిస్‌అప్రాప్రియేషన్స్ జరిగివుండవచ్చు. ఒవరాల్‌గా చూసినప్పుడు ఫార్మర్స్ బాడీస్, వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌లో అదే విధంగా డిస్ట్రిబ్యూటరీ కమిటీస్‌కి వాటర్ క్రైసిస్ ఏర్పడ్డప్పుడు చాలా ఎఫెక్టీవ్‌గా పనిచేయడం జరిగిందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేసుకుంటున్నాను. మన రాష్ట్రంలో W.U.A కాని డిస్ట్రిబ్యూటరీ కమిటీస్ కాని ఇరిగేషన్ సెక్టార్స్‌లో తీసుకొచ్చిన రిఫామ్స్ కాని నేషన్ వైడ్‌లో కాకుండా వరల్డ్‌వైడ్‌లో మంచి అప్రిసియేషన్ వచ్చింది. ప్రధానంగా శ్రీరాం సాగర్ ప్రాజెక్టు వున్న W.U.A క్రింద కాని పనిని ఇతర దేశాలలో కూడా వాళ్లు ఉదాహరణగా తీసుకున్న వరల్డ్ బ్యాంక్ కాని ఇతర financial institutions కాని ఫార్మర్ బాడీస్‌ను SRSP ని ఉదాహరణగా తీసుకొని ప్రచారం చేశాము. ఆ రకంగా W.U.A. కాని, డిస్ట్రిబ్యూటరీ కమిటీస్ కాని ఎఫెక్టీవ్‌గా పని చేస్తున్నాయని చెప్పడంలో నాకు ఎలాంటి సందేహం లేదు. అయితే కొన్ని కమిటీస్ ప్రధానంగా కొంత మంది W.UA. కొన్ని ప్రాంతాలలో కొన్ని అవకతవకలకు లోపడడం ఈ సంధర్భంగా చెబుతున్నాను. ఆ సంధర్భంగా ఎవరైతే అవకతవకలకు పాల్పడ్డారో, మిస్‌అప్రాప్రియేషన్ చేశారో ఫైనాన్షియల్ మిస్‌అప్రాప్రియేషన్‌కి పాల్పడ్డారో వాళ్లలో దాదాపు 29 మందిని 29 వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రెసిటెంట్స్‌ను రిమూవ్ చేయడం జరిగింది. ఒక డిస్ట్రిబ్యూటరీ కమిటీ ప్రెసిటెంట్‌ను కూడా రిమూవ్ చేయడం జరిగింది. అంతేకాకుండా కిష్టారెడ్డి గారు మాట్లాడుతూ రెవెన్యూ రికవరీ యాక్ట్ పెట్టారు ఎంత అమౌంట్ మీరు రికవరీ చేశారని అడిగారు. దాదాపు 53 వేల 979 రూపాయలను ఎవరైతే డిఫాల్టర్స్ వున్నారో, ఎవరైతే మిస్‌అప్రాప్రియేషన్‌కి పాల్పడ్డారో వారి వైపునుండి ఆ అమౌంట్‌ను కలెక్ట్ చేయడం జరిగింది. అంతేకాకుండా ఈనాడు మనము తీసుకొచ్చిన చట్టాన్ని మరింత స్ట్రెంగ్తెన్ చేసి గత 5 సంవత్సరాల అనుభవాలను తీసుకొని ఈ చట్టాన్ని మరింత స్ట్రెంగ్తెన్ చేసి రైతులకు ఇరిగేషన్ సిస్టమ్స్‌కు ఉపయోగపడే విధంగా దీనని తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును ఇంట్రొడ్యూస్ చేయడం జరిగింది. 1997 జూన్‌లో ఎన్నికలు జరిగాయి. 2002 జూన్‌లో కొన్ని లోకల్ బాడీస్ తరువాత ప్రమాణస్వీకారం చేశాయి. కాబట్టి, జూన్ నుండి సెప్టెంబర్ వరకు వాళ్ల కాలపరిమితి 2002కి ముగిసిపోయింది. అయిత ఈ చట్టంలో కొన్ని సవరణలు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రప్రభుత్వం అనేక స్థాయిలలో రైతు సంఘాలతో, రైతు ప్రతినిధులతో మాట్లాడడం జరిగింది. జిల్లా స్థాయిలో అదే విధంగా రాష్ట్ర స్థాయిలో సదస్సులను ఏర్పాటు చేసి వాళ్ల సలహాలను తీసుకోవడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో , జాతీయ స్థాయిలో కూడా సెమినార్లను ఏర్పాటు చేసి ఫార్మర్స్ బాడీస్ ఏ రకంగా వుండాలి? ఇప్పుడున్న చట్టానికి ఏ రకమైన సవరణలు తీసుకురావాలనే ఆలోచనను రైతు ప్రతినిధుల నుండే కాకుండా ఇంజనీర్ల నుండి, ఎక్స్‌పర్ట్స్ నుండి కూడా అనేక రకాలైన సూచనలు తీసుకొని ఈ ఎన్నికలను మరింత సింప్లిఫై చేయాలి. ఈ ఫార్మర్స్ బాడీస్ కంటిన్యుయస్ బాడీస్‌గా వుండాలని, వాళ్లు ఇచ్చిన అన్ని సూచనలను పరిగణనలోకి తీసుకొని ఈ చట్టానికి సవరణలు తీసుకురావడం జరిగింది.

అధ్యక్షా, ఈనాడు ప్రధానంగా మేము తీసుకొస్తున్న చట్టాలలో ఈ ఫార్మర్స్ బాడీ, వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ కాని డిస్ట్రిబ్యూటరీ కమిటీ కాని అదే విధంగా ప్రాజెక్టు కమిటీకి ప్రధానంగా వాటర్ యూజర్స్ అసోసియేషన్లలో ఎన్నుకునే టెరిటోరియల్ కాన్స్టిట్యుయెన్సీ మెంబర్ కాలపరిమితిని 6 సంవత్సరాలుగా నిర్ణయించడం జరిగింది. ప్రెసిడెంటు యొక్క కాలపరిమితిని 2 సంవత్సరాలుగా నిర్ణయించడం జరిగింది. దీంటో ఇంకొక అమెండ్‌మెంట్ ఏమిటంటే ప్రెసిడెంట్ ఒక్కడికే చెక్‌పవర్ కలిగి వుండడం వల్ల అవకతవకలకు పాల్పడుతున్నారనే ఉద్దేశ్యంతో వైస్ ప్రెసిడెంట్‌కి చెక్ పవర్ కల్పించడం జరిగింది. ఆ విధంగా వారిరువురికి జాయింట్ అకౌంట్ పెట్టాము. అదే విధంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి1/3rd మెంబర్స్ రిటైర్డ్ అవుతూ వుంటారు, 1/3rd మెంబర్స్ యాడ్ అవుతూ వుంటారు. ఆ రకంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కూడా ఎన్నికలు ప్రెసిడెంటుకు, వైస్ ప్రెసిడెంటుకు నిర్వహించడం జరిగింది. అదే విధంగా ఇరిగేషన్ సిస్టమ్స్ క్రింద గతంలో uniform గా టి.సి మెంబర్స్ వుండేవారు. ఈనాడు మైనర్ ఇరిగేషన్ సిస్టమ్స్ క్రింద అన్ని సిస్టమ్స్‌కి కూడా uniform గా 6 టెరిటోరియల్ కాన్స్టిట్యుయెన్సీ మెంబర్స్ వుండే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్ సిస్టమ్స్ 12 మంది టి.సి మెంబర్స్ వుండేలా నిర్ణయం తీసుకోవడం జరిగింది.

సా . 5.20

రెవెన్యు రికవరి ఏక్టు గాని, రికాల్ ప్రొవిజన్‌గాని పెట్టడం జరిగింది . ప్రధానంగా ఎగ్రికల్చరు డిపార్టుమెంటును కూడా ఇన్‌వాల్వు చేయడం జరిగింది . వాటర్‌మేనేజ్‌మెంటు పై కాన్‌సెంట్రేట్ చేయల్సిన అవసరం వుంది . క్రాప్‌కు సంబంధించి వారు చెప్పవలసి వుంటుంది . ఎగ్రికల్చరు డిపార్టుమెంటుకు సంబంధించిన ఆఫీసర్సును ఇందులో కాంపిటెంటు అథారిటిగా పెట్టడం జరిగింది . ఎసిస్టెంటు డైరెక్టరును ప్రతిపాదించాడం జరిగింది . ఎసిస్టెంటు డైరెక్టరును డిస్ట్రిబ్యూటరి కమిటికి కాంపిటెంటు అథారిటిగా నియమించడం జరిగింది . రీకాల్ ప్రొవిజన్ మరియు డిస్‌క్వాలిఫికేషన్ ప్రొవిజన్స్ పెట్టాము . ప్రెసిడెంటును రిమూవ్‌చేసే అవకాశాలుగాని, ఫైర్మన్ ఫైనాన్షియల్ ఆడిట్ చేయకపోయినా, సబ్ కమిటి కాన్‌స్టిట్యూట్ చేయకపోయినా రిమూవ్ చేసే ప్రొవిజన్ ఈ చట్టంలో పెట్టాము . చెక్సు అండ్ బ్యాలెన్సెస్ పెట్టి ఎఫెక్టివ్‌గా పనిచేయడానికి డబ్లుఎఎస్ . పని చేసే విధంగా చట్టానికి సవరణ తేవడం జరిగింది . దేశవ్యాప్తంగానే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా కూడా మన రాష్ట్రంలో పని చేస్తున్న వాటర్ యూజర్స్ ఎసోసియేషన్, డిస్ట్రిబ్యూటరీ కమిటికి మంచి పేరు వచ్చింది . ఆ పేరును దృష్టిలో పెట్టుకుని ఈ ఫార్మర్స్ బాడీ పెట్టిన తరువాత వాటర్ సిస్టమ్‌లతో ఎఫెక్టివ్‌గా మేనేజ్‌మెంటు చేశారు . టేల్‌ఎండు వరకు కూడా నీటిని తీసుకెళ్లారు . ఆ రకంగ 10 లక్షల ఎకరాలకు ఆయకట్టును బ్రిడ్జి చేసుకోగలిగాము . గత 5 సంవత్సరాలలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొని రేపు రాబోయే ఈ ఫార్మర్స్ బాడీ ఎఫెక్టివ్‌గా పనిచేయడానికి మరింత ఎక్కువ స్ట్రెంథెన్ చేయడానికి , ఎక్కువ రైతులు భాగస్వాములు చేయడానికి ఈ సవరణ తీసుకువచ్చామని తెలియచేస్తున్నాను . ఇది రైతులకు ఉపయోగపడే చట్టం, ఇరిగేషన్ సిస్టమ్ మెయిన్‌టెనెన్సుకు ఉపయోగపడే చట్టం, అది ఒక్కటే కాకుండా, ఇప్పటివరకు వర్క్సు కాన్‌సెప్టుతో పనిచేశారు . ఇప్పుడు వర్కు కాన్‌సెప్టును వాటర్ మేనేజ్‌మెంటు వైపు తీసుకెళ్తున్నాము . దీనిని దృష్టిలో పెట్టుకుని బిల్లును ఆమోదించవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి :- మా సభ్యులు ఈ బిల్లు మీద రెండు,మూడు విషయాలు అడగడం జరిగింది . ఒకటి – ఈ కమిటిలో రిజర్వేషన్సు తీసుకుని రాలేదు . ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వుమెన్ వీరికి రిజర్వేషన్ తీసుకుని రాలేదు . దీని గురించి మళ్లీ రేపు ఆ సవరణ తీసుకుని రండి . అది కూడా ఇంట్రడ్యూస్ చేయండి? 10292 అసోసియేషన్సు వున్నాయి . మరియు 172 డిస్ట్రిబ్యూటరి కమిటిలు వున్నాయి. మొత్తం సుమారుగా 10400 కమిటిలు వున్నాయి . దాదాపు 50 లక్షల మందికి సంబంధించింది . దీనిలో 60 వేల మంది ప్రతినిధులుగా ఎలెక్టు అవుతారు . దీనిలో 50 పర్సెంటు రిజర్వేషన్‌తో 30 వేల మందిని డెప్రైవ్ చేసినట్లు కాదా ? ఎందుకు వారిపై ఆసక్తి చూపడం లేదు . కన్‌వినియెంటు ఎవాయిడ్ చేస్తున్నారు .

మేము స్పెసిఫిక్‌గా అడగడం జరిగింది . మీరు అనగారిన వర్గాల నుంచి మంత్రిగా వున్నారు . మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు కూడా వున్నారు . ఇక్కడ మీరు వుంటె సరిపోదు . మాకు చాలా సంతోషం . 30 వేల మందికి రిజర్వేషన్ సౌకర్యం కలుగుతుంది . దానిని మీరు తీసుకుని రాకపోవడం తప్పు కాదా? దయచేసి ఆలోచించండి? ఆ సవరణతో మీరు రేపు ండి? అది బాగా వుంటుంది . లేకపోతే, మీరు చాలా తప్పిదము చేసినవారవుతారు . దీనికి సంబంధించి వట్రణిగారు క్లారిఫికేషన్ ఇవ్వడం కాదు . కాబట్టి మీరు దీనిని రెక్టిఫై చేయాలని రెక్వెస్టు చేస్తున్నాను . ప్రతిష్టకు పోవద్దు . రేపు మళ్లీ రండి? ఇది అప్పుడు పాసు చేసుకోవడానికి అవకాశం వుంటుంది .

శ్రీ జె . రత్నాకరరావు ః– నీటిని టేల్ ఎండుకు తేసుకెళ్లడంలో ఇబ్బంధి వుంది . మీద వున్న వారు షట్టర్లను పగుల కొడుతున్నారు . నీరు రాకుండా చేస్తున్నారు . వారి మీద ఎవరి కంట్రోలు వుంటుంది? దాని వల్ల పొలాలు ఎండిపోతున్నాయి . షట్టర్లు బాగుచేయడానికి మళ్లి మూడు,నాలుగు రోజులు పడుతుంది . అంతో ఎండిపోతున్నాయి . వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి . 30 – 40 కి . మీ . పొడవు కాలువ వుంటుంది . నీరు రావాలి అంటె పైన వున్నవారు అలా చేయకుండా చూడాలి . మహిళలకు రిజర్వేషన్ వుండాలని నేను కూడా సపోర్టు చేస్తున్నాను . దాదాపుగా సంఘాలు పనిచేసినాగాని, కొన్ని సంఘాల్లో విపరీతంగా ప్రజలను, ప్రజాప్రతినిధులను నష్టపర్చడం జరిగింది . దానిని ఎంక్వయిరి చేయాలని మంత్రిగారిని కోరుతున్నారు .

శ్రీ జి . రామకృష్ణారెడ్డి ః– అధ్యక్షా, ఈ సంఘాల్లో మత్స్యకార్మిక సంఘాల సభ్యులను సభ్యులుగా చేయాలని మంత్రిగారిని కోరాము . కింది భూములకు నీరు వెళ్లడం లేదు . టేల్ ఎండుకు నీరు రావాలంటె, ఆక్కడి వారిని అధ్యక్షులుగా, లేక ఉపాధ్యక్షులుగా సంఘంలో కంపల్‌సరిగా చేస్తేనే నీరు వస్తుంది . వీటి మీద పర్యవేక్షణ లేదు . ఇండిపెండెంటు బాడీ వుండడంతో, కొన్ని సందర్భాలలో మాకు ఎవరు చెప్పవద్దు అని మాట్లాడడం జరుగుతున్నది . శాసనసభ్యులను వారు ఎవరు అనే పరిస్థితులున్నాయి . కాబట్టి వాటిపై కొంత నియంత్రణ వుండవలసిన అవసరం వుంది . రిజర్వేషన్లు తప్పకుండా ఎస్‌సి, ఎస్‌టి, బిసి. వుమెన్‌కు వుండాలని కోరుతున్నాను . మీకు మహిళల మీద ఎక్కువ విశ్వాసం వుంది . తప్పకుండా చేయాలని కోరుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య ః– తమరిద్వారా కోరేది ఏమిటంటె, మంత్రిగారు వివరణతో కూడిన బిల్లును పెట్టారు . కాని అస్పష్టమైన మాటలు చెప్పారు . ఇప్పుడు సోదరుడు శ్రీ రఘువీరారెడ్డిగారు చెప్పినట్లు చాలా మంది డెప్రైవ్ అవుతున్నారు . నేను 1987లో మండల అధ్యక్షునిగా వున్నాను . జిల్లా పరిషత్తులో వున్నాను . ఆరోజులలో ఎస్‌సి, ఎస్‌టి.బిసి. లకు ఎక్కువ ప్రధాన్యతనివ్వలేదు . ఇప్పుడు ఆ ప్రధాన్యత పెరిగినందువల్ల వారికి రిజర్వేషన్సు ఇందులో కూడా కల్పించాలి . వారి నుంచి రైతులుగా లేరా? వారి నుంచి విస్లేషించే రైతులు లేరా? దొరుకరు అంటే వదిలేయండి?
సా.5.30

యస్‌టి ప్రాధాన్యత కావాలంటే, జనాభా లేదని వొదిలివేస్తున్నారు. జనాభా లేనిచోట ఆవిధంగా వీడ్ అవుట్ చేయండి. జనాభా వున్నచోట యివ్వకపోతే అది నేచురల్ జస్టిస్‌కు వ్యతిరేకం కాదా? ఏమి చెబుతారు? మత్స్యకార్మికుల సొసైటీస్‌కు, వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కు మధ్య అనేక గొడవలు వస్తున్నాయి. సీ బ్రీడర్స్ అసోసియేషన్స్‌కు, వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కు మధ్య కూడా గొడవలు వున్నాయి. కోఆపరేటివ్ బ్యాంకులలో యిటువంటి చేతివృత్తుల వారికి ప్రాధాన్యం వుంటుంది. వారు డైరెక్టర్స్‌గా కూడా వుంటున్నారు. వీరిని యిందులో కూడా ఆరకంగా పెట్టడానికి యిబ్బంది ఏమిటి? 1997లో హర్రీబర్రీగా చేయడంవల్ల యిబ్బందులు వచ్చాయి. మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. బిల్ పుస్తకంలోని పేజ్ నంబర్ 5 , మొదటి పేరాలో "After completion of six years in office and their terms of retirement shall be decided by drawal of lots." అంటే లాటరీ సిస్టంతో 2/3 వంతు మందిని తీసివేస్తారని వుంది. మీరు ఆ రకంగా తీసివేయడం వల్ల కొంత యిబ్బంది వస్తుంది.

లాటరీ సిస్టంలో గతంలో కూడా అనేక రకాలైన యిబ్బందులు ఎదురైనాయి. మీరు ఆల్ ఫెబెటికల్‌గా తీసివేయండి. అందులో ఎవరుంటే వారు పోతారు. అలా అయినా, యిలా అయినా ఒకటే కదా. నేమ్, సర్‌నేమ్‌తో చూడండి. యిప్పుడున్న సిస్టంలో యిన్‌ఫ్లూయెన్స్ వున్నవాడు అటుది యిటు, యిటుది అటు చేయవచ్చు. తిమ్మిని బమ్మి, బమ్మిని తిమ్మి చేయవచ్చు. ఆ రకంగా వాడి పబ్బం గడుస్తుంది. ఈ రకంగా జరగడానికి వీలుంది. ఆల్‌ఫెబెటికల్‌గా వుంటే జరిగేది జరుగుతుంది. మత్స్యకార్మికులు, గొర్రెల పెంపకందార్లు, యస్‌సి, యస్‌టి, మహిళల మీద ప్రేమ, అణగారిన సెక్షన్స్ మీద ప్రేమ ఇక్కడ కూడా చూపించి ఋజువు చేసుకోవలసిన అవసరం వుంది.

శ్రీ పి. బ్రహ్మయ్య: అధ్యక్షా, వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ఏర్పాటు చేసినందువల్ల రైతాంగానికి చాలా ఉపయోగం వుంది. కొన్ని చోట్ల నీటి సంఘాల అధ్యక్షులు ముందుకువచ్చి యిబ్బందులపాలైన సంఘటనలు కూడా వున్నాయి. మా జిల్లాలో వాటర్ యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అక్కడి చెరువుకు చాలా పనులు చేశారు. రు. 80 లక్ష ల రూపాయల మేరకు అప్పులపాలయ్యారు. ఈ విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆయన తనకున్న 8 ఎకరాల పొలం కుదవ పెట్టి యిబ్బందిపడే పరిస్థితి వుంది. ఇప్పుడు ఎలక్షన్స్ అంటున్నారు. ఆయనకు యివ్వవలసిన గవర్నమెంట్ డ్యూస్ వెంటనే యిస్తారా? చాలామంది వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ అధ్యక్షులు బాగుపడ్డారని అనుకుంటున్నారు. మా ఎక్స్‌పీరియన్స్ ప్రకారం ఒకాయన రు. 1 కోటి 20 లక్షల పనులు చేయిస్తే రు. 30 లక్షలు మాత్రమే యిచ్చారు. ఆయన అప్పులపాలయ్యాడు. మేము ఆయన దగ్గరకు వెళ్లడానికి భయపడుతున్నాము. ఆయన చాలా చితికిపోయాడు. ఒంటిమిట్ట చెరువు సప్లయ్ ఛానెల్ చేసి రు. 80 లక్షల వరకు అప్పులపాలయ్యాడు. గవర్నమెంట్ డ్యూస్ చెల్లించనందున శాసనసభ్యులం మొహం చాటేసే పరిస్థితి వుంది. మళ్లీ ఎలక్షన్స్ అన్నప్పుడు, అప్పులు పే చేయవలసిన వారికి పే చేస్తారా? వారికి న్యాయం చేకూరుస్తారా?

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి): అధ్యక్షా, నేను నర్సింహయ్య గారు చెప్పిన పాయింటే చెప్పదలచుకున్నాను. ఎలక్షన్ ద్వారా ఎన్నిక అవుతున్న సభ్యులకు వారు రెండు సంవత్సరాలు వుంటారో, నాలుగు సంవత్సరాలు వుంటారో, ఆరు సంవత్సరాలు వుంటారో తెలియని పరిస్థితి వుంది. ఎన్నికల ప్రక్రియ అనేది రెండు సంవత్సరాలకైనా, నాలుగు సంవత్సరాలకైనా, ఆరు సంవత్సరాలకైనా ఒకే రకంగా చేసుకోవలసి వుంటుంది. చిలకజోస్యం చెప్పినట్లుగా తప్పు చేయకపోయినా 1/3వ వంతు సభ్యులు రెండు సంవత్సరాలకు పోతారు. మరొక 1/3 వంతు సభ్యులు 4 సంవత్సరాలకు పోతారు. ఇది న్యాయబద్ధంగా కనిపించడం లేదు. మెంబర్స్‌కు అన్యాయం జరిగినట్లుగా కనబడుతోంది. ఈ సందర్భంగా కొన్ని విషయాలు మాట్లాడడంలో తప్పు లేదు. ఎన్నికలంటే క్యాంప్స్ పెడతారు. డబ్బు ఖర్చు చేస్తారు. దాని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. అదేవిధంగా మొదటి టు టెరమ్స్‌లో ప్రెసిడెంట్ వుంటారనుకుంటాను. ఆయన రెండవసారి పోటీ చేయడానికి అర్హులా, కాదా అనేది క్లారిటీ లేదు.
Suppose one man is elected for the first time is he entitled to contest for the second and third times also? అందులో క్లారిటీ వుండవలసిన అవసరం వుంది. మీరు మండల్స్‌లో, జిల్లా పరిషత్తులలో ఎం.ఎల్.ఏలను, యంపిలను ఎక్స్ అఫిషియో సభ్యులుగా పెట్టినట్లుగా తెలుస్తోంది. ఇక్కడ మన ప్రభుత్వం వుంది. అడవిలో యింకొక ప్రభుత్వం వుంది. ఇప్పుడు నీటి సంఘాలు, తల్లుల సంఘాలు పాల సంఘాలు, ఇవన్నీ యింకో ప్రభుత్వాలు. ఈ రకంగా ఇన్ని ప్రభుత్వాలు పెట్టుకుంటూ కూర్చుంటే స్థానిక సంస్థల హక్కులు దెబ్బతింటాయి. గ్రామాల సర్పంచులకు, యంపిటిసిలకు ఈ విషయాలలో వున్న అవగాహన నీటి సంఘాల అధ్యక్షులకు వుండకపోవచ్చు . సర్పంచ్‌లను, యంపిటిసిలను ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా పెడితే బాగుంటుంది. వారిని ఎక్స్‌అఫిషియో మెంబర్స్‌గా చేసి బాధ్యులుగా చేయాలి. వారి యిబ్బందులను మొరపెట్టుకునే అవకాశం, రిప్రజెంట్ చేసే అవకాశం కల్పించాలి. లేనట్లయితే ప్రజాస్వామ్య వ్యవస్థను, పంచాయతీరాజ్ వ్యవస్థను కించపరచినట్లు వుంటుంది. మంత్రిగారికి ఒక సూచన చేస్తున్నాను. నీటి సంఘాలు శాసనసభ కంటే, చట్టసభల కంటే గొప్పవి కాదు. వీటికి సంబంధించి కోర్ట్ జూరిస్‌డిక్షన్ లేకుండా చేశారు. కలెక్టర్స్ ఏర్పాటు చేసిన నీటిసంఘాలు సివిల్ సూట్స్ వేయడానికి, కోర్టుకు వెళ్లడానికి వీలు లేకుండా వుంది. ఈ రకంగా కోర్ట్ జురిస్‌డిక్షన్ తీసివేయడం మంచిది కాదు. మనం కోఆపరేటివ్ ఎన్నికల సందర్భంగా , యితర ఎన్నికల

సందర్భంగా కోర్టుకు వెళ్లడం చూస్తున్నాము. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కూడా కోర్ట్‌లో ఛాలెంజ్ చేస్తున్నారు. ఇది అంతకంటే గొప్ప అని నేను అనుకోవడం లేదు. నీటిసంఘాలను ఛాలెంజ్ చేయకుండా వుండవలసిన అవసరం ఏమిటి? అధ్యక్షా, ఈ విషయం గమనించవలసిన అవసరం వుంది. నీటిసంఘాల అధ్యక్షుల క్రింద యింజనీర్స్ పనిచేయాలా? ఇంజనీర్స్ సలహా వీరికి కావాలా, వద్దా? ఇంజనీర్స్ Engineers have become big zero. నాకు తెలిసినంతవరకు ఛీఫ్ ఇంజనీర్స్ కూడా వీరికి భయపడుతున్నారు. ఎంఎల్ఏలకు కొద్దిగా కూడా మర్యాద యివ్వడం లేదు. కారణం వారి చేతిలో డబ్బు వుంటుంది. మైనర్, మీడియం యిరిగేషన్ క్రింద డిపార్ట్‌మెంట్ దగ్గర ఒక్క పైసా డబ్బు లేదు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, ఇంజనీర్స్, అటెండర్స్, డ్రైవర్స్ వీరందరి జీతభత్యాలు, జీప్‌లో వేసే డీజెల్, పెట్రోల్, ఇదంతా క్రిమినల్ వేస్ట్ అవుతోంది. ఒక్క రూపాయి పని కూడా ఎవరూ చేసే పరిస్థితి లేదు. ఆ పరిస్థితుల్లో డిపార్ట్‌మెంట్‌ను ఎబాలిష్ చేసి నీటిసంఘాలకే యివ్వండి. ఎగ్జిక్యూటివ్ యింజనీర్, అసిస్టెంట్ యింజనీర్ , వారి క్రింద పనిచేసే విధంగా చేయండి. యంపిడివోలు యంపిపి క్రిందం పని చేస్తున్నారు. ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిల్లా పరిషత్ చైర్మన్ క్రింద పని చేస్తున్నాడు. నీటి సంఘాలు అంత గొప్పవా? వాటి వల్ల కొంత ఉపయోగం ఉన్నప్పటికీ మన ఇంజనీర్స్ గతి ఏమిటి? పది సంవత్సరాలు చదివి , శాస్త్ర జ్ఞానం సంపాదించి, వారు సైంటిఫిక్‌గా చెప్పగలిగినప్పుడు , వారు తమ తెలివితేటలను ఉపయోగించకుండా నీటిసంఘాల అధ్యక్షులు ఎలా చెబితే అలా చేయవలసి వస్తోంది. వారు ఎటు నీరు పెట్టమంటే అటు నీరు పెట్టాలి. ఇందులో రాజకీయాలకు అవకాశం వుంది. రిజర్వేషన్ సిస్టం దయచేసి ఫాలో చేయండి. మనం పార్లమెంట్‌లో రిజర్వేషన్ సిస్టం ఫాలో చేస్తామని అన్నప్పుడు , ఈ నీటి సంఘాలు అంతకంటే గొప్పవి కానందున, యిందులో కూడా రిజర్వేషన్ విధానం పాటించండి. మీరు ప్రిస్టేజ్‌కి పోవద్దు. మీరు కూడా ఆలోచించండి. ఈ రకంగా చేస్తే ఎమెండ్‌మెంట్‌కు కొంతవరకు అర్థం వుంటుంది. లేనట్లయితే ఇంత చేసి కూడా తలనొప్పి కొనితెచ్చుకున్నట్లుగా వుంటుందని భావిస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సా.5.40

డాక్టర్ యం . తిప్పేస్వామి: అధ్యక్షా, తమద్వారా మంత్రిగారిని కోరుతున్నారు. ప్రతి గౌరవసభ్యుడు నీటి సంఘాలలో రిజర్వేషన్ పాటించాలని, యస్‌సి, యస్‌టిలకు, మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని తెలిపారు. మంత్రిగారు మమ్ములను చూసి నవ్వుతున్నారు. వారి నుండి ఏమి సమాధానం వస్తుందో నాకు తెలియదు. నిన్నగాక మొన్న పంచాయత్ సెక్రటరీస్ అన్నారు. వనసంరక్షణ సమితులు అంటున్నారు. మదర్స్ కమిటీస్, వాటర్ షెడ్స్, కాంట్రాక్ట్ బేసిస్ లెక్చరర్స్, కాంట్రాక్ట్ బేసిస్ డాక్టర్స్, వీటన్నింటిలో యస్‌సి, యస్‌టిలకు చాలా అన్యాయం జరుగుతోంది. ఇందులో కూడా రిజర్వేషన్స్ పాటించాలని గత శాసనసభలో చాలా గట్టిగా అడిగాము. మంత్రులు మొదట స్పందించలేదు. ఇప్పటికీ ' మేము చేస్తాము. పాటిస్తాము' అని ప్రభుత్వం ముందుకు రావడంలేదు. గౌరవ మంత్రివర్యులు తమ శాఖలోనైనా రిజర్వేషన్స్ పాటించాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ యన్. రాజలింగం(చేర్యాల): అధ్యక్షా, ఈ అవకాశం కల్పించిన తమకు నమస్కారాలు. వాటర్ యూజర్స్ అసోసియేషన్ అనే వ్యవస్థను తీసుకురావడం చాలా మంచిది. కానీ పాత ధోరణులు, ఫ్యూడల్ సాంప్రదాయాలకు సంబంధించిన ధోరణులు ప్రభుత్వం తీరులో కనబడుతున్నాయి. ఇందులో రిజర్వేషన్ విధానాన్ని పాటిస్తే బాగుంటుందనేది నా ఆలోచన. మీడియం, మైనర్, మేజర్ యిరిగేషన్‌కు సంబంధించి దళితుడు, వెనుకబడిన వర్గాలకు సంబంధించినవాడు మంత్రులుగా వున్నారు. నీటి సంఘాలకు స్వయం నిర్ణయాధికారం, స్వయం ప్రతిపత్తి వుంది. రిజర్వేషన్ విధానం అమలు చేయడమే కాకుండా గ్రామీణ వ్యవస్థలో వుండేటటువంటి యంపిటిసిలు, సర్పంచ్‌లు, కోఆపరేటివ్ సిస్టంలోని సింగిల్ విండో చైర్మెన్, ఐడి చెరువు వున్న చోట ఫిషర్‌మెన్ సొసైటీల అధ్యక్షులు, వీరందరిని సభ్యులుగా చేస్తే బాగుంటుంది. చెరువులలో నీరు అయిపోయిన తరువాత, చేపలను పట్టుకునే అవకాశాన్ని మత్స్య కార్మికులకు కలిగించాలి. అధ్యక్షా, నా నియోజకవర్గంలోని ఐడి చెరువు తెగిపోయింది. నేను మంత్రిగారైన కె.ఇ. ప్రభాకర్ గారి దృష్టికి కూడా ఈ విషయం తీసుకువచ్చాను. దానికి సంబంధించి రు.15 లక్షలకు ఎస్టిమేషన్ పెట్టారు. దాన్ని 30 శాతం లెస్‌కు ఒక కాంట్రాక్టర్ తీసుకున్నాడు. కానీ రెండు సంవత్సరాలు వర్క్ చేయకుండా

సమయం వృధా చేసి వదలిపెట్టాడు. తిరిగి మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే , తిరిగి ఎస్టిమేషన్ వేయిస్తే రు. 28 లక్షలు అయింది. అక్కడి రైతులు తామే చేసుకుంటామని, ఈ కాంట్రాక్ట్ వ్యవస్థలో కావడం లేదని మంత్రి దగ్గర మొరపెట్టుకున్నా, ఆ రకంగా చేసే అవకాశం లేదని అన్నారు. ఇది రైతులకు సంబంధించిన అంశం కాబట్టి, మధ్య దళారీ వ్యవస్థను తీసివేయడానికి, చెరువు బ్రీచ్ అయినా, రిపెయిర్స్ అయినా, స్ట్రెంగ్తెనింగ్ ఆఫ్ బండ్ అయినా మైనర్ యిరిగేషన్‌కు యివ్వాలి. మా ఏరియాలో కొన్ని మైనర్ యిరిగేషన్ ట్యాంక్స్ వున్నాయి. మాకు మేజర్ యిరిగేషన్ ప్రాజెక్టులు వస్తాయని నేను అనుకోను. ఆ ఆలోచన కూడా లేదు. మధ్యదళారీ వ్యవస్థ లేకుండా నీటిసంఘాలు నాణ్యతగల వర్క్స్ చేసుకునే వీలు కల్పించాలి. డిపార్ట్‌మెంటల్ ఎగ్జిక్యూషన్ ద్వారా ఈ అవకాశం కలిగిస్తే మధ్య దళారీ, కాంట్రాక్ట్ సిస్టం లేకుండా రెంతాంగానికి మేలు కలిగే పరిస్థితి వుంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

(బెల్)

ఇందులో రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి.

SRI P. KISTA REDDY(narayankhed): Sir, many suggestions have come. A number of suggestions have come up on this Bill. All the Members have suggested for wider representation and giving opportunity to elected representatives like Sarpanches, Mandal Presidents and Zilla Parishad Members and ex-officio memb ers in this water users management committees. చాలామంది సభ్యులు యస్‌సి, యస్‌టి, వుమెన్, ఫార్మర్స్‌కు రిజర్వేషన్స్ కావాలని కోరారు. మంత్రిగారు తెచ్చిన బిల్‌లో he has not stated anything about reservations.గత ఐదు సంవత్సరాలుగా పెర్‌ఫార్మెన్స్‌లో వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ అధ్యక్షులుగా పెద్ద పెద్ద భూస్వాములు వుండడం చూశాము. వారు ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బు తినివేశారు. For effective implementation of the syst6em more representation should be given for SCs/STs and women. అధ్యక్షా, తమకు గుర్తుండే వుంటుంది. మంత్రిగారు రు. 15 లక్షలు వసూలు చేసినట్లుగా చెప్పారు. ఇది కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా వుంది. కోట్ల రూపాయల దుర్వినియోగం జరుగుతే రు.15 లక్షలు వసూలు చేశారు. ఒక్కొక్క వాటర్ యూజర్స్ అసోసియేషన్ వారు రు. 50 లక్షలు, రు. 20 లక్షలు, రు. 15 లక్షలు ఆ రకంగా తిని పోయారు. దాని మీద కేసులు పెండింగ్‌లో వున్నాయి. The Government has not taken any steps to recover the amount from the persons misappropriated the amount. అదేవిధంగా ఎంఎల్‌ఏలకు అర్హతలేదు, అవసరం లేదంటున్నారు. కనీసం వారు ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా వుంటే, ప్రజా కమిటీలో కొద్దిగా భయం అనేది వుంటుంది. పార్టీతో సంబంధం లేకుండా ఎవరు ఎంఎల్‌ఏ అయితే వారు ఎక్స్ అఫిషియో మెంబర్‌గా వుంటే కొద్దిగా అజమాయిషీ అనేది వుంటుంది. అదే విధంగా ఛాలెంజ్ చేయడానికి కోర్ట్ జ్యూరిస్‌డిక్షన్ లేదని అంటున్నారు. ఎంత పెద్ద చట్టం తెచ్చినా provision is made to challenge in court of law. కానీ ఈ యాక్ట్‌లో Nobody can challenge the terms of the office of any member. ఇవన్నీ వున్నాయి. ఇందువల్ల చాలా సమస్యలు వస్తాయి. I request the Hon'ble Chair to suggest to the Hon'ble Minister to send this Bill to a select committee for reconsideration and to take into consideration the suggestions given by the Hon'ble Members of this House.

శ్రీ వై.జి. శివరామరెడ్డి(ఉరవకొండ): అధ్యక్షా, వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ పెట్టడం చాలా దురదృష్టకరం . ఇలాంటివి విలేజెస్‌లో పెట్టడం వల్ల ఫ్యాక్షన్స్ పెరుగుతున్నాయి. అధికారులకు బాధ్యతలు లేకుండా ప్రతి విషయంలో వాటర్ యూజర్స్ అసోసియేషన్ వారు అడ్డు తగలడం , ఉన్న డబ్బు పంచుకొని దుర్వినియోగం చేయడం జరుగుతోంది. ఇంతకుమించి ఈ కమిటీలు పెట్టడం వల్ల ఉపయోగం లేదు. అనవసరంగా డబ్బును వృధా చేసేబదులు ఈ కమిటీలనన్నింటిని రద్దు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. సారయ్య(వరంగల్): అధ్యక్షా, గ్రామాలలో రజకవృత్తి చేసుకునే వారిని గురించి ప్రభుత్వం మర్చిపోతున్న విషయం గుర్తు చేస్తున్నాను. మనం నీట్‌గా సభకు వచ్చి కూర్చోడానికి కారణం వారే. వారిని గురించి ప్రభుత్వం మర్చిపోవడం విచారకరం . వారిని కూడా సభ్యులుగా చేస్తే ఎటువంటి యిబ్బంది వుండదని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సా 5.50

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, ప్రస్తుతం మనం చేయబోయే యాక్టులో వున్న ప్రతి ప్రొవిజన్‌ను కూడా హైకోర్టులో ఛాలెంజ్ చేయవచ్చు . కోర్టు పరిధికి బయట ఏదీ లేదు, ఉన్న కూడా Any provision can be challenged in a Court of law. Every provision is subject to scrutiny by the Judiciary. ప్రధానంగా ఒక సూచన వచ్చింది. ఈ ఇరిగేషన్ సిస్టంలో ప్రెసిడెంట్ అప్పర్ రీచెస్‌నుంచి వుంటే, వైస్ ప్రెసిడెంట్ మాత్రం లోయర్ రీచెస్ నుంచి వుండాలని, లేకపోతే ప్రెసిడెంట్ టెయిలెండ్ నుంచి వుంటే, వైస్‌ప్రెసిడెంట్ అప్పర్ రీచెస్ నుంచి వుంటే వాటర్ మేనేజ్‌మెంటుకు బాగా ఉపయోగపడుతుందని సలహా ఇచ్చారు. వాటర్ మేనేజ్‌మెంటుకు ఇది ఉపయోగపడుతుంది కాబట్టి తప్పకుండా ఈ సూచనను మేము రూల్స్‌లో పెట్టుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈరోజు ఇరిగేషన్ సిస్టమ్స్‌లో కేవలం ఫార్మర్స్ గాకుండా ఫిషర్‌మెన్, వాషర్‌మెన్, షీప్ బ్రీడర్స్ అసోసియేన్ల వాళ్లందరినీ కూడా ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌లో కోఆప్ట్ చేసుకోవడానికి ప్రొవిజను వుందని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రెసిడెంట్ స్పెసిఫిక్‌గా ఎన్ని టెర్మ్‌లు ఎన్నిక కావడానికి అవకాశం వుందని సభ్యులు బొమ్మా వెంకటేశ్వర్లుగారు అడిగారు. ప్రెసిడెంటు ఎన్నికలు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. అయితే ఎన్ని టెర్మ్యులకైనా కాంటెస్ట్ చేసే అవకాశం వుంది. ఆరు సంవత్సరాలు టి.సి. మెంబర్‌గా వుండే అవకాశం వున్నపుడు మొదటి, రెండు, మూడు ఈవిధంగా ఎన్ని టెర్మ్యులకైనా సభ్యులు ఎన్నుకునే అవకాశం వుంది. ఆల్ఫాబెట్స్ ఆధారంగా టెర్మ్ డిసైడ్ చేస్తే బాగుంటుందని నోముల నరసింహయ్యగారు చెప్పారు. గాని అది ప్రాక్టికల్‌గా సాధ్యపడదు. కాబట్టి లాట్స్ ద్వారా టెర్మ్ డిసైడ్ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఈ ఎన్నికలను చాలా సులభతరం చేయడం జరిగింది. గౌరవ సభ్యులందరూ రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను ఇందులో అమలు చేయాలని కోరుతున్నారు. ఈ కమిటీలన్నీ కూడా ఫంక్షనల్ కమిటీస్. ఈ కమిటీలన్నీ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మాత్రమే. వీటికి ఏ రకమైన అధికారాలు గాని ఇతరత్రా మనం కల్పించడం లేదు. ఇందులో స్టేక్ హోల్డర్స్ భాగస్వామ్యం వుంటుంది. అందరూ ఇందులో పార్టిసిపేట్ చేసే అవకాశం వుంది. ఈ గ్రూప్స్‌కు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను వర్తింపజేయడం లేదు. ఎస్.సి, ఎస్.టి., బి.సి., మహిళలకు రాజకీయంగా, సామాజికంగా ఏమైనా అవకాశాలు కల్పించాలంటే అవి మేమే కల్పించాం . మేమే రాజకీయంగా అందరికీ ప్రోత్సాహం కల్పించడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ కమిటీలన్నీ కూడా ఫంక్షనల్ కమిటీస్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ కాబట్టి వీటిల్లో ప్రత్యేకంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పెట్టలేకపోతున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కావున దయచేసి ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా గౌరవ సభ్యులందరినీ మీద్వారా కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: The question is:

"That this House disapproves the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Second Amendment) Ordinance, 2002 (A.P. Ordinance No. 10 of 2002) promulgated by the Governor on 21st December, 2002."

(Pause)

The motion was negatived and the Statutory Resolution was lost.

MR. DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2002 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

(ఈ దశలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన శ్రీ జె. రామమోహన్‌రావు, శ్రీ ఎం . మారెప్ప, డాక్టర్ ఎం . తిప్పేస్వామి, అదే విధంగా సిపిఐ-ఎం పార్టీ సభ్యులు శ్రీ సున్నం రాజయ్య తదితరులు  పోడియం వద్దకు వచ్చారు)

శ్రీ జక్కంపూడి రాంమోహన్‌రావు(కడియం): నీటి వినియోగదారుల సంఘాలకు సంబంధించిన కమిటీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను పాటిస్తామని మంత్రిగారిచే చెప్పించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మంత్రిగారు చెప్పారు, మీరు చెప్పేదేమైనా వుంటే వెళ్లి చెప్పండి, కావాలంటే ప్రొటెస్ట్ చేయండి. అమెండ్‌మెంట్ బిల్లులో ఏముంటుందండీ? మంత్రిగారు అంతా చెప్పారు కదా! మీరు ప్రొటెస్ట్ చేస్తామంటే చేయండి. దయచేసి సభాసమయాన్ని వృధా చేయకండి, ఇంకా చాలా బిల్స్ వున్నాయి. మీరు ఏదైనా మాట్లాడదలుచుకుంటే వెళ్లి మాట్లాడండి.

( కాంగ్రెస్‌పార్టీకి చెందిన శ్రీ జె. రామమోహన్‌రావు, శ్రీ ఎం . మారెప్ప, డాక్టర్ ఎం . తిప్పేస్వామి, అదే విధంగా సిపిఐ-ఎం పార్టీ సభ్యులు శ్రీ సున్నం రాజయ్య తదితరులు తమ స్థానాలకు తిరిగి వెళ్లారు)

శ్రీ జె. రామ్మోహన్‌రావు: సార్, ఈ వ్యవస్థను ఏర్పాటు చేసేటపుడు చాలా గొప్పగా చెప్పుకున్నారు. ఇతర రాష్ట్రాల వాళ్లు , ఇతర దేశాల వాళ్లు వచ్చి, సందర్శించి మెచ్చుకున్నారని గొప్పగా చెప్పారు. అప్పుడు ఎంతో గొప్పగా చెప్పిన ఈ వ్యవస్థను ఈరోజు ఎంతో సింపుల్‌గా చెబుతూ, ఇవన్నీ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, ఇందులో ఏమీ లేదనే విధానంతో సభను తప్పుదోవ పట్టిస్తున్నారు మంత్రిగారు. దయచేసి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలయ్యే విధంగా ఆలోచించండి. ఏది చేసినా మేమే చేయాలి, మేమే చేయాలి అని అంటున్నారు కదా, తప్పకుండా మీరే చేయండి, ఆ క్రెడిట్ మీరే తీసుకోండి, ఆ గొప్ప మీకే వస్తుంది కదా! కాబట్టి మంచి మనసుతో, బ్రాడ్ మైండ్‌తో ఆలోచించాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మా హక్కులను ప్రొటెక్ట్ చేయవలసింది మీరే. ఈ బిల్‌కు సంబంధించి మేము డిసప్రూవల్ నోటీసు ఇచ్చాం . బిల్ పాస్ చేసే ముందు ఓటింగు పెట్టండి, ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడానికి మేము సిద్ధంగా వున్నాం . అపోజ్ చేసే హక్కు మాకుంది. మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. స్టేక్ హోల్డర్స్‌కు సంబంధించి, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు సంబంధించి వేరేగా చెబుతున్నారు. ఈ రాష్ట్రంలో వున్న వారు స్టేక్ హోల్డర్స్ కాదా? ఇక్కడ వున్న కొంతమంది పెద్దలు బయట రిజర్వేషన్‌ను అవైల్ చేసుకుని స్టడీస్‌ను కంప్లీట్ చేసుకుని వచ్చిన వాళ్లే . అన్ని చోట్ల రిజర్వేషన్ ఇచ్చినపుడు ఇక్కడ ఎందుకు అమలు చేయరు? It is our right. ఎవరైతే సోషల్‌గా డెప్రైవ్ చేయబడుతున్నారో, అనేక హక్కులకు నోచుకోక నిరాకరించబడుతున్నారో వాళ్లకు రిజర్వేషన్ కావాలి. స్టేక్ హోల్డర్స్‌గా వున్న ఎస్.సి, ఎస్.టి, బి.సి., మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులలో ఎస్.సి, ఎస్.టి, బి.సి., మహిళలకు రిజర్వేషన్ పెట్టలేదా? పెట్టారు కదా, కాబట్టి అదే విధంగా ఇక్కడ కూడా అమలు చేయండి. It is a constitutional obligation. మహాత్ముడు రామారావుగారు వున్నపుడు మండల్ కమిషన్ ఏర్పాటు చేసిన సందర్భంలో బి.సి.లకు కొంతవరకు రిజర్వేషన్ పెట్టారంటే ఒప్పుకుంటాం, అంతే గాని మీరు మాట్లాడినప్పుడెల్లా మేము చేశాం, మేము చేశామంటే ఎవరు ఒప్పుకుంటారు? ఆ వారసత్వాన్ని మీరు వాడుకున్నారు. డ్వాక్రా, సమభావన సంఘాలకు రిజర్వేషన్‌ను అమలు చేశాం, అదే విధంగా వీటికి కూడా పెట్టండి. తప్పులేదు.

అధ్యక్షా, మేము ఓటింగుకు ఇన్‌సిస్ట్ చేస్తున్నాం, బిల్ డిస‌ప్రూవల్‌కు సంబంధించి నోటీసు కూడా ఇచ్చాం . దయచేసి ఓటింగుకు అవకాశం ఇవ్వండి. మేము ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇవ్వండి. వాళ్లను వివరణ ఇవ్వమని చెప్పండి.

డాక్టర్ ఎం . తిప్పేస్వామిః స్పీకర్ సార్, మంత్రిగారు చాలా చక్కగా సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇవి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అవసరంలేదు, అక్కర్లేదని దళిత వర్గాల నుంచి వచ్చిన మంత్రిగారే ఈవిధంగా చెప్పడం భావ్యం కాదు. నీటికి పెద్ద ఎత్తున ఎన్నికలు జరుగుతాయి. ఇందులో తప్పకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలుజేసి తీరాలి, లేకపోతే ఈ వర్గాలకు చాలా అన్యాయం జరుగుతుంది. ఈ మాదిరిగా ప్రభుత్వం తరపున మంత్రిగారు మాట్లాడుతూ రిజర్వేషన్స్ అవసరం లేదని చెప్పడం అన్యాయం . తప్పకుండా ఇందులో రిజర్వేషన్‌ను అమలుజేసి తీరాలని కోరుతున్నాను.
సా.6.00

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, నా నియోజకవర్గంలోని ప్రాజెక్టులకు సంబంధించి ఏర్పడిన నీటి సంఘాల పరిధిలోని రైతులు ఎక్కువుగా గిరిజన రైతులు. అయితే రిజర్వేషన్స్ లేకపోవడం వల్ల పెద్ద పెద్ద మనుష్యులే నీటి సంఘాల అధ్యక్షులుగా ఉండటం వల్ల వాళ్లకు రోజూ నీళ్లు వచ్చే అవకాశమే లేకుండా ఉంది. కాబట్టి తప్పకుండా బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు మీరు ఇందులో రిజర్వేషన్ సదుపాయం కల్పించే అవకాశం కల్పిస్తారా లేదా మంత్రిగారు స్పష్టం చేయాలి .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పాను . ఇది ఏదో 10 మంది, 100 మందికి సంబంధించినది కాదు. 60 లక్షల మంది రైతులకు , కుటుంబాలకు సంబంధించినది. అటువంటి దాంట్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేకపోవడం దురదృష్టకరం . వాస్తవానికి మంత్రిగారికి కూడ రూల్ ఆఫ్ రిజర్వేషన్ చేయాలనే ఉంది. కాబట్టి ఆ విధంగా అమెండ్‌మెంట్స్ తీసుకొని వస్తే బాగుంటుంది . We are demanding for the voting.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యకా, ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్లుఅమలు చేసే విషయంలో, ఎక్కువుగా బెనిఫిట్స్ ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు కల్పించే విషయంలో మేము ఎవరికి తీసిపోలేదు. We are second to none. ఎవరి ద్వారా చెప్పించుకోవలసిన అవసరం మాకు లేదు. ప్రమోషన్ విషయంలో కూడ రిజర్వేషన్ తీసుకొని వచ్చిన ఘనత కూడ తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి హర్షితిరేకం )

ఆ రకంగా లోకల్ బాడీల్లో కూడ బిసిలకు, మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత కూడ తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. కాబట్టి, ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు, మహిళలకు గాని రిజర్వేషన్లు కల్పించవలసిన అవసరం వచ్చినపుడు మేము అందరికంటె ముందు ఉండి ఆ రిజర్వేషన్లు అమలు చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అయితే ఇక్కడ రాజకీయం చేయడానికి, వాళ్ల మీద ప్రేమ ఉన్నట్లుగా మొసలి కన్నీరు కార్చడానికి ప్రయత్నం చేయవద్దు. ఇవి కేవలం ఫంక్షనల్ కమిటీలు. నరసింహయ్యగారు చెప్పారు, డ్వాక్రా గ్రూపుల్లో కూడ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పెట్టారు కదా అని. డ్వాక్రా సంఘాల్లో రిజర్వేషన్లు ఎక్కడ ఉన్నాయో వాళ్లే చెప్పాలి....

శ్రీ నోముల నర్సింహయ్య : గ్రూపులు ....

శ్రీ కడియం శ్రీహరి : గ్రూపుల్లో కూడ రిజర్వేషన్ లేదు. కావాలంటే నా నియోజకవర్గానికి రండి చూపిస్తాను. నా దగ్గర ఉన్న గ్రూపుల్లో అన్ని వర్గాల వాళ్లు ఉన్నారు. ఓ.సి.లు కూడ ఉన్నారు. కాబట్టి ప్రస్తుతం ఈ కమిటీలు ఫంక్షనల్ కమిటీలు

మాత్రమే. సెల్ఫ్ హెల్ప్ కాన్సెప్ట్‌తో ఏర్పాటు చేసుకున్న ఫార్మర్స్ కమిటీలు. కాబట్టి దీనిని రాజకీయం చేయవద్దు అనే ఉద్దేశ్యంతో మనం ఎన్నికల ప్రక్రియను కూడ సింప్లిఫై చేశాం . ఇవి కంటిన్యూస్ బాడీలుగా ఉండేటట్లు చేశాం ఇక్కడ . అంటే ఏ ప్రభుత్వం వచ్చినా ఎన్నికలు వాయిదా వేయకుండా కంటిన్యూస్ బాడీలుగా తయారుచేస్తున్నాం . అంతేకాకుండా show of hands పద్ధతిలో ఒకే రోజు ఎన్నికలు ముగించాలనే ప్రయత్నంతో కూడ ఉన్నాం . ఎన్నికల్లో రాజకీయాల ప్రమేయం తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాం . ఫార్మర్స్ బాడీస్‌ను, ఇరిగేషన్ సిస్టమ్‌ను ఎఫెక్టివ్‌గా మేయిన్ టేయిన్ చేయడానికి , వాటర్ మేనేజ్‌మెంట్ ఎఫెక్టివ్‌గా చేయడానికి , రైతులకు ఎక్కువుగా ఉపయోగపడే విధంగా , టేయిల్ ఎండ్ ప్రాంత రైతులకు కూడ ఉపయోగపడే విధంగా సవరణలు తీసుకొని వచ్చాం . దయచేసి ఈ సవరణలను అర్థం చేసుకొని, ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: The question is :

(శ్రీ నోముల నరసింహయ్య నుండి అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ప్లీజ్ కూర్చోండి. అందరూ మాట్లాడారు. ఓటింగ్ పెట్టాలా ?

శ్రీ నోముల నర్సింహయ్య : పెట్టండి. కాని మంత్రిగారు నా పేరు పెట్టి మాట్లాడారు. కాబట్టి నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : పేరు చెప్పడంలో తప్పు లేదు. అయితే అలిగేషన్స్ చేస్తూ మాట్లాడితేనే అవకాశం ఇవ్వడం జరుగుతుంది. ఇప్పుడు మంత్రిగారు మీ మీద అలిగేషన్స్ చేయలేదు . కాబట్టి కూర్చోండి . ఇట్లా ప్రతి ఒక్కరికి అవకాశం ఇస్తే ఎట్లా ?

MR. DEPUTY SPEAKER : The question is:

" That the A. P. Farmers Management Irrigation Systems Amendment Bill, 2002....."

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : ఏమిటండీ, ఓటింగ్ లేదా, We have asked for voting.

డా.పి. శంకర్‌రావు :అధ్యక్షా, ఓటింగ్ పెట్టండి.

సా.6.10

MR. DEPUTY SPEAKER: The question is:

" That this House disapproves the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Second Amendment) Ordinance, 2002 (A.P. Ordinance No.10 of 2002) promulgated by the Governor on 21st December, 2002. "

(Pause)

The statutory resolution was lost.

MR. DEPUTY SPEAKER: The question is:

" That the Andhra Pradesh Farmers Management of Irrigation Systems Amendment Bill, 2002 be taken into consideration. "

(Dr.P.Shankar Rao: Pressed for division and The House divided thus:)

| | |
|---|---|
| **Ayes** | **-- 96** |
| **Noes** | **-- 26** |
| **Neutrals** | **-- Nil** |

The motion was adopted and the Bill was considered.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మనం ఎలక్ట్రానిక్ యుగంలోకి వచ్చాం. మన ముందు ఎలక్ట్రానిక్ బోర్డులు, స్విచ్చిలూ ఉన్నాయి. కౌంటింగ్‌కు ఈ ప్రాబ్లెం లేకుండా వాటిని యూజ్ చేస్తే బాగుంటుంది. వీటిని ఇప్పటికైనా రెక్టిఫై చేస్తే బాగుంటుంది.

Clause - 4

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move:

" That delete proviso to sub clause 5 of Clause 4. "

MR. DEPUTY SPEAKER: Amendment moved. The question is:

" That delete proviso to sub clause 5 of Clause 4. "

(Pause)

The amendment was lost.

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move:

" That delete proviso to sub clause 6 of Clause 4. "

MR. DEPUTY SPEAKER: Amendment moved. The question is:

" That delete proviso to sub clause 6 of Clause 4. "

(Pause)

The amendment was lost.

MR. DEPUTY SPEAKER: The question is:

" That Clause 4 do stand part of the Bill. "

(Pause)

The motion was carried and the Clause 4 was added to the Bill.

**Clause - 5**

MR. DEPUTY SPEAKER: The question is:

" That Clause 5 do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and the Clause 5 was added to the Bill.

**Clause - 6**

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move:

" That delete proviso to sub clause 2 of Clause 6. "

MR. DEPUTY SPEAKER: Amendment moved. The question is:

" That delete proviso to sub clause 2 of Clause 6. "

(Pause)

The amendment was lost.

MR. DEPUTY SPEAKER: The question is:

" That the Clause 6 do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and the Clause 6 was added to the Bill.

**Clause - 7**

MR. DEPUTY SPEAKER: The question is:

" That the Clause 7 do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and the Clause 7 was added to the Bill.

**Clause - 8**

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move:

" That delete proviso to sub clause 2 of Clause 8. "

MR. DEPUTY SPEAKER: Amendment moved. The question is:

" That delete proviso to sub clause 2 of Clause 8. "

(Pause)

The amendment was lost.

MR. DEPUTY SPEAKER: The question is:

" That Clause 8 do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and the Clause 8 was added to the Bill.

**Clause 9 - 17**

MR. DEPUTY SPEAKER: The question is:

" That the Clauses 9-17 do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and the Clauses 9-17 were added to the Bill.

**Clause - 18**

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move:

" That in sub clause 1 of Clause 18 for ' with specific functions as prescribed to every farmers organization for the purpose of this Act' substitute ' with specific functions as decided by the concerned Water Users Association conforming to the purpose of this Act'. "

MR. DEPUTY SPEAKER: Amendment moved. The question is:

" That in sub clause 1 of Clause 18 for ' with specific functions as prescribed to every farmers organization for the purpose of this Act' substitute ' with specific functions as decided by the concerned Water Users Association conforming to the purpose of this Act'. "

(Pause)

The amendment was lost.

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move:

" That delete sub clauses (2) and (3) of Clause 18. "

MR. DEPUTY SPEAKER: Amendment moved. The question is:

" That delete sub clauses (2) and (3) of Clause 18. "

(Pause)

The amendment was lost.

MR. DEPUTY SPEAKER: The question is:

సా.6.20

" That Clause 18 do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and Clause 18 was added to the Bill.

**Clause 18 - 20**

MR. DEPUTY SPEAKER: The question is:

" That Clauses 19-26 do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and the Clauses 19-26 were added to the Bill.

**Clause - 27**

SRI KADIUM SRIHARI: Sir, I beg to move:

" That in sub clause (1) of Clause 27 for '2002' substitute '2003'. "

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

" That in sub clause (1) of Clause 27 for '2002' substitute '2003'. "

(Pause)

The motion was adopted and the amendment was carried.

SRI KADIUM SRIHARI: Sir, I beg to move:

" That in sub clause (3) of Clause 27 for '2002' substitute '2003'. "

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

" That in sub clause (3) of Clause 27 for '2002' substitute '2003'. "

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER: The question is:

" That the Clause 27 as amended do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and the Clause 27 as amended was added to the Bill.

**Clause - 28**

SRI KADIUM SRIHARI: Sir, I beg to move:

" That for Clause 28 substitute the following: -

' Repeal of Ordinance 10 of 2002.

28. The Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Second Amendment) Ordinance, 2002 is hereby repealed.' "

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

" That for Clause 28 substitute the following: -

' Repeal of Ordinance 10 of 2002.

28. The Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Second Amendment) Ordinance, 2002 is hereby repealed.' "

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER: The question is:

" That the Clause 28 as amended do stand part of the Bill. "

(Pause)

The motion was carried and the Clause 28 as amended was added to the Bill.

**Clause - 1**

SRI KADIUM SRIHARI: Sir, I beg to move:

" That in sub clause (1) of Clause 1 for '2002' substitute '2003'. "

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

" That in sub clause (1) of Clause 1 for '2002' substitute '2003'. "

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER: The question is:

" That the Clause 1 as amended do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and the Clause 1 as amended was added to the Bill.

**ENACTING FORMULA**

SRI Kdium SRIHARI: Sir, I beg to move:

" That in the Enacting Formula for 'Fifty third year' substitute 'Fifty fourth year'. "

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

" That in the Enacting Formula for 'Fifty third year' substitute 'Fifty fourth year'. "

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER: The question is:

" That the Enacting Formula as amended do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and the Enacting Formula as amended was added to the Bill.

## LONG TITLE

MR. DEPUTY SPEAKER: The question is:

" That the Long Title do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and the Long Title was added to the Bill.

SRI KADIUM SRIHARI: Sir, I beg to move:

" That the Andhra Pradesh Farmers Management of Irrigation Systems Amendment Bill, 2002 be passed. "

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is :

" That the Andhra Pradesh Farmers Management of Irrigation Systems Amendment Bill, 2002 be passed. "

(Pause)

The motion was adopted and the Bill was passed.

## చట్టబద్ధ తీర్మానము

## 2. 2003, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) ఆర్డినెన్సును (ఆర్డినెన్సు నెం.2/2003 )వ్యతిరేకిస్తూ

SRI BOMMA VENKATESHWAR: Sir, I beg to move:

" That this House disapproves the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Ordinance, 2003 (A.P. Ordinance No.2 of 2003) promulgated by the Governor on 23rd January, 2003. "

MR. DEPUTY SPEAKER: Statutory Resolution moved.

## ప్రభుత్వ బిల్లులు

## 2. 2003, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) బిల్లు

## (ఎల్.ఎ.బిల్లు నెం.2/2003 ) (ఆమోదించబడినది)

SRI M. DAMODHAR REDDY: Sir, I beg to move:

" That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2003 be taken into consideration. "

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, discussion on the Statutory Resolution and consideration of the Bill.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : సేలియెంట్ ఫీచర్స్ చెప్పమనండి . ఇది ఏమి బిల్లు ? బిల్ మూవ్ చేసేప్పుడు ఎందుకు మూవ్ చేస్తున్నా రు అనే దాని గురించి కొంత చెప్పాలికదా ?

శ్రీ ఎం. దామోదర్ రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లు సవరణలకు సంబంధించి మూడు ప్రధాన అంశాలు ఉన్నాయి . ప్రధానంగా ఇప్పటివరకు సిక్స్ సీటర్స్ వాహనాల లైఫ్ ట్యాక్స్ పేమెంట్ 7 శాతం చెల్లించాలి . గతంలో ఉన్న శ్లాబ్ పద్ధతిని తీసివేసి 7 నుండి 9 శాతం వరకు దీనిని రివైజ్ చేశాము . ఓమ్ని బస్సులు డ్రైవర్‌తో సహా 6 సీట్లు ఉన్నాయి . దీనికి ఉన్న క్వార్టర్లీ ట్యాక్స్ స్లాబ్ పద్ధతిని 7 శాతం నుండి 9 శాతానికి తేవడం జరిగింది . ఇతర రాష్ట్రాలలో తక్కువ ట్యాక్స్ ఉంటే వాహనాలు అక్కడ కొనుగోలు చేసి మన రాష్ట్రంలో లైఫ్ ట్యాక్స్ చెల్లించే విధానం తక్కువ ఉంది కాబట్టి లైఫ్ ట్యాక్స్‌ను రివైజ్ చేసి దీనిని కూడా 9 శాతం వరకు పెంచడం జరిగింది . 10, 13 సంవత్సరాల పాత వాహనాలను బయట రాష్ట్రాల నుండి కొనుగోలు చేసి తెస్తున్నారు కనుక వాటిపై 1 శాతం పన్ను వసూలు చేసే అవకాశం ఇందులో ఉందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ : అధ్యక్షా, ఈ బిల్లు ఇంత తొందరపడి ఎందుకు పెడుతున్నారో అర్థం కావడంలేదు . ఆర్డినెన్స్ 21 . 1 . 2003 నాడు తెచ్చారు . బిల్ ఫిబ్రవరి 20, 2003 అంటె ఒక నెల గ్యాప్‌లో , ఇక్కడ అసెంబ్లీ సెషన్ నడుస్తుందని తెలుసు . దీనికి రెట్రాస్పెక్టివ్ జనవరి, 24 నుండి ఇచ్చారు . ఇంతలో దేశం మునిగిపోయే పరిస్థితి లేదు . ఆర్డినెన్స్ విధానం గవర్నమెంట్‌కు మంచిది కాదు . ఈ ఆర్డినెన్స్ ద్వారా తెచ్చి బిల్ ఇంట్రడ్యూస్ చేసే పద్ధతి మంచిది కాదని మీ ద్వారా మంత్రిగారికి సూచిస్తున్నాను . ఇక్కడ ఎమెండ్‌మెంట్ రెండులో " in the second proviso, for the words 'except omni buses and chasis of motor vehicles', the expression 'and omni buses with a seating capacity of (8) eight persons in all but not exceeding (10) ten persons in all and their chasis', shall be substituted**.** అధ్యక్షా, మీద్వారా నేను చెప్పదలచుకుంది ఏమిటంటే, ఈ రోజు కొత్త వెహికల్స్ చాలా వచ్చాయి . ఫ్రీ మార్కెట్ ఉంది . ఇంటర్నేషనల్ మార్కెట్‌లో క్వాలీస్, స్యుమో, బొలెరో వంటి వాహనాల కెపాసిటి 9 కంటే ఎక్కువ 12కు తక్కువగా ఉంది . సెవెన్ సీటర్లు డిజిల్ ఆటోలు కూడా వున్నాయి . వీటినుండి లాభం పొందాలని తప్ప వేరొక ఆలోచన కాదు . ఇది హె వీ వెహికల్స్‌కు అప్లయి కాదు . ఇందులో 90 శాతం పర్సనల్ యూజ్‌కు వాడుతున్నాము . ఉదాహరణకు మన శాసనసభ్యులనే తీసుకుంటే నియోజకవర్గాలలో ఇంటీరియర్ ప్రాంతాలకు పోవాలంటే ఇవి తప్ప వేరే మార్గం లేదు . సెక్యూరిటీ వాళ్లు నలుగురు, డ్రైవర్, ఇంకొక కార్యకర్తను కూర్చోబెట్టుకునే అవకాశం లేదు . ఉద్దేశ్యపూర్వకంగా నష్టపెట్టాలని లగ్జరీ వెహికల్స్ తగ్గించాలని తప్ప

ఇంకొక విషయం ఇక్కడ ఉన్న రోడ్ కండిషన్ ఇంటీరియర్‌లో ఉండదు . దీనివలన రు 41 . 71 కోట్లు అదనంగా ఆదాయం వస్తుందని అన్నారు . మీకు ఎడిషనల్ ఇన్‌కం వస్తే సంతోషం . అయితే అదే రు 41 కోట్ల 71 లక్షల అదనపు భారాన్ని ప్రజలమీద వేస్తున్నారు అనే విషయం మర్చిపోవద్దు . ఈ మధ్యకాలంలో డిజిల్, పెట్రోలు ధర ఏవిధంగా పెరిగిందో మీకు తెలియంది కాదు . అక్కడక్కడ కొన్ని హైవేలు డెవలప్ అవుతున్నాయి . ఇంటీరియర్ రోడ్ల కండిషన్ బాగాలేదు . వీటికి ఎడిషనల్ ఫెసిలిటీస్ ఏమి ఇస్తున్నారో చెప్పడంలేదు . ఈ టేబుల్ చూడండి .

సా. 6.30

" second proviso to sub section (2) of Section 3, -- ఇందులో ఏమంటారంటే, particularly the motor vehicles including tricycles, motor cycles, cycles, with or without attachment, the aurickshaws " -- ఆటో రిక్షాస్ కాని, టు వీలర్స్ కాని, ట్రై సైకిల్స్ కాని, ధనవంతుడు ఎప్పుడూ వాడడు. ప్రైవేటు వ్యక్తులు వాడతారు, కిరాయికి తీసుకున్న వెహికిల్స్‌ను కాని, లేక లోన్స్ తీసుకుని కొనుక్కున్న వెహికిల్స్‌ను టాక్సీ పద్ధతిలో కాని వాడతారు. మీరు వాడి మీద టాక్స్ పెంచితే, అది వాడు కట్టడు, ఇన్ టర్న్ కస్టమర్స్ మీద వేసేస్తాడు. మొన్న ఈ మధ్యనే 7 సీటర్లు హైవేస్ మీద తిరగడాన్ని బ్యాన్ చేస్తామని ఆర్డర్స్ ఇచ్చారు.

మన రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు. బ్యాంకుల నుంచో, ఇతర ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచో లోన్స్ తీసుకుని ఆటో కొనుక్కుని నడుపుకుందామంటే, రీ–పేమెంట్ చేయాలంటే వారికి చాలా భారమవుతుంది. మీకు అధిక మొత్తంలో టాక్స్ పే చేసి, హైవేస్ మీద వాటిని బ్యాన్ చేయడం వల్ల ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడం సాధ్యం కాదు, ఆ పరిస్థితులల్లో భార్యా పిల్లలను పోషించుకోవడం కూడా సాధ్యమయ్యే పని కాదు. " invalid carriages, motor cars, jeeps and other non-transport vehicles not exceeding 2286 kgs. " అంటే, ఇంతకు ముందు నేను చెప్పిన క్వాలీస్ కాని, సుమోలు కాని, ఇవన్నీ అబవ్ 9 సీట్స్ క్యాటగిరీ క్రిందకు వస్తాయి. మనం ఒక బస్సో, ట్రక్కో కొనుక్కుంటే ఎంతంటే అంత వస్తుంది.

9% చొప్పున లెక్క వేసుకుంటే, రు.63,000 వస్తుంది. అంటే, దానికి ఎక్స్‌ట్రా ఫిటింగ్స్ చేస్తే ఎంత ఖర్చు వస్తుందో, అంత ఖర్చు వస్తుంది. మనం రు.6.5 లక్షలు పెట్టి ఒక వెహికిల్ కొనుక్కుంటే దానిమీద 9% చొప్పున లెక్క వేసుకుంటే రు.63000 టాక్స్ కట్టాల్సి వస్తుంది. ఇది ఏ విధంగానూ సమంజసంగా లేదు. వెహికిల్ కాస్ట్ పెరిగితే ఇంతకు ముందున్న 7% చొప్పున చూసుకున్నా కూడా మీకు ఇన్‌కమ్ పెరుగుతుంది. అటువంటిది ఇప్పుడు 7% నుంచి 9%కు పెంచడం వల్ల, అటు వెహికిల్ కాస్ట్ పెరిగి, ఎక్సైజ్ డ్యూటీ పెరిగి, మీరు నిన్ననే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారు కనుక ఏ రకంగా చూసినా కొనుగోలుదారుడిపై విపరీతమైన భారాన్ని మోపుతున్నారు. మీరు అడిషనల్ ఫెసిలిటీస్ ఇవ్వకుండా ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకు రావడం సమంజసంగా లేదు.

అట్లాగే, ఫస్ట్ ఇయర్ కట్టే టాక్స్‌కూ, సెకండ్ ఇయర్ కట్టే టాక్స్‌కూ మధ్య తేడా కేవలం రు.273 మాత్రమే. మొదటి సంవత్సరం రు.3,385 వుంటే, రెండో సంవత్సరం రు.3,112 వుంది. ఒక సంవత్సరం వెహికిల్‌ను వాడినట్లయితే, దాని వేర్ అండ్ టేర్ కాని, బుక్ వాల్యూ కాని 1/4 వంతు డిప్రీసియేషన్ వస్తుంది. Not even 1/10 of tax is reduced. కార్పొరేట్ ఆఫీసెస్ కాని, కంపెనీస్ కాని, గవర్నమెంట్ కానీ వాడే వెహికిల్స్‌కు 5 సంవత్సరాలు అయిన తరువాత దాని బుక్ వాల్యూ జీరో వుంటుంది. అటువంటి పరిస్థితులలో మీరు టాక్సెస్ పెంచడాన్ని చాలా అన్యాయంగా నేను భావిస్తున్నాను. అందుచేత మంత్రిగారు దీనిని గురించి పునరాలోచించాలి. ఎందుకంటే అబవ్ 8 సీట్స్, బిలో 10 సీట్స్ అన్నది కేవలం పర్సనల్ యూజ్‌కు వాడే వారిమీదనే పెట్టడం జరిగింది. అట్లాగే బ్రతుకు తెరువుకోసం వాడే వారి మీదనే భారాన్ని మోపడం జరిగింది. కాబట్టి దీనిని విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది, ఇంతకు ముందున్న 7% పెడితే బాగుంటుంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, టాక్స్ విషయంలో 'వాట్' అనేది వస్తుంది. 'వాట్' వచ్చిన తరువాత దేశం మొతం ఒకటే రేటు వుంటుందని మనం చెబుతున్నాము. అది కమర్షియల్ టాక్సెస్‌కు సంబంధించింది. ఇదేమో మోటార్ వెహికిల్స్ టాక్స్. దీనిని కూడా యూనిఫామ్‌గా చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా ? ఎందుకంటే మన ప్రక్కన వున్న యానాం వంటి ప్రదేశాల నుంచి వెహికిల్స్ కొనుక్కుని ఇక్కడకు రావడం వల్ల ప్రభుత్వానికి నష్టం వస్తోందని చెప్పారు. అదే రకంగా 31 డిసెంబర్ నాడు అక్కడ వెహికిల్ కొనుక్కుని ఇక్కడకు వచ్చినట్లయితే, ఒక సంవత్సరం ఎగ్జెంప్ట్ చేస్తారా అనేది కూడా మంత్రిగారు క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

అట్లాగే గవర్నమెంట్ ఈ మధ్య కొన్ని ఆర్డర్స్ ఇచ్చింది. 15 సంవత్సరాలకు పైబడి వున్న వెహికిల్స్‌ను కండెమ్ చేయాలని. టాక్సీస్‌గా నడిపే వెహికిల్స్‌ను డీలక్స్ క్రింద కన్వర్ట్ చేయాలి, కొత్త కార్లు పెట్టాలి, పాతవాటిని తీసివేయాలి, కొత్త కార్లలో వుండే డ్రైవర్లకు ఇంగ్లీష్ వచ్చి వుండాలి, వారికి మినరల్ వాటర్ ఇవ్వాలి, ఇంగ్లీష్ పేపర్ ఇవ్వాలి అనేటటువంటి రెస్ట్రిక్షన్స్ పెట్టారు. ఇన్ని రెస్ట్రిక్షన్స్ పెట్టడం వల్ల మన దగ్గర ట్రాన్స్‌పోర్ట్ బిజినెస్ తగ్గిపోతుంది కాని పెరగదు. ఒక వైపున గవర్నమెంట్ ఆదాయం పెంచి, ఎంప్లాయమెంట్ పెంచాలని ఆలోచన చేస్తూ, రెండో వైపున మనకై మనమే రెస్ట్రిక్షన్స్ పెట్టడంవల్ల ఏ రకంగా ఆదాయం పెరుగుతుంది ? అట్లాగే సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్‌లో వుండే వారు ఈ రెస్ట్రిక్షన్స్ పెట్టడం వల్ల చాలా నష్టపోతారు కాబట్టి దాని గురించి ఏమి చేస్తారు అనేది మంత్రిగారు చెప్పాలి.

అదే విధంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వెహికిల్స్ విషయంలో 11 సంవత్సరాలు దాటిన వాటికి 1% టాక్స్ వేస్తామని చెప్పారు. 15 సంవత్సరాలు నిండిన వెహికిల్స్‌ను కండెమ్ చేయాలని చెబుతూనే, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ఓల్డ్ వెహికిల్స్‌ను అలా చేయవలసిన అవసరం ఏముంది ? అందులో 1% టాక్స్ వేస్తూ వాటిని ఎందుకు ఎంకరేజ్ చేస్తున్నారు ?

అదే రకంగా మన దగ్గర ప్రతి సంవత్సరమూ వెహికిల్స్ పెరుగుతున్నాయి. ఆ వెహికిల్స్ రేట్లు కూడా పెరుగుతున్నాయి. దాని ప్రకారం ప్రతి సంవత్సరం మనకు ఇన్‌కమ్ కూడా పెరుగుతూనే వుంది. అటువంటి పరిస్థితులలో ఇప్పుడున్న 7% టాక్స్‌ను 9% కు పెంచవలసిన అవసరం ఏముంది ? దాని గురించి కూడా వివరించాలని కోరుతున్నాను.

అదే రకంగా చేసిస్ విషయంలో మనం ఒక రేటు వేస్తున్నాము, బాడీ మీద ఒక రేటు వేస్తున్నాము. చేసిస్ తీసుకొచ్చి బాడీ బిల్డప్ చేసిన తరువాత మన దగ్గర చేసిస్ కొన్న దాని మీద టాక్స్ వేస్తున్నాము. బాడీ తయారు చేయడానికి మిగతా రాష్ట్రాల నుంచి ఇక్కడకు చేసిస్ తీసుకు వచ్చినపుడు బాడీకి, చేసిస్‌కూ కలిపి టాక్స్ వేస్తారా లేకపోతే ఒరిజినల్‌గా చేసిస్ మీదనే టాక్స్ వేస్తారా అనేది చెప్పాలి.

అదే రకంగా పర్సనల్ యూజ్ అనే దాని విషయం చూసినట్లయితే, పర్సనల్ యూజ్, టాక్సీ పర్పస్ అని రెండు రకాలుగా వున్నాయి. పర్సనల్ యూజ్ విషయానికి వస్తే, కుటుంబ సభ్యుల కోసం కొనుక్కొని, అందులో రెండు సీట్లు ఎక్కువ పెట్టుకుంటే దానిని ఛాలెంజ్ చేసే పరిస్థితి వుంది. పర్సనల్ యూజ్‌కు ఒక సెపరేట్ నెంబర్ ప్లేట్ వుంది, టాక్సీ యూజ్‌కు ఒక సెపరేట్ నెంబర్ ప్లేట్ వుంది. ఇప్పుడు ఈ అమెండ్‌మెంట్ వల్ల పర్సనల్ యూజ్‌లో వుండే వెహికిల్స్‌లో సీట్లను ఎక్కువ తక్కువ చేసుకొనే సందర్భంలో డిపార్ట్‌మెంట్ నుంచి హరాస్ చేసే అవకాశం వుంది. దానిని కన్సిడర్ చేసి ప్రభుత్వం ఏమైనా పునరాలోచన చేస్తుందా?

ఇన్సూరెన్స్ గురించి చూసినట్లయితే, ఇంతకు ముందు ప్రతి సంవత్సరం ఈ టాక్స్ కట్టేటపుడే తర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ వసూలు చేసేవారు. ఈ రోజు లైఫ్ టాక్స్ కట్టడంవల్ల తర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రు.20, 30, కట్టవలసి వున్నందువల్ల 80 శాతం వెహికిల్స్ వారు కట్టడం లేదు. తర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ కట్టకపోవడం వల్ల యాక్సిడెంట్స్ జరిగితే నష్టం వచ్చేది కట్టని వాడికి కాదు, రోడ్డు మీద చచ్చిన వాడికి. చనిపోయిన కుటుంబానికి ఏ రకమైన బెనిఫిట్స్ రావడం లేదు. ఎందుకంటే తర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ కట్టలేదనే నెపంతో వారు బెనిఫిట్స్ ఇవ్వడం లేదు. ఈ లైఫ్ టాక్స్ వల్ల రెగ్యులర్‌గా తర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టడానికి అవకాశం లేకుండా పోతోంది. ఇంతకు ముందు ఎవ్విరి ఇయర్ టాక్స్ కట్టేటపుడే తర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను కట్టించుకునే వారు, ఇప్పుడు మళ్లీ ప్రీమియంను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సా.6.40

అదే విధంగా ప్రైవేట్ కాలేజీలు, ఇన్స్‌ట్యూషన్స్‌కి ఆ మధ్యన ఈ ట్యాక్స్ పేరుతో సీటుకి ఇంతఅని వేశారు. గొడవ చేసిన తరువాత తగ్గించారు. ఎంత తగ్గించినా, తగ్గించినది ఇంకా ఎక్కువే ఉందని అవతల చెబుతున్నారు. ఇన్స్‌ట్యూషన్స్ కొరకు, చిన్న పిల్లల కోసం ఆ ఇన్స్టూషన్స్‌వారు వారి కన్వేయన్స్ కోసం పెడుతున్నారు. వాటి మీద అబ్‌నార్మల్‌గా తగ్గించారు. దానిని ఎంకరేజ్ చేసి మనం ఈ రోజు పబ్లిక్ కన్వేయన్స్ ఆర్‌టిసి నుండి సబ్సిడి ఇస్తున్నామో, అంతకన్నా వారికే వారు చేసుకుంటున్నప్పుడు మనం ఎంకరేజ్ చేయాలి. ప్రైవేట్‌వైపు ఎంకరేజ్ చేయాలని చెబుతూ, తిరిగి మళ్లీ ఆర్.టి.సి. మీద ఆధారపడేటట్లుగా చేయడం సరయినది కాదు. ప్రైవేట్ ఎడ్యుకేషనల్ ఇన్స్‌ట్యూషన్స్ ఏమయితే ఉన్నాయో, వారి బస్సుల మీద తగ్గించవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఇంతకుముందు చెప్పినట్లు స్పెసిఫిక్‌గా గత రెండు, మూడు సంవత్సరాలలో ప్రతి సంవత్సరమూ ఈ వాహనాలు పెరుగుతూ ఉన్నాయి. అదే విధంగా పెరిగిన వాహనాల రేట్ ఎన్‌హ్యాన్స్‌మెంట్ ఎంతవుతుంది. దాని వల్ల ప్రభుత్వానికి అదనంగా ఎంత ట్యాక్స్ వస్తుంది. ఇంత ట్యాక్స్ వచ్చిన తరువాత ఈ రోజు రు.45 కోట్లు, రు.50 కోట్లు దీని కోసం పెంచి వారికి ఇబ్బంది పెట్టవలసిన అవసరం ఏముందని అడుగుతున్నాను. కాబట్టి ఈ విషయాలకు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: బిల్లు ఉద్దేశ్యం మంత్రిగారు ప్రవేశపెట్టిన ఆలోచనతో మంచిదని చెబుతున్నప్పటికీ 7 శాతం నుండి 9 శాతం కలెక్ట్ చేస్తున్న పద్ధతి చెప్పకుండానే చెబుతోంది. 7 నుండి 9 శాతం వసూలు చేయడం అంటే, ఏదో పద్ధతిలో భారం వేయడమే. దీని ఉద్దేశ్యం చూస్తే, సొంత వాహనాలకు మూడు నెలలకొకసారి రు.189 కట్టవలసి ఉంటుంది. నేను మాటిమాటికి ఆఫీసు చుట్టూ తిరగవలసి వచ్చిందంటే, నాలాంటి వాడు సొంత వాహనం అవసరం ఉందని లేఖలు వ్రాసినా తగ్గిస్తారా లేదా అంటే సమాధానం లేదు. చాలా కాలం క్రితం వ్రాసాను. వీరు రెవెన్యూ పెంచుకోవడానికి కసబడుతున్నారు. ట్యాక్స్‌లు వేస్తూనే, ఇటు వాహనాలను రెగ్యులరైజ్ చేయవలసిన మోటారు వెహికల్‌కి సంబంధించిన అధికారి మీద ఉందా, లేదా. ఒకవేళ ఉంటే, వాటిని రెగ్యులరైజ్ చేయాలి. పొగ ఎక్కువ వదిలేది ప్రభుత్వ వాహనాలే. దానికి మాత్రం ఏమీ లేదు. బారా ఖూన్ మాఫ్, ఈ విషయం నాకన్నా తమరికి బాగా తెలుసు. రాజుగారు కొంత మందికి బిరుదులిచ్చి బారా ఖూన్ మాఫ్ అనేట్లు ఇది ఉంది. పడకుండా ఏమి చేసినా ఏమీ లేదు. మన వాహనాలు పొగ వదిలేసినా మనం చూడము. ఇతరులకు మాత్రం చెబుతున్నాము. దీని సంగతి తేల్చవలసిందే. అర్థం కావడం లేదు.

ఇంకొక విషయం ప్రతి మూడు మాసాలకు రు.189 అన్నారు. ఎప్పటికప్పుడు అయితే ఇంట్రస్ట్ పెడదు. లైఫ్ ట్యాక్స్ కడుతున్నాము కాబట్టి ఒకసారి లమ్‌సమ్‌గా అమౌంట్ వస్తుంది. కాబట్టి ఏమయినా తగ్గించడానికి ఉందాఅని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఒకోసారి ప్రభుత్వం బాండ్స్ తీసుకుంటోంది. దాని మీద అనేక రకాల బెనిఫిట్స్ వస్తాయి. లైఫ్

ట్యాక్స్ వేస్తున్నారు. మంచిదే. కట్టేవారు కడుతున్నారు. ప్రయోజనం ఉంటోంది. దానికి రావలసిన ప్రయోజనం ఇండివిడ్యుల్స్‌కి ఇవ్వాలి కదా. దాని విషయంలో ఆలోచన లేకుండా పోతోంది. సేవాభావంతో పని చేస్తున్న ఎడ్యుకేషనల్ ఇన్స్‌ట్యూషన్స్ ఉన్నాయి. ప్రజాప్రతినిధులు సర్వీస్ చేయడం కోసం ఉన్నారు. అదొక భాగము.

ప్రభుత్వం వారు అన్నింటికి, దేనికయినా కూడా ఇష్టం వచ్చినట్లు ఒక గీత గీసి అదేఅని చెప్పే పరిస్థితి బాగా లేదు. ఈ విషయం ఆలోచించాలి. తమ ద్వారా ప్రాక్టికల్ ఇబ్బందిని మనవిచేసేదేమంటే, ఈనాడు ప్రభుత్వం ఏ విధంగా రాబడుతోందంటే, ఆర్.టి.సి బస్సులు అడ్డగోలుగా వేసాము. ప్రైవేట్ బస్సులకు తక్కువ ఇచ్చాము. ఇప్పటికి వారు నెత్తి, నోరు కొట్టుకొని మా లాంటి వారు జైలుకి పోయినా కూడా పరిస్థితి ఏమంటే, ప్రైవేట్ బస్సులవారు ఎంజాయ్ చేస్తున్నారు. వారు ఎక్కువ సంపాదిస్తున్నారు. కాని మన ఆర్.టి.సి లోబడిపోతోంది. దాని డబ్బు మొత్తం మనం రాబడుతున్నాము. అదే పద్ధతిలో ఈ ఆటో డ్రైవర్ మనోవేదనను చెప్పడానికి వీలు లేదు. ప్రత్యేకించి మూడు మాసాలకు ఒకసారి రెన్యువల్ జతచేసుకోమంటారు. మూడు మాసాలకు ఒకసారి వీడి మీద పెనాల్టి. నేను మా ఆర్.టి.వో. తో ఫోన్‌లో ఏమన్నానంటే, నువ్వు వేసిన పెనాల్టికన్నా వాడి బండి రేటు తక్కువ ఉంది,దానిని కొని ఏదయినా వచ్చేటట్లయితే అతనికి ఇవ్వు, లేకుంటే పెనాల్టీ క్రింద పట్టుకోమని చెప్పాను. వేయడానికి కూడా ఉండాలి. ఆటో డ్రైవర్‌కి సంబంధించింది. ఓనర్ అయినా కూడా అప్పు తెచ్చిన డబ్బులు కూడా పోతున్నాయి. ప్రతి 6 నెలలకు ఒకసారి జుర్మానా వేస్తున్నారు. అది ఎలా కరెక్ట్? దీనికి సంబంధించి సమాధానం లేదు. మనం అక్రమ పెనాల్టీ వేసి ప్రభుత్వ ఖజానాకి జమచేస్తున్నాము. అంతకన్నా నీచమయిన పని ఇంకొకటి లేదు.

ఈవిషయాన్ని గమనించమని ఎన్నోసార్లు చెప్పాను. ఇటు వైపు నుండి అన్నీ కూడా పాజిటివ్‌గా ఉండవు, నెగెటివ్‌గా ఉంటాయని అంటే మన దగ్గర వందలాది నిరుద్యోగులు ఉన్నారంటే అందుకు తగిన ఆలోచన ప్రభుత్వానికి రావడం లేదు. ఇప్పుడయినా ఆలోచించమనండి. చివరకు చెప్పేదేమంటే, సంతకాలు చేసిన కాగితాలు ఉంటాయి. ఎవరివో తెలియదు. ఏదో విధంగా, యూనిఫార్మ్ వేసుకొని వస్తారు. ఆటోని ఆపుతారు. ఇంతఫైన్ వేస్తున్నామని అంటారు, ఏమి అథారిటీనో తెలియడం లేదు. ఆ డబ్బులు అసలు అన్నీ ఎవరి దగ్గర అయినా జమ అవుతున్నాయా? దాని లెక్క ఎవరి దగ్గర అయినా ఉంటోందా? దానిని రెవ్యూ చేయరు. కనీసం ఏ జిల్లానయినా రెవ్యూ చేసి ఎంత పెనాల్టీ వస్తుందో చెబుతున్నారా? ఇప్పటికే దొంగ కరెన్సీ నోట్ తయారుచేసే మన సిస్టంలో ఇవన్నీ కూడా లెక్కకువస్తున్నాయంటే ఎలా? మేం ఎక్కడికి వెళతాము. ఉద్యోగుల నుండి అవసరాల కోసం వాడుకోవడం లేదా. ఈ విషయంలో టార్గెట్ పెట్టారని అంటున్నారు. టార్గెట్‌కన్నా ఎక్కువ మంచి వసూలు చేసుకుని తింటున్నారు. టార్గెట్‌కన్నా ఎక్కువ చేసింది మాకు ఇవ్వండని వారు. అందరిది కూడా వీరే తినమన్నట్లుకదా.

ఈ పరిస్థితిలో బిల్లుకి సంబంధించి నేను చెప్పిన అనేక విషయాలను పరిగణనలోకి తీసుకొని ఎలా చేస్తే బాగుంటుం దోఅలా చేస్తే తప్ప వేరే లేదు. ప్రభుత్వంవారు బిల్లు తెస్తారు. వోటింగ్ పెట్టించి దానిని పాస్ చేస్తాము, మాకున్న బలం మాకుంది అంటే ఇక మేము చేయగలిగింది ఏముంది. సూచన చేసే బాధ్యత మాది. వెనుకకుపోతే వారికి ప్రజలు తగిన తీర్పు ఇస్తారు. ఎవరికయినా, ఎంత చెప్పినాసరే చట్ట సభలో చట్టం పాస్ చేసేప్పుడు ఈ లొసగులు ఉన్నాయని డిబేట్‌లో సభ్యులు చెప్పినప్పుడు వినడం వీరి ధర్మం. మాకు చట్ట సభమీద గౌరవం లేదు, అది రెపో, మాపో శాసనసభ సమావేశం అవుతుందంటే ఆర్డినెన్స్ వేయడం ఇలా చేయడం ప్రజల మీద గౌరవం ఉందని అనడం పాపం. రామారావుగారు ఉన్నప్పుడు గౌరవం ఉందేమో, ఇప్పుడు ఆ గౌరవం లేదు. ఈ విధంగా ఒక ఆర్డినెన్స్‌ను పెట్టడం ఎంతవరకూ సమంజసం? అది కూడా రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్టా, ప్రాస్‌పెక్టివ్ ఎఫెక్టా, ఇది ఏమిటి? న్యాచురల్ జస్టిస్‌కి అనుకూలంగా ఉన్నారా వ్యతిరేకంగా ఉన్నారా?

ఉదయం లేస్తే వీరు ప్రజాస్వామ్యం కోసం ఉన్నాము, ప్రజల కోసం ఉన్నామని అంటారు. మోసేవారంతా ప్రజలు, మేసేది వీరు. ఈ విషయం గమనించవలసిన అవసరం ఉందని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ గద్దె బాబురావుః చాలా సంవత్సరాల తరువాత ఈ రోడ్ ట్యాక్స్ రెండు శాతం ఎన్‌హ్యాన్స్ చేయడం జరిగింది. అప్పటికీ, ఇప్పటికీ కార్ల రేట్లలో డెవలప్‌మెంట్‌లో చాలా తేడాలున్నాయి. ప్రభుత్వం రోడ్ల మీద వందలకోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. నేను తమ ద్వారా ప్రభుత్వానికి చేసే సూచన ఏమంటే, కార్ల రిజిస్ట్రేషన్ ఇప్పుడు ఇతర రాష్ట్రాలలో ఈ లైఫ్ ట్యాక్స్ తక్కువనిచెప్పి మన దగ్గర డెలివరి చేసుకొన్న కార్లను ఇతర రాష్ట్రాలలో తీసుకొని అప్పుడు ఎన్.ఓ.సి., అడగకుండా మన ప్రక్క రాష్ట్రాలు రిజిస్ట్రేషన్ చేస్తున్నాయి. ఇతర రాష్ట్రాలలోరిజిస్ట్రేషన్ చేసిన కార్లు మన రాష్ట్రంలో ఎన్ని సంవత్సరాలు తిరగవచ్చు. వరుసగా ఎన్ని నెలలు తిరగవచ్చు. ఇది కరెక్ట్ కాదు. చట్టబద్ధంగా ఆలోచిస్తున్నారా, లేదా. అలా చేసే పద్ధతి ఉంటే, ఇతర రాష్ట్రాలలో రిజిస్ట్రేషన తగ్గుతుంది. ఇప్పుడు కొన్ని వాహనాలకు సంబంధించి 8 వారాలు, 10 వారాలు, 3 నెలలు బుకింగ్‌కి ఆలస్యంగా ఉంటే, ఇతర రాష్ట్రాలలో వెంటనే డెలివరి ఇస్తారంటే, ఇతర రాష్ట్రాల నుండి కొనుక్కుంటే ఉంటే ఎంట్రీ ట్యాక్స్ ఇక్కడ ఉంది.
సా.6.50

అయితే, కారుని ఒరిస్సా తీసుకు వెళితే ఎంట్రీ ట్యాక్స్ లేదు. నామినల్ ట్యాక్స్, లైఫ్ ట్యాక్స్ లేదు. అటువంటి వాటిని ఇక్కడకు తీసుకువచ్చి తిప్పుటుంటే చర్యలు తీసుకోవడం లేదు. దీని పైన చట్టపరంగా చర్యలు తీసుకొంటే ఇతర రాష్ట్రాల రిజిస్ట్రేషన్స్ అనేవి తగ్గుతాయి. నాకు తెలిసినంత వరకు ఆరేడు, నెలలు ఆయా రాష్ట్రాల్లో వాహనాలు తిప్పినప్పుడు, లేదా, హెడ్ ఆఫీస్ అక్కడ ఉంటే వారికి ఎలిజిబిలిటీ ఉంటుంది. దాన్ని ఎవరూ చెక్ చేయడం లేదు. దానిని పరిగణలోకి తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

లే ల్యాండ్, టాటా తదితర కంపెనీల బస్, లారీ ఛాసిస్‌ని ఇతర రాష్ట్రాల బిల్‌పై మన రాష్ట్రంలో వెహికల్ డెలివరీ చేస్తున్నారు. మన రాష్ట్రం మధ్యలో యానాం రాష్ట్రం ఉంది. విశాఖపట్టణంలో కావాలంటే విశాఖపట్టణంలో, హైదరాబాద్‌లో కావాలంటే హైదరాబాద్‌లో బిల్లింగ్ యానం లో చేసి ఇక్కడ డెలివరీ చేస్తున్నారు. దాని వల్ల రేటు తక్కువగా ఉంటుంది. అందువల్ల అక్కడ నుండి తీసుకువచ్చి ఇక్కడ రిజిస్ట్రేషన్ చేసుకొంటారు. ఇక్కడ కొని, ఇక్కడే రిజిస్ట్రేషన్ చేసుకొనేట్లు చట్టబద్ధం చేయాలని కోరుతున్నాను.

స్టేజ్ క్యారేజీ విషయంలో పక్కా పర్మిట్‌లు ఇచ్చిన వాహనాలకు, అనాథరైజ్డ్ వాహనాలు వచ్చిన తరువాత, ప్రయివేటు వాహనాలు కానీయండీ, ఆర్.టి.సి. వాహనాలు కానీయండి, వీటికి చాలా నష్టాలు వస్తున్నాయి. విడియో కోచ్‌లు, ఆల్ ఇండియా టూరిస్ట్ పరిట్స్ ఉన్న వాహనాల్లో సీటింగ్ లో ట్యాక్స్ పెద్దగా పెంచడం లేదు. లగేజీ విషయానికి వస్తే, వాహన బాడి స్ట్రెంథ్ ఎంత? దీనిపైన 7,8 టన్నులకు పైగా లగేజీ వేయడం వల్ల చాలా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్యాసింజర్ ద్వారా వచ్చే డబ్బు కంటే లగేజీ పైనే ఎక్కువగా డబ్బు వారికి వస్తోంది. లగేజీపై ట్యాక్స్ లేదు. ట్యాక్స్ ఉందా లేదా అనే జోలికి నేను వెళ్లడం లేదు. బస్ యొక్క ఎత్తు 8,9 అడగులు ఉంటే లగేజీ దానిపైన మరో ఆరేడు అడగులు ఉంటోంది. దీని వల్ల బస్సులు టర్నింగ్స్ తీసుకొనే సందర్భాలో పడిపోయి యాక్సిడెంట్లు ఎక్కువగా అవుతున్నాయి. ఎంత వరకు లగేజీని వేసుకోవాల్సి ఉందని నిబంధనలు ఉన్నాయో అంతే లగేజీని వారు వేసుకొనేట్లు ఖచ్చితంగా చూడాలి. విమానాలు, రైళ్లలో కూడా ఒక ప్యాసింజర్ లిమిటెడ్ లగేజీనే తీసుకువెళ్లాలని నిర్దేశిస్తున్నప్పటికీ, బస్సుల్లో, స్టేజ్ క్యారేజీల్లో లిమిట్స్ లేవు. బొంబాయిలో ఉన్న వారు టెలీఫోన్‌పై పర్చేజ్ చేసి ఆ పెట్టెలను బస్సులపై పెట్టించి తీసుకువెళుతున్నారు. కాబట్టి ప్రతి బస్సుకి రెండు టన్నుల కంటే ఎక్కువగా లగేజీని వేయడానికి వీలు లేదన్న నిబంధనను పెట్టాలి. ఈ లగేజీపై ట్యాక్స్ వేయడం వల్ల కొంత వరకు ఎక్కువ లగేజీ వేయకుండా ఉండడానికి ఆస్కారం ఉంటుంది.

నేషనల్ హై వేలు వచ్చిన తరువాత, ట్రాన్స్‌పోర్టు లారీలు మన రాష్ట్రంలో కంటే, ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేస్తే ఒక టన్నేజీ ఎక్కువగా రిజిస్టర్ చేస్తున్నారు. ఇక్కడ 14 టన్నులకే పరిమితి ఇస్తున్నాము. బయట రాష్ట్రాల వారు 15 టన్నులకు అనుమతి

ఇస్తున్నారు. ఆయా రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకొంటే 15టన్నుల పరిమితి అని 'సి' బుక్‌లో వ్రాస్తున్నారు. ఆ వాహనాలు ఇక్కడ తిరగడం వల్ల అథర్ స్టేట్‌కి రిజిస్ట్రేషన్ నిమిత్తం పోతున్నారు. కాబట్టి అన్ని రాష్ట్రాల్లో యూనిఫామ్‌గా సెంట్రల్ గవర్నమెంట్ చేసేట్లు చర్యలు గైకొనాలి. పది టైర్ల లారీ ద్వారా రాజస్థాన్ నుండి మార్బుల్స్ తీసుకురావడానికి గాను 15 టన్నుల లోడ్ పరిమితి ఉంటే దానికంటే అధికంగా లోడ్‌ని వేసుకొని తేస్తుండడం వల్ల రోడ్లు కల్వర్ట్‌లు పాడైపోతున్నాయి. దీని విషయంలో చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. చర్యలు తీసుకొని, అవసరమైతే చట్టంలో మార్పులు తెచ్చి ట్యాక్స్ పోకుండా చూడాలి. ఆ వచ్చే ట్యాక్స్‌తో రోడ్లను బాగుచేయండి. రోడ్లు బాగుపడితే డీజిల్ ఆయల్ సేవ్ అవుతుంది. టన్నుల కొద్ది లోడ్ తగ్గితే వాహనం డ్రైవర్ కంట్రోల్‌లో ఉంటుంది. వీటన్నిటినీ పరిగణలోకి తీసుకొని చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

డా. పి.శంకరరావు :- అధ్యక్షా, Rule of Reservation for hired buses for S.Cs. and S.Ts. In general గా అందరి దగ్గర రూ. 3000 కలెక్ట్ చేస్తున్నారు. ఎస్.సి. ఎస్.టి.ల్లో అనెంప్లాయిమెంట్ ఉంది. ఉద్యోగాలు లేక బ్యాంకుల నుండో కార్పోరేషన్స్ నుండో లోన్స్ తీసుకుని లైవ్‌లీవుడ్ కోసం హైర్డ్ చేసుకొంటున్న వెహికిల్‌ని రూలాఫ్ రిజర్వేషన్ ఆ రూట్‌లో ఎస్.సి. ఎస్.టి. లకు ఇవ్వాలి. రూ.3000లు డిపాజిట్స్ అడుగుతున్నారు. దీనికి ఎగ్జంప్షన్ ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. Otherwise rich will become rich and poor will become poor. నీటి సంఘాల్లో రిజర్వేషన్‌ని తీసివేశారు. కనీసం దీంట్లోనైనా యింప్లిమెంట్ చేయండి. మీకు ఎన్నికలప్పుడు ఓట్ల నిమిత్తం మాత్రమే హరిజనులు, గిరిజనులు, దళితులు గుర్తుకు వస్తారు. ఈ విషయంలో వెంటనే వీరికి ఎగ్జంప్షన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. దామోదరరెడ్డి :-అధ్యక్షా, నేను స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రయివేటు వాహనాల గురించి ఇప్పుడున్న పన్ను విధానంలో మార్పులు తీసుకురావడం లేదు. పర్సనలైజ్డ్ వెహికిల్స్ గురించి ఈ చట్టం చేయడం జరిగింది. బొమ్మ వెంకటేశ్వర్ గారు మాట్లాడుతూ పర్సనలైజ్డ్ వెహికిల్స్ పై ట్యాక్స్ పెంచుతున్నామని అన్నారు. గతంలో పర్సనలైజ్డ్ వెహికిల్స్ పై క్వార్టర్లీ ట్యాక్స్ వేసే పరిస్థితి ఉండేది. మూడు, ఆరు మాసాలకు కట్టే పరిస్థితి ఉండేది. ఆర్.టి.ఏ. ఆఫీస్‌కి వెళ్లి వీరు మధ్యవర్తులను ఆశ్రయించడం,అక్కడ కరప్షన్ పెరగడం జరుగుతోంది. దీనిని అరికట్టడానికి మరియు ప్రతి మూడు నెలలకు వీరు వచ్చి చెల్లించాలంటే ఇబ్బంది పడుతున్న దృష్ట్యా, వీరిని ఆదుకోవాలన్న ఉద్ధేశ్యంతో ఇది చేయడం జరిగింది. ఓమ్నీ బస్ లు 30వేలకు పైగా కొనుగోలు చేయడం జరిగింది. ఇవి విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా వీరికి వెసలుబాటు కల్పించాలనే ఉద్ధేశ్యంతో ఇంతకు ముందు లేని లైఫ్ ట్యాక్స్‌ని తీసుకొంటున్నాము. క్వార్టర్లీ ట్యాక్స్‌ని తీసివేసి లైఫ్ ట్యాక్స్ పరిధిలోకి వీరిని తీసుకురావడం జరిగింది. ఆమ్నీ బస్‌లు 6,8 సీట్ల ప్రయివేటు వెహికిల్స్ ఉంటే పర్ సీట్ ఇంత ట్యాక్స్ అని వసూలు చేస్తున్నాము. దీంట్లో మార్పు తీసుకురావడం లేదు. క్వార్టర్లీ కట్టాల్సిన పర్సనలైజ్డ్ వెహికిల్స్ ఏవైతే ఉన్నాయో వాటిని మాత్రం ఈ లైఫ్ ట్యాక్స్ పరిధిలోకి చేర్చడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఇంద్రసేనారెడ్డి గారు మాట్లాడుతూ, మోటారు ట్యాక్స్‌ని దేశం మొత్తం మీద ఒక యూనిఫామ్ రేటుకి చేస్తారా అని అడగడం జరిగింది. ఏ రాష్ట్ర ప్రభుత్వానికైనా పన్ను పరిధి పెంచడం, తగ్గించడం చేసే ప్రొవిజన్ ఉంది. ఇది భారత ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయం. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ట్యాక్స్ వెసలుబాటు చేసుకొనే పరిస్థితి రాష్ట్రాలకు ఉంది. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం వివిధ రూపాల్లో పన్ను వసూలు చేస్తున్నది. దేశం మొత్తం మీద ఒకే ట్యాక్స్ పెట్టే అంశం మా చేతుల్లో లేదని తెలియజేస్తున్నాను.

ఇతర రాష్ట్రాల్లో కొనుగోలు చేసే వాహనాలు మనరాష్ట్రంలో రీ రిజిస్ట్రేషన్ చేసుకొంటున్నారు. వెహికిల్ ట్యాక్స్ ఎగ్జంప్షన్ వారు నడిపినంత కాలం ఇస్తున్నారా అని వారు అడగడం జరిగింది.

రా. 7.00

దాని గురించి ఈ రోజు షెడ్యూల్‌లో వివరంగా చెప్పడం జరిగింది. ఇతర రాష్ట్రాలలో ఏ వెహికల్స్‌ను అయితే కొంటున్నారో, వాటిని తిరిగి మన రాష్ట్రానికి ట్రాన్స్‌ఫర్ చేసుకుని, రీ రిజిస్ట్రేషన్ చేసుకోవడం అన్నది చేస్తున్నారు. అలాంటి వెహికల్స్ మన రాష్ట్రంలో చాలా విపరీతంగా వస్తున్నాయి. వాటిని అరికట్టాలన్నదే మా మొదటి ఉద్దేశ్యం . ఆ తర్వాత మన రాష్ట్రంలో అమలులో ఉన్న పన్ను విధానం ప్రకారం ఇతర రాష్ట్రాలలో రెండు లేక మూడు సంవత్సరాల క్రితం కొని నడపబడిన వెహికల్స్, 3 వ సంవత్సరం మన రాష్ట్రానికి తీసుకురాబడినట్లైతే వాటికి 8 శాతం పన్ను కలెక్టు చేయాల్సి ఉంది. అలాగే 3 లేక 4 సంవత్సరాల పాత వెహికల్స్‌కు 7 శాతం టాక్స్ తీసుకోవాల్సి ఉంది. ఆ వివరాలన్నీ కూడా మేము బిల్లులో వివరించడం జరిగింది. ఇతర రాష్ట్రాలలో ఆ వెహికల్స్ పని చేశాయో, ఎన్ని సంవత్సరాలు వినియోగింపబడ్డాయో అన్ని సంవత్సరాలు వాటికి ఎగ్జెమ్షన్ ఇస్తూ , మిగతా వాటికి చట్టంలో పొందుపరచిన ప్రకారం టాక్స్ వసూలు చేయడం జరుగుతోంది. 7 నుంచి 9 శాతం టాక్స్ పెంచడం జరిగిందనీ, ఒకేసారి పన్ను భారం పెంచారనీ సభ్యులు అంటున్నారు. గతంలో ఈ లైఫ్ టాక్స్ విధానం , ఈ కాన్సెప్ట్ 1987 వ సంవత్సరంలో మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో తీసుకు రావడం జరిగింది. ఆ తర్వాత 1992 వ సంవత్సరంలో ఒకసారి దానిని రివైజ్ చేయడం జరిగింది. చట్టంలో సవరణలు చేయడం జరిగింది. 1992 లో అప్పుడు ఉన్న ఆక్ట్రాయ్ పద్ధతి ప్రవేశ పెట్టారు. అలాగే పర్సనల్ విధానంతోబాటు కాస్ట్ ఆఫ్‌ది వెహికల్ పై ఒక శాతం ఉండాలన్న ఉద్దేశ్యంతో 1992లో మొట్టమొదటగా ఈ చట్టంలో సవరణలు తీసుకు రావడం జరిగింది. ఆ తర్వాత అదే పద్ధతిని కొనసాగిస్తూ 5 శాతం టాక్స్, కాస్ట్ ఆఫ్ ది వెహికల్ పైన టాక్స్‌ను మనం విధిస్తున్నాము. దానిని ఇప్పుడు 7 శాతం చేయడం జరిగింది. 1995 తర్వాత ఇప్పటి వరకూ టాక్స్ రివైజ్ చేయలేదు. అప్పుడున్న పరిస్థితే ఇప్పుడూ ఉంది. మనం రోడ్స్‌ను ఇంప్రూవ్ చేసుకోవడం జరిగింది. దాని ద్వారా గతంలో ఉన్న ఇబ్బందులను అధిగమింపజేసి సిటిజన్ చార్ట్‌ను విడుదల చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్స్ చేయడంలో , లైసెన్స్‌లు ఇవ్వడంలోనూ, అలాగే నిర్ణీత సమయంలో లైసెన్సులు ఇవ్వాలనే విధంగా మేము ప్రయత్నం చేయడం జరుగుతోంది.

ప్రైయివేట్ వెహికల్స్ విషయంలో యజమాని ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసుకు వెళ్లలే ని పరిస్థితులలో మిడిల్‌మేన్ ఉండటం మూలంగాను , ఇంకా ఎన్నో విధాలుగా కరప్షన్‌కు స్కోప్ ఉండే అవకాశాలున్నాయి. కాబట్టి వాటిని వీలైనంత వరకు అరికట్టే విధంగా మేము ప్రయత్నాలు చేస్తున్నాం . అదే విధంగా రాబోయే రోజులలో రాష్ట్రంలోని 37 ఆర్‌టిఓ ఆఫీసులను పూర్తిగా కంప్యూటరీకరణ చేయడం , అన్నిటినీ కూడా అనుసంధానం చేయడంతోబాటు, ఎవరు ఎక్కడ ఫీజ్ కట్టాలన్నా కూడా ఒకే స్థలంలో, ఏ జిల్లాలో రిజిస్ట్రేషన్ అయితే అక్కడే కట్టాలన్న నిబంధన లేకుండా సెంట్రలైజ్ చేయబోతున్నాము. అలాగే గత 5 లేక 10 సంవత్సరాలతో ప్రస్తుతం ఉన్న విధానాన్ని అదీ మన రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో పోల్చినట్లైతే మన రాష్ట్రంలో రోడ్స్ మెయిన్‌టేన్ చేయడం, స్టాండర్డ్స్ కూడా చాలా పెరిగాయని చెప్పవచ్చు. ఉదాహరణకు బొమ్మా వెంకటేశ్వర్ దీని గురించి మాట్లాడటం జరిగింది. కరీంనగర్ నుండి హైదరాబాదుకు రావడానికి గతంలో 6 లేక 7 గంటలు సమయం పట్టేది. కానీ ఇప్పుడు రెండు లేక రెండున్నర గంటల సమయం పడుతోంది. దాని మూలంగా వెహికల్ మెయిన్టెనెన్స్ తగ్గడం, వెహికల్స్ లైఫ్ పెరగడం వంటి సదుపాయాలు కలుగుతున్నాయి.

దానితోబాటు ప్రభుత్వం వాహనదారులకు కొంత వెసులుబాటు సౌకర్యాలు కల్పిస్తున్నది. రెండు సంవత్సరాల నుంచి వెహికల్ టాక్స్ రివైజ్ చేయబడలేదు. కాబట్టి ఈ సారి 2 శాతం టాక్స్ పెంచడం జరిగింది. దయచేసి గౌరవ సభ్యులందరూ దీనిని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. అలాగే వెహికల్ బీమాకు సంబంధించి ఇంద్రసేనా రెడ్డి గారు మాట్లాడుతూ, వెహికల్స్‌కు బీమా చేయడం లేదని కూడా చెప్పడం జరిగింది. బీమా చేయబడని వెహికల్స్ రిజిస్ట్రేషన్ చేసే పద్ధతి గతంలో కూడా ఉంది. ఇదే పద్ధతి ఇప్పుడు కూడా కొనసాగిస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అలాగే నోముల నరసింహయ్య గారు ఆటోల గురించి మాట్లాడారు. వారు చెప్పిన విధంగా దానికి దీనికి సంబంధం లేదు. పర్సంటేజ్ ఆఫ్ వెహికల్స్‌ను , పర్సనల్ వెహికల్స్‌ను , ఓమ్ని బస్సులు ఈ లైఫ్ టాక్స్‌లోకి చేర్చడం గురించి వారు అడిగారు. బయటి రాష్ట్రాల నుంచి వచ్చే వెహికల్స్ గురించి గద్దె బాబారావు చెప్పారు. వాటిని ఏ విధంగా మీరు అరికడతారని వారు అడిగారు. దానిని అరికట్టేందుకు ఈ చట్టంలో సవరణ చేయడం జరుగుతోంది. గతంలో 2, 3 సంవత్సరాల ఓల్డ్ వెహికల్స్‌ను ఇతర రాష్ట్రాలలో కొని అక్కడ నుంచి వాటిని ఇక్కడకు తెచ్చి , గతంలో ఉన్న స్లాబ్ రేట్ ఒకటే కట్టిన తర్వాత మళ్లీ ఆ రాష్ట్రంలో తిరిగిన సమయం దాట వేసి మిగతా సంవత్సరాలకు అక్కడ లైఫ్ టాక్స్ అక్కడ పే చేస్తున్నారు కాబట్టి ఆ డబ్బును మరల తిరిగి తీసుకుని మన వద్ద స్లాబ్ రేట్ ప్రకారం టాక్స్ కడుతున్నారనీ, తర్వాత మన రాష్ట్రంలో వాళ్లు పూర్తికాలం ఆ వెహికల్స్‌ను వాడుకోవడం జరుగుతోందనీ, అలాంటి పరిస్థితులు ఈ రోజు ఇక్కడ ఏర్పడుతున్నాయనే స్కాండల్స్ ( వదంతులు ) వస్తున్నాయి. దాదాపు 2 , 3 మాసాలుగా మేము కూడా దీనిని ట్రేసౌట్ చేయడం జరిగింది. దాదాపు 4, 5 మాసాలు ఒక టీమ్స్ ఏర్పడి , వాళ్లు బయటి రాష్ట్రాలలో వెహికిల్స్ కొనడం మన రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోంది. తర్వాత ఆ వెహికల్స్‌ను ఇక్కడ నడపడం జరుగుతోంది. కాబట్టి మన రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే పన్నులను వాళ్లు ఆ విధంగా ఎగ వేసే పద్ధతులను వాళ్లు చేస్తున్నారు. కాబట్టి అలాంటి వాటిన అరికట్టవలసి ఉంది. అందుకు బాధ్యులైన వారిని అరెస్టు చేయాలి అన్న ఉద్దేశ్యంతో సవరణ చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో బయటి రాష్ట్రాల నుంచి వచ్చిన వెహికల్స్‌కు కూడా ఈ టాక్స్ పరిధిలోకి తీసుకు రావడానికి ఈ చట్టంలో సవరణం చేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అదే విధంగా ప్రెయివేట్ వెహికల్స్ స్టేట్ క్యారేజీలు ఓవర్ లోడ్‌తో వెళుతున్నాయి. అదే విధంగా ఆర్‌టిసి నిబంధన ఉన్నప్పటికీ స్టేజ్ క్యారేజ్‌తో వస్తున్న వాటిని సర్వీస్ హైట్ అన్నది ఇప్పటికే 7 లేక 8 ఫీట్ ఉంది. దాని తర్వాత 5 లేక 6 అడుగుల వరకు వారు లగేజ్ తీసుకుంటున్నారు. కాబట్టి యాక్సిడెంట్స్ కావడానికి అవకాశం ఉంది అని వారు చెప్పడం జరిగింది. ప్రయివేట్ వెహికల్స్ స్టేట్ క్యారేజ్‌లు కూడా ఓవర్ లోడ్ పైన వెళ్లే వాటితో చాలా ఇబ్బంది ఉంది. అటువంటి వెహికల్స్ పైన కూడా ఇప్పటికే అనేక కేసులు పెట్టడ ం జరిగింది.

సభ్యులు నోముల నరసింహయ్య గారు మాట్లాడుతూ, ఆటోలపై కేసులు పెడుతున్నారు. స్క్రిప్ట్స్ మీద సైన్ చేసుకుని తీసుకు వచ్చి ఇస్తున్నారు, ప్రయివేట్ వెహికల్స్‌పై చేస్తున్నారు అని చెప్పడం జరిగింది. అలాంటి పరిస్థితి మా దృష్టికి ఇంతవరకు రాలేదు. అంతేగాకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ గతంలో కాకుండా ఇప్పుడు చాలా పెంచడం జరిగింది. గత సంవత్సరంతో పోల్చి చూస్తే గత సంవత్సరంలో రూ. 20 కోట్లు దీని మూలంగా ఈ రాష్ట్రానికి వస్తే, ఈ సంవత్సరం దాదాపు రూ. 91 కోట్ల వరకు ఆదాయం రావడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఓవర్‌లోడ్ వెహికల్స్ , ప్రయివేట్ వెహికల్స్ కూడా చాలా వస్తున్నాయి అంటున్నారు. దానిపైన కూడా స్పష్టంగా వెహికల్స్ పట్టుకునే విధంగా కింది స్థాయిలోని అధికారులకు , ఆర్‌టిఓలకు గానీ స్పష్టమైన ఆదేశాలు యిచ్చాము. ఇలాంటి ఆపరేషన్స్ ద్వారా, ఓవర్ లోడ్ వెహికల్స్ వీటి ద్వారా గత సంవత్సరం కన్నా ఇప్పుడు మనం టాక్స్ చాలా ఇంప్రూవ్ చేసుకోవడం జరిగింది. దాదాపు రూ. 24 కోట్లు ఉంటే ఈ సంవత్సరం రూ. 91 కోట్ల వరకు రాష్ట్రానికి ఆదాయం ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా వచ్చింది. అదే విధంగా దాదాపు రూ. 41 కోట్లు ఒక్క ఓమ్నీ బస్సుల ద్వారా లైఫ్ టాక్స్ విధించడం ద్వారా వచ్చిందని బొమ్మా వెంకటేశ్వర్ తెలియజేశారు. వారు చెప్పినట్లు రూ. 41 కోట్లు రావడం లేదు. రీ రిజిస్ట్రేషన్ మన రాష్ట్రంలో చేసుకున్న వెహికల్స్‌ను అరెస్టు చేయడం, మన రాష్ట్రానికి కట్టవలసిన పన్నును ఎగవేసే పరిస్థితిలో వారు ఉన్నారు. కాబట్టి దానిని అరికట్టేందుకు చట్టంలో సవరణ చేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ రోజు మోటార్ వెహికల్ టాక్సి యాక్ట్ 1960 – సి కి సవరించిన బిల్లును గౌరవ సభ్యులందరూ ఆమోదించ వలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- అధ్యక్షా, ఈ విధానంలో మంత్రి గారు ఒక విషయం క్లారిఫై చేయాలి. ఉదాహరణకు ఒక కారును 3 సంవత్సరాల క్రితం కొని ఉంటారు. సరే అప్పుడు దాని రేట్ ఇప్పటి కారు రేటు కంటే తక్కువ ఉండి ఉంటుంది. మరి ఆ వెహికల్స్ మీద 6 శాతం ఇప్పటి వరకు టాక్స్ కడుతున్నారు. మీరు ఈ చట్టం తెచ్చిన ఫలితంగా వారు లైఫ్ టాక్స్ కట్టాలి. మూడు సంవత్సరాల వెహికల్స్‌కు 6 శాతం అని మీరు చెప్పారు. ఈ 6 శాతం ఆ మూడేళ్ల క్రితం వెహికల్ కాస్ట్ మీద వేస్తారా? లేక ఇప్పుడు కార్ కాస్ట్ రూ. 5 లక్షలు వుంది, ఈ రోజు దాని కాస్ట్ పెరిగింది. మరి దాని మీద 6 శాతం కట్టాలా? మీరు దీనిని క్లారిఫై చేయాలి.

రెండవ విషయం ఓమ్నీ బస్‌లు అని వారు వాడుతున్నారు. 90 శాతం దీనిని స్కూల్స్, లేకపోతే ఫ్యాక్టరీల వారు వాడుతున్నారు. స్కూల్స్‌లో విద్యార్థుల కొరకు వాటిని ఉపయోగించడం జరుగుతోంది. ఇండస్ట్రీస్‌లో కార్మికుల కోసం వాడుతున్నారు. మీరు ఈ విధంగా ఈ బస్‌లపై టాక్స్ వేయడం మూలంగా వారికి ఉన్న సౌకర్యాన్ని తీసేయాలన్నది మీ ఉద్దేశ్యమా? బస్ కొనాలంటే బస్ కాస్ట్ రూ. 12 లక్షలు అవుతుంది. అంటే మీరు రూ. 12 లక్షలకు 9 శాతం ఎంత అవుతుందో ఆలోచించారా? మళ్లీ ఒక లక్ష రూపాయల పైన పెరిగే ప్రమాదం ఉంది. ఇది భారం కాదా? మరి ఎట్ లీస్ట్ ఆ ఇండస్ట్రీస్‌లో కార్మికులను తీసుకుపోయే బస్‌లపైన అయినా మీరు ఎగ్జెమ్షన్ ఇస్తారా? మిగతా వెహికల్స్‌కు 10 శాతం టాక్స్ వేస్తారంటే సరే . ఈ విధంగా ఈ బస్‌లను టాక్సీలుగా ఉపయోగించే వారు ఎవరున్నారు? ఈ రోజు నిరుద్యోగులైన వారు సొంత వెహికల్స్ తీసుకుని ఈ క్వాలీస్ వెహికల్స్ లేకపోతే హిందూస్థాన్ వెహికల్స్ తీసుకుని రన్ చేస్తున్నారు. మరి ఒక లక్ష రూపాయలు వారు ఎక్కడ నుంచి తీసుకు వస్తారో మాకు తెలియడం లేదు. బ్యాంకులు లోన్స్ ఇస్తున్నాయి అంటున్నారు. ఈ రుణాలు ఎంతవరకు వస్తున్నాయి? 75 శాతం లేక 80 శాతం ఇస్తున్నాయి. అది కూడా ఆన్ ది కాస్ట్ ఆఫ్ ది వెహికల్ ఇస్తున్నారు. భీమా టాక్స్ కలిపితే లక్షా, లక్షన్నర రూపాయలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి దయచేసి మరొక మారు వీటిని క్లారిఫై చేసి మరల విరమింప చేసుకుంటే బాగుంటుందని మనవి చేసుకుంటున్నాను.

డా. పి. శంకర్ రావు :- అధ్యక్షా, మంత్రి వర్యులు మేము అడిగిన దానికి సమాధానం చెప్పలేదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ హైర్డ్ బేస్ రూట్స్ విషయంలో , తర్వాత వారికి డిపాజిట్ అడుగుతున్నారు. నిరుద్యోగులైన ఎస్‌సి, ఎస్ టిలు వున్నారు. 3 వేల రూపాయలకు వారికి ఎగ్జెంప్షన్ ఇవ్వాలనే విషయంలో మేము స్పెసిఫిక్‌గా అడిగాము. దాని విషయంలో ఏమీ చెప్పకుండా మంత్రి గారు దాట వేశారు. ఇది చాలా అన్యాయం .
రా.7.10

అధ్యక్షా, నేను మాట్లాడిన దానికి మంత్రిగారు సమాధానం కూడా చెప్పలేదు. ఇది చాలా అన్యాయం, దీని విషయంలో స్పెసిఫిక్‌గా చెప్పవలసిన అవసరం వుంది. ఎస్.సి., ఎస్.టి., నిరుద్యోగులు ఎస్.సి. కార్పొరేషన్ నుంచి కష్టపడి లోన్సు తీసుకుంటున్నారు. వాళ్ల అది కట్టేదే కష్టంగా వుంటుంది. దీని విషయంలో మీరు మా రెసిక్యూ లోకి రావాలి. మంత్రిగారు దీని విషయంలో స్పెసిఫిక్‌గా చెప్పవలసిన అవసరం వుంది.

శ్రీ ఎం .మారెప్ప:అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీస్ కార్పొరేషన్ ద్వారా వాహనాలు ఇచ్చారు. అది చాలిచాలనిబాడుగులతో నడుస్తుంది. అలాంటి వాళ్ల గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది. శంకరరావుగారు అడిగిన దానికి సమాధానం చెప్పలేదు. ఇక్కడ కూడా వివక్షత జరుగుతుంది మాకు బాధగా వుంది.

శ్రీ గద్దె బాబురావు: అధ్యక్షా, 7 సీట్ల తరువాత ఉన్న ప్రతి బస్సు ఓమ్నీ బస్సు క్రిందకు వస్తుంది. ట్యాక్సీ కోటా , మ్యాక్సీక్యాప్, ఈ రెండింటిలోను మిస్‌యూజ్ జరుగుతున్నాయి. అన్ని కార్లకు ట్యాక్సీ కోట ప్రవేశ పెట్టారు. ట్యాక్సీ కోటా

క్రింద 50,60 వేల రూపాయలు సేల్సు ట్యాక్స్ రిఫండు వస్తుంది. ఇంతకుమునుపు కొన్న తరువాత 5,6 మాసాలు తరువాత రిటర్న్ ఇచ్చే వారు. ఇప్పుడు అది కాకుండా మెయిన్ కట్టవలసిన ఎమౌంట్‌లో మైనస్ చేసుకొని వాళ్లు వెహికిలు ఇస్తున్నారు. ప్రభుత్వం నిజంగా ట్యాక్స్ కట్టుకొనే వాళ్లకు ఎగ్జంప్షన్ ఇవ్వండి, ఏదైనా చేయండి. 60,70 వేల రూపాయలు కట్టకుండా ఉండడానికోసం ట్యాక్సీ కోటాను మిస్‌యూజ్ చేస్తున్నారు. నిజంగా మ్యాక్సీక్యాప్‌పెట్టి నడుపుకొనే వాళ్లు నడుపుకోనీయండి, దాని గురించి అభ్యంతరం లేదు. ఎంకరేజ్ చేయవలసిందే ట్యాక్సీ కోటా క్రింద రిజిస్ట్రేషన్ చేస్తే డబుల్ కలర్స్ పెట్టండి, పెద్ద వాళ్లు ఎవరు ట్యాక్సీ కోటా క్రింద తీసుకోరు. డబల్ కలర్ వుంటే ఎక్కడానికి కూడా ఇష్టపడరు. ఆ విధంగా చేసి మీరు కంట్రోల్ చేయండి. ఆ విధంగా మీకు ట్యాక్సీ పెరుగుతుంది.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్:అధ్యక్షా, వెహికల్సు ఓనర్సుకి ప్రతి క్వార్టర్‌కి, 6 నెలలకు,సంవత్సరానికి ఇబ్బంది కల్గుతుందని చెబుతున్నారు. క్వార్టర్ సిస్టమ్ పెట్టినా బర్డెన్ అయ్యేది కాదు. 10 లక్షల పెట్టి వెహికల్ కొన్న వారు ఆర్‌టిఒ ఆఫీస్‌కు పోరు, కమీషన్ ఏజంటుకో, బ్రోకర్‌కో, డ్రైవరికో, క్లర్కో, ఎవరుపోయి కడతారు. అది ఫెసిలిటీ కాదు. ట్యాక్స్‌లో రిలీఫ్ ఇస్తే అది ఫెసిలిటి. గతంలో 7 వేల రూపాయలు ట్యాక్స్ వుంటే ఇప్పుడు 9 వేల రూపాయలు అవుతుంది. అంతకుముందు వెయ్యి హెహికల్సు వుంటే 10 వేల వెహికల్సు అయినాయి, టెన్ టైమ్సు ఎక్కువ రిజిస్ట్రేషన్సు అయినాయి ఇంకా అవుతున్నాయి. 2,3,4 వీలర్సు ధరలు పెరిగాయని మీరే ఒప్పుకుంటున్నారు. If you look into the State of Objects and Reasons of the Bill, second para, "Further, Omni Buses with seating capacity of more than six persons other than the Driver are being levied a tax @ Rs. 189/- per seat per quarter with effect from 27.11.2002. These vehicles are similar in class and usage in respect of two and four sheelers for which life tax is being collected. The differentiation between Omni Buses and Pesonal Motor Cars in taxation is artificial". ఆర్టిఫిషియల్ అనే వర్డు నాకు అర్ధం కావడం లేదు. మాదగ్గర డబ్బు కలక్టు చేసినప్పుడు ఈ ఆర్టిఫిషల్ ఉండదు. మీరు తప్పకుండా ఆలోచించవలసిన విషయం వుంది. In case of Quarterly payment of taxes, these vehicles have been given the facility to pay tax either quarterly, half yearly and annually. డబ్బు తక్కువ కట్టడం ఫెసిలిటీ కాని ఎక్కువ సార్లు కట్టడం ఫెసిలిటీ కాదు. ట్యాక్సీ, లారీ, కారు ఓనర్సును మీరు పోయి అడగండి. ట్రాన్సుపోర్టు మినిస్టర్‌గారికి నాకంటే ఎక్కువ తెలుసు. ఒక సంవత్సరానికి 30 వేల రూపాయలు కట్టేవాడు నాలుగు క్వార్టర్సులో 5,6 వేల రూపాయలు కట్టడానికి చాలా సంతోష పడతాడు. ఎక్కువ ఫైనాన్సు బర్డెన్ ఫీలుకాడు. వరల్డు బ్యాంక్ నుంచి ఆదేశాలు ఇచ్చారా? రోడ్డు సింకింగ్ ఫండ్ ఒకటి వుంటుంది. దానిని కలక్టు చేయడానికి అదనపు భారాలు వేసి ఆ ఫండును డైవర్టు చేస్తారని వారు అంటారు. నేను చెప్పిన ఫిగర్సు 41.75 కోట్ల రూపాయలు గవర్నమెంటు కడుతుందని అన్నాను, వారు కాదు అన్నారు . మీరు ఇచ్చిన ఫైనాన్సు మెమొరాండంలో నేను చదువుతాను ''the provisions of the bill, if enacted and brought into force will fetch the increase of revenue of Rs. 41.75 crores per annum and it would not involve any additional expenditure from the consolidated fund of the State". మీరు ఇతరత్రా చెకింగ్ డెవలప్ చేయండి, మీ అందరికి తెలుసు మోటారు హెహికల్ ఇన్‌స్పెక్టరు, ఆర్‌టిఒకి కాని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 55 సంవత్సరాలలో వారికి వెహికల్సు ప్రొవైడ్ చేయలేదు. ప్రతి మోటారు హెకల్ ఇన్‌స్పెక్టరు, ఆర్‌టిఒ వాళ్లు సొంతకార్లలో తిరుగుతున్నారు. ఎట్లా వస్తుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? మోటారు హెహికల్ ఇన్‌స్పెక్టర్, ఆర్‌టిఒ సైకిల్ మీద పోయే వాడు, 40,50 లక్షల రూపాయలు కారును అడ్డంపోయి ఆపుతాడా అంటారా? దాని గురించి ఎఫెక్టివ్ సిస్టమ్ పెంచండి, కలక్షన్ ఇంప్రూవ్ చేయండి, ఎవేజన్సు తక్కువ చేయండి. మర్యాదగా ట్యాక్సీ పే చేసే వాళ్ల మీద హెవీ బర్డెన్ వేయడం మంచిది కాదు అని మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ జె.రత్నాకరరావు: అధ్యక్షా, నేను అంబాసిడర్‌కారు 2 సంవత్సరాల క్రితం అసెంబ్లీలో 2 1/2లక్షల రూపాయలు అప్పుతీసుకొని వేరే చోట అప్పుతీసుకొని వచ్చి కొన్నాను. కొన్న తరువాత లైఫ్ ట్యాక్స్ అడిగితే 29 వేల రూపాయలు అన్నారు. ఆ 29 వేల రూపాయలు కట్టడానికి సంవత్సరంన్నర పట్టింది. ఇంట్రెస్టుతో కలిపి కట్టవలసిన పరిస్థితి నాకు ఏర్పడింది. ఇప్పుడు

దాని ధర అప్పటిది కడతారా? ఇప్పటిది కడతారా? మళ్లీ నేను కట్టాలా? నా పరిస్థితి ఏమిటి అనేది ఒకటి. ప్రయివేటు స్కూల్ బసెస్ ఎంత ట్యాక్స్ వుంది? ఇప్పుడు ఎంత పెంచారు? కొద్దిగా వివరంగా చెప్పమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. పెంచిన పన్ను తగ్గించమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం . దామోదర్‌రెడ్డి:అధ్యక్షా, చట్ట సవరణకు ఆర్డినెన్సు వచ్చింది ఈరోజు అసెంబ్లీలో కూడా బిల్లు పాస్ చేసుకుంటున్నాము. జనవరి 24 తరువాత నూతనంగా కొన్న వెహికల్సుకి ఈ పన్ను విధానం అమలోకి వస్తుంది. పాతవి రావు, పాత వెహికల్సు మన రాష్ట్రంలో రిరిజిస్ట్రేషన్ మన రాష్ట్రంలో చేసుకున్నప్పుడు ఆ ఖరీదు....................

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: Will they continue the old system of paying the tax quarterly?

SRI M. DAMODHAR REDDY: Yes, in case of old vehicles, the old system only will continue.

SRI J.C. DIWAKAR REDDY: I am sorry, I request the Hon'ble Minister to please verify and inform the House.

శ్రీ ఎం .దామోదర్‌రెడ్డి:అధ్యక్షా, స్కూల్ పిల్లలకు స్వచ్ఛంద సంస్థలకు మాదగ్గర రిప్రజంటేషన్ ఇస్తే వాటిని పరిశీలించి తరువాత ట్యాక్స్ ఎగ్జమ్షన్సు కూడా ఇస్తున్నాము. గతంలో ఉన్న పన్ను ఎక్కువ పెంచడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ప్రకారం పాత పద్ధతినే కొనసాగిస్తున్నాము. దానికి సంబంధించిన పూర్తి వివరాలు గౌరవ సభ్యులు రత్నాకరరావుకు ఈ సర్క్యులర్ కాపి పంపించడం కూడా జరుగుతుంది. , ఎస్.సి., ఎస్.టి., బిసి, కార్పొరేషన్సు ద్వారా ఆటోస్, టెంపోస్ లోన్స్‌పై ఇస్తున్నాము. గవర్నమెంటు సబ్సిడీ ఇస్తుంది, మార్జిన్ మనీ ఇస్తుంది., బ్యాంక్ లోన్సు కూడా ఇస్తున్నారు. ఆ రకంగా వాళ్లకి ఉపాధి కల్పిస్తున్నాము, అందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అంటే నాకు ఏమి అర్థం కావడం లేదు. ట్యాక్సీ ఎగ్జంమ్షన్ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేదు. ఉపాధి కల్పించేందుకు మాత్రమే ప్రభుత్వం చూస్తుంది, అంట్లాటి ఆలోచన ఇంతవరకు లేదన్న విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.
రా.7.20

డా. పి. శంకరరావు: అధ్యక్షా, పెట్టిన దరఖాస్తును ఒకవేళ రిజక్ట్ చేసినట్లయితే ఆ డిపాజిట్‌ను రిఫండ్ ఇవ్వాలి. ఇది కూడా ఇవ్వకపోతే ఎట్లా? కేవలం ఓట్లగురించే ఈ ప్రభుత్వం ఉన్నదా?

శ్రీ ఎమ్. దామోదర్‌రెడ్డి: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, పరిశీలిస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈమధ్య కాలంలో కొన్ని రూట్స్‌కు పేపర్లలో నోటిఫికేషన్ వచ్చింది. ఏ రూటుకు ఎంత అనే వివరాలతో పేపర్ నోటిఫికేషన్ వచ్చింది. ఇంజనీరింగ్ కళాశాలలు, మిగిలిన కళాశాలలు కొంతమంది పెద్దలకు మాత్రమే పోయాయి. డిప్రైవ్డ్ క్లాసెస్‌వారు అప్లై చేసినా రాలేదు. అదేవిధంగా ఈ రూట్స్ కూడా వెళ్లిపోయే ప్రమాదం ఉన్నది. వీకర్ సెక్షన్స్, డిప్రైవ్డ్ క్లాసెస్‌వారు అప్లై చేస్తే ఇవ్వటానికి మీకేదైనా అభ్యంతరం ఉందా? It is very clear. మీరు ఇవ్వండి. ఆవిధంగా ఇస్తారా? అంతా ప్రైవేటుమయం చేస్తున్నారు, అమ్మేస్తున్నారు. అమ్ముతున్నప్పుడు అవి కావాలని క్రిందిస్థాయివాడు దరఖాస్తుపెడితే ఆ రకంగా ఇవ్వటానికి అభ్యంతరం ఉండకూడదు కదా? శంకరరావుగారు, మారెప్పగారు మాట్లాడుతూ వెహికిల్స్‌కు సంబంధించిన

టాక్సెస్ విషయంలో ఒక మాట చెప్పారు. గత సంవత్సరం రూ.21 కోట్లు ఉంటే దానిని ఈ సంవత్సరం రూ.91 కోట్లకు పెంచామని, టాస్క్‌ఫోర్స్ ఉందని చెప్పారు. ఏయే వెహికిల్స్ మీద ఎంతెంత వసూలుచేశారో చెప్పమనండి. లైట్ వెహికిల్స్ మీద ఎంత, హెవీ వెహికిల్స్ మీద ఎంత వసూలుచేశారో చెప్పమనండి. ఇప్పుడే తేలిపోతుంది. నేను తమరిద్వారా ఇప్పుడు చెప్పింది మంత్రిగారు అర్థంచేసుకున్నారని అనుకుంటున్నాను. రూట్స్‌కు సంబంధించి వారికి ఇవ్వటానికి అవకాశం ఉంటుందా?

శ్రీ ఎమ్. మారెప్ప: ప్రభుత్వం 100 బస్సులు ఇస్తే అందులో 15% ఎస్.సి.లకు, 7% ఎస్.టి.లకు ఇచ్చే ప్రొవిజన్ ఉందా? దాంట్లో రిలాక్సేషన్ ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. రూల్ ఆఫ్ రిజర్వేషన్ మాకు రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కు. రాజ్యాంగపరంగా మాకు రావలసిన హక్కును అడుగుతున్నాము.

శ్రీ కడియం శ్రీహరి: దయచేసి గౌరవసభ్యులందరూ బిల్లులో ఏముందో చూడాలని కోరుతున్నాను. బొమ్మా వెంకటేశ్వర్‌గారు చాలా డీటెయిల్డ్‌గా చాలా విషయాల మీద మాట్లాడారు. పర్సనలైజ్డ్ వెహికిల్స్‌యొక్క టాక్సెస్‌ను 7% నుండి 9%కు పెంచటం, క్వార్టర్లీ పేమెంట్ చేసేదానిని లైఫ్ టాక్స్ క్రింద కన్వర్ట్ చేయటం వంటివి బిల్లులో ఉన్నాయి. This is nothing to do with hiring of the vehicles. దానిగురించి శంకరరావుగారు, నరసింహయ్యగారు, మిగిలివారు మాట్లాడుతున్నారు. Where we are going? What is bill and what you are asking? Let Bomma Venkateswar or N. Narasimhaiah say. దీనికి, దానికి సంబంధం ఎక్కడ ఉంది? బిల్లు ఏమిటి? బిల్లు పరిధికి లోబడి మాట్లాడమని చెప్పండి. ఈ బిల్లు మనం ఎందుకు పెట్టాము? పర్సనలైజ్డ్ వెహికిల్స్‌కు లైఫ్‌టాక్స్‌గురించి పెట్టాము. దీనికి, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు సంబంధం ఏమిటి? దీనిని అర్థంచేసుకోకుండా మాట్లాడితే ఎట్లా? దయచేసి తమరైనా కరెక్ట్‌గా గైడ్ చేయండి. దీనికి, దానికి సంబంధం లేదు.

శ్రీ ఎమ్. మారెప్ప: అధ్యక్షా, ....................

మిస్టర్ డెప్యూటి స్పీకర్: బిల్లుకు సంబంధించినంతవరకు మీరు మాట్లాడండి. దీంట్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పొందుపరచలేదు.

శ్రీ కడియం శ్రీహరి: సభ్యుల ఆందోళన ఏమంటే ఆర్.టి.సి.వారు వెహికిల్స్ హైర్ చేసుకుంటున్నారు. ఆ సందర్భంగా ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి వేరియస్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌నుండి కొన్ని వెహికిల్స్ తీసుకోవాలంటున్నారు. రూట్స్‌కు ఇచ్చేప్పుడు వారికి కూడా రిజర్వేషన్ ప్రకారం ఇవ్వమని అడుగుతున్నారు. దానికి, ఈ బిల్లుకు సంబంధం లేదు. వారు ఈ విషయంగురించి మాట్లాడాలనుకుంటే నోటీసు ఇచ్చి మాట్లాడవచ్చు. ప్రభుత్వం దానిపై తన నిర్ణయం చెబుతుంది.

డా. పి. శంకరరావు: అధ్యక్షా, ఇది అన్యాయం. We are asking for the routes and not taxes.

శ్రీ ఎమ్. మారెప్ప: అధ్యక్షా, ................

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటి స్పీకర్: శంకరరావుగారు, ఒక్కసారి వినండి. మీరు దానిపై మాట్లాడాలనుకుంటే వేరే ఫామ్‌లో రండి. బిల్లుకు, దానికి సంబంధం లేదు. బిల్లు పాస్ కానీయండి.

The question is:

> "That this House disapproves the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Ordinance, 2003 (A.P. Ordinance No. 2 of 2003) promulgated by the Governor on 23rd January, 2003."

(Pause)

The motion was negatived and the Statutory Resolution was lost.

MR. DEPUTY SPEAKER: The question is:

> "That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2003 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. DEPUTY SPEAKER: The question is:

> "That Clauses 2, 3, 4 and Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2, 3, 4 and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI M. DAMODAR REDDY: Sir, I beg to move:

> "That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2003 be passed."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

> "That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2003 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 3. 2003, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి మరియు ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు (ఎల్.ఎ. బిల్లు నెం.2/2003) (ఆమోదించబడినది)

SRI P. CHANDRASEKHAR: Sir, I beg to move:

"That the Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2003 be taken into consideration."

MR. DEPUTY SPEAKER: Motion moved. Discussion.
రా.7.30

శ్రీ పి.చంద్రశేఖర్ః అధ్యక్షా, ఈ బిల్లు అడ్వకేట్స్ మరియు అడ్వకేట్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించిన బిల్లు. ఇంతకు ముందున్న నిర్వచనాన్ని ఇప్పుడు కొంత విశదీకరించాం . ఇంతకు ముందు డిపెండెంట్ అంటే ఓన్లీ నేచరల్ డిపెండెంట్స్ మాత్రమే వుండేది. ఇప్పుడు లీగల్ హెయిర్స్‌ను కూడా యాడ్ చేస్తూ అమెండ్ చేయడం జరిగింది. అదే విధంగా గతంలో వకాలత్ పైన రూ. 12 ల స్టాంపు అతికించడం జరిగేది. అందులో రూ. 9 లు అడ్వకేటుకు, రూ. 3 లు క్లర్క్‌కు వెళ్లేది. ఇప్పుడు దాన్ని రూ. 20 లకు పెంచడం జరిగింది ఇందులో రూ. 15లు అడ్వకేటు రూ.5 లు క్లర్క్ కు వెళుతుంది. అదే విధంగా దీని మెంబర్‌షిప్ రూ. 1000 లుండేది. దీనిలో రిటైర్‌మెంటు అయిన వారికి యాక్టివిటీలో ఎటువంటి స్కోప్ లేకుండా చేయడం జరిగింది. ఇది స్మాల్ బిల్లు, అందరూ ఒప్పుకుంటే పాస్ చేద్దాము.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ః అధ్యక్షా, ఈ బిల్లును వెల్‌కమ్ చేస్తూ మేము కొన్ని సూచనలు చేయదలుచుకున్నాం . ఈ అడ్వకేట్స్ అండ్ అడ్వకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ కు సంబంధించి ఒక ట్రస్ట్ వుంటుంది, ఇర్దులో ప్రభుత్వం చేసేదేమీ ఉండదు. దీనివల్ల ప్రభుత్వానికి ఎటువంటి కమిట్‌మెంటు గాని బర్డెన్‌గాని ఉండదు. అయితే రెండు, మూడు పాయింట్స్ క్లారిఫై చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇందులో సెక్షన్ –2 ఆఫ్ యాక్ట్ –33 లో and unmarried minor children or such of them as exist అనే దాని బదులు Children or legal heirs అని వుంది. నార్మల్‌గా అన్‌మేరీడ్ గర్ల్ పెళ్లి అయిన తర్వాత అత్తగారింటికి వెళుతుంది కాబట్టి ఆమె ఈ ఫ్యామిలీ మెంబర్ కాకుండా పోతుంది కాబట్టి దీని గురించి ఆలోచించాల్సిన అవసరం వుంది. సెకండ్ పేరాలో legal representative బదులు dependent అని వుంది. డిపెండెంట్ అంటే చాలా వైడర్ స్కోప్ వస్తుంది, డిపెండెంట్ అంటే ఆ అడ్వకేటు యొక్క భార్య, పెళ్లికాని చెల్లెళ్లు, గుమాస్తా, డ్రైవర్, ఇంకా సెకండ్ ఫిట్టింగ్ వుంటే వాళ్లు అంతా కలసి డిపెండెంట్స్ అవుతారు.

శ్రీ పి. చంద్రశేఖర్ః అధ్యక్షా, వెంకటేశ్వర్‌గారు ఒక అడ్వకేటు అయి ఉండి కూడా ఆవిధంగా మాట్లాడడం సమంజసం కాదు.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ః అధ్యక్షా, నేనేమీ తప్పుగా మాట్లాడడం లేదు. ఇస్లామిక్ మత సిద్ధాంతాల ప్రకారం వారికి నలుగురైదుగురు భార్యలు కూడా వుండే అవకాశం వుంది కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకుని చెబుతున్నాను, ఎవ్వరినీ కించపరిచే ఉద్దేశ్యం నాకు లేదు.

సెక్షన్–4 లో వకాలత్ స్టాంప్ ఫీజు ఇంతకు ముందు రూ. 12 ఉంటే(రూ. 9 లు అడ్వకేటు రూ. 3 లు క్లర్క్స్ తీసుకునేది) దాన్ని ఇప్పుడు రూ. 20 లకు పెంచారు. ఈవిధంగా పెంచడం వల్ల గవర్నమెంటుకు రెండు రూపాయలు అదనంగా వస్తుంది.

గవర్నమెంటుకు సంబంధించి హైయస్ట్ లిటిగేషన్ వుంటుంది.చాలా సందర్భాలలో హయ్యస్ట్ లిటిగేషన్ గవరమెంటే. అది స్టేట్ గవర్నమెంటు కావచ్చు లేదా సెంట్రల్ గవర్నమెంట్ కావచ్చు. దాదాపు 75 శాతం లిటిగేషన్ గవర్నమెంటుదే వుంటుంది. ఈ రూ. 20 వకాలత్ ఫీజు కేవలం ప్రైవేటు అడ్వకేట్స్‌కు మాత్రమే ఫిక్స్ చేశారు. లా ఆఫీసర్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మొదలైన వారికి ఏ విధమైన ఎమౌంటు ఫిక్స్ చేయలేదు. ఈ ప్రైవేటు అడ్వకేట్స్ కేవలం వాళ్ల మేధా శక్తి మీద, స్వయం కృషి మీద ఆధారడి బతుకుతున్నారు గాని ప్రభుత్వం నుంచి ఏమీ ఆశించడం లేదు. ప్రభుత్వం నుంచి వారికి లాభం చేకూర్చకపోయినా, కనీసం వారికి నష్టం కలిగించకుండా వుంటే బాగుంటుంది. కాబట్టి కేవలం వారి నుండి మాత్రమే వకాలత్ స్టాంపు డ్యూటీ వసూలు చేసి గవర్నమెంటు అడ్వకేట్స్‌నుండి వసూలు చెయ్యకపోవడం సమంజసం కాదని నా అభిప్రాయం. కాబట్టి గవర్నమెంటు లా ఆఫీసర్స్‌కు కూడా ఈ స్టాంపు డ్యూటీని తప్పకుండా క్వాంటిఫై చేసి వసూలు చేయాలి. ఈ మెంబర్‌షిప్ ఫీజు రూ. 1000 లు చేశారు. అంత డబ్బు చాలా ఎక్కువ అవుతుంది, దాన్ని తగ్గిస్తే బాగుంటుంది. నేను మిగతా విషయాల జోలికి వెళ్లదలుచుకోలేదు. అదే విధంగా అడ్వకేట్స్‌కు ఎంత కాంపెన్జేషన్ ఇస్తారన్నది ప్రభుత్వం దగ్గర స్టాటిస్టిక్స్ వుంటాయి కాబట్టి దాని ప్రకారం నిర్ణయించాలని అభిప్రాయపడుతున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డిః అధ్యక్షా, ఈ బిల్లును నేను సపోర్టు చేస్తున్నాను. రెండు సంవత్సరాల క్రితం ఈబిల్లుకు అమెండుమెంటు తీసుకొచ్చారు, మళ్లీ నేడు కొంత అమెండ్‌మెంటు తీసుకరావడం జరిగింది. నాతోటి శాసనసభ్యులు బొమ్మా వెంకన్నగారు కూడా న్యాయవాది. వారు కొన్ని సూచనలు చేయడం జరిగింది. దీనిలో legal representaitve బదులు dependent అనే వర్డ్‌ను సబ్‌స్టిట్యూట్ చేశారు. Hindu Succession Act ప్రకారం ఒకవేళ న్యాయవాది చనిపోతే ఎవరైతే క్లాస్-1 లీగ ల్ హెయిర్స్ వుంటారో వారికి చెందేటట్లు ప్రతిపాదించినట్లుగా కనబడుతోంది. unmarried legal representative dependents కు చాలా వరకు న్యాయం జరుగుతుంది. దీంట్లో చాలా వైడర్ సెన్స్ వుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఆవిధంగా legal representative కు బదులుగా dependents అని Class-I కు అమెండ్‌మెంటు చేశారు, this is very reasonable, I appreciate it. లేకపోతే కొట్లాటలు వచ్చే పరిస్థితి వుండేది. దాదాపు 30, 40 సంవత్సరాలు ప్రాక్టీసు చేసి చనిపోతే ఆ లిటిగేషన్ లీగల్ రెప్రజెంటేటివ్స్ మీద పడేది, దాన్ని అవాయిడ్ కోసం ఇది ఉపయోగపడుతుందని అభిప్రాయపడుతున్నాను.

అదే విధంగా వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించి ప్రభుత్వం తన జేబు నుంచి ఇచ్చేదేమీ ఉండదు. వకాలత్ ఫీజు ను గతంలో వున్న రూ. 12 లను రూ. 20లకు చేశారు. ఈవిధంగా పెంచడం మంచిదే. రోజురోజుకు అడ్వకేట్ల పరిస్థితి దిగజారిపోతుంది, చాలా మంది ప్రాక్టీసు లేకుండా కాలం వెళ్లబుచ్చుతున్నారు. దీన్ని ఇంకా పెంచవలసిన అవసరం వుంది. మెంబర్‌షిప్ ఫీజు రూ. 100 వుంటే రు. 1000 లు చేశారు, దీన్ని రూ. 500 లు చేస్తే బాగుంటుంది. ఎందుకంటే చాలా మంది అడ్వకేట్లు ఇంత మొత్తాన్ని భరించే స్థితిలో లేరు. ఈనాడు చాలా మంది అడ్వకేట్లు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు పని లేక . గతంలో ఎంతో హై ప్రొఫెషన్‌గా వున్న ఈ వృత్తి ని చేసే అడ్వకేట్లు కార్లల్లో తిరిగేవారు. కాని ఈనాడు అటువంటి పరిస్థితి లేదు.ఈనాడు పోటీ మూలంగా చాలా మంది అడ్వకేట్లు పనులు లేకుండా వున్నారు.

ఈ క్లర్క్స్ వెల్ఫేర్‌కు సబంధించి మూడు ప్రాంతాల నుంచి ముగ్గురు సభ్యులను నియమించాలని కొత్తగా అమెండుమెంటు ఇచ్చారు. దీని టెర్మ్ మూడు సంవత్సరాల నుంచి రెండేళ్లు చేశారు, ఇది సమంజసంగా వుంది, ఇది చాలా అవసరం . మూడు ప్రాంతాల నుంచి ముగ్గురు ప్రతినిథులుంటే ఆయా ప్రాంతాల వారి ఇంట్రెస్ట్‌ను కాపాడడానికి అవకాశం వుంటుంది. ఈ బిల్లు చాలా బాగుంది, దీన్ని నేను వెల్‌కమ్ చేస్తున్నాను.
రా.7.40

అదే విధంగా ఇంతకు ముందు ఎ.పి .అడ్వకేట్స్ అండ్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్ బ్యాంక్ ఎకౌంటును ట్రెజరర్ ఆపరేట్ చేసే వాడు . కాని అతనికి బదులు ఛైర్మన్ బ్యాంక్ ఆపరేషన్స్ చేయాలని చెప్పారు. దీని వల్ల కొంత లాభం జరుగుతుంది, అన్యాయం జరగకుండా వుంటుంది. దీనివల్ల క్లర్క్స్ మధ్య భేదాభిప్రాయాలు లేకుండా వుండడానికి అవకాశం లేదు. ఈ మార్పు సమంజసంగానే వుంది. రికగ్నైజ్డ్ క్లర్క్స్‌కు సంబంధించి 65 ఏళ్ల వయసుకన్నా తక్కువ వున్న వాళ్లు ఎవరైతే వున్నారో వారికి సభ్యత్వం ఇవ్వడానికి అవకాశం కల్పించారు. అయితే సభ్యత్వానికి రూ. 50 లు, సబ్‌స్క్రిప్షన్‌కు రూ. 1000లు పెట్టారు. ఇంత ఎమౌంటు అంటే వారు ఇబ్బంది పడతారు కాబట్టి సబ్‌స్క్రిప్షన్ ఎమౌంటు రూ. 500లు, మెంబర్‌షిప్ ఫీజు రూ. 50 లు పెడితే బాగుంటుంది. అంతకంటె ఎక్కువ కలెక్ట్ చేయకూడదని కోరుతున్నాను. రిటైర్ పర్సనెల్ ఎవరైతే వున్నారో వాళ్లు మళ్లీ ఈ ప్రొఫెషన్‌ను ఎడాప్ట్ చేసుకుంటే వారు ఎలిజిబుల్ కాదని చెబుతున్నారు. వాస్తవమే, ఏ ప్రొఫెషన్ నుంచి వచ్చారో మళ్లీ అదే ప్రొఫెషన్‌లో క్లర్క్స్‌గా పని చేయడం బాగుండదు. వాళ్ల పరిస్థితి చాలా హీనంగా వుంది. ఎందుకంటే గతంలో చాలా లిటిగేషన్స్ వుండేవి, కాని ప్రస్తుత పరిస్థితుల్లో రోజురోజుకు లిటిగేషన్స్ చాలా తగ్గిపోతున్నాయి. వాళ్ల ఆర్థిక పరిస్థితి సరిగా లేదు కాబట్టి వారి వెల్ఫేర్ చూడవలసిన అవసరం ప్రభుత్వానికి వుంది. ఎటాచ్‌మెంటుకు సంబంధించి ఇక్కడ ఒక కొత్త ఎమెండ్‌మెంటు చేశారు. అడ్వకేటు రిటైర్ అయిన తర్వాత గాని, చనిపోయిన తర్వాత గాని అతనికి, అదే విధంగా అతని కుటుంబానికి ఇబ్బంది లేకుండా వారి వెల్ఫేర్‌ను, ఇంట్రెస్ట్‌ను ప్రొటెక్ట్ చేయడానికి ఏదైతే అమెండ్‌మెంటు తెచ్చారో దాన్ని చాలా అప్రిషియేట్ చేయవలసిన అవసరం వుంది. లేకపోతే ఎక్కడైనా అడ్వకేటు బాకీ పడితే, అతడు చనిపోగానే వెల్ఫేర్ ఫండ్ నుంచి అతనికి రావలసిన డబ్బు రాకుండా షావుకార్లు కోర్టులకు వెళ్లి అటాచ్‌మెంటు కోసం ఆర్డర్స్ తెచ్చుకునే అవకాశం ఇక ముందు వుండదు. To safeguard the interests of advocates and their families and the interests of advocates' clerks and their families the Government has introduced this Bill by putting this provision, which is very appreciable. లా మినిస్టర్ ఏదైతే ప్రతిపాదించారో దాన్ని నేను హృదయపూర్వకంగా సపోర్టు చేస్తున్నాను. ఇంకొక ముఖ్యమైన విషయం ఇక్కడ చెప్పాలి. గతంలో కూడా ఈ విషయం చెప్పడం జరిగింది. I draw the attention of the Hon'ble Law Minister. గత సమావేశంలో వాళ్లు ఈ బిల్లు తెచ్చినపుడు కూడా మంత్రిగారికి చెప్పాను. Government is a big litigant among all. Government is a party in many cases. Government is defending their cases through advocates and public prosecutors. ప్రైవేటు లిటిగెంట్స్ ఎంతైతే స్టాంపు డ్యూటీ ఇవ్వాలో ప్రభుత్వం కూడా అంతే బాధ్యతతో స్టాంపు డ్యూటీ ఇవ్వాలి. దీనికి గతంలో ఒక ప్రొవిజను ఏమని వుండేదంటే, దీన్ని క్వాంటిఫై చేయలేము, స్పెసిఫై చేయలేము కాబట్టి స్టేట్ కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి డ్రా చేయాలని చెప్పారు. ఈ చట్టం వచ్చిన తర్వాత అడ్వకేట్స్ అండ్ దైర్ క్లర్క్స్ వెల్ఫేర్ కు సంబంధించి ఇంతవరకు ఎంతడబ్బును ఇయర్‌వైజ్ కేటాయించడం జరిగిందో చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. కేవలం తప్పించుకునే విధంగానే చెబుతున్నారు. ఎందుకంటే ఫైనాన్షియల్ మెమోరాండమ్‌లో వారు ఏమి చెప్పారంటే The Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2003 involves expenditure from the Consolidated Fund of the State. At this stage, it is not possible to quantify the exact amount required to sanction additional grant to Fund in lieu of stamps valuation on this vakalata filed by the Law Officers appointed by the Government. Therefore, the expenditure will have to be incurred from the Consolidated Fund of the State. ఈ యాక్ట్ 1980లో వచ్చింది. 2003 వరకు ప్రభుత్వం ఎంత డబ్బును ఈ ఫండ్‌కు జమ చేసిందో చెప్పాలి. అడ్వకేట్లు రోజంతా కష్టపడి వకాలత్ మీద స్టాంప్ డ్యూటీ పెడతారు. దాంట్లో నుంచే వెల్ఫేర్ ఫండ్‌కు సర్దుబాటు చేయడం సమంజసం కాదు. ఈరోజు రాష్ట్రంలో అన్నింటి కన్నా పెద్ద లిటిగెంట్ ప్రభుత్వమే. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే అడ్వకేట్స్ వెల్ఫేర్ గురించి ఆలోచన చేయాలి. సంవత్సరానికి ఇంత వారికోసం ఖర్చు చేస్తున్నామని చెప్పండి, క్వాంటమ్ ఆఫ్ ఎమౌంటును స్పెసిఫై చేయండి. గత ఏడెనిమిది సంవత్సరాల నుంచి ఎంత డబ్బు ఇచ్చారో ఈ సభలో చెప్పాలి, దాన్ని స్పెసిఫై చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, అడ్వకేట్స్ వెల్ఫేర్‌కు సంబంధించి కొంత ఫండ్‌ను క్రియేట్ చేయాలనే ఉద్దేశ్యంతో నారాయణరావుగారు స్పీకర్‌గా వున్నపుడు మొట్టమొదటిసారిగా ఈ బిల్లును మనం హౌస్‌లో ప్రవేశపెట్టుకున్నాం . ఆతర్వాత

దాన్ని కొంత మార్చడానికి ఇప్పుడు అమెండ్ మెంటును పెట్టారు. ఈ వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించి ఏ రకంగానైతే డిస్ట్రిబ్యూట్ చేయాలో ఆ రకంగా జరగలేదన్నది బయట వున్న చర్చ . కాబట్టి ఇంతవరకు ఎంత డబ్బు ఈ నిధి క్రింద వుందో మంత్రిగారు చెప్పాలి. అదే రకంగా అడ్వకేట్స్ ఫీజు, అలాగే స్టాంపు డ్యూటీలను అల్టిమేట్‌గా క్లైయింటే భరించాలి. దీనికి సంబంధించి గతంలో రూ. 12 లుంటే ఇప్పుడు రూ. 20 లకు పెంచారు. దీన్ని చాలా ఎక్కువగా పెంచినట్లు నేను భావిస్తున్నాను. కాబట్టి దాన్ని ఒకసారి అలోచన చేయాలి. గుమాస్తాలు ఎవరైతే వున్నారో వాళ్లు టెంపరరీగా వుంటున్నారు. పర్మనెంట్‌గా వుండడానికి అవకాశం లేదు. అడ్వకేట్ యొక్క ఇష్టాయిష్టాల మీద అది ఆధారపడి వుంటుంది. వాళ్ల హక్కులను కాపాడడానికి ఏదైనా రిజిస్ట్రేషన్ గాని, యూనియన్ లేదా అసోసియేషన్ లాంటిది ప్రభుత్వం క్రియేట్ చేస్తుందా? ఇంతకు ముందు అలాంటి వున్నట్లు, దాని ఇంప్లిమెంటేషనులో సమస్యలున్నట్లు చెబుతున్నారు. కావున దాని విషయం కూడా చెప్పాలి. గుమాస్తాను ఇటువంటి యూనియన్లలో,అసోసియేషన్లలో మెంబర్‌గా చేర్పించిన తర్వాత అడ్వకేటు తీసేస్తే ఆ గుమాస్తా పరిస్థితి ఏమిటో చెప్పాలి.

లిటిటేషన్స్ విషయంలో ప్రభుత్వానికి సంబంధించిన లిటిగేషన్స్ ఎక్కువగా వున్నాయి. ప్రభుత్వం పాలసీలను టేకప్ చేయకపోవడం, డెసిషన్ తీసుకోకపోవడం వల్ల ఈరోజు వందల కొద్దీ కేసులు హైకోర్టులో గాని మిగతా కోర్టులలో గాని వున్నాయి. పాలసీపైన డిసైడ్ చేసి గ్రూప్స్ క్రింద క్లబ్ చేస్తే వీలైనన్ని కేసులను డిస్పోజ్ చేయడానికి అవకాశం వుంది. ఎవరైనా ఇండివిడ్యువల్‌గా ప్రమోషన్‌కోసం ఎవరైనా కోర్టుకెళితే అలాంటి కేసులు ఎక్కువగా వున్నపుడు వాటన్నింటినీ క్లబ్ చేసి మూవ్ చేస్తే సులభంగా వుంటుంది. గవర్నమెంటు ఖజానా కూడా ఖాళీ కాదు. అడ్వకేట్లకు డబ్బు వస్తుంది కాబట్టి ఇండివిడ్యువల్ కేసులను టేకప్ చేయడానికే వాళ్లు ఇష్టపడతారు. పాలసీ క్రింద తీసుకుని గ్రూప్స్ గా కేసులను క్లబ్ చేసి ఫైట్ చేస్తే కేసులను త్వరగా సాల్వ్ చేయవచ్చు. ఆవిధంగా చేస్తే కేసుల పెండెన్సీ కూడా తగ్గుతుంది. గవర్నమెంటుకు ఖర్చు కూడా తగ్గుతుంది. ఆవిధంగా ఆలోచన చేయాలి ప్రభుత్వం . గ్రూప్ కేసెస్ సర్వీసు కేసులు, ల్యాండ్‌కేసులు ఇతరత్రా ఏవైనా సరే వాటి గురించి ఆలోచన చేస్తారా? గౌరవ సభ్యులు వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ అడ్వకేట్ల గురించి అనుచితమైన వ్యాఖ్య ఒకటి చేశారు. దాన్ని వారికి వారే విత్‌డ్రా చేసుకుంటే, దాన్ని మన రికార్డులలో లేకుండా వుంటే బాగుంటుంది. అడ్వకేట్లను కించపరిచే విధంగా మనం ఇక్కడ మాట్లాడడం బాగుండదని చెబుతూ, నేను అడిగిన వాటికి మంత్రిగారు వివరణ ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. పి. శంకర్‌రావు: అధ్యక్షా, ఈ బిల్లును మేము వెల్‌కమ్ చేస్తున్నాం . ఇది మంచి బిల్లు . ఎస్.సి, ఎస్.టి. అడ్వకేట్స్ ఎవరైతే అన్‌ఎంప్లాయిడ్‌గా వున్నారో వారికి కౌన్సిలింగ్ ద్వారా ప్రతి నెలా వెయ్యి రూపాయల చొప్పున మూడు సంవత్సరాల పాటు ఇస్తున్నారు. సుమారు ఏడెనిమిది సంత్సరాల క్రింద ఈ మొత్తాన్ని ఫిక్స్ చేశారు. కాస్ట్ ఆఫ్ లివింగ్ బాగా పెరిగింది కాబట్టి దీన్ని కనీసం రూ. 3వేలకు పెంచాలని మంత్రిగారిని కోరుతున్నాను. పి.పి., ఎపిపి, జి.పి. లకు సంబంధించి చాలా రోజుల నుంచి బ్యాక్‌లాగ్ వేకన్సీలున్నాయి. కాబట్టి వీటిని తక్షణమే భర్తీ చేయాలని కోరుతున్నాను. అన్‌ఎంప్లాయిడ్ యూత్‌కు సంబంధించి వున్న సంఖ్యను పెంచాలి. లైబ్రరీ లోను క్రింద గతంలో ఒక లక్ష రూపాయలు ఇచ్చే వారు. చాలా రోజుల నుంచి దీన్ని ఇవ్వడం లేదు.

రా.7.50

డా. పి. శంకర రావు: అధ్యక్షా, న్యాయ శాఖ మంత్రి గారు అన్యాయం జరుగుతుందనే ఆవేదనతో వారు ఏదో చెప్పాలని ప్రయత్నం చేస్తుంటే not serious అని చుట్టుప్రక్కల సబ్ కమిటీలు పెట్టారు. న్యాయం చేయాలని మేము అడుగుతుంటే, అన్యాయం చేసే విధంగా ఆయనని చెప్పకుండా చేస్తున్నారు. ఇది మంచిది కాదు. న్యాయం చేయమని మేము అడుగుతున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మా మిత్రుడు హరిబాబు గారు నేను ఎక్కువ టైం తీసుకుంటాననిచెబుతున్నారు, నేను ఎక్కువ టైం తీసుకోను . నాకు రెండు మూడు విషయాలలో క్లారిటీగా సమాధానం కావాలి. మంత్రి గారికి నేను ఇంతకు ముందు వారితో పర్సనల్‌గా మాట్లాడినప్పుడు చెప్పాను. గౌరవసభ్యులు కిష్టారెడ్డి గారు చాలా విషయాలు అడిగారు, వాటిని మంత్రిగారు నోట్ చేసుకొని వుంటారు. మీరు ఇంతకు ముందు గవర్నమెంట్ ప్లీడర్లకు సంబంధించినటువంటి వెల్ఫేర్ టికెట్స్ లేకుండా గవర్నమెంటు లంప్‌సం పేమెంట్స్ ఇస్తుందనుకొని ఒక బిల్ పాస్ చేశాము. పోని ఆ బిల్ పాస్ చేసిన తరువాత ఎంత అమౌంట్ మీరు జమ చేశారు, జమ చేసిన వివరాలు ఇవ్వవసిన అవసరం వుంది. లేకపోతే మనమే డిఫాల్టర్స్ అయివుండి మనము ఇంకొక బిల్ తీసుకొనే కార్యక్రమాలో వుంటే ఇచ్చిపుచ్చుకునే దానిలో ఇంకొకడు ఏదో తీసుకొని పోయినట్టుగా వుంటుంది. అందుకని ఆ రకంగా కాకుండా, వివరాలు చెప్పండి ఇకపోతే మా మిత్రుడు ఇంద్రసేనా రెడ్డి గారు అడ్వొకేట్ కాకపోయిన మంచి విషయమే చెప్పారు. వెల్ఫేర్ టికెట్స్‌కి సంబంధించి 12-20 రూపాయలు చేసి దీంట్లో 15 అడ్వోకేట్ వెల్ఫేర్‌కి, 5 క్లర్క్ వెల్ఫేర్‌కి అని అంటున్నాము. ఇది కొంత భారంగానే వుంటుందని అంటున్నారు. ఎందుకంటే మనం దీనిని ప్రయివేటు మీద వేస్తున్నాం . ప్రయివేటు వాళ్లతో జమ అవుతుందని గవర్నమెంటుకి ఏమి సంబంధం లేకుండా పోతుంది. మనది కాదు కదా అని గాలికి పోయే పేలాల పిండ కృష్ణార్పణం అని అంటున్నారు. సరే అది ఒక భాగం, కానివ్వండి. ఇంకొక విషయం ఏమిటంటే మీరు డిపెండెన్ట్స్ పేరుతో అన్‌క్లెయిమ్డ్ అమౌంట్ పోతుందని ఉధారమైన బిల్లును తీసుకొచ్చారు, మేము వెల్‌కం చేస్తున్నాం . ఎందుకంటే అడ్వొకేట్స్ కి, వాళ్ల లీగల్‌హెర్స్‌కి రావలసింది పోతుంది. క్లర్క్స్, అడ్వొకేట్స్‌కి పోతున్నాయి. ఇది మంచిదే, న్యాయ వ్యవస్థ మీద, న్యాయ వాదుల మీద ఇంత స్వభావం వున్న మిమ్మల్ని వెల్‌కం చేయాలి. ఒక చిన్న అంశం ఏమిటంటే జిల్లా కోర్టు నుండి మేజిస్ట్రేట్ కి సంబంధించినటువంటి వేతనం సవరణల చట్టం మీద సుప్రీం కోర్టు డైరెక్షన్సు ఇచ్చినా,నేను పలుమార్లు ముఖ్యమంత్రి గారికి లెటర్స్ రాసినా ఏవి చర్యలేదు. మెజిస్ట్రేట్స్‌లో కొంతమంది మా బ్యాచ్‌మెంట్స్ వున్నారు, మాకు తెలిసిన వారు వున్నారు. అది అరణ్యారోధన. వాళ్ల మీద మాత్రం పేమ పుట్టడం లేదు.

అధ్యక్షా, రాయికైన కనికరం పుడుతుంది. కాని మీకు లేదు. కోర్టులలో పనిచేసే సూపరింటెండెట్స్ కంటే మెజిస్ట్రేట్స్‌కు తక్కువ జీతాలు వున్న ఉదంతాలు వున్నాయి. మీరు దీనిని ఆలోచించాలి. ఇంత ఉధారంగా వుండగామనది కాదులే అని అనుకోకుండా ఈ విషయాలు ఆలోచించాలి. కిష్టారెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు, వాటి వైపు వెళ్లను. మీరు ఈ విషయాలలో క్లారిటీ వచ్చే విధంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్: అధ్యక్షా, ఈ బిల్లును గురించి మాట్లాడిన అయిదు మంది సభ్యులకు హృదయపూర్వక అభినందనలు. కాని, వారు ఈ బిల్లును సమర్థిస్తూనే దీంట్లో కొన్ని సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగాఅందరూ అడిగిన విషయం ఒకటే వుంది. న్యాయవాదులు వాళ్లు జమ చేసుకున్న డబ్బులు వారికే ఇచ్చే దాంట్లో మన గొప్పతనం ఏమిటన్నారు. ప్రభుత్వ పరంగా ఏమిస్తున్నామన్నారు. మనము ఇస్తున్నాము. గతంలో 1997లో ఈ క్వశ్చన్ రేజ్ చేశారు. అప్పుడే డెసిషన్ తీసుకోవడం జరిగింది. దీనికి బిల్లులో పెట్టినట్లుగా మనకు ప్రభుత్వ పరంగా ఎన్ని కేసులు వస్తాయి? జి.పి కి ఎంత డబ్బు పెట్టాలి? అనేది మనకు ఎక్కడా కరెక్టుగా వుండదు, కనుక లంప్సమ్ అనుకున్నాము, లంప్సమ్ అంటే ఫిక్సడ్‌గా పెట్టుకోలేదు, దానిని అనలైజ్ చేసుకుంటూ వెళ్తున్నాము. ఉదాహరణకు 1999-2000 సంవత్సరానికి 20 లక్షలు ప్రభుత్వ పరంగా ఇవ్వడం జరిగింది. 2000-2001 సంవత్సరానికి 31 లక్షల 50 వేలు ఇవ్వడం జరిగింది, 2001-2002 సంవత్సరానికి 46 లక్షల 75 వేలు ఇవ్వడం జరిగింది. 2002-2003 మూడు క్వార్టర్లకే 55 లక్షల 15 వేలు ఇవ్వడం జరిగింది అది అడ్వొకేట్ వెల్ఫేర్ ఫండ్స్‌కి. ఆ విధంగా క్లర్క్స్ కి కూడా చేయడం జరిగింది. క్లర్క్స్ కి కూడా ఒకసారి 12 లక్షలు తరువాత 8 లక్షలు ఆ పై 5 లక్షలు ఈ విధంగా చేయడం జరిగింది. ప్రభుత్వ పరంగా ఈ వెల్ఫేర్‌ను కాంట్రిబ్యూట్ చేస్తున్నాము. కాకపోతే ఈ అమెండ్‌మెంట్స్ అందరూ చదువుకున్నవారే కనుక దానిలో వున్న విషయం దేని కొరకు అన్నది అర్థం చేసుకున్నారు. ముఖ్యంగా డిపెండెట్

అన్నదానికి , కొంతమంది న్యాయవాదులు పెళ్లి కాకుండా వుంటారు అటువంటి వారు చనిపోతే ఆ అమౌంట్ ఏమి చేయాలి అన్నది ప్రశ్నగా వచ్చింది కనుక లీగల్‌హెర్స్ వాడుకునే, దాని కొరకు చేయడం జరిగింది. తరువాత ఆపరేషన్ విధానం కూడా చెప్పారు. ఆపరేషన్ విషయంగా అది చెప్పడం జరిగింది. ఇంద్రసేనా రెడ్డి గారు ఎన్‌హన్స్‌మెంట్ రీకన్సిడరేషన్ చేయాలని అడిగారు. ఈ ఎన్‌హన్స్‌మెంట్ 12-20% చేస్తే బాగుంటుందన్నారు. అయితే బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వాళ్ల సూచనల మేరకే చేయడం జరిగింది. ప్రభుత్వ పరంగా ఇంత ఎన్‌హన్స్‌మెంట్ పెంచుకోమని వాళ్ల పైన మనం ఆదేశాలు ఇవ్వలేము. వాళ్ల సూచనల ప్రకారంగా 12-20% రూపాయలు చేయడం జరిగింది. దానిలో వారు ఇదివరకు తీసుకునే షేర్ ఏదైతే రూ. 9 ఉందో దానిని వాళ్లే సూచనలు చేశారు. అడ్వకేట్లు మరియు క్లర్కులు మాట్లాడుకొని అంగీకారానికి వచ్చాకా 15 రూపాయలు అడ్వొకేట్లకు, 5 రూపాయలు క్లర్కులకు ఇవ్వడం జరిగింది. అలాగే ఇంతవరకు మన రాష్ట్రంలో మొత్తం 56,659 అడ్వొకేట్లు ఎన్‌రోలై వున్నారు. దీనిలో వెల్ఫేర్ ఫండ్‌కి సంబంధించి 15 వేల మంది ఎన్‌రోల్ చేసుకున్నారు, మిగతా వాళ్లు చేసుకోలేదు. అంటే 40 వేల మంది చేసుకోలేదు. ఈ పదిహేను వేల మంది చేసుకున్న దానికి 1 కోటి 66 లక్షల 20 వేల రూపాయల వరకు వచ్చింది మరియు ఈ కాంట్రిబ్యూషన్ వచ్చిన అమౌంట్ మొత్తంగా ఈరోజుకు అడ్వొకేట్ వెల్ఫేర్ ఫండ్‌లో 8 కోట్ల, 80 లక్షల 67 వేల, 881 ఫిక్స్‌డ్ డిపాజిట్ వుంది. అది వాళ్ల దగ్గర పెట్టుకున్నారు. ఆ విధంగా కర్క్స్‌కి కూడా వాళ్ల దగ్గర రిజిస్ట్రేషన్ వుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వాళ్లకు దీనిలో సభ్యత్వం వుంటుంది. వాళ్లకు కూడా లైఫ్ మెంబర్‌గా 11 లక్షల 51 వేలు వచ్చింది. అయితే ఈ కాంట్రిబ్యూషన్ షేర్‌లో వాళ్లు చేసుకున్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు క్లర్క్స్ 2 కోట్ల 10 లక్షల 14 వేల రూపాయలు వాళ్లు చేసుకున్నారు. ఆ విధంగా ఇద్దరి దగ్గర దాదాపుగా 10 కోట్లు వున్నాయి. దీనిలో అడ్వొకేటు చనిపోతే డెత్ బెనిఫిట్ లక్షరూపాయలు వుంది. క్లర్క్ చనిపోతే 60 వేల రూపాయలు వుంది. అయితే అడ్వొకేటుకు సంబంధించి ఇప్పటివరకు 841 మంది కుటుంబాలను లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. అలాగే క్లర్క్స్ 208 మంది చనిపోతే వాళ్లకు 60 వేలు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ కూడా వున్నాయి.

83 మంది అడ్వొకేట్లు రిటైర్డ్‌మెంట్ తీసుకున్నారు. వాళ్లకు అబవ్ 5 ఇయర్స్ వుంటే పది వేలు, 30 ఇయర్స్ అండ్ అబవ్ వుంటే 60 వేలు రూపాయలు మాక్సిమమ్ వాళ్లు నిర్ణయించుకున్నది. దాని ప్రకారంగా 15 లక్షల 90 వేల ఇవ్వడం జరిగింది. అలాగే క్లర్క్స్‌కి కూడా రెటైర్డ్‌మెంట్ అయితే వాళ్లకు 7 లక్షల 50 వేలు ఇవ్వడం జరిగింది. అయితే దీనిలో ఫైనాన్షియల్ అసిస్టెన్స్ కూడా వుంది. ఫైనాన్షియల్ అంటే మెడికల్ ఎయిడ్ అనుకోండి. అడ్వొకే ట్లకు సంబంధించి 20 వేలు, క్లర్కులకు సంబంధించి 15 వేలు ఇస్తున్నారు. ఆ విధంగా 320 మంది అడ్వొకేట్లకు 35 లక్షలు ఇవ్వడం జరిగింది. అలాగే లైబ్రరీ కొరకు చెప్పారు. లైబ్రరీ గురించి దీనిలో తీసుకొచ్చే అవకాశం వుంటుంది. కాని లైబ్రరీలో తీసుకుంటే అది లోన్ క్రింద వుంటుంది. అయితే 5 వేలు ఇస్తున్నారు. ఆ వధంగా 374 మంది అడ్వొకేట్లకు 16 లక్షల 98 వేలు ఇవ్వడం జరిగింది. అలాగే ఫైనాన్షియల్ అసిస్టెంట్స్ క్లర్క్స్‌కి 195 మందికి 5 లక్షల 15 వేల ఇవ్వడం జరిగింది. మిగతా విషయాలకు వస్తే శంకర్ రావు గారు అడిగారు కొత్త అడ్వొకేట్స్ ప్రాక్టీస్ చేసే వారికి గతంలో 1000 రూపాయలు ఇస్తున్నారన్నారు. అది యాక్చ్యువల్‌గా సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారు ఇస్తారు, లా డిపార్టుమెంటు ఇవ్వదు. అయితే వాళ్లు యన్‌హన్స్ చేసుకుంటే మాకు అభ్యంతరం లేదు. ప్రతి సంవత్సరం కూడా ప్రతి జిల్లాలలో ఎస్.సి, ఎస్.టి, బి.సి లకు కూడా వుంది. అలాగే ఇంద్రసేనా రెడ్డి గారు గ్రూప్ కేసెస్ డిస్పోసల్స్ అడిగారు. ఇది మనకు సంబంధం లేదు. కాని వారు అడిగారు కాబట్టి చెబుతున్నాను. కొన్ని కేసెస్ కొన్ని డిస్పోసల్స్ కావాలని చెప్పి లోకల్‌లో అవన్నీ పెటట్టుకోవడం జరిగింది. వాళ్లేమంటున్నారంటే ఎక్కువ కేసెస్ వుంటే ఒక్కటే వకాలత్ సరిపోదు, అది court system is different బ్యాచ్ కేసెస్‌కి ఒక వకాలత్ సెపరేట్‌గా పెట్టాల్సిందే. ఒక క్లయింట్‌కి సెపరేట్‌గా కేస్ వేయదలచుకుంటే సెపరేట్ పెట్టుకోవలసిందే. వందల క్లయింట్స్ కలసి ఒకటే కేస్ వేస్తే ప్రతి వకాలత్‌కు రు.20/-లు చార్జ్ చేస్తున్నారు. ఆ విధంగా చేసుకునే అవకాశం వుంది. ఈ విషయంలో ప్రభుత్వం కోర్టుకు ఆదేశాలు ఇవ్వడానికి ఆస్కారం లేదు.
రా.8.00

శ్రీ నోముల నర్సింహయ్య :- గవర్నమెంటు సర్వీసు గురించి చెప్పారు . దీనికి సంబంధం లేదు అయినా ఒకటి చెప్పుతాను . సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చింది . ప్రభుత్వ ఆలోచనలో వుంది . బిల్లును తీసుకువచ్చారు . ఈ బిల్లును పాసు చేయాలని కోరుతున్నారు .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, కోర్టులు నాలుగువందల కేసులు వుంటాయి . ఒక్కొక్కరు కాకుండా నాలుగు వందలను కలిపి కేసును ఫైటు చేస్తే బాగా వుంటుంది . 400 మంది ఎడ్వొకేట్సు వుంటారు . గవర్నమెంటు తరఫున అన్ని క్లబ్ చేయలి . దాని వల్ల ఒకేసారి జడ్జిమెంటు వస్తుంది . రెండవది, చిన్న సజెషన్ ఏమిటంటె, ఈ చట్టం ఎడ్వొకేట్సు గురించి చేస్తున్నాము . సడన్‌గా చనిపోతే, అటువంటి వారికి గ్రూప్ ఇన్స్యూరెన్సు ఇన్‌క్లూడ్ చేస్తే బాగుంటుంది . 60 వేల మంది వుంటె, 15 వేలు మాత్రమే మెంబర్సుగా వున్నారని అన్నారు . 15 వేల మందికి గ్రూప్ ఇన్స్యూరెన్సు చేస్తే లక్ష రూపాయలు వెంటనే వస్తాయి . గ్రూప్ ఇన్స్యూరెన్సు చేయడానికి దీంట్లో ప్రొవిజన్ పెడితే బాగుంటుంది .

శ్రీ సి. కృష్ణయాదవ్ :- అధ్యక్షా, ఎడ్వొకేట్స్ వెల్ఫేర్ ఫండు, క్లర్క్స్ వెల్ఫేర్‌ఫండుకు సంబంధించి తెచ్చిన బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను . ఒకటి, రెండు సూచనలు చేస్తున్నాను . శ్రీ శంకరరావుగారు చెప్పినట్లు స్టయిఫండు ఇవ్వాలి . వారు డిగ్రీ చేసిన తరువాత, సీనియర్ ఎడ్వొకేట్సు దగ్గర కనీసం 5 సంవత్సరాలు ప్రాక్టీసు చేయవలసిన అవసరం వుంది . హైదరాబాదులో నాలుగు కోర్టులున్నాయి . వాటికి తిరుగాలి . దాని వల్ల మానసికంగా, ఈ యువ న్యాయవాదులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు . ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? టికెట్ రు . 20 లకు ఇస్తున్నారు . దీ ని మీద నంబరు లేదు, ఏమీ లేదు . ఎకౌంటెబిలిటి కూడా లేదు . ఎవరు అంటె వారు ప్రింటు చేసుకోవచ్చు . జాగ్రత్త తీసుకోవాలి . దీనిని ఆలోచించాలి . టికెట్లు ఎవరు అమ్ముతున్నారు? ఏదైనా ఏజెన్సి వుందా? యువ న్యాయవాదుల గురించి ఆలోచించాలి . ఎస్‌సి, ఎస్‌టి, బిసి. వారికి స్టయిఫండు ఇస్తున్నారు . ఒబిసి వారు కూడా వున్నారు . 5 సంవత్సరాలు ప్రాక్టీసు చేయాలి . యువ న్యాయవాదులు చా లా ఇబ్బందిపడుతున్నారు. మంత్రిగారికి ఇవన్ని తెలుసు . దొంగ స్టాంపులు వస్తున్నాయి, తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి . చంద్రశేఖర్ :- శ్రీ ఇంద్రసేనారెడ్డిగారు గ్రూప్ ఇన్స్యూరెన్సు గురించి అడిగారు . ఆల్‌రెడి దీంట్లో పెట్టాము . సెక్షన్ 18 .......which says " that the Welfare Fund Committee may for the welfare of the members of the fund obtain from the Life Insurance Corporation, group insurance for members of the Fund." B ప్రొవిజన్ వుంది . ఇబ్బంది ఏమీ లేదు . గ్రూప్ కెసులు వున్నప్పుడు క్లబ్ చేయడం జరుగుతుంది . గతంలో కూడా వుంది . ఇక ముందు కూడా చేసారు . అవతల పక్క లాయరు ఒప్పుకోవాలి . ఇద్దరూ ఒప్పుకోవాలి . లోక్ అదాలత్‌లో కుడా గ్రూప్ కేసులు సెటిల్‌మెంటు చేయడానికి అవకాశం వుంది . కృష్ణయాదవ్‌గారు చెప్పినట్లు, స్టయిఫండు విషయం పరిశీలిస్తాము . బోగస్ టికెట్లు గురించి మా దృష్టికి వస్తే, తప్పకుండా చర్య తీసుకుంటాము . ఏ విధంగా అరికట్టాలో ఆలోచన చేస్తాము . వెల్ఫేర్ ఫండు గురించి శంకరరావుగారు చెప్పారు . అందరు న్యాయవాదులకు డ బ్బు ఇస్తున్నాము . ఆ ప్రొవిజన్ వుంది . పెంచడానికి ప్రయత్నం చేస్తాము . Sir, with these words I would conclude my speech and once again request all the Members to kindly pass the Bill.

CHAIRMAN : Now, the question is :

" That the Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2003 " be taken into Consideration.

(Pause)

The motion was adopted and the Bill was Considered.

CHAIRMAN : Now, I will put the Clauses to vote.

There are no amendments to Clauses 2 and 3, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

The question is :

" That Clauses 2 and 3, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 and 3, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

CHAIRMAN : Now, I will request the Minister to move the motion for Passing of the Bill.

SRI P. CHANDRASEKHAR : Sir, with your permission, I beg to move :

" The Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, be Passed.

CHIARMAN : Motion moved. Now, the question is :

" The Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, be Passed.

(Pause)

The motion was adopted and the Bill was Passed.

Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

**( The House then adjourned at 8-07 PM to meet again on .Tuesday, the 18th March, 2003)**